Volume IV

No. 4

21st March, 1963

(Thursday)

30th Phalgun, 1884, S E

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

CONTENTS.

	Pages
Oral Answers to Questions. ...	539 585
Calling attention to a matter of urgent public importance:	
re: Police Firing at Dharmasagar ...	586-588
Point of information:	
re: Delay in Printing reports at the Government Press ...	588-589
Demand No. III—Taxes on Vehicles—Rs. 1,06,99,100/- ... Demand No. XXVI—Labour and Employment—Rs. 31,76,000/- .. (Passed)	589-629

(P. T. O.)

PRINTED AT SWAARAJYA PRINTING WORKS, SECUNDERABAD, FOR THE DIRECTOR, GOVT. PRINTING PRESS, HYDERABAD-A.P

	Pages
Demand No. XVIII—Medical— Rs. 6,29,59,000/- ... Demand No. XIX—Public Health— Rs. 3,10,55,000/- ... Demand No. XLIII—Capital outlay on Improvement of Public Health— Rs. 1,01,09,000/- (Not concluded).	629-676
Appendix ...	677-728

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Thirty-sixth day of the Second Session of the Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 21st March, 1963.

The House met at Half Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

PAY SCALES OF THE DEPUTY SURVEYORS OF GRADE II

1463—

* 2197 Q— *G. C. Kondaiah (Nellore):* Will the hon. Minister for Revenue be pleased to state:

(a) whether the Pay Committee on 1st November 1958 revised the pay scales of the Deputy Surveyors Grade II;

(b) is it a fact that these scales are again revised on 1st November 1961 and if so, the difference between these two revised scales; and

(c) whether the revised scales were implemented in all the cases?

The Minister for Revenue (Sri N. Ramachandra Reddy):

(a) Yes, Sir.

(b) Yes, Sir. The scales of Deputy surveyors of Grade II as revised on 1-11-58 and on 1-11-61 are 50-2-64-3-85 plus D.A. ranging from Rs. 34/- to Rs. 36/-

and Rs. 80-2-90-3-120 after merger of D.A. plus D.A. at Rs. 10/-respectively. The difference in the minimum and maximum of the two revised scales of pay are Rs. 6/- and Rs. 9/- respectively.

(c) Yes, Sir.

శ్రీ జి. సి. కొండయ్య : Revision రెండుసార్లు యెందుకు చేయవలసి వచ్చింది ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : D. A. merge చేసేటప్పుడు కనుక 1961 లో చేయవలసి వచ్చింది. దానిలోనూ ఎనామలీస్ వున్నాయని తెలిసి వాటిని remove చేయటానికి తగిన చర్య తీసికోబడుతున్నది.

శ్రీ జి. సి. కొండయ్య : సవరింపబడిన Pay scales అందరికీ వర్తింపబడ లేదని గవర్నమెంటుకు తెలుసా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : అన్నీ ఆలోచిస్తున్నాము. చివరి దశలో వుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : చాలా రోజులనుండి ఆలోచన జరుగుతున్నది. సమ్మె జరగటం, వెళ్లగొట్టటం, మళ్ళీ తీసుకోవటం, కాగితాలు చూడకపోవటం జరుగుతున్నది కనుక వెంటనే చేయటానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి : చివరి దశలో వుందని చెప్పాను. తొందరగానే చేస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : చివరి దశలో వుందన్నారు. reject చేసే దశలోనా, accept చేసే దశలోనా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : Board నుండి proposals finalise చేయటానికి చివరిదశలో వున్నాయి.

శ్రీ కె. నాగయ్య (గుంటూరు-1) : జాయింట్ పట్టాలు విడగొట్టటానికి ఎక్కువమంది సర్వేయర్స్ కావలసి వుంది. అందువల్ల ఎక్కువమందిని వేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : జాయింట్ పట్టాలు విడగొట్టటానికి సర్వేయర్స్ అవసరం వుంది. కాని దానికి మొదట volume of work మనకు తెలియాలి. వారు fees ఇస్తే ఎంత volume of work వున్నదో తెలుస్తుంది. అప్పుడు normal staff

చాలుతుందా లేక ఎడిషినల్ స్టాఫ్ వేయాలా అనేది ఆ applications ను బట్టి చేయటం జరుగుతుంది.

శ్రీ సి. బాలిరెడ్డి (పులివెందల): తాలూకాకు ఒక సర్వేయర్ వుండాలా లేక పంచాయితీ సమితికి ఒక్కొక్క సర్వేయర్ వుండాలా? సర్వే చేయాలంటే ఎంత fees కట్టాలి?

Sri N. Ramachandra Reddy: Separate Question may be put, Sir.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ): సబ్సిడీ వెల్స్ ఇస్తున్నారు. కాని సబ్సిడి వెల్స్ తీసికోవాలంటే single పట్టాలు కావాలి. కనుక joint పట్టాలను single పట్టాలుగా విడగొట్టటానికి తొందరగా చర్యలు తీసికొంటూరా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: ఈ విషయం అనేకసార్లు మనవి చేశాను. విడగొట్టాలనే ప్రభుత్వ ఉద్దేశం. దానిననుసరించే temporary గా land revenue difficulties ని remove చేయటానికి Pass books introduce చేయటం జరిగిందని మనవి చేశాను. వాటిని విడగొట్టుకోవాలనుకొన్నప్పుడు దానికి కావలసిన fees కట్టితే తొందరగా అవుతుంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం): ప్రతి తాలూకాకు ఒక సర్వేయర్ వున్నప్పటికీ చాలా అప్లికేషన్స్ రావటంవల్ల సంవత్సరాలతరబడి పని కావటంలేదు కనుక సర్వేయర్స్‌ను ఎక్కువ చేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?—

Sri N. Ramachandra Reddy: I do not have the information. I take the information and will see how much work is pending.

శ్రీ వి. సత్యనారాయణ (పెనుగొండ): జాయింట్ పట్టాలు తొలగించటానికి pass books introduce చేశామని మంత్రిగారు చెప్పారు. మొన్న pass books లో extent ఉదహరిస్తారు కాబట్టి ఆ basis ప్రకారం అప్పులు ఇస్తారా అని అడిగినప్పుడు ఇవ్వబడదని స్పష్టంగా చెప్పారా — ఇప్పుడు జాయింట్ పట్టాలను divide చేయటానికి సర్వేయర్స్‌ను అదనంగా వేస్తారా అంటే అందుకోసం pass books ఇచ్చామని అంటున్నారు. ఈ రెండు పరస్పర విరుద్ధంగా వున్నాయి. Pass book base చేసుకొని అప్పులు ఇవ్వటం సంభవిస్తే ఆలస్యం అయినా ఫరవాలేదని మంత్రిగారు భావిస్తున్నారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: మొన్న మనవిచేసింది అదే. ఇవాళ మనవి చేసింది అదే. Land revenue కట్టటానికి pass book system ఉపకరిస్తుందని చెప్పాను కాని తక్కావీస్ తీసికొనటానికి ఉపకరిస్తుందని నేను చెప్పలేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: డిప్యూటి సర్వేయర్స్ గ్రేడ్స్ రివైజ్ చేశామని అంటున్నారు. కాని దానిలో వున్న ఎనామలీస్‌ను రివైజ్ చేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: ఈ Grade II surveyors గురించి N. G. Os' association represent చేసింది. Upward revision కావాలని కోరారు కనుక ప్రత్యేకంగా Grade II విషయం ప్రభుత్వం ఆలోచనచేసి చర్య తీసికొంటుంది.

శ్రీ మహీమ్మద్ తహసిల్ (భద్రాచలం): ఏజన్సి ప్రాంతాలలో 3/4 వంతు భూములకు ఇప్పటివరకు పట్టాలు లేవు. అక్కడ survey జరపాలని చాలాకాలం నుండి చెప్పటం జరుగుతున్నది. మరి అందుకు ప్రత్యేకంగా ఎప్పుడు staff ఏర్పాటు చేస్తారో తెలియచేస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: అది ప్రభుత్వ ఆలోచనలో వుంది. The abolition of mutari and malguzari is also under the active consideration of the Government.

శ్రీ టి. వి. రాఘవులు: జాయింట్ పట్టాలు గలవారికి అప్పులు పొందే అవకాశం లేదని అంటున్నారు. Single పట్టాలు చేయటానికి చాలా రోజులు అవుతుంది కనుక అలాంటి అలవనామా తీసికొని అలాంటి అప్పులు పొందటానికి, సబ్సిడిలు పొందటానికి అవకాశం కలుగచేస్తారా ?

Sri N. Ramachandra Reddy : It is not possible.

SURVEY AND SETTLEMENT IN THE ZAMINDARI VILLAGES IN NELLORE DISTRICT.

1464—

* 2272 Q.— *Sri K. Guruswamy Reddy (Kangiri)*: will the hon. Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that a special department will be established to rectify the defects that occurred in

the Survey and Settlement in the zamindari villages of the State, with special reference to Nellore district; and

(b) if so, when?

Sri N. Ramachandra Reddy: (a) No, Sir. The rectification of defects if any, has to be attended to only by the existing machinery in the usual course.

(b) Does not arise.

శ్రీ. కె. గురుస్వామిరెడ్డి: సర్వే సెటిల్‌మెంటులో అవకతవకలు జరుగుతున్నవి. ఒక పట్టాలో ఒకనికి భూమి ఇస్తే మరొకరి పేరుతో జావి వుంటున్నది. అలాగే ఒకరికి వున్న భూములను మరొకరి పేరుతో పట్టాలు ఇవ్వటం—ఇలా జరుగుతున్నాయి. కొన్నిచోట్ల శాశ్వతంగా సాగు చేసుకొంటున్న భూములను సివాయ జమాలక్రింద వేశారు. ఇలాంటి అవకతవకలవల్ల వెంటనే steps తీసికోకపోతే వారు చాలా నష్టపడతారు కనుక వెంటనే ఆ ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: Representations వచ్చాయి. దానికి Press note ఇవ్వటం, time limit పెట్టటం, applications ను invite చేయటం జరిగింది. కాని నెల్లూరు జిల్లానుండి మాత్రం 7—11—1962 నాటికి 76 అప్లికేషనులు వచ్చాయి.

శ్రీ డి. శీతారామయ్య (మదనపల్లె): సర్వే సెటిల్‌మెంట్ విషయాల్లో రేట్స్ విధించటంలో చిత్తూరు జిల్లాలో చాలా అవకతవకలు జరిగాయి. ఇవన్నీ వున్నచోట కూడా existing machinery తోనే ఆ defects ను rectify చేస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: ఎసైన్‌మెంట్స్ హెచ్చుగా వున్నచోట చేస్తున్నారు, సర్వే సెటిల్‌మెంట్స్ హెచ్చుగా వున్నచోటకూడా చేస్తున్నారు. దానికి, దీనికి వేరే వేరే వ్యవధి ఇవ్వటము, అప్లికేషనులు తీసికోవటం జరిగింది. సాధ్యమైనంత త్వరలో వాటిని పరిష్కరించటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

శ్రీ ఎం. పిచ్చయ్య: జమిందారి రద్దు చట్టం సెక్షన్ 11(IV) క్రింద cases file చేసి సివాయి జమా సాగుదార్లకు పట్టాలు ఇవ్వవలసివుంది. కాని సెటిల్‌మెంట్ జరిగినప్పుడు లంచాలు ఇచ్చినవారికి పట్టాలు ఇచ్చి మిగిలిన భూములన్నీ రెవెన్యూకు బదిలీ చేశారు. ఆ భూములనుకూడ అంతకుముందు రికార్డు పరిశీలించి పట్టాలు ఇవ్వటానికి ప్రభుత్వానికి అభ్యంతరం ఏమిటి ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : I am not in a position to answer, లంచాలు ఇచ్చినవారికి అవుతుంది, మిగిలినివారికి కాలేదు అంటే.

శ్రీ ఎస్. వేమయ్య (పేకారావుపేట) : ఇచ్చిన time చాలలేదు, చాలా మందికి తెలియలేదు. చాలా గ్రామాలలో బౌండరీస్ కూడా పరిష్కారం కాకుండా వున్నాయి. కనుక special staff వేసైనా త్వరగా ఆ defects ను rectify చేయటమే కాకుండా మొత్తం బౌండరీస్ విషయాన్ని పరిష్కరించటానికి మిషనరిని ఏర్పాటు చేస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : వేరే డిపార్టుమెంటు సృష్టించటం సాధ్యంకాదు. Volume of work బట్టి normal staff తో కార్యక్రమం కొనసాగించటం జరిగింది. అది చాలక ఎడిషినల్ స్టాఫ్ కావాలనుకొన్నప్పుడు తప్పకుండా చేయవచ్చు.

శ్రీ ఎ. గురుస్వామిరెడ్డి : ఇప్పుడు ఈ survey settlement విషయంలో appeal చేసుకొనే అధికారము జనవరి 31 తేదీవరకే ఉన్నదని చెప్పారు దానిని ఇంకా కొంతకాలము పొడిగించడానికి అవకాశాలు ఉన్నాయా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఇదివరకు ఆరు నెలలక్రితం ఆ date అయిపోయిందనేది నా దృష్టికి తెస్తే ఆరు నెలలు ఇదివరకే extend చేయబడింది. ఇప్పటికి రెండు సార్లు extend చేశాము.

FRUIT TREES IN BANJAR LANDS.

1465--

* 2393 Q.— *Sri Y. Papi Reddy (Nallamanda)*: will the hon. Minister for Revenue be pleased to State:

(a) whether the Government propose to issue orders permitting the ryots to plant fruit trees in the banjar lands and vagu porambokes without any trees in the forest reserves and allow them to enjoy the yield; and

(b) if so, the names of the fruit trees proposed to be planted in that area ?

Sri N. Ramachandra Reddy: General instructions for permitting persons to raise fruit bearing trees or plantations for firewood etc. are already in force under B.S.Cs. 19 and 19-B on the Andhra side and under section

45 of the Hyderabad Land Revenue Act on the Telangana side. The competents Revenue officers can issue orders in individual cases. No orders of Government are required for the purpose.

(b) Does not arise.

శ్రీ కె. బాబూరావు (పోలవరం) : ఇప్పుడు మామూలుగా వ్యక్తులకు ఇచ్చే దానికన్నా, పంచాయితీలు ఆర్థికంగా పటిష్టంగా ఉంటాయి కాబట్టి, ప్రధానంగా పంచాయితీలకు ఇస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ కె. నాగయ్య : ఈ reserved forests లో కూడా పెంచుకోడానికి అనుమతి ఇచ్చేటట్లుగా instructions ఇచ్చారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : లేదండి.

శ్రీ వి. సత్యనారాయణ : పంచాయితీలకు preference ఇస్తామని మంత్రిగారు సెలవిచ్చారు. West Godavari జిల్లాలో నర్సాపురం తాలూకాకిచ్చినారు. పంచాయితీవారు కొబ్బరిమొక్కలు వేయడానికి permission కు పెడితే, దానిని త్రోసిపారేసి వ్యక్తులకే ఇచ్చారు. కనుక అటువంటి వ్యక్తులకు ఇవ్వకుండా, పంచాయితీకి preference ఇస్తాము అనే మాటను నిలబెట్టుకొంటారా ?

Sri N. Ramachandra Reddy: I do not know in that particular case. I take the information and will see under what circumstances preference was given to individuals more than to panchayats.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : మంత్రిగారు Board Standing Orders లో ఉన్నదని చెప్పారు. అది యథార్థము కాని చాలాచోట్ల రైతులు తమ పొలాలప్రక్కన ఉన్నచోట్ల వేసుకొంటే, penalties వేస్తున్నారు. వాటిని వేయకుండా instructions పంపిస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : Permission తీసుకొని వేసుకోవాలండి, లేకపోతే penalties వేస్తారు.

శ్రీ డి. సీతారామయ్య : ఫలవృక్షాలు వేసుకొనేదానికి అనుమతి ఇచ్చామని తెలియచేశారు. అదే సందర్భంలో కూరగాయలు వేసుకొనేదానికికూడా అనుమతి ఇస్తే బాగుంటుంది. ఆ విషయమై సెలవిస్తారా ?

Sri N. Ramachandra Reddy : That will have to be examined.

శ్రీ జి. సి. వెంకన్న : ఇప్పుడు మంత్రిగారేమో fruit trees వేసుకొనే దానికి అనుమతి ఇస్తామని అన్నారు. భూమి ఉన్నవారికి ఇస్తారా, భూమి లేనివారికి ఇస్తారా ? భూమి ఉన్నవారికి ఇస్తే, భూమి లేనివారికి ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా ? రెండవది. ఈ పంచాయితీలు ఆర్థికంగా వెనుకబడి ఉండేదానికంటే, పంచాయితీలను అభివృద్ధి చేసేదానికి ప్రత్యేకంగా పంచాయితీలకు ఇచ్చేదానికి ఆలోచిస్తారా ?

Sri N. Ramachandra Reddy : The question has already been answered......

ఒక గౌరవ సభ్యుడు : ఇప్పుడు పోరంబోకులలో గల fruit bearing trees పంచాయితీలకు నామకహ hand over చేశారు. కాని దాని ఫలసాయం Revenue Department వేలము వేయాలని చెప్పుతున్నారు. అలాగు కాకుండా పంచాయితీల వేలము వేసుకోడానికి అవకాశము కల్పిస్తారా ?

Sri N. Ramachandra Reddy: It is a matter of proprietory rights. If the proprietory rights are transferred, then the panchayats will be in a position to auction.

శ్రీ ఎస్. వేమయ్య : మంత్రిగారు చెప్పడంలో forests లో మాత్రం ఇది ఇవ్వడానికి వీలుపడదని చెప్పినట్లుగా తెలుస్తుంది. Forest lands లో కూడా కుమ్మరి cultivation క్రింద ఈ చెట్లు పెంచుకోవడం, ఆ మట్టిలో సాగుచేసుకోవడం, ఈ విధానం ఇంతకు ముందునుంచి కూడా ఉన్నది. ఇప్పుడు మంత్రిగారు చెప్పిన దాన్నిబట్టి, ఈ విధానాన్ని విరమించుకొన్నట్లైనా ?

Sri N. Ramachandra Reddy: I have no information on that point. I think that question may be put to the Minister in charge of forests.

INAM LANDS IN TELANGANA REGION.

1466—

* 3230 Q.— *Srimati Sumitra Devi* [*Put by Sri Rama Chandra Rao Deshpande* (*Narayankhed*)]: Will the hon. Minister for Revenue be pleased to state:

(a) the reasons for not issuing pattas to the holders of the lands called "Inam lands" in Telangana region to persons or cultivators who are in possession of the said lands and who are paying the tax regularly although it was assured in the Assembly by the former Revenue Minister (late Sri Kala Venkata Rao);

(b) when the inam holders will be issued pattas; and

(c) whether the inam landholders are eligible for subsidies and takkavi loans, etc.?

Sri N. Ramachandra Reddy: (a) and (b) The provisions of the Hyderabad Abolition of Inams Act, 1954 dealing with grant of ryotwari pattas etc., were kept in abeyance pending rectification of certain defects therein. The Government have since decided that in lieu of the existing Act, a new piece of legislation should be enacted. A Bill for the purpose is being drafted and in all probability it will be introduced in the July Session of the State Legislature. Pattas could be issued to the holders of inam lands only when the above legislation is enacted into law.

(c) For the present no please.

Sri Ramachandra Rao Deshpande: will the hon. Minister be pleased to state the nature of the defects that are to be rectified?

Sri N. Ramachandra Reddy: When the Bill was finalized during the regime of the Hyderabad Government, it was sent to the President for assent. The Planning Commission gave some suggestions. In the meanwhile some defects were also found. So, a comprehensive legislation is under the active consideration of the Government.

Sri S. Vemayya (*Buchhireddypalem*): Sir, may I know from what date it was kept in abeyance?

Sri N. Ramachandra Reddy: Some operative provisions of this Act were kept in abeyance. I do not know the exact date.

Sri Ramachandra Rao Deshpande: Sir, my question has not been answered. What were the defects or suggestions that were made by the Planning Commission?

Sri N. Ramachandra Reddy: The existing rule position is that all inam lands with the exception of religious and charitable inams and service inams including sethsindhis, niradi and baluka inams stand abolished and full land revenue is to be recovered from the inamdars thereof, and the provisions in respect of grant of ryotwari pattas to inamdars and also to the kabiz khadim permanent tenant, protected tenant and non-protected tenant and payment of compensation in respect of land in excess of 4½ family holdings taken over by Government, are kept in abeyance.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : దీంట్లో లోపము ఉన్నదని ఎప్పుడు కనుక్కొని abeyance లో పెట్టారు? దీనిని అమలు పరచడంలో technical ఇబ్బంది మాత్రమే ఉన్నదా లేక financial గా చిక్కు వచ్చిందా? అ భూమి ఎవరి స్వాధీనంలో ఉన్నదో వాళ్ళకు Government loans ఇచ్చే అవకాశం కల్పిస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : Loans ఇవ్వడానికి సాధ్యంకాదని అప్పుడే మనవి చేశాను, Financial difficulties ఏమీలేవు. Legal complications మొదలైనవి ఉన్నాయి. వాటిని తీసివేయడానికి ఆలోచిస్తున్నాము.

Sri S. Vemayya: Will the Government consider the desirability of expediting the issue in consultation with the Planning Commission, as otherwise the poor ryots would be put to hardship?

Sri N. Ramachandra Reddy: Yes, Sir. The matter is being attended to.

RURAL COMMUNICATIONS AND ROADS IN KURNOOL DISTRICT.

1467—

* 1383 Q.— *Sri E. Ayyapu Reddy (Midthur):* will the hon. Minister for Planning be pleased to state:

(a) the amount allotted to Kurnool district during the financial year 1961-62 for rural communications and roads; and

(b) the amount allotted to the panchayat Samithis in the district for village road works?

The Minister for Planning (Dr. M. ChennaReddy): (a) Rs. 9,36,153/-

(b) Under the scheme, Roads-in-village plans in 1961-62, an amount of Rs. 1,53,370/- was allotted to Kurnool district. The amount was equally distributed among all the Blocks at the rate of Rs. 6,135/- per Block.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి : ఒక్కొక్క బ్లాకుకు ఆరువేల రూపాయలు పంచిపెడితే. ప్రభుత్వదృష్టిలో ఆ డబ్బుతో ఎంతమాత్రం రోడ్ వేసేడానికి వీలుంటుందని తెలుసుకోవచ్చునా ?

డాక్టర్ యం చెన్నారెడ్డి : రోడ్ వర్క్సతోనాలుగైదురకాల స్కీములున్నవి. వారు ప్రశ్న - బి – లో ఏ స్కీముగురించి అడిగారో, దాని సందర్భాన ఒక లక్షా 53 వేల రూపాయలు ఉన్నవి. మొత్తము జిల్లాకు 9 లక్షల 36 వేల రు.లు ఉన్నవి.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి : 9 లక్షల రు.లు జిల్లాపరిషత్‌కు ఇస్తున్నారు. ఆ డబ్బు ప్రతిఒకబ్లాకుకు జిల్లాపరిషత్ వారు పంచిపెడుతున్నారు. ఆ పంచిపెట్టటంలో ఒక్కొక్క సమితికి 30 వేల రు.లకంటె ఎక్కువరావటంలేదు. ఆ 30 వేల రూపాయలు ఆబ్లాకులో నాలుగైదు గ్రామాలకు పంచిపెట్టినపుడు ఒక్కొక్క గ్రామానికి 10, 12 వేల రు.లకంటె ఎక్కువ రావటంలేదు. ఆడబ్బుతో ఏరోడ్ కూడ పూర్తి కాకుండా ఉంది. జిల్లా అంతటకు ఒకేమొత్తం కేటాయించి, దానికి ప్రత్యేకంగా

ఒక ఇంజనీర్‌ను ఏర్పాటుచేసి రూరల్ కమ్యూనికేషన్స్ డెవలప్‌మెంట్‌కోసం ప్రభుత్వం ఏదైనా ప్రయత్నం చేస్తుందా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు పంచాయితీ సమితుల వరకే చెప్పినారు. పంచాయితీల లెఖ్ఖచెబితే — కర్నూలు జిల్లాలో 906 పంచాయితీలు ఉన్నవి. వాటన్నింటికి పంచిపెడితే ఒక్కొక్క గ్రామానికి వెయ్యి రూపాయలు మాత్రమే దొరుకుతున్నవనికూడ చెప్పవచ్చును. ఏమైనా — ఈ మొత్తం సరిపోదంటే — దానిని ప్రభుత్వం అంగీకరించటానికి సిద్ధంగా ఉన్నది. వీలైనంత వరకు అధికంగా ఇవ్వటానికి ప్రభుత్వం ప్రయత్నంచేస్తుంది. కాని ఇప్పుడున్న డబ్బులో మాత్రం అన్ని పంచాయితీసమితులకు పంచిపెట్టడం జరగదు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జిల్లాపరిషత్‌లో ఉన్నాడు. ఆయనక్రింద కొంత స్టాఫ్ ఉంది. ఆ సమితి, ఈ సమితి అనికాకుండా, ఆ జిల్లాలో కొన్ని ప్రత్యేకమైన రోడ్స్ తీసుకొని, ఆ డబ్బు యొక్క పరిమితిలో గౌ. సభ్యులు చెప్పిన ధోరణిలోనే ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ద్వారా, యీ పని అంతా జరుపబడుతున్నది.

శ్రీ సి. బాల్‌రెడ్డి : ఎలాట్‌చేసిన మొత్తంలో ఎంత ఖర్చయినది ? ప్రారంభించిన రోడ్స్ అన్నీ పూర్తయినవా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : ఈ 9 లక్షలలో 22 వేల రు.లు మిగిలినవి. మిగిలిన మొత్తమంతా ఖర్చయినది. ప్రారంభించిన రోడ్స్ అన్నీ పూర్తికాలేదుకాని, అనుకొన్న పనులన్నీ పూర్తి అయినవి.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : అధ్యక్షా, ఈ సమితులకు ఇస్తున్నడబ్బు, ఇదివరకు ఉన్న రోడ్స్ మెయిన్‌టెనెన్స్‌కే సరిపోవడంలేదని ప్రభుత్వానికి అనేక పర్యాయాలు రిప్రజంటేషన్ చేయటం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకొని ఎక్కువ కేటాయింపులు చేస్తారా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : వెనకటి జిల్లాబోర్డ్ రోడ్స్ మెయిన్‌టెయిన్ చేసే సమస్య — నిజంగా ఒక పెద్దసమస్యగానే ఉంది, దానికి ఇదివరకు మామూలుగా 25 లక్షలు, 30 లక్షలు ఇచ్చేది, గతసంవత్సరం 45 లక్షల రు.లు ఇవ్వబడినవి. అంతేగాకుండా, ఫైనాన్స్ కమీషన్‌వారు ఇచ్చిన 50 లక్షల మొత్తంలో పి. డబ్ల్యు. డి. రోడ్స్‌రయే కాకుండా, వీటికికూడ డబ్బు ఇప్పించాలనే ఆలోచన ప్రభుత్వదృష్టిలో ఉంది. వీలైనంతవరకు అధికమొత్తాలు ఇవ్వటానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదనిమాత్రం మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య : ఇచ్చిన కొద్ది మొత్తాలుకూడ సక్రమంగా ఖర్చుగావటంలేదు. పంచాయితీసమితి సూపర్‌వైజర్సుక్రింద జరిగే పనులు సక్రమంగా

లేవు. కాబట్టి ఆ రోడ్స్ హైవేస్ అసిస్టెంట్ ఇంజనీర్ గారి ఆధ్వర్యమున జరిపించే దానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : గౌ. సభ్యులు చెప్పిన మొదటివిషయం ఒప్పు కొంటే - రెండవ విషయం - ఏమిటనే ప్రశ్న ఉదయిస్తుంది. కాని, వారు చెప్పిన మొదటి విషయం ఒప్పుకొనేది కాదు. ఇవి సక్రమంగా జరగటంలేదనేమాట వారు అక్రమంగా చెబుతున్నారని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ యస్. ఆర్. దాట్ల : (అత్తిలి) అధ్యక్షా, ఇస్తున్న డబ్బు సరిపోవటంలే దనేది మంత్రిగారుకూడ అంగీకరించారు. సంతోషము. ఇచ్చేదికూడ అవసరంబట్టి ఇవ్వటంలేదండి. ఉదాహరణకు అత్తిలి పంచాయితీ సమితిలో 32 మైళ్ళ పొడుగు రోడ్ ఉంటే, దానికి 20 వేలు ఇచ్చారు. తాడేపల్లిగూడెం పంచాయితీసమితిలో ఒకమైలు రోడ్ ఉంటే, దానికికూడ 20 వేలు ఇచ్చారు, జనాభాబట్టి కాకుండా, అక్కడి రోడ్సయొక్క అవసరంబట్టి ఆ డబ్బు పంపకం చేయిస్తారా ?

డాక్టర్. యం. చెన్నారెడ్డి : రోడ్సయొక్క అవసరంబట్టి పంపకంచేసే విష యాలు — ఆ జిల్లాలో ప్రతి పంచాయితీసమితిలో జరిగే రోడ్సనంగతి — జిల్లా పరిషత్ వారికి, జిల్లాపరిషత్ లో ఉన్న స్టాండింగ్ కమిటీకి వదలిపెట్టబడింది. కర్నూలు జిల్లాకు 4 లక్షల, 4 వేల, 584 రు. ఇస్తే, విశాఖజిల్లాకు ఒక లక్షా 7 వేలు, శ్రీకాకుళంజిల్లాకు 2 లక్షల 7 వేలు — ఇచ్చారు. ప్రతిజిల్లాకు సగటున ఇంత అని చెప్పకుండా, ఆ యా జిల్లాలోవున్న రోడ్స దృష్టిలో పెట్టుకొని, ఆ రోడ్స యొక్క మైలేజ్ ని దృష్టిలోపెట్టుకొని డబ్బు ఇవ్వబడుతున్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. వెంకటస్వామి (పరుచూరు) : అధ్యక్షా, కర్నూలు జిల్లాలో కె. సి. కెనాల్ ప్రాంతంలో — ఆళ్ళగడ్డ, కోయిలకుంట్ల తాలూకాలలో ట్రాన్స్ పోర్టు ఫెసిలిటీస్ లేక, రోడ్సనరిగా లేక, రైతులు చాలా ఇబ్బందిపడుతున్నారు. అందువల్ల వారు ప్రతిబస్తాకు ఎరువులకు రూపాయి, రూపాయిన్నర ఆదనంగా ట్రాన్స్ పోర్ట్ కు ఖర్చుపెట్టవలసివస్తున్నది. కాబట్టి కె. సి. కెనాల్ ప్రాంతంలో ప్రత్యేకంగా అదనపుగ్రాంటు ఇచ్చి అక్కడ రోడ్స ఏర్పాటు చేయిస్తారా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : ఏ ప్రాంతంలో అధికంగా డబ్బు ఖర్చుపెట్టాలనేది ఆ యా జిల్లాపరిషత్ వారు ఆలోచించినపుడు, గౌ. సభ్యులు చెప్పిన విషయాలు కూడ వారు దృష్టిలో పెట్టుకొంటారనేదాంట్లో సందేహం లేదు. ప్రత్యేకంగా కర్నూలుజిల్లాకు 9 లక్షలుకంటె ఇంకా అధికంగా డబ్బు ఇవ్వబడింది. నిన్నకూడ ప్రత్యేకంగా ఒక రోడ్ కు - కర్నూలుజిల్లాకు డబ్బు ఇవ్వబడింది. ఇంకా ఎక్క డైనా డబ్బు మిగిలిఉంటే, అవసరం ఉన్నటువంటి జిల్లాకు ఇవ్వటం జరుగుతుంది.

ఏ జిల్లావారు ముందుకు వస్తున్నారో ఆ జిల్లావారికి ఇవ్వటం జరుగుతుంది. కర్నూలుజిల్లా చాలా ముందుకు వస్తున్నది. అందుకని నిన్నకూడ ఒకరోడ్ కు కర్నూలుజిల్లాకు డబ్బు ఇవ్వబడిందని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. సత్యనారాయణ : విలేజ్ రోడ్స్ విషయంలో స్థానికప్రజలు శ్రమదానం యివ్వడానికి ముందుకు వస్తుంటే, ఆ కంట్రాక్ట్ పంచాయితీలకుఇస్తున్నారా? లేక ప్రయివేటు వ్యక్తులకు ఇస్తున్నారా ? చింతలపూడి తాలూకాలో ప్రగడవరం పంచాయితీ - తాము రోడ్డు వేసుకొంటామంటే పంచాయతీసమితి ప్రయివేట్ కంట్రాక్టుకు ఇచ్చారు. ఈవిధానం మారుస్తారా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : ఎక్కడైతే పంచాయితీవారు ముందుకు వస్తారో వారికి ఇవ్వటం అన్నది వుంది. పంచాయితీవారు ముందుకు రానిచోట వేరే వారికి యివ్వటం జరుగుతుంది. గౌ. సభ్యులు చెప్పినవివరాలు తర్వాత నాదృష్టికి తెస్తే కనుక్కొంటాను. దానినిగురించి ఇప్పుడు నేను ఏమీ చెప్పలేను.

శ్రీ యం. పిచ్చయ్య : ఒక పదిమైళ్ళ రోడ్ ఉన్నదనుకోండి. పి. డబ్ల్యు. డి. వారు 7 మైళ్ళు రోడ్ వేసినతర్వాత — అక్కడ సమితి ఏర్పడితే — మిగతా మూడుమైళ్ల రోడ్ ఆ సమితికి అప్పగిస్తున్నారు. సమితియొక్క ఆర్థికపరిస్థితి ఆ మూడుమైళ్ళ కొత్తరోడ్ నిర్మించటానికి తగినవిధంగా లేదు. సగానికిపైగా, మూడువంతులు పి. డబ్ల్యు. డి. వారు పూర్తిచేసిన రోడ్ సమితులకు ఇచ్చినపుడు అదనంగా డబ్బు కేటాయించి ఆరోడ్డు పూర్తిచేయించే పద్ధతిగాని - లేక - పి. డబ్ల్యు. డి. యే ఆ రోడ్డు పూర్తిగా వేసినతర్వాత సమితులకు ఇచ్చే పద్ధతి కాని — అనుసరించడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : ఆ విధంగా అసంపూర్తిగా వున్న రోడ్సుకు జిల్లాపరిషత్, పంచాయితీసమితుల వద్దనున్న డబ్బు ఖర్చుపెడితే అవి పూర్తి చేయడం సాధ్యమవుతుంది. వీలైనంతవరకు అదనపుమొత్తాలు ఇప్పించటానికి డిపార్టుమెంట్ ప్రయత్నం చేస్తున్నసంగతి ఇదివరకే మనవిచేశాను.

శ్రీ జి. సి. వెంకన్న : పంచాయితీ సమితులకు ఇస్తున్న ఇంటర్నల్ రోడ్స్ గురించే ఎవరికీ తగాదాలేదు. ఇదివరకు జిల్లాబోర్డుకు చెందిన రోడ్స్ - 70, 80 మైళ్ళు రోడ్స్, పంచాయితీ సమితులక్రింద ఉన్నవి. పంచాయితీసమితికి 12 వేలు, 18 వేలు ఇస్తున్నారు. ఆడబ్బు దేనికీ చాలదు. పంచాయితీసమితులకు అందుకు తగిన ఆర్థికస్తోమత లేదుకాబట్టి ఆరోడ్స్ హైవేస్ డిపార్ట్ మెంట్ కు ఇవ్వటానికి ప్రయత్నం చేస్తారా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : హైవేస్‌వారు — వారికి వున్న శక్తిబట్టి, అవకాశంబట్టి తీసుకోవటం జరుగుతుంది. వీలైనంతవరకు ఆ రోడ్స్ హైవేస్‌కు అప్పగించటానికి పంచాయితీసమితి, జిల్లాపరిషత్ ల పక్షాన ప్రభుత్వం ప్రయత్నంచేస్తున్నది. హైవేస్‌డిపార్ట్‌మెంట్‌తో సంప్రతింపులు జరుపుతున్నది. వీలైనంతవరకు హైవేస్‌కు రోడ్స్ అప్పగించడానికి ప్రయత్నం చేస్తుంది.

శ్రీ ఆర్. సత్యనారాయణ : అధ్యక్షా, విశేష్ రోడ్స్‌కొరకు పంచాయితీ సమితులకు 61 — 62 లో 6 వేల రు.లు 63—64 లో 3 వేల రు.లు ఇచ్చారు. 6 వేల రు లు ఇవ్వటానికి ప్రయత్నం చేస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి : 62—63 లో 3 వేల రు.లు ఇచ్చారన్నది సరైంది కాదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ఎలాంటిరోడ్స్ హైవేస్‌వారు తీసుకొంటారు · అందుకు ఏమైనా ప్రిన్సిపుల్స్ లేదవున్ చేశారా ? లేక ఏరోడ్ పడితే ఆరోడ్ తీసుకోవటమేనా ? ఆ రోడ్స్‌యొక్క పొడువుబట్టి తీసుకొంటారా?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : అవునండి. ఆ రోడ్స్‌యొక్క పొడవు — హైవేస్ వారు ఆ రోడ్స్ తీసుకొనేవిషయంలో కన్‌సిడర్ చేస్తారు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి : ఇప్పుడు ఉన్నస్కీము ప్రకారం యీ సంవత్సరం వేసిన రోడ్ మరో సంవత్సరానికి అంతర్ధానమైపోయి, దానికోసం వెచ్చించిన డబ్బుఅంతా నిరుపయోగం అవుతున్నదన్న అభిప్రాయం ఉంది. కనుక ఈ రూరల్ కమ్యూనికేషన్స్‌కు ప్రతిజిల్లాకు ఒక కాంప్రహెన్సివ్‌స్కీము తయారుచేసి, రోడ్స్ వేసినతర్వాత, వారి మెయిన్‌టెనెన్స్‌కొరకు ప్రతి సంవత్సరం కొంతడబ్బు ఎలాట్‌మెంట్ చేసేదానికి ప్రభుత్వం ఆలోచిస్తారా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : అధ్యక్షా, నిజానికి శక్తికి మించినన్నిరోడ్స్ అక్కడి ప్రతినిధులయొక్క వత్తిడివల్ల అధికంగా తీసుకోవడంవల్ల ఈ రోడ్స్ అంతర్ధానం అయ్యేపరిస్థితులు రావటానికి అవకాశాలు ఉన్నవి. కాని, అన్నిరోడ్స్ అంతర్ధానం అవుతున్నవన్నమాట మాత్రం ప్రభుత్వం అంగీకరించదు. అక్కడ ఉన్న డబ్బు పరిమితిలో సంపూర్ణంగా రోడ్స్ నిర్మించుకోటానికి తగిన రోడ్స్‌నే అక్కడ జిల్లా పరిషత్‌వారు, సమితివారు తీసుకొని పూర్తిగా నిర్మించటానికి యీ గౌరవసభ్యులు తమ పలుకుబడిని అక్కడ వినియోగించవలెనని కోరుతూఉన్నాను.

PANCHAYATS NOT HAVING TAX-COLLECTION IN NELLORE DISTRICT.

1468—

* 2181 Q.— *Sri S. Vemayya*: Will the hon. Minister for Planning be pleased to state:

(a) the names of the village panchayats in which there was no tax collection for the last two years and above in Nellore district; and

(b) the reasons for non-collection of taxes, if any?

Dr. M. ChennaReddy: (a) A Statement showing the names of Panchayats in which there was no tax collection for the last two years and above is placed on the Table of the House.

(b) Lack of interest on the part of the Presidents of Panchayats and factions in the villages are main reasons for non-collection of taxes.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

Nellore District:

S. No.	Name of the Panchayat which failed to collect taxes for the last two years and above.	Name of the taluk	Reasons for failure to collect the taxes.
1	2	3	4
1.	Allipuram	Nellore	Lack of interest on the part of the President of Panchayat.

(1)	(2)	(3)	(4)
2.	Chintareddipalem	Nellore	Lack of interest on the part of the President of Panchayat.
3.	Kudithipalem	do.	do.
4.	Nellore Bit II	do.	do.
5.	Peddacherukuru	do.	do.
6.	Pottepalem	do.	do.
7.	Vaviletipadu	do.	do.
8.	Kondayapalem	do.	do.
9.	Sydapuram	Rapur	do.
10.	Gilakapadu	do.	do.
11.	Thumaya	do.	do.
12.	Dugganta	do,	do.
13.	Tummalatalupur	do:	do,
14.	Jogipalli	do.	do.
15.	Pokkandla	do.	do.
16.	Ananthamadugu	do.	do.
17.	Gokula Brundavanam	do.	do.
18.	Siddavaram	dd.	do.
19.	Kommipadu	do.	do.

(1)	(2)	(3)	(4)
20.	Pothegunta	Nellore	Lack of interest on the part of the President of Panchayat.
21.	Cheekavolu	do.	do.
22.	Jorepalli	do.	do.
23.	Palur	do.	do.
24.	Pangili	do.	do.
25.	Rapur	do.	do.
26.	Bitragunta	Kavali	do.
27.	Anemadug	do.	do.
28.	Zonnabada	Kovur	Factions in the village.
29.	Vangallu	do.	do.
30.	Allampadu	Udayagiri	do.
31.	Brahmanapalli	do.	do.
32.	Chenchulur	do.	do.
33.	Kampasamudram	do.	do.
34.	Kondayapaelm	do.	do.

(1)	(2)	(3)	(4)
35.	Yerukollu	Udayagiri	Lack of interest on the part of the President of Panchayat.
36.	Rachavaripalli	do.	do.
37.	Chakalakonda	do.	do.
38.	Ganeswarapuram	do.	do.
39.	Gundupalli	do.	do.
40.	Garimanapenta	do.	do.
41.	Krishnampalli	do.	do.
42.	Kothapet	do.	do.
43.	Kancheruvu	do.	do.
44.	Maramreddipalli	do.	do.
45.	Nemaldinne	do.	do.
46.	Varikuntapadu	do.	do.
47.	Atmakur	Kandukur	do.
48.	Chemmidithipadu	do.	do.
49.	Nidupalem	do.	do.
50.	Ammavaripalem	do.	do.
51.	Voletivaripalem	do.	do.
52.	Kallavalla	do.	do.
53.	Dharmavaram	do.	do.

(1)	(2)	(3)	(4)
54.	Kotapadu	Kandukur	Lack of interest on the part of the Preidcnt of Panchayat.
55.	Mekapadu	do.	do.
56.	Palavaram	Darsi	do.
57.	Bhotlakanupur	Venkatagiri	do.
58.	Bheemavaram	do.	do.
59.	Chapalapalli	do.	do.
60.	Chilamanur	do.	do.
61.	Chintagunta	do.	do.
62.	Devulapalli	do.	do.
63.	Jayampu	do.	do.
64.	Kamakur	do.	do.
65.	Karaballavolu	do.	do.
66.	Kotambedu	do.	do.
67.	Hadhavayapalem	do.	do.
68.	Marlagunta	do.	do.
69.	Mopur	do.	do.
70.	Paravolu	do.	do.
71.	Punnepalli	do.	do.
72.	Vallivedu	do.	do.

(1)	(2)	(3)	(4)
73.	Vembulur	Venkatagiri	Lack of interest on the part of the President of the Panchayat.
74.	Palamkota	do.	do.
75.	Somasanigunta	do.	do.
76.	Akkarapaka	Suullurpet	do.
77.	Chamdiasikuppam	do.	do.
78.	Irakam	do.	do.
79.	Karur	do.	do.
80.	Kallur	do.	do.
81.	Kudiri	do.	do.
82.	Koradi	do.	do.
83.	Konduru	do.	do.
84.	Kotapolur	do.	do.
85.	Makbattu	do.	do.
86.	Thogaramudi	do.	do.
87.	Graddagunta	do.	do.
88.	Yekasiri	do.	do.
89.	Mallam	do.	do.
90.	Chillamur	do.	do.

(1)	(2)	(3)	(4)
91.	Guradagalikothapalem	Sullurpet	Lack of interest on the part of the President of the Panchayat.
92.	Kogili	do.	do.
93.	Rangavathapuram	do.	do.
94.	Suggupalli	do.	do.
95.	Tanayali	do.	do.
96.	Dama Nellore	do.	do.
97.	Valagala Ponnur	do.	do.
98.	Uggumudi	do.	do.
99.	Yekollu	do.	do.
100.	Kurugonda	Gudur	do.

శ్రీ ఎస్. వేమయ్య : Table మీద పెట్టినదానిలో 29 వ item లో వంగల్లు factions ఉన్నందువల్లనని అంటున్నారు. May I know the nature of the factions, how long they are in existence and the period from which there is no collection of tax.

Dr. M. Chenna Reddy: The nature of factions vary from village to village. As there is no specific village about which I can speak, I cannot speak of the specific date, or the nature or development of factions and their coming in the way of collections. I only mentioned in very general terms of the possible causes that are happening. If the hon. Member is interested in any

particular village, the specific details concerning that village will be obtained and the hon. Member will be informed about them.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : Table మీద పెట్టిన list లో factions in the village అని, వంగల్లు, ఒక village మాత్రమే ఉన్నది. మిగతా అన్నిటికి Lack of interest on the part of the Presidents of Panchayats అని ఉన్నది. Presidents క్రొత్తవారు కావచ్చు, వారికి ఉత్సాహం ఉండకపోవచ్చు. కాని ప్రతి area లో Extension officers వుంటున్నారు. వారు వెళ్ళి ఆ presidents కు interest కలుగజేసి, పంచాయితీలు ఏమైనా కార్యక్రమాలు చేయాలని చెప్పి, వాటికి డబ్బుకూడ అవసరమని taxes collection ప్రారంభించాలి. అటువంటప్పుడు Extension officers వెళ్ళి supervise చేసి వారికి సలహాలు యిచ్చి ఎందుకు వసూలుకు పూనుకొనేటట్లు చేయలేకపోతున్నారో మంత్రిగారు తెలివిస్తారా ?

డా. ఎమ్. చెన్నారెడ్డి : Interest వుండడంవల్ల పని జరగడం అనేది ఒకటి. Officers suporvise చేసి సలహాలుయిచ్చి వారిని ఆ పని చేయించడానికి ప్రోత్సాహపరచడము లేక చివరకు బలవంతపరచడము అనేది మరొకటి. ఈ రెండు కలిపి మనం ఏ సమస్యనైనా ఆలోచించవలసి వుంటుంది. గౌరవసభ్యులు చెప్పిన ధోరణి ప్రభుత్వం అవలంబిస్తున్నది. వీలైనంతవరకు Extension officers పోయి వారిని ప్రోత్సాహపరచడం, వారికి సలహా యివ్వడం జరుగుతోంది. దాని పర్యవసానంగా వచ్చిన ఫలితాలు మనవిచేస్తాను. మన రాష్ట్రంలో వుండే మొత్తం పంచాయితీలలో 1960–61 లో cent percent collection యిచ్చినటువంటివి, 1891 పంచాయితీలు వుంటే 1961–62 కు 2,888 పంచాయితీలు అయినాయి. 1960–61లో 50% కన్న అధికంగా వసూలు అయినవి 8,873, ఇప్పుడు 4,589 అయినాయి. కాబట్టి ఆ procedure జరుగుతున్నది. దాని ఫలితాలుకూడ కనబడుతున్నాయి.

శ్రీ సి. బాలిరెడ్డి : ఈమధ్య రోడ్లు పూర్తి చేసుకొనేదానికి ఎవరైనా స్థలం యివ్వకుండా వుంటే మేము నిర్బంధం చేయడంలేదని మంత్రిగారు తెలివిచ్చారు. అదేవిధంగా పన్నుకూడ ఎవరైనా యివ్వడంలేదు అని చెపితే వారిని నిర్బంధం చేయకూడదా ? లేక ఏదైనా చర్య తీసుకునేదానికి అనుమతిస్తారా ?

డా. ఎమ్. చెన్నారెడ్డి : నిర్బంధం చేసే అవకాశాలు వున్నాయి. వారిని మొదలు ప్రోత్సాహపరచడం, నచ్చచెప్పడం యివన్నీ అయిపోయిన తరువాత నిర్బంధం చేయడంకూడ వున్నది. దానికి Andhra Act లో 8 సంవత్సరాలవరకు గడువు యిచ్చి అప్పటికికూడ కాకపోతే Executive authority మీద surcharge చేసే అధికారంకూడ వున్నది. Executive authority మీద నిర్బంధం జరుగుతుంది,

Surcharge అవుతుంది అన్నప్పుడు తప్పనిసరిగా అతను tax payers మీద కూడ ఆవిధమైన నిర్బంధ పద్ధతులు అవలంబించడానికి పూనుకుంటాడు. అవన్నీ యిందు లోనే వున్నాయి.

శ్రీ ఎస్. వేమయ్య: 100 గ్రామాల list Table మీద పెట్టారు. ప్రతి గ్రామంలో lack of interest అన్నారు. ఒక్క గ్రామంలోనే తగాదాలతో కాలేదు అన్నారు. ఆ ఒక గ్రామానికి ఫోగట్టా వుంటే చెబుతారా? 100 గ్రామాలలో lack of interest తో వున్నదని భావించాల్సిందేనా?

డా. ఎమ్. చెన్నారెడ్డి: అవును. కొన్ననాడ అనే గ్రామంలో factions in the village అని వ్రాసి వుంది. దానితోపాటు వంగల్లు. ఆ రెండు గ్రామాలలో ఆ విధంగానే వున్నాయి. ఇప్పుడు ఏ రకంగా వున్నాయో, ఎంత intensive లో వున్నాయో, ఏ ధోరణిలో వున్నాయనేది యిప్పుడు ఆ వివరాలు లేవు. గౌరవ సభ్యులు కావాలంటే తెప్పించి వారికి అందజేస్తాను.

VATHANDARS OF VILLAGES

1469—

* 3046 Q.—*Sri M. R. Mohan Rao* (Dendulur):—Will the hon. Minister for Planning be pleased to state:

(a) whether the Vathandars of any villages are still having membership in any of the Panchayats, Panchayat Samithis or Parishads while holding their posts against the provisions of the Panchayat Samithis and of Zilla Parishads Act;

(b) if so, the reasons why the Government are overlooking the holding of such posts;

(c) whether the Government will take immediate action to see that they do not hold such posts; and

(d) whether a list of the Panchayats, Panchayat Samithis and Zilla Parishads in Telengana in which Vathandars are holding offices will be placed on the Table of the House?

Dr. M. Chenna Reddy:—(a) It is not possible to give the number of Vathandars of villages having membership of Panchayats, Panchayat Samithis or Zilla Parishads against the provisions of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act 1959 so this involves collection of information from 5000 Panchayats in the Telengana area and it may take quite a long time to collect the data.

(b) Does not arise.

(c) If any specific instance is brought to the notice of Government, immediate action will be taken. Further instructions have been issued to the District Panchayat Officers to take steps to declare the seats held by disqualified persons vacant.

(d) This does not arise in view of the answer to (c) above.

శ్రీ ఎన్. మోహనరావు : B.D.O's అంతా దీనికి సంబంధించిన note put up చేశారు. Action తీసుకోవలసివచ్చేటప్పటికి ఆగిపోయింది. వీరంతా కాంగ్రెసుపార్టీకి సంబంధించినవారు కాబట్టి పార్టీదృష్ట్యా నష్టం వస్తుందనే ఉద్దేశ్యంతో ఆపివేయడం జరిగింది అని అనుకోవడం జరుగుతోంది. అది వాస్తవమేనా? దీనిపైన District Panchayat Officers కు instructions యిచ్చాము అంటున్నారు. అది ఎప్పటికి పూర్తిచేస్తారో దానికి సంబంధించిన విషయం చెప్పమని కోరుతున్నాను.

డా. ఎమ్. చెన్నారెడ్డి : కాంగ్రెసు పార్టీకి సంబంధించినది కాబట్టి చేయడం లేదని ఎక్కడో అనుకుంటున్నారు అని గౌరవ సభ్యులు చెప్పడం సమంజసం గాని, సబబు గాని కాదు. ఏదైనా specific instance వారు యివ్వగలిగితే తప్పకుండా, కాంగ్రెసుపార్టీ కావచ్చు, కమ్యూనిస్టుపార్టీ కావచ్చు, వెంటనే action తీసుకుంటాము. Act కు వ్యతిరేకంగా వుండేటప్పుడు వెంబడే అక్కడ వుండే ప్రత్యర్థులు ఆ concerned officers notice కు తీసుకురావడానికి అవకాశాలు వున్నాయి. వతందారులు అంటే–స్వయంగా వతందారులు అనికాదు. వారు పనిచేయకుండా వుంటే వారు nominee ని appoint చేయకుండా వుంటే illegal కాదు. వతందారులు గాని, వారి భాగస్థులుగాని, ఎవరైనా అందులో వున్నప్పుడు ఆ విధమైన impression జనసామాన్యానికి గాని, గౌరవసభ్యులకు గాని కలిగితే వారికి Act ఏమీ సహాయం చేయజాలదు.

KANITHI AND PAVVADA BLOCKS OF VISAKHAPATNAM DISTRICT.

1470—

* 753 (2703-A) Q:–*Sri K. Sreerama Murthy: (Kanithi)* Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

(a) whether a scheme from Sarada waters from a point near Anakapalle is under consideration of the Government to improve the Kanithi and Pavvada blocks of Visakhapatnam district; and

(b) if not, will the hon. Minister order investigation for a Project which will improve the position of the above backward blocks from their present backward condition?

[*The Minister for Agriculture deputised the Minister for Irrigation and Power and answered the questions.*]

The Minister for Agriculture (Sri A. Balarami Reddy):—(a) & (b) : There is no such scheme under contemplation in Waltair Circle. However, the concernerd authorities have been directed to report the feasibility of diverting the flood waters of Sarada to Kanithi and Pavvada blocks to dispose off the excess waters of Kondakerlava of Sarada system and for bringing in additional ayacut under cultivation.

శ్రీ కె. శ్రీరామమూర్తి: మంత్రిగారు చెప్పిన విషయాలు మాకు సంతోషకరంగా వున్నాయి. మరొక విషయం వారి దృష్టికి తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నాను. మేఘాద్రిగడ్డ విషయం ఈమధ్య floods time లో రామచంద్రా రెడ్డి గారు వచ్చినప్పుడు చూచారు. ఆ రిపోర్టు ప్రభుత్వానికి అందచేసినట్లుగా తెలిసినది. ఇది తప్పనిసరిగా పరిశీలించి త్వరలోనే మేఘాద్రిగడ్డ దగ్గర diversion చేస్తే అక్కడ జరిగేటటువంటి submersion తప్పిపోవడమే కాకుండా Irrigation కు కూడ ఃనికి వస్తుందని అందులో సూచించబడింది. Minor irrigation sources అసలే లేనటువంటి మా కణితి బ్లాక్‌లో అది చాల వుపయోగపడుతుందని వారి

దృష్టికి తీసుకువస్తున్నాను. అది త్వరలో చేయించడానికి చర్యలు తీసుకోమని వారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : అక్కడ వుండేటటువంటి ఇంజనీర్లను దీనిని పరిశీలన చేసి గవర్నమెంటుకు నివేదికను పంపించమని ఉత్తరువులు చేయడం జరిగింది.

RURAL ELECTRIFICATION IN SRUNGAVARAPUKOTA TALUK

1471:—

* 770 (2731) Q:-*Sri G. Dharma Naidu (Srungavarapu-Kota) :* Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(a) the number of villages from which applications have been submitted to the Government for rural electrification in Srungavarapukota taluk, Visakhapatnam district during the years 1960-61 and 1961-62, respectively; and

(b) the villages therein that have been provided with electricity ?

Sri A. Balarami Reddy: (a) The matter relates to Andhra Pradesh State Electricity Board. The number of villages from which applications have been submitted for rural electrification is reported to be as follows :

Year.	No. of villages.
1960-61	6
1961-62	25

(b) Cheepuruvalasa and Chintalapalem.

శ్రీ జి. ధర్మనాయుడు : శృంగవరపుకోట తాలూకాలో వెంకట్రామపేట, సిరిపురంపాలెం, పొట్లపల్లి వగైరా గ్రామాలనుండి చాలా దరఖాస్తులు పంపడం జరిగింది కాని, ఇంతవరకు వారికి ఆ సౌకర్యం చేయడానికి ప్రభుత్వం పూనుకొనలేదు. ప్రభుత్వం వెంటనే చర్యలు గైకొని వారికి ఆ సౌకర్యాన్ని కలిగించవలసినదిగా కోరుతున్నాను.

Mr. Speaker: It is not a question. He is only making a request. You please consider about it.

ELECTRIFICATION ALONG THE K.C. CANAL BANKS.

1472—

* 866 Q.— *Sri E. Ayyapu Reddy:* Will the hon. Minister for Irrigation and power be pleased to state:

(a) for how many miles the electrification along the K.C. Canal banks was done;

(b) when it was completed and the cost thereof and when it was handed over to the Electricity department

(c) the purpose with which the scheme was executed; and

(d) when the electrification of the villages under the scheme has been taken up ?

Sri A. Balarami Reddy: (a) The matter relates to the Andhra Pradesh State Electricity Board. It has been reported that electrification along the K.C. Canal banks was done to a length of about 66 miles·

b) The line, completed in 3 sections, was charged on 16-3-1955 which may be taken as the date of completion. The cost was Rs. 9,50,595.23. The three sections of the line were handed over to the Electricity Department on the following dates:

1st Section	...	24-3-1958
2nd and 3rd Sections	...	30-6-1957.

c) The scheme was executed for purposes of carrying out K.C. Canal improvements works along K.C. Canal,

d) No village has been covered in the scheme referred to.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి : ఈ ఎలక్ట్రిసిటీ లైన్సు సుమారు 10 లక్షల ఖర్చుతో 1955 వ సంవత్సరములోనే పూర్తిచేశామని చెప్పారు. అది కె. సి. కెనాల్ ఇంప్రూవ్ మెంట్స్ కొరకు చేశామని కూడ మంత్రిగారు తెలియజేశారు. అవి ఆ ఇంప్రూవ్ మెంట్స్‌కు ఎంతవరకు, ఏవిధంగా వుపయోగపడింది ఎవరికీ తెలియదు. ఆ తరువాత, అంటే 1955 తరువాత, 1958 లో, మూడు సంవత్సరాల తరువాత ఎలక్ట్రిసిటీ బోర్డువారికి హాండోవర్ చేశామన్నారు. అంటే యీ మూడు సంవత్సరాలు ఆ లైన్స్ నిరుపయోగంగా నిలబడిపోయాయి. ఈ జాప్యానికి, మూడు సంవత్సరాలు యీ విధంగా నిరుపయోగంగా నిలబెట్టివుంచివేయడానికి కారణం ఎవరో మంత్రిగారు చెప్పగలరా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : ఆ సమాచారం ఇక్కడ లేదు. సభ్యులు ప్రత్యేకంగా కావాలంటే ఎలక్ట్రిసిటీ బోర్డువారికి వ్రాసి ఆ సమాచారాన్ని సభ్యులకు అందజేస్తాము. కాని, అప్పుడే సుమారు 25 గ్రామాలకు యీ స్కీముక్రింద విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం జరిగింది.

NARAYANA SAGAR PROJECT SCHEME.

1473—

* 1981 (2262-C) Q.— *Sri T. Papa Rao* [*Put by Sri K. Punnayya* (*Pondur*)]: Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

(a) whether the contribution for the Narayana Sagar Project Scheme, Cheepurupalle taluk, Srikakulam dsitrict has been paid by the ryots;

(b) if so, the steps taken by the Government on the scheme;

(c) whether any primary investigations have been conducted by the Government pertaining to the said scheme; and

(d) if so, when the scheme will be taken up ?

Sri A. Balarami Reddy: (a) No, Sir.

(b) Does not arise.

(c) & (b) Yes, Sir. The estimates for the works are under examination of the Chief Engineer.

EARLY PAYMENT OF C.C. CHARGES.

1474—

* 2419 Q.— *Sri P. Rajagopal Naidu* (*Put by Sri Ramachandra Rao Deshpande*): Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

(a) whether a rebate is given for the early payment of C.C. charges;

(b) if not, the reasons therefor; and

(c) whether private companies taken over by the Government recently are giving rebate to the C.C. charges to the consumers of electricity?

Sri A. Balarami Reddy: (a) The matter relates to the Andhra Pradesh State Electricity Board. It has been reported that as per the existing tariffs, rebate is being given for early payment of current consumption charges only to the consumers in the twin cities of Hyderabad and Secunderabad.

(b) The tariffs applicable to areas other than Hyderabad and Secunderabad as also the Andhra area do not provide for payment of rebate for early payment of C.C. charges.

(c) No rebate is given to the consumers in the areas previously served by private companies since taken over by the Government.

శ్రీ కె. యల్. నరసింహారావు: ట్విన్‌సిటీస్‌లో యీ రిబేటు యివ్వడానికి అవకాశం కల్పించినప్పుడు పంటపొలాలలో కూడ రైతాంగానికి యివ్వడానికి ప్రభుత్వం ఎందుకు ఆలోచించదు?

శ్రీ ఎ. బలరామిరెడ్డి: ఇదివరకు ట్విన్‌సిటీస్‌లో మాత్రమే యీ రిబేటు యిచ్చే ప్రాక్టీసు వుంది. కాని, ఇప్పుడు యీ రివైజ్డు టారిఫ్స్ ఏర్పాటు చేసిన తరు

వాత యీ స్కీమును ట్విన్‌సిటీస్ నుండి కూడ తొలగించడం జరిగింది. ఇప్పుడు ఎక్కడకూడా యీ రిబేటు యివ్వడం లేదని మనవిచేస్తున్నాను.

CUMBUM (KURNOOL TANK.)

1475—

* 2778 Q.— *Sri M. Ramgopal Reddy:* Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

(a) whether the scheme for remodelling the irrigation channels and distributaries under the Cumbum (Kurnool) tank is still under consideration;

(b) the total estimated cost of this scheme and the reasons for the delay in the execution of the scheme; and

(c) how many acres would be benefited by this scheme?

Sri A. Balarami Reddy: (a) Yes, Sir.

The approximate cost of the scheme is reported to be Rs. 3,19,700/-. The proposals are under scrutiny in Superintending Engineer's Office, Anantapur.

(c) This tank has a registerd ayacut of about 6265 acres. This ayacut will have assured supplies even in the tail end of cannals after the system is remodelled.

శ్రీ యం. రామగోపాల్‌రెడ్డి: ఇంకా ఎన్ని రోజులలో యీ రీమోడలింగ్ పూర్తి అవుతుంది?

శ్రీ ఎ. బలరామిరెడ్డి: దీనికి అవసరమైన డబ్బు ప్రభుత్వానికి అందగానే యీ స్కీము తయారవుతుంది.

శ్రీ పి. సుబ్బయ్య: దీనిక్రింద మొత్తం పదివేల ఎకరాలకుపైగా సాగు అవుతున్నది. కాని, కాల్వకు రిపేరులు సరిగా చేయకపోవడంవలన ఒక కారుకు, అనగా ఆరు నెలలు వుండవలసిన నీరు నాలుగు నెలలు కూడా వుండడంలేదు. 1963–64 వ సంవత్సరంలో కాకపోయినా 1964–65 లో నయినా యీ రిపేర్సు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : ఈ విషయం ప్రభుత్వానికి తెలుసు. ఈ చెరువుక్రింద ఇప్పటికే సుమారుగా ఫస్టు క్రాప్‌లో 6,265 ఎకరాలు, సెకండ్ క్రాపులో 2,688 ఎకరాలు సాగు చేస్తున్నారు. కాని, అక్కడి కెనాల్ సిస్టమ్ పాతది అయిపోవడం వలన, టెయిలాండ్‌కు నీరు సక్రమంగా పోవడం లేదనే విషయం ప్రభుత్వదృష్టికి వచ్చింది. ఎస్టిమేట్సు తయారు జేయవలసినదిగా ఉత్తర్వులు యివ్వడం జరిగింది. ఈ స్కీముకు సుమారు 3,19,700 రూపాయిలు అవుతుందని లెక్క వేశారు. ఇది ప్రస్తుతం అనంతపురం సూపరింటెండెంట్ ఇంజినీయరుగారివద్ద పరిశీలనలో వున్నది. ఆ తరువాత చీఫ్ ఇంజినీరుగారివద్దకు వస్తుంది——

Mr. Speaker: All that information is not necessary. He is only making a request that either it be completed in 1963—64 or atleast before 1964-65.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : ఆ ఎస్టిమేటు మాత్రం పూర్తి అవుతుంది. ఆ తరువాత అప్పటి ఆర్థిక పరిస్థితిని బట్టి దీనిని తీసుకోవలసి వుంటుంది. ఇప్పుడే చెప్పడం కష్టం.

TAKING OVER OF GUDUR-DUGGARAJAPATNAM ROAD BY HIGHWAYS.

1476—

*2256 *Q.–Sri M. Muniswamy* [*Put by Sri S. Vemayya*]: Will the hon. Minister for Buildings and Highways be pleased to state :

(a) when the Gudur-Duggarajapatnam road in Gudur taluk, Nellore district was taken over by the Government in the Highways Department from the District Board;

(b) the length of the road; and

(c) for how many miles the road has been tarred ?

The Minister for Buildings and Highways [*Sri Mir-Ahmed Ali Khan*] ; (a) In 1958-59.

(b) Twenty miles and one furlong.

(c) Five miles and four furlongs.

BRIDGE ON KOUSIKA DRAIN AMBAJIPETA IN ROAD.

1477—

*2460 Q.—*Sri N. Ganeswara Rao (Gudivada) :* Will the hon. Minister for Buildings and Highways be pleased to state :

(a) whether a bridge on Kousika drain in Ambajipeta-Kothapet Road, East Godavari district was declared dangerous about twenty years ago and remains as it was without repairs or reconstruction ; and

(b) if so, whether the Government will be pleased to order for its reconstruction immediately in public interest?

Sri Mir Ahmed Ali Khan : (a) No, Sir.

(b) Does not arise.

శ్రీ ఎన్. గణేశ్వరరావు : ఈ బ్రిడ్జ్ చాలా వీక్‌గా వున్నది. దీనికి మరమ్మ్రతులు చేయడానికి పూనుకుంటారా ?

Sri Mir Ahmed Ali Khan : The Chief Engineer has been asked to take up the repairs urgently.

BRIDGE ACROSS THE RIVER YEMPADU YERU.

1478—

*2759 Q.—*Sri P. Singaraiah (Yerpudu) :* Will the hon. Minister for Buildings and Highways be pleased to state :

(a) whether the Government propose to restore the bridge across the river "Yempadu Yeru" situated at 12th mile and 1 furlong on the Yerpedu-Gudur road in Chittoor district, damaged four years back due to rains, to ensure the communication facilities to the public; and

(b) if so, when ?

Sri Mir Ahmed Ali Khan : (a) Yes, Sir,

(b) It will be taken up when the position of funds improves which may be only after this plan period.

శ్రీ పి. సింగరయ్య : అక్కడ డైవర్షన్ రోడ్డు వేశారు. క్రిందటిసంవత్సరం వర్షాకాలములో బస్సుటనర్సే దానిని వేయించుకున్నారు. కాని, అక్కడ అప్పుడప్పుడు ట్రాఫిక్ బంద్ అవుతూ వుంటుంది. ఆ విషయం మంత్రిగారికి తెలుసా ?

Sri Mir Ahmed Ali Khan: The estimate is Rs. 1,50,000. There is no provision for that this time in this plan period. It may be taken up next year, Sir.

RAILWAY LINE FROM KHAZIPETA TO GUDUR.

1479—

*3044 Q.—*Sri N. Mohan Rao*: Will the hon. Minister for Buildings and Highways be pleased to state :

(a) whether the State Government have requested the Central Government for the construction of the railway line from Khazipeta to Gudur via Nagarjunasngar ; and

(b) if so, the reply given by the Central Government in the matter ?

Sri Mir Ahmed Ali Khan : (a) No Sir. But the Central Government has been requested to construct a new Railway line between Hyderabad and Ongole via. Nagarjunasagar, to be later extended to a Broad Gauge line to Sirpur-Kagaznagar in Adilabad District.

(b) It had been reported that a preliminary investigation of the Traffic prospects of a new alternative line between Kazipet and Nellore via. Macherla is being made by the Southern Railway.

Sri V. Visweswara Rao: Is the Central Government taking up any rail-road in this Third Five year plan, Sir ?

Sri Mir Ahmed Ali Khan: In the third plan they are constructing only Vizag to Balaidela railway line. Small portion of it passes through our area. But that is

not what is requested by our Government. They are constructing the Balaidala line for the transport of coal. From whatever proposals we had made, not a single railway has been accepted by them. Only alternatively the Southern Railway have asked for the details being worked out for the line between Kazipet and Nellore via Macherla.

SUPPLY OF BAMBOOS TO THE BASKET MAKERS ON SEIGNIORAGE RATES.

1480—

* 2323 Q.— *Sri P. Rajgopal Naidu (Put by Sri Ramachandra Rao Deshpande)*: will the hon. Minister for Agriculture be pleased to state:

(a) whether the Government are supplying bamboos on seigniorage rates to the basket-makers in the State (Erukulas and Madaras); and

(b) if not, whether the Government propose to supply them now?

Sri A. Balarami Reddy: (a) The Forest Department is supplying bamboos at a seigniorage rate of Rs. 6.25 Np. per 100 bamboos to the Bamboo Industrial Co-operative Societies, consisting of buroods, in the Districts of Adilabad. Karimnagar, Nizamabad, Hyderabad and Medak.

(b) Does not arise.

శ్రీ డి. శీతారామయ్య: రాయలసీమ జిల్లాలలోకూడ ఎరుకల, ఏనాదుల వారంతాకూడా బాస్కెట్ మేకింగ్ వల్లవే జీవిస్తున్నారు. వారికికూడ యిదే రేటు ప్రకారం సప్లయి చేయడానికి మంత్రిగారు ఆలోచిస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి: వారికికూడ యివ్వడానికి ఆక్షేపణలేదు.

శ్రీ కె. బాబూరావు: ఓకెనోపర్ అయిన ఎస్టేట్సులో రైతులకు పర్మిట్లు లేనందువల్ల యిబ్బంది పడుతున్నారు. వారికి సీనియారిటి బేసిస్‌మీద యివ్వాలని

చెప్పాము. సర్వేకాని కారణంవల్ల జాంబూగాని, ఫ్యూయల్ గాని యివ్వడంలేదు. పశ్చిమగోదావరిజిల్లా పోలవరం తాలూకాలో — పాటలు పెట్టకుండా అపుచేశారు. ఇట్టి సౌకర్యం కలుగచేస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి: మేదరివారికి, ఎరుకలవారికి వెదురు యిస్తారా లేదా అని అడిగారు. దీనివిషయం వేరే అడిగితే చెబుతాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఎరుకల, ఏనాదిలకు ఫారెస్టు కూప్ కో-ఆపరేటివ్ సొసైటీలు రిజిష్టరు చేశారు, ఆఫీసరులు పర్మిషనుకోసం వ్రాస్తేగాని యివ్వము అంటున్నారు. వారికి ఆ టెక్నికాలిటీస్ తెలియకపోవడంవల్ల టైము అయిపోయింది. అందువల్ల, వారికి విధిగాయిచ్చే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి: క్రిందవున్న ఉద్యోగస్థులకు అట్టి అధికారంయివ్వడం మంచిదికాదని భావిస్తున్నాను. సకాలంలో కూపులు యివ్వడానికి తగిన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న: ఎరుకల, ఏనాది సొసైటీలకు యిస్తున్నారు. ఇండివిడ్యుయల్స్‌కుకూడ యిచ్చే ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి: ఇండివిడ్యుయల్సుకు ఇవ్వడం కష్టం. సొసైటీలకు యివ్వడమే మంచిదని భావిస్తున్నాము.

PADIPANTALU JOURNAL.

1481—

* 2535 Q·— *Sarvasri P. O. Satyanarayana Raju and N. Venkataswamy (Kosigi):* Will the hon. Minister for Agriculture be pleased to state:

(a) whether it is a fact that the journal 'Padi pantalu' is not being supplied to the ryots though the subscriptions are collected regularly by the officials of Agriculture Department, and

(b) if so, the reasons therefor ?

Sri A. Balarami Reddy: (a) and (b) The printing 'Padipantalu' Journal from May, 1961 is entrusted to the Government Printing Press. Due to some handicaps in

the Press, the journals were not being supplied regularly to the subscribers. Arrangements have been made for printing the journal in Private Press from January, '63'

శ్రీ ఎస్. వెంకటస్వామి : ప్రభుత్వానికి యీ యిబ్బందులున్నాయని తెలిసి కూడ క్రింది ఆఫీసరులు ఎరువులబస్తాకు రైతులు వెళ్లినపుడు తప్పనిసరిగా చందాలు కట్టిస్తున్నారు. సక్రమంగా ప్రచురణ అయి యిచ్చేటప్పుడు కట్టించుకోవచ్చు. సక్రమంగా ప్రచురించినప్పుడే వసూలు చేయాలని క్రిందిఆఫీసరులకు ఉత్తరువులు యిస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : కొంచెం ఆలస్యం అయినమాట వాస్తవం. ఇప్పుడు చందాలు వసూలు చేయకపోతే మళ్ళా ప్రింటు చేయడం, రివైజ్ చేయడంకూడ కష్టం అవుతుంది. ఇకముందు ప్రయివేటు ప్రెసెస్‌కు ఇచ్చి, ఏవిధమైన ఆలస్యం లేకుండా సకాలంలో సరఫరా చేయడానికి ప్రయత్నం చేస్తాము.

LUXURY COACHES IN ROAD TRANSPORT.

1482—

* 2735 Q.— *Sri P. O. Satyanarayana Raju:* Will the hon. Minister for Labour and Transport be pleased to state:

(a) whether luxury coaches are introduced in any of the long distant routes by the Road Transport Corporation;

(b) if so, the number of such buses introduced; and

(c) the cost of such buses?

The Minister for Labour and Transport (Sri B. V. Gurumurthy): (a) Yes Sir. There are two types of luxury coaches. one is Manorama, specially constructed for the tourist purposes and the other is De Luxe for long distance express services.

(b) 20 buses have been introduced including spares.

(c) The cost of Manorama is Rs. 57,389-12 Np. and of De Luxe Bus is Rs. 56,041-44 Np.

శ్రీ కె. బాబూరావు : లేలెండు బస్సులకంటె డీలక్సుబస్సులు తరచుగా చెడిపోతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయం ప్రభుత్వం గమనించిందా ? దీని నివారణకు ఏమీ చేస్తున్నారు ?

శ్రీ బి. వి. గురుమూర్తి : ఇటువంటి విషయం ప్రభుత్వదృష్టికి రాలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న : (సోంపేట) లక్జురీ బస్సులున్నాయంటున్నారు. అవి ఎప్పుడు ప్రవేశపెట్టారు ? వాటిలో ప్రొవైడ్ చేసిన లక్జరీస్ ఏమిటి ?

శ్రీ బి: వి. గురుమూర్తి : ఏ తేదీనుంచి ఏవేవి ప్రవేశపెట్టారో తెలియదు. పది రూల్స్‌మాత్రం తీసుకోబడ్డాయి. 20 బస్సులు ఇంట్రడ్యూస్ చేశారు. అవి హైదరాబాదునుంచి మిగతా చోట్లకు పోతున్నాయి. ఏ ఫెసిలిటీస్ ఎక్‌స్ట్రాగా ఇచ్చారో సమాచారం లేదు. I do not have a list of luxuries that have been provided, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : పది పదిహేను రూట్సువున్నాయన్నారు. అవి లక్జరీబస్సులా, లేక డీలక్సు బస్సులా ? మనోరమ వున్నది. అందులో – మనం యీ సమావేశానికి వచ్చినతరువాతనే – ఈమధ్య బుక్ చేసుకున్నవారిని ఎక్కించుకోకపోవడంవల్ల స్ట్రైక్ చేశారు. లక్జరీబస్సును నాగార్జునసాగర్ వెళ్లడానికిమాత్రమే ఉపయోగిస్తున్నారు. అది బుక్ చేసుకొన్నవారికి అది ఇవ్వకుండా డీలక్స్ ఇస్తానన్నందువల్ల వారు స్ట్రయిక్ చేశారు, అది ఎందువల్ల జరిగింది ?

శ్రీ బి. వి. గురుమూర్తి : డీలక్సు సర్వీసులు పది రూట్లమీద వున్నాయని చెప్పాను. One is specially constructed for tourist purposes and the other is for delux long distance express service. మనోరమ ఒక విధమైనటువంటిది. డీలక్సు యింకొక కేటగిరీకి చెందినబస్సు అని చెబుతున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : డీలక్సు బస్సులలో లక్జరీస్ లేకపోయినా ఎండనుంచి ప్రొటెక్షనుకు పరదాలైనా కట్టించే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ బి. వి. గురుమూర్తి : ఇప్పుడు వున్నాయనే భావిస్తున్నాను, లేకపోతే కార్పొరేషనువారికి తెలిపి ప్రొవైడ్ చేయించడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ జి. సి. కొండయ్య : లక్జురీ బస్సులని, డీలక్సు అని, మనోరమ అని మూడు పేర్లు వినిపిస్తున్నాయి, వీటకిగల వ్యత్యాసమేమిటి ? ఫేర్సులోకూడ తేడాలున్నాయా ?

శ్రీ బి. వి. గురుమూర్తి : సీట్స్ విషయంలో ఎక్కువ ఫెసిలిటీస్ వున్నాయని భావించబడుతోంది. ఫేర్సుగురించి ప్రత్యేకంగా అడిగితే చెబుతాను.

1657--

* 1920 --*Sri Vavilala Gopalakrishnayya :* Will the hon. Minister for Revenue be pleased to state:

(a) whether the D. No. 260/10 with an extent of 40 acres of Amaravati lanka was auctioned for its rellugddi;

(b) if so, who was the bidder for 1961 and who took the gaddi;

(c) whether the rellu-gaddi was handed over to the Village Munsiff;

(d) if so, whether the amount was paid; and

(e) if not, the action taken to recover the amount Rs. 300/- ?

Sri N. Ramachendra Reddy : (a) No Sir.

(b), (c), (d), and (e) :

Do not arise in view of answer to item (a) above.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : మున్సబుకు హాండ్ ఓవర్ చేస్తే అయనే అమ్ముకున్నాడు. ఎవరికి యివ్వలేదు. ఆ డబ్బు వసూలు చేశారా లేదా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : నాదగ్గర ఆ సమాచారం లేదు. ఇంక్రోచర్ కు కలెక్టరు ఉత్తరువు యిచ్చారు. దానిగురించే ఎంకోచరు తీసుకున్నాడని భోగట్ట వుంది.

†Q. No. 1658 (*1930)

INCOMPLETION OF ROADS IN NIZAMABAD TALUK.

1659—

1928 (2588)—*Sri Harinarayana (Nizamabad) :* Will the hon. Minister for Planning be pleased :

---

† Not put and not answered in the House. Hence the Question and Answer are mentioned in the proceedings at the end of the Question Hour.

(a) the reasons for not completing the roads beween (i) Indalwai and Darapalli; (ii) Indalwai and Sirnapalli, in Nizamabad Taluk district ;

(b) whether the Government are aware that the roads are being washed away by rains ; and

(c) when the said roads will be completed ?

Dr. M. Chenna Reddy : (a) The reasons for not completing the road are lack of response from contractors, inadequacy of technical staff delay in preparing estimates etc.

(b) It has since been reported that the road has been washed away. Necessary repairs are being under-taken.

(c) The works are expected to be completed by the end of March, 1963.

'UBBALI' ON MUSI PROJECT DAM.

1660—

2642—*Sri N. Srinivasa Reddy [Put by Sri K. L. Narasimha Rao] :* Will the hon Minister for Irrigation & Power be pleased to state :

(a) whether it is a fact that a "ubbali" (land ulcer) has arisen on the right side mud embankment of Musi Project Dam ;

(b) whether it is a fact that the said mud embankment has sunk as a result of the same ; and

(c) whether. it is also a fact that only 35 C. feet water has been stored in the project instead of 45 on account of the danger that had arisen to the right side mud embankment ?

Sri A. Balarami Reddy : (a) Yes, Sir.

(b) No, Sir,

(c) No, Sir. The storage is being maintained as required to suit the progrmme of development,

SUPPLY OF ELECTRICITY TO BODAGATHEPALLE VILLAGE.

1661—

* 2834—*Sri C. D. Naidu :* Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(a) whether Bodagathepalle village in Chittoor Taluk has been supplied with electricity ;

(b) whether the said village has been surveyed for the said purpose, if so, when ; and

(c) whether the estimates have been completed for the said village ?

Sri A. Balarami Reddy : The matter relates to the Andhra Pradesh State Electricity Board.

(a) It is reported that the village referred to is Boadaguttapalle village in Chittoor Taluk and that this village has not been supplied with electricity.

(b) The village Bodaguttapalle was surveyed for extension electricity on 24–10–1961.

(c) A scheme covering the village referred to, along with certain other villages and hamlets was submitted by Superinitending Enigeer, Operation, Anantpur and the same is under consideration by the Chief Engineer for Electricity (Board).

శ్రీ సి. డి. నాయుడు: ఈ గ్రామానికి విద్యుచ్ఛక్తి సప్లై చేయడానికి ఎన్నాళ్లు పడుతుంది ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి: చాల పెద్దస్కీము. 850 వేల రూపాయలుకావాలి. డబ్బు ఎప్పుడు దొరుకుతుందో చెప్పడానికి ఇప్పుడు వీలులేదు.

BUS ACCIDENT NEAR KUCHIPUDI.

1662—

2451—*Sri N. Venkataswamy* : Will the hon. Minister for Labour and Transport be pleased to state :

(a) whether Andhra Pradesh State Road Transport Corporation Bus has fallen into a canal near Kuchipudi, Tenali Taluk, Guntur District, on 28th August, 1962.

(b) when it was taken out; and

(c) what is the estimated loss due to the accident ?

Sri B. V. Gurumurthy: (a) Yes Sir, on 30-8-1962.

(b) The vehicle was taken out of the canal on 19-9-1962.

(c) The damages to the vehicle have been estimated to cost approximately over Rs. 5,000/-

శ్రీ ఎన్. వెంకటస్వామి: వారు ఇచ్చిన తారీఖులనుబట్టి కాలువలో పడ్డ తరువాత నెలరోజులైన తరువాత కాని బైటకు తీయడానికి సమయం చిక్కలేదు. దీనివల్ల 5000 రూపాయిలు నష్టంవచ్చే అవకాశం కలిగింది. ఇతర ఆపరేటర్లు మరు గంటలో చర్య తీసుకుంటారు. ఇటువంటివి జరిగినపుడు ఒకటి రెండు రోజులలో నైనా బైటకు తీయించే పద్ధతి చూస్తారా ?

శ్రీ బి. వి. గురుమూర్తి: కెనాలులో పడ్డ తరువాత వరుసగా వానలు పడడం, bank అంతా బురదగా వుండడం, నీళ్ళు కెనాలులో వుండడంవల్ల ఆలస్యం జరిగింది. మామూలుగా ఇంత ఆలస్యం జరుగదు. Rainy గా వుండడంవల్ల ఆలస్యం జరిగింది.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి): ప్రవేటు వోనర్లే అయితే వర్షం కారణంగా తీయకుండా వుండేవారా ? వర్షం కారణం చెప్పడం సబబా ?

Sri B. V. Gurumurty : It is a matter of opinion, Sir.

LATE RUNNING OF R. T. C. BUSES IN WEST GODAVARI DISTRICT.

1663—

*1173 (16890) Q.—*Sri Satyanarayana :* Will the hon. Minister for Labour and Transport be pleased to state :

(a) the amount of fine imposed by the Regional Transport Authority, West Godavari on Road Transport Cor-

poration Vehicles for late running in the months of January, February, March, April, May '62 ;

(b) whether such fines were imposed in other district also ; and if so, how much and

(c) the steps taken by Road Transport Corporation to rectify late running to avoid such fines ?

Sri B. V. Gurumurthy : The amount of fine (compounding fee) imposed by the Regional Transport Authority, West Godavari, from January to May 1962 is

(a) January 1962 to March 1962			Nil.
April 1962.	...	...	Rs. 740/-
May 1962.	...	...	Rs. 545/-
	Total	...	Rs. 1,285/-

(b) Such fines are imposed on Road Transport Corporation vehicles in the Districts of Krishna, Adilabad and Nizamabad also and the amount of fine collected is Rs. 325/- for the above period, i. e., from January to May' 1962.

(a) Instructions have been issued by the Corporation to the severe disciplinary action against the staff in cases of absenteeism and late reporting for duty. The P. W. D. Authorities have also been addressed to improve the condition of roads as early as possible. The position of procurement of spare parts has been improved so that any defects noticed in the vehicles can be attended to quickly.

శ్రీ వి. సత్యనారాయణ : సీరియస్ యాక్షన్ తీసుకోవాలని instructions ఇచ్చామని చెప్పారు. Late running విషయంలో డ్రైవరుకు, కండక్టరుకు బస్సును hand over చేయడంలోనే ఆలస్యం అవుతోంది. ఆలస్యంగా నడచినందుకు

కండక్టరుమీద, డ్రైవరుమీద యాక్షన్ తీసుకుంటున్నారా? డిపోవారిపై తీసుకుంటున్నారా?

శ్రీ బి. వి. గురుమూర్తి: ఎవరు బాధ్యులైతే వారిమీద తీసుకుంటారు.

APPOINTMENT OF FULL - TIME CHAIRMAN TO A.P.R.T.C.

1664—

* 3181 Q.— *Sri Vavilala Gopala Krishnayya*: Will the hon. Minister for Labour and Transport be pleased to state:

(a) whether a full-time Chairman was appointed for the Andhra Pradesh State Road Transport Corporation; and

(b) if so, the pay and other conditions of his appointment?

Sri B. V. Gurumurthy : (a) Yes Sir.

(b) The full-time Chairman, Vice Admiral R. D. Katari is paid Rs. 3,100/- per month as pay and allowed to draw his pension of Rs. 900/- separately. Other conditions of his appointment are under consideration of Government.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: రు 3100 లు అన్నారు. Allowances లో తేడా ఎందుకు వచ్చింది? నాలుగు వేలు అని విన్నాను.

శ్రీ బి. వి. గురుమూర్తి: రు 900 లు కేంద్రప్రభుత్వంనుంచి పెన్షన్ వస్తుంది, మిగిలిన రు 3,100 లు ఈ ప్రభుత్వం భరిస్తుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఇది కాంట్రాక్టా?

శ్రీ బి. వి. గురుమూర్తి: రెండు సంవత్సరముల కాంట్రాక్టు.

WORKING CONDITIONS OF CONTRACT LABOUR

1665—

* 3333 Q.— *Sri A. Sarveswarao*: Will the hon.

Minister for Labour and Transport be pleased to refer to Qn. No. 136 answered on 19-6-1962 and state:

(a) whether the Govt. propose to set up a committee this year to study the working conditions of contract labour and suggest-appropriate remedial steps to prevent exploitation of labour by contractors;

(b) whether the Govt. have received the report from the committee constituted to enquire into the unsatisfactory services conditions of 'Hammals' working in Market areas; and

(c) if received, what are the main recommandations?

Sri B. V. Gurumurthy: (a) Yes Sir. A committee has been constituted in G. O. Ms No. 2244, Home (Lab. IV) dt. 7-12-1962 with the following members:

Sri V. N. Dikshithulu, Retd. District & Sessions Judge & former industrial Tribunal:	Chairman
Sri B. K. Nehru	Member
prof. S.V. Ayyar.	-do-
Sri G. SanjeevaReddy	,,
Sri J. Sathyanarayana	,,

(b) No.

(c) Does not arise.

LABOUR WELFARE CENTRES.

1666—

* 3336 Q.— *Sri A. Sarveswar Rao*: Will the hon. Minister for Labour and Transport be pleased to state:

(a) the number of labour Welfare Centres and the places where they were established during the year 1962; and

(b) whether adult education classes were opened during the year for the illiterates working in the premises of factories?

Sri B. V. Gurumurthy: (a) No Labour welfare Centres were established during the year 1962-63.

(b) No, Sir.

శ్రీ కె. గోవిందరావు : 1961-62 లో ఏమైనా ప్రారంభించారా ?

శ్రీ బి. వి. గురుమూర్తి : 1962-63 లో పెట్టాలనుకున్నవి ఎమర్జన్సీ కారణంగా ఫైనాన్సు డబ్బు ఇవ్వలేకపోవడంవల్ల పెట్టలేదు. అదే కారణంచేత 1961-62 లో ఆదోని, కర్నూలులో నెలకొల్పాలనుకున్న కేంద్రాలు పెట్టలేక పోయారు.

శ్రీ వి. శ్రీకృష్ణ : Location of labour welfare centres కార్మికులు ఎక్కువగా నివసించే ప్రాంతాలకు దగ్గరలో పెడితే బాగుంటుంది. కార్మికులున్న చోటుకు రెండు మూడుమైళ్ళ దూరంలో ఇప్పటి location ఉంటున్నది. కార్మికులు ఎక్కువగా ఉన్నచోటనే పెట్టడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ బి. వి. గురుమూర్తి : వీలైనంతవరకు కార్మికులు దగ్గరగా వుండే స్థలాలలోనే పెట్టడానికి ప్రయత్నం చేస్తారు. కాని స్థలం దొరికే పరిస్థితి ఉండాలి. వారి క్వార్టర్సుకు దగ్గరగా స్థలం ఉంటే తప్పకుండా prefer చేస్తారు. దొరక్కపోతే కొంచెం దూరం పోతారు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు : విశాఖపట్నంలో Labour Welfare Centre పెట్టారా ?

శ్రీ బి. వి. గురుమూర్తి: పెట్టినారు.

PREFERENTIAL CLAIMS OF THE DIRECTLY RECRUITED-TAHSILDARS

1658—

* No. 1230— *Sri K. Rajamallu (Chinnur)* : Will the hon. Minister for Revenue be pleased to state:

(a) the reasons for ignoring the preferential claims of the directly recruited Tahsildars of the erstwhile Hyderabad Government for confirmation and promotion;

(b) why the deputation scheme of the erstwhile Madras Government which has its sanction in G.O.Ms. No. 276 Revenue of the Madras Government. dated 31-1-1950 has been extended to Telangana services which alters the service conditions of the number of the State Services (Tahasildars) guaranteed by the S.R. Act to their disadvantages;

(c) is it a fact that G.O.Ms. No. 1110 Revenue Department dated 17-7-1962 has been given effect to with retrospective effect from 1-11-1956 to regularise the irregular promotions given to the non-gazetted Superintendents of the Board of Revenue and the Revenue Secretariat; as R.D.Os, under deputation Scheme; and

(d) if so, is it against the safeguards given to the Telangana services at the time of States Reorganisation?

A: (a) In the erstwhile Hyderabad state, Tahasildars were confirmed in accordance with their seniority overlooking persons whose record of work was unsatisfactory and who had not passed the prescribed tests. No distinction was made between direct recruit Tahsildar and departmental promotees. The same procedure is being followed after the formation of Andhra Pradesh.

(b) The Hyderabad cadre and recruitment rules provide for the promotion of Tahsildars as Deputy Collectors. Tahsildar of the erstwhile Hyderabad State allotted to Andhra Pradesh continue to be eligible to have their claims considered for promotion under the Hyderabad Cadre and Recruitment Rules Their service conditions have not been altered to their disadvantage by extending the scheme of deputation of Superintendents as Tahsildars to Telangana personnel.

(c) The Special rules relating to Deputy Collectors issued in G.O.Ms. No. 1110 Revenue, dated 17-7-1962 were given retrospective effect from 1-11-1956 to enable

the regularisation of temporary appointments of Deputy Collectors made after 1-11-1956.

(d) Does not arise.

CALLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTANCE.

re : Public firing at Dharmasagar.

శ్రీ ఎ. కమలాదేవి (ఆలేరు) : అధ్యక్షా, ధర్మసాగరం చెరువుక్రింద నాలు గైదు గ్రామాల ప్రజలకు దాదాపు 25 వందల ఎకరాలు వ్యవసాయానికి ఇచ్చే వారు. అదే చెరువునుంచి వరంగల్లు పట్టణానికి నీరు సప్లై కావడంవల్ల కొన్ని సంవత్సరాలనుంచి ఆబీ, తాబీలలో కొన్ని వందల ఎకరాలు తైవాన్ చేసి ఇవ్వడం జరుగుతోంది. గత సంవత్సరం ఆబీకి 700 ఎకరాలు, తాబీకి 700 ఎకరాలు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం 400 ఎకరాలు చేశారు. వారు వ్యవసాయం చేసేటప్పుడు వారికి ఎటువంటి సూచనలు కాని, నాట్లు వేయవద్దని కాని ఏమీ చెప్పలేదు. చెప్పక పోవడంవల్ల 400 ఎకరాలలో రెండు మాసాలు పంట వేయడం అయిన తరువాత మునిసిపల్ వాళ్ళు తూములను బందుచేసి పోలీసువారిని కాపలా పెట్టారు. రైతులకు నోటీసు లేకుండా తూములు బందు చేయడంవల్ల రైతులు పోయి అడిగారు. కాదంటే written గా ఇవ్వాలని అడిగారు, ఇవ్వలేదు. అపుడు రైతులు తూములు open చేయడానికి పోతే పోలీసువారి firing కూడా జరిగింది. రైతులు ఏదైనా చేశారన్నా ఎన్నో సంవత్సరాలనుంచి అనుభవిస్తున్నారు. రైతులు 1958 లో రివెన్యూబోర్డుకు వెడితే అక్కడ వచ్చిన తీర్పు ఉన్నది. 400 ఎకరాలు ఆబీలోను, 400 ఎకరాలు తాబీలోను ఇవ్వాలని తీర్పు ఉన్నది. ప్రభుత్వం ఇవ్వడానికి fail అయితే 25 వందల ఎకరాలకు నష్టపరిహారం ఇవ్వాలని తీర్పుచేశారు. గత 80 సంవత్స రాలనుండి వరంగల్లుకు నీరు ఇవ్వడం జరుగుతోంది. ఈ చర్య ఎప్పుడూ తీసుకో లేదు, గత సంవత్సరం 700 ఎకరాలకు నీరు ఇచ్చినప్పటికి ఇప్పటికి వరంగల్లు జనాభా ఎక్కువగా పెరుగలేదు. గత సంవత్సరం ఉన్న నీళ్లే ఈ సంవత్సరంకూడా ఉన్నాయి. 400 ఎకరాలలో వ్యవసాయం చేశారు కాబట్టి ఒక మాసం నీరుఇస్తే రైతులకు నష్టం కలుగకుండా ఉంటుంది. పంట పండుతుంది. లేకపోతే ప్రభుత్వానికి పదివేల రూపా యిల రివెన్యూ నష్టం, రైతులకు రెండు, రెండున్నర పంట నష్టం కలుగుతుంది. వెంటనే ప్రభుత్వం ఆలోచించి వీరికి ఒక్క మాసం నీరు ఇవ్వాలని కోరుతున్నాను. వచ్చే సంవత్సరం సంగతి ఆలోచించవచ్చు. అక్కడి రైతులు ప్రభుత్వంముందు ఒక సూచన పెట్టారు. దాని మెట్టనుంచి ఈ చెరువులోనికి నీరు డైవర్టుచేస్తే నీటిలెవెలు

పెంచవచ్చునని వరంగల్లునకు నీటిసప్లై చేయడానికి రైతులకు వెయ్యి ఎకరాలకు ఆబి, తాబీలకు నీరు ఇవ్వవచ్చునని proposal ఉన్నది. దానిని ఆలోచించాలని కోరుతున్నాను. రైతుల వంట నష్టపడకుండా సామరస్యంగా ఆలోచించాలని నా కోరిక.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. సంజీవరెడ్డి) : అధ్యక్షా, ఇది క్రొత్తవిషయం కాదు. 1936 లో ఈ చెరువు మ్యునిసిపాలిటీకి hand over చేయబడినది. 27 సంవత్సరాల క్రితం-అప్పటినుంచి ఈ చెరువులో నీళ్ళు పూర్తిగా వరంగల్లు ప్రజలు త్రాగడానికి మ్యునిసిపాలిటీ వాడుతున్నారు. Surplus water ఉంటే కొన్ని ఎకరాలకు సప్లయి చేస్తున్నారు. గడచిన సంవత్సరమే జనాభా పెరగలేకపోవచ్చు. కాని ఏడు సంవత్సరాలు ఇంజనీరింగు కాలేజి, మెడికలు కాలేజి, ఇండస్ట్రియలు ఎస్టేట్సు రావడంవల్ల గడచిన కాలంలో వరంగల్లు ప్రాముఖ్యత చాల పెరిగింది. జనసంఖ్యకూడా పెరిగింది. కాబట్టి ఆ చెరువునీళ్ళను మ్యునిసిపాలిటీవారు తమకే ఉపయోగించుకో దలచుకొన్నారు. ఆ నీళ్ళను అక్కడ మ్యునిసిపాలిటీ ఉపయోగార్థం ప్రత్యేకించుకోవాలని అనుకున్నారు. రెండు మూడు సంవత్సరాలుగా యీ తగాదా జరుగుచున్నది. మ్యునిసిపాలిటీ వద్దనడం, రైతుల బలవంతం సాగడం జరుగుతూందని తీర్మానం పాసుచేసి ప్రభుత్వానికి పంపినారు. మ్యునిసిపాలిటీ ఆరేడు మైళ్ళ దూరంలో ఉంది. గ్రామం రెండు మూడు ఫర్లాంగుల దూరంలో ఉంది. ఎప్పుడంటే అప్పుడు వచ్చి unauthorized గా తూములను తెరచుకొనడాన్ని మ్యునిసిపాలిటీ అదుపులో పెట్టలేని పరిస్థితిలో రిపోర్టు చేశారు. అప్పుడు హెల్తు శక్రటరీ I.G.P. కి వ్రాయడం, ఈ రకంగా ప్రతి సంవత్సరం జరుగుతున్నది. దానిని నిలువు చేయడానికి పోలీసు సహాకారం యివ్వాలని అడిగారు. ఇవన్నీ డిసెంబరు, జనవరి నెలలలో వంట పెట్టకముందే జరిగిన విషయాలు. తగాదాలలో రక్షణ లేకపోవడంవల్ల మ్యునిసిపాలిటీ పోలీసురక్షణ కోరినారు. ప్రభుత్వంద్వారా పోలీసురక్షణ కోరడం, అప్పుడు సూపరింటెండెంటు, పోలీసు హెడ్ కానిస్టేబులును, కొంతమంది కానిస్టేబుల్సును tank bund పైన రక్షణ పెట్టడం జరిగింది. జనవరితో ఒకతూరి మరొకపర్యాయం వీరు బలవంతంగా తూములు తెరచి నీళ్ళు తీసుకొనిపోవడం జరిగింది. క్రొత్తగా పంట పెట్టిన తరువాత ఉత్తరువు పాసుచేసినది కాదు. పంట పాడుచేయడానికి చేసినదికాదు. గత సంవత్సరం చట్ట విరుద్ధముగా తమ బలాన్ని ఉపయోగించి తీసుకోలేమా అన్న ధీమాతో పంట పెట్టడం జరిగింది. ఇది న్యాయమైన పద్ధతి కాదు. మ్యునిసిపాలిటీకి కావలసిన నీళ్ళు ఉన్నాయా లేక వచ్చే సంవత్సరం పరిస్థితులు మారి వర్షాలు లేకపోతే చెరువులో surplus నీళ్ళు ఎంత నింపుకొంటే మంచిదనే సమస్యలు ఆలోచించి పనిచేసుకొంటే చాలా బాగా ఉంటుంది. ఈ పద్ధ

తులు ఏమీ అనుసరించకుండా తమంత తాము వద్దంటున్నా బలవంతంగా నీరు పెట్టడం, lawlessness హర్షించతగినది కాదు. అభినందించతగినది కాదు. పోలీసు కాపలా పెట్టిన తరువాత 16 మంది వచ్చినారు. తరువాత 12 మంది వచ్చినారు. తరువాత 200 మంది వచ్చినారు. హెడ్ కానిస్టేబులును, కానిస్టేబులును చుట్టుముట్టి ఒకరు చేతులు పట్టుకొంటే ఒకరు కాళ్ళు పట్టుకొంటే మిగిలినవారు చెరువులోదూకి తూములను ఎత్తుతున్నారు. పోలీసులను బెదిరించి చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించి నీళ్లు తీసుకొంటూవుంటే balance of mind తో ప్రవర్తించిన ఉద్యోగులను అభినందించాలి. ఎంతమంది అలజడి ఉన్నా సరే కొంచెం balance of mind పెట్టుకొని గాలిలోకి ఒకటి పేల్చినాడు. ఎవరికీ దెబ్బ తగలలేదు. ప్రమాదం సంభవించలేదు. అలాంటి presence of mind చాలమందికి ఉండదేమో అనుకొంటాను. ఎంతమంది అల్లరిచేసినా, తుపాకులు గుంజుకొన్నా, చేతులు పట్టుకొన్నా balance of mindను keep up చేసి blank cartridge ని గాలిలోకి పేల్చినాడు. ఎవరికీ దెబ్బ తగలలేదు. Bullet లేదు. ఆకాశంలో పేల్చిన తుపాకివల్ల ఎవరికీ ప్రమాదం ఏముంది ? అలాంటి అరాచక చర్యలను బలపరచేవారు, ప్రోత్సహించేవారు కోరేది, మేము చేశాము కాబట్టి దీనిని సమర్థించాలి, చట్ట విరుద్ధమయినా అరాచక చర్యలు చేసేవారిని ప్రోత్సహించడానికి కొందరు శాసనసభలో తయారైతే ప్రమాదానికి దారితీస్తుంది. ఎవరికీ దెబ్బతగలకుండా కాపలా ఉండి సక్రమంగా నిర్వహించినందుకు | అక్కడ పోలీసుఅధికారికి హెడ్ కానిస్టేబులుగా ఉన్నవారిని అభినందించాలి. ఏమాత్రం అపాయం లేకుండా జాగ్రత్తగా జరిగినందుకు అతనిని నేను అభినందిస్తున్నాను.

POINT OF INFORMATION.

re : Delay in Printing Reports at the Government Press.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఎస్టిమేట్సు కమిటీ రిపోర్టు 1961వ సంవత్సరానిది 1962 డిసెంబరులో formal copy మాత్రమే present చేశారు. ఇంతవరకు కాపీలు రాలేదు. R.T.C. గురించి వివరాలు రాలేదు. గవర్నమెంటు ప్రెస్సునుంచి రాలేదని యిదివరకు ఒకసారి ప్రభుత్వదృష్టికి తెస్తే ఆలోచిస్తామన్నారు. ఇంతవరకు రాలేదు. వచ్చేటట్లు చూడాలని కోరుతున్నాను.

Mr. Speaker : The delay is with the printing press. In fact very recently, just about a week back, we discussed about this matter and they have promised to complete all the arrears before the end of June. We have

given them three months time. We have asked them to inform us in advance if they are not able to complete the arrears, so that we may entrust the work to a private printing press. I hope that all the arrears will be completed.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : సెక్రటేరియటుమీద నేరంగా చెప్పడం లేదు. దానికి సంబంధించిన మంత్రి ఇక్కడ ఉన్నారు కనుక interest తీసుకోవలసినదిగా చెప్పవలసివచ్చింది సెక్రటేరియటువారు ఎన్నిసార్లు వ్రాసినా ప్రయోజనం లేకపోతున్నది. కనుక చెప్పవలసివచ్చింది.

పరిశ్రమలశాఖ మంత్రి (డా. ఎం. ఎన్. లక్ష్మినరసయ్య) : అధ్యక్షమహాశయా, తమకు తెలుసును. మొన్న మీటింగు పెట్టుకున్నాము. జూనులోపల అంత పని పూర్తిచేస్తున్నాం. Private Prsss కి అయినా work యిచ్చి పూర్తి చేయించాలనే understanding కి వచ్చాము.

Mr. Speaker : We will not have any difficulty in future.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : నాకు తెలిసినంతవరకు పార్లమెంటుకి ఒక ప్రత్యేకమయిన ప్రెస్సు ఉంది, అదేవిధముగా అసెంబ్లీ అవసరాలకొరకు ఒక ప్రెస్సు ఏర్పాటుచేస్తే మన పనికి preference యిచ్చి మిగిలినది job work క్రింద గవర్నమెంటు పని చేయవచ్చునుకదా ? ఒక ప్రెస్సు పెట్టడంగాని, ఉన్న ప్రెస్సుయొక్క using ను గాని ప్రత్యేకంగా ఏర్పాటు చేయండి. ఇప్పుడు డిబేట్సు సంవత్సరానికో, రెండు సంవత్సరాలకో రావడంవల్ల ఉపయోగం లేకుండా పోతున్నది.

Mr. Speaker : We will think about that proposal.

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య : జూను తరువాత ఆలోచించవచ్చు.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR, 1963-64 VOTING OF DEMANDS FOR GRANTS

Demand No. III-Taxes on Vehicles-Rs. 1,06,99,100/- Demand No. XXVI-Labour and Employment Rs. 31,76,000/-.

శ్రీ యం. రామగోపాలరెడ్డి : అధ్యక్షా, బస్సుప్రయాణీకుల ఇక్కట్లను గురించి సుదీర్ఘమయిన ఉపన్యాసములు జరిగాయి. మూలకారణం తమతో మనవి

చేయదలచుకున్నాను. దేశంలో అధికాహారోత్పత్తి అయినది. పారిశ్రామికోత్పత్తి ఎక్కువయినది. జనాభా ఎక్కువయినది, జాతీయాదాయము ఎక్కువయినది, వ్యక్తిఆదాయం ఎక్కువయినది. తదనుగుణంగా ట్రాన్సుపోర్టు ఎక్కువ కాక పోవడంవల్ల ఈ యిబ్బందులు వచ్చాయి. ఒకటిరెండు సూచనలు చేయదలచు కున్నాను. ఎక్కడెక్కడయితే జాతీయీకరణ చేసినారో ఆ బస్సురూట్లలో 25% ప్రయివేటుటనర్సు బస్సు నడిపేందుకు పర్మిషనుయిస్తే ఒత్తిడి తగ్గుతుంది. గవర్న మెంటు ఆదాయము తగ్గదని మనవిచేస్తున్నాను. తెలంగాణాలో 9 జిల్లాలలో ఎన్నిబస్సులున్నాయో ఆంధ్రలో మూడుజిల్లాలలో అన్ని బస్సులున్నాయి. తెలం గాణాలో బస్సుప్రయాణీకులకు చాల కష్టంగావుంది. యమయాతన అనుభవిస్తు న్నారు. ప్రయివేటు బస్సులను యిక్కడకూడా నడిపించాలని కోరుతున్నాను. జాతీయీకరణ విషయం షెడ్యూలుచేసిన జిల్లాలలో ఏప్రాంతంలో జాతీయీకరణ చేయదలచుకున్నారో మొట్టమొదట నోటిఫికేషనుయిస్తే లిటిగేషను జరుగుతున్నది. జరగక కార్యక్రమం చక్కగా జరుగుతుందని మనవి చేసుకొంటున్నాను. విశాఖ పట్నంలో కొన్ని ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులకు బస్సురూట్లను మార్చి దూరంగాఉన్న రూట్లనుండి తీసుకొనిపోయి ఎక్కువచార్జి వసూలు చేస్తున్నారు. కాల్ టెక్సువారు ఒక representation గవర్నమెంటుకు పంపించారు. కాబట్టి వారికి బస్సులలో ఎక్కువ charge చేయకుండా పాతచార్జీలనే తీసుకోవాలని మనవి. గతసంవత్సరము 30,000 మందికి placement జరిగితే ఈ సంవత్సరము 26,000 మందికి placement జరిగినదని మంత్రిగారు చెప్పారు. జనాభా పెరిగిన కొద్ది employment opportunities తగ్గిపోతున్నవి. ఈవిషయము విచారించవలసి వున్నది. 26,000 మందికి placement దొరికితే దానిలో retrenchment అంటు న్నారు. ఇది శ్రేయోరాజ్యములో ఊహించని అన్యాయము. ఒకసారి ఉద్యోగము దొరికితే ఆ ఉద్యోగి కొన్ని commitments చేసుకొంటాడు, లగ్నము చేసు కొంటాడు. ఉద్యోగము పోతే లగ్నానికి విడాకులు ఇవ్వమంటారా ? కాబట్టి retrench చేయకూడదని మనవి చేస్తున్నాను. అవసరము వున్నదానికన్న ఎక్కువ appoint చేసినవారిమీద బాధ్యత వుండాలికాని వీరంతా 3rd class compart-ment లోకి ticket లేకుండా చొచ్చుకువచ్చినవారు కాదు. కాబట్టి ఎప్పుడువడితే

(Mr. Deputy Speaker in the Chair)

అప్పుడు retrench చేయకూడదు, లేబరర్సు యొక్క ఆరోగ్యస్థితి చెడిపోతున్నది. వారికి సక్రమమయిన జీతాలు దొరకడములేదు రూపాయల పెరుగుదల మూలముగా వారి జీతాలు హెచ్చినా వారు కొనుక్కోవలసిన సరుకుల ధరలు

హెచ్చుగావున్నవి. ధరలు స్థిరీకరించాము అని ప్రభుత్వము తృప్తిపడుతున్నది. స్థిరీకరణ కాగితముపైని జరిగినదికానీ మార్కెటులో జరగలేదు. రైతులు ధాన్యముధరలు పడిపోయినవని గోలచేస్తున్నారు. కాబట్టి వినియోగదారులకు సక్రమమైన ధరలకు ధాన్యము దొరుకుతోందని ప్రభుత్వం ఊహిస్తున్నది. కాని ఉత్పత్తి, వినియోగదారుల నడుమ దళారులు లాభాలు ఆర్జిస్తున్నారు. మంత్రిగారు sugar factory దగ్గరకు వచ్చినపుడు ధరలను control చేయాలని చెబితే Co-operative Society లు పెడతాము అని అన్నారు. ఇంతవరకు పెట్టలేదు. హనుమంతరావుకమిటీ ప్రతి worker కి రు 65/– కూలి వుండాలని చెబితే దానిని అమలుజరుపలేదు. డాక్టరు ఆర్కేనియస్ ముగ్గురు గల కుటుంబానికి రు 80/– కావాలని చెప్పారు. దానినిఅమలుపరచలేదు. ఈకూలీలు సర్కసులోని తొక్కలు మాడిన సింహాలలాగ కన్పిస్తున్నారు. అటువంటి స్థితిలో ఆరోగ్యము బాగావుండి అధికోత్పత్తికి తోడ్పడగలుగుతారని నమ్మజాలను. కాబట్టి కమిటీ సిఫార్సులను అమలుచేయాలని కోరుతున్నాను. workers కి అప్పులు ఎక్కువ అయిపోయినవి. విజయవాడలో సర్వేచేసినసంగతి ప్రభుత్వానికి తెలుసు. ప్రతి worker ప్రతినెల రు 25/- లు అప్పుపాలైపోతున్నాడు. Sugar factory కార్మికులు బాకీలకు లోను అయిపోతున్నారు. రు 10/– లు ఇచ్చి ఒక నెల కాగానే రు 12/– లు తీసుకుంటున్నారు. ఇంత పెద్దమొత్తం తీసుకోకుండా చేయాలని మనవి చేస్తున్నాను. గ్రామాలలోవున్న జనాభా పెరుగుతోంది. భూమిమాత్రము అంతేవుంది. ఎక్కువ జనాభా తక్కువ భూమిలో పనిచేయవలసి వస్తోంది. పనిదినాలు తగ్గిపోయి కూలి తగ్గిపోతున్నది- ప్రతివ్యక్తికి కూలి 68 న. పై, నుండి 59 న. పై. దిగజారినది. ఈ రిపోర్టులన్నిటిని దృష్టిలో పెట్టుకొని తగు తీర్మానాలు చేస్తారని ఆశిస్తున్నాను. Bus stands లో sheds వేయించుతామని అన్నారు. దానితోపాటు చెట్లు నాటాలని, వాటిద్వార shades provide చేయాలని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ పి. సత్యనారాయణ (పాలవంచ): అధ్యక్షా, మంత్రిగారు ఈడిమాండును move చేస్తూ ఇది చాల ముఖ్యమైన డిమాండుఅని, దేశముతో పారిశ్రామికీకరణకు నెరవేర్చాలంటే పరిశ్రమలలో శాంతిని కాపాడాలని ఈ విధముగా లేబరుకు చాల ప్రాముఖ్యత వుందిఅని చెప్పారువాస్తవమే. Industrial Truce Resolution అని దేశములోవుంది. దానికి ఫ్యాక్టరీ యజమానులు, ప్రభుత్వము కార్మికులు భాగస్వాములు. ఈ resolution ను అందరు పాటించవలసిన అవసరము వుంది. పరిశ్రమలలో శాంతిని కాపాడడము, ఉత్పత్తిని పెంచడము కార్మికులు కొనుక్కొనే వస్తువుల ధరలను పెంచకుండా చర్యలు తీసుకొంటే సరియైన వాతావరణము నెలకొని వుంటుందని అందరు అంగీకరించారు, కార్మికు

లకు సంబంధించి వారిబాధ్యతను వారు నెరవేర్చారని చెప్పవచ్చు. సమ్మెలు చేయవలసిన పరిస్థితులు యజమానులు కల్పించినప్పటికి నిగ్రహముతో కార్మికులు ఓర్పు వహించారు. కార్మికులకు వున్న శెలవుదినాలలో పనిచేసి ఉత్పత్తిని పెంచడానికి తోడ్పడ్డారు. కాని ఫ్యాక్టరీయజమానులు పూర్తిగా పాటించలేదని చెప్పవలసివున్నది. Emergency ని అవకాశముగా ఉపయోగించుకొని, కార్మికులు సమ్మెలకు పూనుకోకుండా నిగ్రహము చూపిస్తున్నారనే అవకాశాన్ని ఉపయోగించుకొని కొన్నిచోట్ల రెచ్చగొట్టే చర్యలు చేశారు. ప్రభుత్వముకూడ ఒక భాగస్వామిపై తన కర్తవ్యాన్ని నిర్వర్తించడము విఫలమయినందుకు విచారిస్తున్నాను. ఉల్లఘించిన యజమానులను control చేయడములో తన చేతకానితనము చూపించినది. పరిశ్రమలలో శాంతిని కాపాడాలని అన్నారు. ఇదే కాలములో పనినుంచి కార్మికులను తొలగించడము జరిగింది. నిన్ననే గౌరవ సభ్యులు నాగయ్యగారు చెప్పారు. రామదాసు మోటారు ట్రాన్సుపోర్టుకంపెనీ కాకినాడ 9 మందిని dismiss చేసినది. 7 మందిని suspend చేసినది, దానిలో ప్రభుత్వము జోక్యము కల్పించుకొనలేక పోయింది. Industrial Truce Resolution ను పాటించవలసిన ఈ period లోనే ఈ కంపెనీ యిలాంటి victimisation కి పూనుకొంటే ప్రభుత్వము ఏమీ జోక్యము కల్పించుకోలేదు, ప్రాగాటూల్సు గవర్నమెంటు కన్‌సరన్. (concern) కార్పొరేషన్, workers, union workers ని retrench చేయకూడదని ఒక అగ్రిమెంటు చేసుకొనడము జరిగినది. కాని దీనిని violate చేసి 20 మందిని retrench చేయడం జరిగింది. Retrenchment చేయము అని అగ్రిమెంటుమీద లేబరుకమీషనరు సంతకను పెట్టారు. అయినప్పటికి violate చేసి ఫిబ్రవరిలో 20 మందిని retrench చేయడము జరిగింది. ఎమర్జన్సి పీరియడ్‌లో Electricity Department లో 5 వేలమందిని రిట్రెంచ్ చేశారు. Highways 600 మందిని రిట్రెంచ్ చేశారు. రిట్రెంచ్ చేసినప్పుడు చట్టరీత్యా హైవేస్‌లో రిట్రెంచ్ చేసినవారికి నష్టపరిహారం ఇవ్వలేను. వారు కోర్టుకువెడితే ఖర్చులుకూడ ఇచ్చుకోవలసివస్తుంది. కనుక ఆ విషయం గురించి ప్రభుత్వం ఆలోచించాలి. అంతేగాక ఎన్నో సంవత్సరాలనుండి ఇస్తున్న ఏజన్సి ఎలవెన్సును సెప్టెంబర్, డిసెంబర్ నెలలమధ్య ఆపేశారు. ఇదివరకు pay చేసినదానినికూడా recover చేశారు. అటువంటి ఏజన్సి ఎలవెన్సును pay చేయడం ఒరిస్సాప్రభుత్వం ఆపలేదు, ఎమర్జన్సీ time లో, Industrial Truce Resolution ను పాటించకుండా ఉల్లంఘించడం జరిగింది. ఇదేసందర్భంలో విచిత్ర సంఘటనలు జరుగుతున్నాయి. సామాన్యంగా యజమానులు కార్మికులమధ్య తగాదావస్తే పోలీసులు జోక్యంకల్పించుకోరు. కాని ఉయ్యూరు షుగర్ ఫ్యాక్టరీలో workers కు యజమానులకు మధ్య dispute వస్తే పోలీసులు జోక్యం కల్గించుకొని పరిష్క-

రించారు. కాని కార్మికులపక్షాన పరిష్కరిస్తే సంతోషించవలసినదే, స్వాగతంఇవ్వ వలసిందే. కాని అక్కడ దానికి భిన్నంగా జరిగింది. కార్మికుడు రోజుకు ఒక మోస్టర్ తీసికొంటే మేస్త్రీకి రెండుమోస్టర్లు ఇవ్వాలి, పనికి వచ్చినా రాక పోయినా. కాని అక్కడ కార్మికులకు, మేస్త్రీకి తగాదావస్తే పోలీసులు జోక్యం కల్గించుకొని కార్మికులజీతాలనుండి బలవంతంగా మేస్త్రీకి ఇప్పించారు. Industrial Truce resolution ను పాటించవలసిన సమయంలో ఇలాంటి అక్రమచర్యలు జరిగాయని మనవిచేస్తున్నాను. ఇక Production ను పెంచటానికి ప్రతి పరిశ్రమ లను Production Committee ని వేయాలన్నారు. కొన్ని పరిశ్రమలకు వేశారు. ఉత్పత్తిని సాధిస్తున్నారు. కాని కొన్ని ముఖ్యమైన పరిశ్రమలలో Production కమిటీలను form చేయకుండా Workers Unions ముందుకువచ్చి మేముసహాయం చేస్తామని చెప్పినా ఉత్పత్తి పెంచుతామని ముందుకు వచ్చినా నిరాకరించిన సంఘటనలు వున్నాయి. ఆంధ్రపేపర్ మిల్స్‌లో Production Committee ని వేయలేదు. Defence Industry గా ప్రకటించిన ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీలో workers ముందుకువచ్చినా, లేబర్ కమీషనర్ కు వ్రాసినా అక్కడ Production Committee ని వేయడానికి మేనేజిమెంట్ నిరాకరించింది. యింకా కొన్నిచోట్ల కూడా వేయలేదు. వేసినచోట్లకూడా అవి యుద్ధం తీవ్రంగా వున్నపుడు ఆ నెల రోజులో, పదిహేనురోజులో ఉత్పత్తిమీద కేంద్రీకరించినా తరువాత రక్షణనిధి వసూలుచేసే కమిటీలుగా వుండిపోయాయి. వాస్తవంగా అవి Production గురించి ఆలోచించటంలేదు. ఈ resolution ను పాటించవలసిన సదర్భంలోనే ధరలను అదుపులోపెట్టటానికి కార్మికులు Co-operative societies పెట్టుకొన్నారు. కాని ఈ ఎమర్జన్సీ సమయంలో కో-ఆపరేటివ్ డిపార్టుమెంట్‌వారి వైఖరి ఎలా వుందంటే అదనంగా సొసైటీలను form చేయటం అట్లావుంచి వున్న సొసైటీలకు సహాయంచేసే ధోరణికూడ లేదు. ఉదాహరణకు సింగరేణి కాలరీస్‌లో క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీలు అయిదింటిని కార్మికులు పెట్టుకొన్నారు. కాని వారికి అప్పులు ఇవ్వటానికి కోఆపరేటివ్ డిపార్టుమెంట్ non-co-operation చేస్తున్నది. రాష్ట్రంలోని కార్మికులకు ఉపయోగపడే పద్ధతిలో ఏ పనీ జరగటంలేదు. ఇక, రక్షణనిధిని వసూలుచేసే కార్యక్రమంలో కార్మికులు ముందుకు వచ్చినందుకు అందరు మంత్రులు అభినందనలు తెలిపారు. కార్మికులు దేశభక్తిని చూపారని ప్రశం సించారు. యజమానులుకూడ మరోవిధంగా దేశభక్తిని ప్రదర్శించారు. యజ మానులు చూపిన దేశభక్తి యెటువంటిదో, కార్మికులు చూపిన దేశభక్తి యెటువంటిదో మచ్చుకు ఒకటి రెండు సంఘటనలు మనవి చేస్తాను. ఆంధ్రా సైంటిఫిక్ కంపెనిలో workers సెలవురోజున పనిచేసి దేశరక్షణ నిధికి ఆ డబ్బు ఇస్తామని ఆదివారం పని చేశారు. యాక్టు ప్రకారం ఆదివారంనాడు పనిచేస్తే

రెండు షాజర్లు కట్టి డబ్బు ఇవ్వాలి. కాని వారికి ఒక షాజరే కట్టి—అంటే నగం మొత్తాన్నే—లెక్కకట్టి రక్షణనిధికి ఇవ్వటం జరిగింది. యజమానులు రెండవ షాజర్ కట్టి ఇవ్వలేదు. అలాగే ఆల్విన్ మెటల్ వర్క్సులో నవంబర్ 14 వ తేదీన ముఖ్యమంత్రి నాయకత్వాన ఊరేగింపు జరిగింది. ఆ ఊరేగింపులో పాల్గొనటానికి ఆ మేనేజిమెంట్ వారు ఆ workers కు ఒక గంట సెలవిచ్చారు. ఒక గంట సెల విచ్చినందుకు కంపెని పని నష్టపడిందనిచెప్పి ఆదివారం రోజున పనిచేసిన డబ్బు రక్షణ నిధికి పంపించే డబ్బును ఆ గంటకు డబ్బును కోసుకొన్నారు తాము బుద్ధిపూర్వకంగా ఒకగంట సెలవు ప్రకటించినదానికి వారు ఆదాయం తగ్గకుండా తిరిగి ఆ డబ్బును కోసుకొని ఆ యజమానులు తమ దేశభక్తిని ప్రకటించారు. సింగరేణి కాలరీస్‌లో daily wages వారితోపాటు నెలజీతాలతో పనిచేసేమంది వేలకుపైగా వుంటే వారుకూడా కార్మికులమాదిరి సెలవుదినమున పనిచేసి ఆ రోజు జీతం రక్షణ నిధికి పంపాలని కోరారు. కాని వీరిపేరున రక్షణనిధికి దమ్మిడీ చేరినట్లు లెక్కలు లేవు. శలవు దినాన లెక్కకట్టి ఆ డబ్బును రక్షణనిధికి పంపాలని వారు కోరినా మీరు శ్రమదానం చేశారని చెప్పారు. వారు 'అయ్యా మేము శ్రమదానం చేసింది ఎవరికి; దేశరక్షణకా, కంపెనీవారి ఆదాయం పెంచటానికా, మేము పని చేసింది దేశరక్షణకు contribute చేయటానికి గాని మేనేజిమెంట్ వారి ఆదాయాన్ని పెంచటానికి కాదు' అని చెప్పినా వారు వినకుండా ఆ రకంగా వారి త్యాగబుద్ధిని ప్రదర్శించారు.

ఇక industrial relations విషయంలో యజమానులకు, కార్మికులకు తగాదాలు వస్తే ఏవిధంగా పరిష్కరించాలనే సమస్య వుంది. మంత్రిగారు ఇన్ని cases వచ్చాయి, ఇన్ని ఎడ్జ్యుడికేషన్‌కు పంపాము, ఇన్ని ట్రిబ్యునల్‌కు పంపాము, ఇన్ని పరిష్కారమయ్యాయని ఏవో లెక్కలు ఇచ్చారు. కాని కొట్టవచ్చినట్లు కన్పించే కొన్ని అవకతవకలున్నాయి. మంత్రిగారియొక్క చల్లనిచూపు ఏ యూనియన్ మీద పడుతుందో ఆ యూనియన్ యొక్క కేసునే ట్రిబ్యునల్‌కు రిఫరెన్స్ ఇస్తారు. అలాంటి similar cases ఇంక చేనికివున్నా ఇవ్వరు. కోహినూర్ గ్లాస్ ఫ్యాక్టరీలో house rent issue మీద ట్రిబ్యునల్‌కు case refer చేశారు. అదే house rent issue. Laminated Products Ltd., లో వస్తే అక్కడ ఇవ్వలేదు. దానికి కారణం మంత్రిగారికి నచ్చిన యూనియన్ ఒకటి, నచ్చని యూనియన్ ఒకటి ఇదే కారణం తప్ప issue అంతా ఒకటే. మరి రిఫరెన్స్ ఎందుకు ఇవ్వలేదో అర్థంకాదు. మెజారిటీ వర్కర్స్ గల యూనియన్ house rent విషయంలో ఇదివరకునుండి ఇచ్చుకొంటున్న house rent ను పెంచితే అలా పెంచటానికి వీలులేదు, తగ్గించాలని కోరిన డిమాండును నెలలతరబడి పొడిగిస్తూ pending గా వుంచారు. కార్మికులలో

యూనియన్ పరిష్కారం చేయలేకుండా వుందనే భావాన్ని పెంచుతున్నారు. ఇలాంటి సందర్భంలో ఒక 50 మంది కార్మికులు మంత్రివద్దకు విడిగా వెళ్ళి represent చేస్తే ఆ కేసుకు రిఫరెన్స్ ఇచ్చారు. ట్రిబ్యునల్ కు పంపించారు. ఇదేమిటి ఈ వర్గ పాతము ? అందువల్ల ఈ industrial relations లో ఇలాంటి వైఖరి అవ లంబించడంవల్ల మంత్రిగారు స్వయంగా ఇలాంటివేవో కొన్ని unions ను పర్శీ కించి జుట్టు పట్టుకొని పైకి లేపాలి. కార్మికులలో పునాది ఉన్నా లేకపోయినా, ఇలాంటి పద్ధతులద్వారా వారికి బలము చేకూర్చాలంటే ఇటువంటి విధానాన్ని తీసుకోవడం చాలా అన్యాయం. అంతేకాదు, dismissal లో victimization పెరిగింది. ఒకానొక factory లో ఒక worker dismiss అయితే, ఆయన తరపున పని చేసేటటువంటి worker ను ఆ management victimise చేసింది. ఆ case ను Tribunal కు reference ఇవ్వలేదు. ఇంకొకచోట Asbestos Cement Factoryలో ఇంకొక worker ను dismiss చేస్తే, వెంటనే Tribunal కు reference వెళ్ళింది. ఈ Tribunal కు reference పంపించడంలో మంత్రిగారు స్వయంగా న్యాయాన్ని కలుగచేయకపోయినా, ఏదో కోర్టుకుపోయి, అక్కడ పరిష్కారం చేసుకొందా మనుకొంటే, మంత్రిగారు ఈలాంటి ఒక పక్షపాతవైఖరి తీసుకొనేటట్లయితే, మరి ఇక Court దగ్గర ఏవిధంగా వారు న్యాయాన్ని రాబట్టుకొంటారో అది అర్థం కాకుండా ఉన్నది. కోర్టుకు పోకుండానే అన్యాయం జరుగుతున్నది. ఇది సరిఅయి నది కాదని నేను మనవి చేస్తున్నాను. తరువాత implementation of Acts, Minimum Wages Act అనేకచోట్ల అమలు జరగడంలేదని అనేకమంది సభ్యులు చెప్పారు, Agricultural labour కు చేసినటువంటి Minimum Wages Act, అది అట్లాగే ఉండిపోయినది. అది ఎక్కడా అమలు జరగడంలేదు. దానికి ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదనికూడా సభ్యులు చెప్పారు. అసలు ఈ సంవత్సరం మంత్రి గారు ప్రవేశపెట్టినటువంటి నివేదికలో ఈ agricultural labour గురించి ఉదహ రించలేదు. బహుశా అందరికి ఆ Minimum Wages Act apply అయిందని, వారందరు సుఖంగా ఉన్నారని అనుకొన్నారేమో తెలియదుగాని మొత్తంమీద వారి విషయం ఏమాత్రం ఇక్కడ ఉదహరించబడలేదు. మన ఆంధ్రదేశములో లక్షలమంది workers కు జీవనభృతి బీడీ పరిశ్రమలో ఉన్నది. వీరికి 1961 లో Minimum Wages ఇవ్వాలని recommendation చేయడం జరిగింది. అది ఈనాటి వరకు అమలు జరగడంలేదు. అక్కడ ఆ పరిశ్రమలో ఉన్న employees కు ఈ recommendations అమలులోకి రాకుండా ఉండేందుకు ఆ employers కోర్టుకు పోయి stay orders తీసుకొని వస్తున్నారు. ఈ విషయంలో ఆ Workers Union మాత్రము Court కు పోయి writ petitions వేసుకొంటున్నాయి గాని, అసలు

గవర్నమెంటుకు కూడా దీంట్లో బాధ్యత ఉన్నది. గవర్నమెంటు చేసిన recommendations ను Minimum Wages Committee చేసిన recommendations ను అమలు జరపకుండా కొంతమంది employers అడ్డము వస్తూ వుంటే, వాటిని ఎదుర్కొనడానికి కార్మికులకు రక్షణ ఇవ్వడానికి పూనుకోవలసినటువంటి ప్రభుత్వము ఇంతవరకు ఊరికే మౌనంగా కూర్చొన్నది. నెలల తరబడి ఆ కేసులు pending లో వున్నవి. కార్మికమంత్రిగారికి నేరుగా చెప్పుకొన్నా కూడా ఈనాటికి ఏలాంటి action తీసుకోలేదు. పోతే, ఈ Acts ను implement చేయడానికి Inspectors చాలా తక్కువమంది ఉన్నారు. ఒక జిల్లాకు ఒక Inspector ఉంటే, జిల్లా మొత్తము తిరిగి వచ్చేటప్పటికి అక్కడ వున్న factoriesకు సంవత్సరానికి ఒక trip మాత్రం చేయగలుగుతాడు. ఆ విధంగా effective implementation చేయలేకపోతున్నారు. తరువాత ఈమధ్య speedy settlements జరపడానికి మూడు Regional Assistant Labour Commissioners ను పెంచారు. వారు ఎంతో సమర్థవంతంగా పని చేస్తున్నారనుకొన్నప్పటికి, ఈవేళ ఆదనంగా Acts implementation చేయవలసిన బాధ్యత పైన తే వున్నదో ఆ situationలో మాత్రం పోలేకపోతున్నారు. వాళ్లు అది cope up కాలేకపోతున్నారు. కనుక Inspectorate ను పెంచవలసిన అవసరం ఉన్నది. Acts యొక్క ఉల్లంఘన చెప్పాలంటే, మాచెర్ల సిమెంటు ఫ్యాక్టరీలో ఈ నాటికికూడా చట్టానికి వ్యతిరేకంగా రాత్రివేళల స్త్రీకార్మికులచేత పని చేయిస్తున్నారు. మరి Inspectorate ఏమి చేస్తుంది. వాళ్లకు వున్న సాధక బాధకాలు ఏమిటి ? ఎందుకు వారికి చెప్పలేకపోతున్నారు ? నిన్న గౌరవసభ్యులు C. D. నాయుడుగారు చెప్పారు, Motor industry లో ఎక్కువ జీతానికి సంతకాలు పెట్టించుకొని తక్కువ జీతము ఇస్తారని. అలాంటి పరిస్థితి Mica industry లోను ఉన్నది. 1.87 న.పై. ఇచ్చినట్లుగా సంతకాలు పెట్టించుకొని 1.50 న.పై. ఇవ్వడం ఈ విధంగా under-payments జరుగుతున్నాయి. ఈమధ్యనే ముగ్గురు workers అక్కడ ఉన్నటువంటి Inspector కు report చేశారు. ఆ విధంగా report చేసినందుకు ముగ్గురిలో ఒకరిని ఉద్యోగంనుంచి తీసివేశారు. ఇది గవర్నమెంటు దృష్టికి వచ్చింది. ఈ విధంగా under payments జరుగుతూ వుంటే, దానికి రక్షణ అనేది కల్పించడం జరగలేదు. పోతే, పరిశ్రమలలో వున్నటువంటి కార్మికులే కాకుండా, దేశం మొత్తంమీద ఉన్నటువంటి working journalists కు పనిచేయు గంటలు చట్టములో వున్నప్పటికి కూడా ఆ చట్టాన్ని పాటించడంలేదు. ఒక పత్రికలోనే కాదు, అన్ని పత్రికలలో కూడా వారికి working hours పాటించడంలేదు. గవర్నమెంటు ఈ విషయంలో జోక్యం కల్పించుకొని, చట్టము ప్రకారం వారు పరిమితమైన గంటలలోనే పని చేసేటట్లు

చేసి, వారికి ఆ రక్షణ కల్పించాలని మనవిచేస్తున్నాను. పోతే, private పరిశ్రమలు చట్టాన్ని ఉల్లంఘిస్తే వాటిపైన action తీసుకొంటాము, prosecutions చేస్తామని మంత్రిగారు చెప్పారు. కాని స్వయంగా గవర్నమెంటు నిర్వహించేటటువంటి Highways Department లోనే, అనంతపురం డివిజన్ లో ఈనాటికి కూడా minimum wages implement చేయలేదు. అక్కడ 250 మంది వున్నారు. సంవత్సరం క్రితం. 125 మందికి మాత్రం అమలు జరిపినారు. మిగతా 125 మందికి అమలు జరపలేదు. గత సంవత్సరం 125 మందికి అమలు జరిపారంటే, ఈ సంవత్సరం వచ్చేటప్పటికల్లా, ఆ మిగతా 125 మందికి ఆపుచేశారు. ఈ minimum wages ఉల్లంఘన అనేది ఎక్కడో private సంస్థలలో జరగడంకాదు, మన ప్రభుత్వము నిర్వహిస్తున్న సంస్థలలోనే జరుగుతున్నది. ప్రభుత్వ Departments లోనే ఈవిధంగా చట్టవ్యతిరేక చర్యలు జరుగుతున్నాయి. అంతేకాదు, conciliation కు పిలిస్తే కొంతమంది private employers రారు. వారు అసలు గవర్నమెంటునే ధిక్కరిస్తున్నారు. గత సంవత్సరం సిరిపూర్ లో అక్కడ management ను మంత్రిగారు స్వయముగా పిలిపిస్తే అక్కడ disputes ను settle చేయడానికి రాకుండా మంత్రిగారినికూడా ధిక్కరించ గలిగేటటువంటి స్తోమత, తాహతు అక్కడ సిరిపూర్ management వారికి ఉన్నది. ప్రభుత్వ డిపార్టుమెంట్సులో Labour Department అంటే, అది మమ్ములను control చేసేది ఏమిటి అనే రకంగా చూస్తారు. Conciliation proceedings declare చేస్తేఆ head of the Department రారు, ఏ U.D.C. నో కొన్నిచోట్ల పంపిస్తారు, వాళ్ళకు దయ కలిగినప్పుడు, కొన్నిచోట్ల అసలు ఎవరు రారు అన్నమాట — అందువల్ల ఈ Labour Department కు ఎక్కువ అధికారం ఇచ్చి, ఇతర Departments ను కొంత control చేసే విధంగా వుండాలి. అందువల్ల మన Labour Minister గారికి ఇప్పుడు వున్న stature కంటె, ఇంకా ఎక్కువ stature ఉండాలి. అందువల్ల అవసరమైతే, Cabinet level లో discuss చేసి, labour మంత్రిగారికి ఇంకా అదనంగా అధికారాలు ఇవ్వవలసిన కర్తవ్యం ప్రభుత్వానికి ఉన్నదని మనవిచేస్తున్నాను. తరువాత, నిన్న నేను ఒక ప్రశ్న వేసిన సందర్భంలో చెప్పాను. ఈ రక్షణ పాటించాలని సంవత్సరం, సంవత్సరం తిరణాలలాగా ప్రచారం చేస్తూవుంటారు. కాని నేను అక్కడ చూచి నంతవరకు నా అనుభవములో రక్షణ పాటించవలసింది కార్మికులేగాని యజమానులు కాదనే ఒక ధోరణి వచ్చేరకంగా ఒకటే రకంగా ఉపన్యాసాలు కొడతారు. కార్మికులు తమ ప్రాణాలను రక్షించుకొనేదానికి రక్షణ పాటించవలసిందే గాని, రక్షణ చర్యలను సరియైన పద్ధతులలో ఏర్పాటు చేయవలసిన బాధ్యత యజమానులలోకూడా ఉన్నది. అది వారు పాటించడంలేదు. ఈ మధ్యన సింగరేణి కాలియ

రీస్‌లో 2½ అడుగుల మందంగల 20 అడుగుల బండ ఒకసారి పడిపోయింది. ఆ బండకు support గా మూడుచోట్ల timber supports గనుక ఇచ్చివుండినట్లయితే, ఆ బండ పడివుండేదికాదు కాని, ఆలాంటి చర్య వారు తీసుకోని కారణంగా ఆ బండ పడడం జరిగింది. సింగరేణి కాలియరీస్ ఏటా కొన్ని వేల రూపాయలు ఖర్చుపెట్టి ప్రచారంచేసి, meetings పెట్టి కార్మికులకు తమ రక్షణగురించి చెప్పుతూవుంటారు. కాని యజమానులు మాత్రం ఏమి చేయకూడదు! వారుమాత్రం తగిన బందోబస్తు చేయడంలేదు. కార్మికుల రక్షణకు ఏమీ చర్యలు తీసుకోవడంలేదు. కార్మికుల ప్రాణాలు కాపాడడానికి తగిన చర్యలు తీసుకోవడంలేదు. ఇదీ general గా జరుగుతు వుండేది. ఆ విధంగా కార్మికులకు అన్యాయం జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. తరువాత recognition of Unions విషయంలో, 2, 3 Unions ఉన్న చోట అది వేరే విషయం అనుకోండి. Highways లో ఒక్కొక Union ఉన్నది. దాని verification కూడా అయింది. ఆ Union కు ఎక్కువ బలము ఉన్నది. అయినా దానికి recognition యివ్వడం అనేది ఈనాటికి జరగలేదు. Andhra Scientific Company లో ఒక Union ఉన్నది. దానికికూడా యీనాటివరకు recognition యివ్వలేదు. ఈ విధంగా కార్మికులను గుర్తించక పోవడం, ఆ Unions ను గుర్తించకపోవడం వాటియొక్క పాత్రను నిర్వహించడానికి అవకాశం కల్పించడంలేదు. లక్ష జనాభాకు మించిన పట్టణములో వారికి compensatory allowance యివ్వాలని తీర్పు అయింది 1961 లో. కాని విజయవాడలో 1962 డిసెంబరులో అది అమలుజరిపి, మళ్ళీ అపివేశారు. వారికి contingency allowance అనేది వారికి యివ్వాలని వున్నది. కాని రోజుకు ఒక కొత్త G. O. తీసుకువచ్చి work charged workers కు అది apply కాదనిఅంటున్నారు. కాని పట్టణాలలో అది అమలుజరపాలని ఉన్నప్పటికి, విజయవాడలాంటి పట్టణాలలో దానిని అమలుజరపడానికి ఉల్లంఘిస్తున్నారు. అందువల్ల అలాంటి అవకతవకలు లేకుండా దానిని సక్రమముగా అమలుజరిపేవిధంగాచేయవలెనని మంత్రిగారికిమనవిచేస్తున్నాను ఆల్విన్స్ మేనేజ్‌మెంట్ ఒక కోటీశ్వరునికి సంబంధించిన మేనేజ్‌మెంట్. ఈ ఎమర్జెన్సీ పీరియడ్‌లో ఇండస్ట్రియల్ రిజల్యూషన్‌తో మాకు సంబంధం లేదని అంటారు. అక్కడ ఒకయూనియన్‌కు మరొకయూనియన్‌కుమధ్య రైవలరీస్ వస్తే- కోడ్ ఆఫ్ కాండక్ట్, కోడ్ ఆఫ్ డిసిప్లెన్ పాటించవలసిన అవసరం మాకు లేదని అంటారు. ఇది ఎక్కడో మారుమూల జరుగుతున్నదికాదు. మన రాజధానీ నగరంలో, హైదరాబాద్‌లో మంత్రిగారి సమక్షంలో ఇది జరుగుతున్నది. అక్కడ యూనియన్స్‌మధ్య రైవలరీస్ వచ్చి, ప్రొడక్షన్ దెబ్బతిన్నది. 20రోజులపాటుఅక్కడ కార్మికులు ఘర్షణపడి ఉత్పత్తి దెబ్బతింటే మంత్రిగారు ఆ పరిస్థితులను ఎందుకు

సరిదిద్దలేదో అర్థం కావటంలేదు. వర్క్సకమిటీ ఫారమ్ చేయటంలేదు. వాటిని ప్రాసిక్యూట్ చేయాలి. ప్రాసిక్యూట్ చేస్తామన్నారు. కాని ఇంతవరకు వాటి విషయంలో చర్యలు తీసుకోలేదు. చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. నేషనలైజేషన్ ఆఫ్ బస్ సర్వీసెస్ అన్ని జిల్లాలకు విస్తరింపచేస్తున్నాము. కర్నూలుజిల్లాలో విస్తరింపజేయటానికి ప్రయత్నించగా, అక్కడ ప్రయివేట్ ఓనర్స అడ్డుతగిలారు. వారు హైకోర్టుకు వెళ్ళారు. గవర్నమెంట్ యొక్క నేషనలైజేషన్ పాలసీ డిఫెండ్ చేయవలసిన ఎడ్వకేట్ జనరల్ గారు – మీరు స్టే ఇవ్వండనిచెప్పి– మనపై ఎవరైతే దావా వేస్తున్నారో, వారికిసపోర్ట్గా ఉండేటట్లుగా అక్కడ స్టేఆర్డర్ ఇవ్వటానికి అంగీకరించివచ్చారు. వారు గవర్నమెంట్ యొక్క ఇంటరెస్ట్ కాపాడటానికి వెళ్లారో, లేక, ప్రయివేట్ ఓనర్సయొక్క కేసు సులభతరం చేయటానికి వెళ్లారో నాకు అర్థంకాకుండావుంది. నేను చాల కటువుగా విమర్శించానని మంత్రిగారు భావించవద్దని కోరుతున్నాను. వాస్తవమైన విషయాలు వారిదృష్టికి తెస్తున్నాను. గతకాలంలో అనేకమంది లేబర్ మినిష్టర్స వచ్చారు, వెళ్ళారు. వారి గుణపాఠాలు చాలాఉన్నవి, లేబర్ మంత్రిగారు పక్షపాతదృష్టితో వ్యవహరించవద్దని మాత్రమే మనవిచేస్తున్నాను. కార్మికులు సంఘాలద్వారా ముందుకు రావాలి. మంత్రిగారు కార్మికులకు న్యాయం కలిగేటట్లు, నిష్పక్షపాతంగా ఉండాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

కార్మిక మోటార్ రవాణాశాఖలమంత్రి (శ్రీ బి. వి. గురుమూర్తి) : అధ్యక్షా, సుమారు 15 మంది గా. సభ్యులు ఈ రెండుపద్దులపైన మాట్లాడారు. చాలా సలహాలు, అభిప్రాయములు వెలిబుచ్చినారు. ప్రభుత్వం వాటినన్నింటిని చాలా శ్రద్ధతో పరిశీలిస్తుంది. వీలైనంతవరకు ఏమైనా సరిదిద్దుకోటానికి అవకాశం ఉంటే సరిదిద్దుకోటానికి పూనుకొంటుందని మనవిచేస్తున్నాను. ట్రాన్స్‌పోర్ట్ శాఖ సేల్స్‌టాక్స్‌వలె, ఒక కామధేనువువంటి శాఖఅని నేను మనవిచేస్తున్నాను. దానికివచ్చిన ఆదాయంలో 2 పర్సెంట్ మాత్రమే తమయొక్క డిపార్ట్‌మెంటల్ ఎక్స్‌పెండీచర్ కొరకు వాడుకొంటూ, మిగతా 98 పర్సెంట్ ఇతర సంస్థలకు, జనరల్ పూల్ కు కంట్రిబ్యూట్ చేస్తున్నది. దీనికివచ్చే రాబడిలో 19 లక్షల రు.లు లోకల్ బాడీస్‌కు, మునిసిపాలిటీస్‌కు కాంపెన్‌సేషన్‌గా టోల్స్‌క్రింద, లైసెన్సు ఫీజుక్రింద ఇస్తున్నది, ఒక కోటి. 18 లక్షలు రు.లు – జిల్లాపరిషత్‌లకు పంచాయితీ సమితులకు – తలసరి 80 నయాపైసలచొప్పున కంట్రిబ్యూషన్ ఇస్తున్నది. మిగిలిన డబ్బు జనరల్ పూల్ కు ఇస్తున్నది. అందువల్ల ఇదిఒక కామధేనువువంటిశాఖ అని నేను చెబుతున్నాను, ట్రాన్సుపోర్ట్ శాఖకు సంబంధించి మొట్టమొదటినుండి ప్రొసీజర్ అయితే చాలాకంబర్‌సమ్‌గా ఉన్నదని భావించబడుతున్నదో, ఆ ప్రొసీజర్

నంతటను సింప్లిఫై చేయటానికి ప్రయత్నంచేయబడింది. అందువల్లఅందరికి సంతృప్తి కలిగింది. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో ఉండిన మూడు చట్టాలు సమన్వయ పరచి, ఏకీకరణచేసి, ఒకేచట్టం ఇదే సంవత్సరంలో చేయటంజరిగింది. దానిద్వారా ఏదైతే మల్టిపుల్ టాక్సేషన్ ఇవ్వవలసిన అవసరం ఉండెనో అదిపోయి, సింగిల్ పాయింట్ టాక్స్ ఇవ్వటానికి ఇప్పుడు పరిస్థితులుర్పడినవి. దానికిసంబంధించి—ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో వేరువేరుగాఉన్న రూల్సునుకూడ ఏకీకరణచేసి, వాటిని అమలు జరపటానికి యత్నింపబడుతోంది. స్టాండింగ్ పాసింజర్స్ విషయంలో ప్రభుత్వం ఒకనిర్ణయంతీసుకున్నది. ఈనాడుపాసింజర్స్వత్తిడిచాలావున్నది. అక్కడ ఉన్న అధికారుల డిస్క్రిషన్‌బట్టి పీకైనంతవరకు స్టాండింగ్ పాసింజర్స్‌ను ఎలా చేయాలనే నిర్ణయంకూడ ప్రభుత్వం తీసుకొంది. దీనివల్ల పాసింజర్స్ ఒత్తిడి కొంత తగ్గటానికి వీలుంటుందని మనవి చేస్తున్నాను. లారీల విషయంలోకూడ జోనల్ సిస్టమ్ కొంతవరకు లేషనలైజ్ చేయబడింది. దానివల్ల లారీ యజమానులకు సంతృప్తి కలిగింది. ప్రజానీకానికికూడ కొంత సౌకర్యంపర్పడింది. మద్రాసు, మహారాష్ట్ర, మైసూరు, ఒరిస్సా, మధ్యప్రదేశ్ — ఈ ఐదు చుట్టుప్రక్కలస్టేట్స్‌తో మనం రెసిప్రోకల్ అరేంజ్‌మెంట్స్ చేసుకొనే అవకాశం కలిగింది. దానివల్ల సింగిల్‌పాయింట్ టాక్సేషన్ ఇప్పుడు విధించబడుతున్నది. అక్కడ ఇచ్చినవారు ఇక్కడ ఇవ్వవలసిన అవసరం లేదు, ఇక్కడ టాక్స్ చెల్లించినవారు తిరిగి అక్కడ టాక్స్ చెల్లించవలసిన విధానం ఏదైతే మొదట ఉండెనో, అది ఇప్పుడు తీసివేయబడిందని చెబుతున్నాను.

రోడ్ ట్రాన్సుపోర్ట్ కార్పొరేషన్ మొదటికంటె ఇప్పుడు మెరుగ్గా ఉంది. ఎన్ని విమర్శలు చేసినప్పటికీ, ఎన్ని వ్యాఖ్యానాలు చేసినప్పటికీ, యఫిషియన్సీ దృష్ట్యా అది గమ్యస్థానానికి చేరుకోకపోయినప్పటికి కనీసం సరైన పంథాలో — సరైన డైరక్షన్‌లో అది ఇప్పుడు పురోగమిస్తున్నదని నేను భావిస్తున్నాను. దానికి ఈమధ్యనే ఫుల్‌టైము చైర్‌మన్‌ను — రామ్‌దాస్ కతారీనాయుడుగారిని నియమించడం జరిగింది. ప్రశ్నోత్తరాల సందర్భంలో వారినిగురించి డిటెయిల్స్ చెప్పాను. "దానికి మొదలు ఒక టెక్నికల్ హెడ్ ఉండెను; తర్వాత హెడ్మినిస్ట్రేటివ్ హెడ్‌ను తీసుకువచ్చారు; ఇప్పుడు ఒకమిలిటరీమనిషిని తీసుకువచ్చారు"— అని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు అన్నారు. వారు నేవీకి చెందినవారు కాబట్టి గోపాలకృష్ణయ్యగారు ఆవిధంగా భావించవచ్చును. నేవీలో — ఆర్మీలో పనిచేసేవారె ఒక సెన్స్ ఆఫ్ డిసిప్లిన్ తీసుకురాగలుగుతారు. అది ఎంతో అవసరము. ఆర్థికంగా ఆర్. టి. సి, సౌండ్ ఇండస్ట్రీ — ఆర్థికంగా అది చాలా పటిష్టమైన సంస్థఅని వేరుగా చెప్పనక్కరలేదు. అందులో ఎఫిషియంట్ సర్వీసు—

వంక్చ్యువల్ సర్వీసు – చాలా అవసరమైవున్నది. ఆర్. టి. సి. లో కేపిటల్ చార్జి 5 కోట్ల, 88 లక్షలు ఉంటే – సంవత్సరపు గ్రాస్ ఇన్‌కమ్‌కూడ 6 కోట్ల, 59 లక్షల 68 వేల రు.లు ఉన్నది. సంపాదన – నెట్‌ప్రాఫిట్ 5.84 నయాపైసలు పర్‌మైలు – ఉన్నది. లేదా – నూటికి 5 రు.ల 80 న. పై. ఉన్నది. కర్నూలుజిల్లాలో ప్రవేశపెట్టే బస్సులుకూడ కలుపుకొని మొత్తం బస్సుల సంఖ్య 1721 ఉన్నవి. ప్రభుత్వ ఇన్‌వెస్టిమెంట్స్ ఏవైతే ఇతర ఇండస్ట్రీస్‌లో (రాజమండ్రి పేపర్‌మిల్‌లాంటిచోట్ల) ఉంటాయో అవన్నీ ఒకవిధంగా లెక్కించ బడాలి. కార్పొరేషన్‌కు ఇచ్చిన ఇన్‌వెస్ట్‌మెంట్స్ వేరుగా పరిగణించాలని మనవి చేస్తున్నాను. దీనికి ఫిక్సడ్ పర్సంటేజ్ ఆఫ్ ఇంటరెస్ట్ ఇవ్వబడుతుంది. అంతే కాదు. టాక్సెస్‌కూడ రెగ్యులర్‌గా ఇవ్వబడుతుంది. ప్రయివేట్ ఆపరేటర్స్ ఇచ్చిన మోస్తరుగా కార్పొరేషనువారుకూడ ఇస్తారు. టాక్సేషన్ రూపకంగా ఇంతవరకు కనీసం 2 కోట్ల 91 లక్షల రూపాయలు వసూలు అయినది. యింటరెస్ట్ బాపతు ఒక కోటి, ఒక లక్ష రూపాయలు వసూలు అయినది. మన పెట్టుబడి రూ. 6,59,00,000 వుంటే షుమారు 4 కోట్ల రూపాయలవరకు మనకు tax రూప కంగానేమి లేదా interest రూపకంగానేమి వచ్చినది. అంతేకాకుండా ఒక సంవ త్సరం surplus కూడ ప్రభుత్వానికి 1 లక్ష 47 వేల రూపాయలు యివ్వబడ్డది. ఇది ఒక పెద్దసంస్థ. ఇందులో 11 లక్షలమంది పనిచేస్తున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఇది కర్ణుడి యుద్ధంగా వున్నది, అర్జునుడు ఆయుధం చేతిలోపెట్టుకొన్నాడు. వారు తమదగ్గర information అంతా పెట్టు కొని చెపుతున్నారు. మాకు information యివ్వలేదు. న్యాయంకాదు.

శ్రీ బి. వి. గురుమూర్తి: ఈ Administrative Report యిక్కడ అందరికి అందజేయబడింది. ఈ figures, Profit and Loss Accounts మొత్తం House ఎదుట పెట్టబడ్డది. నేను తీసుకున్న figures అందులోనుండే కాని ప్రత్యేకంగా నాకు information లేదు. దానిని ఒకసారి చూచుకున్నట్లయితే వారికే ఋజువు అవుతుంది. కనుక కర్ణార్జున యుద్ధంకాదు. చాల plain గా facts and figures అన్నీ నేను మనవిచేస్తున్నాను. ప్రస్తుత అత్యవసర పరిస్థితులలో కార్మికులు ఏవిధంగా వ్యవహరించినారో, Industrial truce resolution ఏవిధంగా పాటించి నారో, యజమానులు వగైరా ఏవిధంగా పాటించలేదో పలువురు మిత్రులు విమ ర్శించినారు. ఈ విపత్కర పరిస్థితులలో నిజంగా కార్మికులు ఎనలేని దేశభక్తిని, దేశాభిమానాన్ని ప్రకటించినారు, నిరూపించుకున్నారు అని ఒప్పుకునేవాళ్లలో నేను ఒకడిని, ఉత్పత్తిని పెంచినారు. ఎక్కువకాలం పనిచేయడానికి సిద్ధపడ్డారు.

వారికి వచ్చిన రాబడినుండి ఐచ్ఛికంగా contribution కూడ యిచ్చినారు. సమ్మెలు మానివేసినారు. Work stoppages రాకుండా చేసినారు. వారివరకు Industrial Truce resolution తు. చ. తప్పకుండా పాటించినారని ఒప్పుకునేవాళ్ళలో నేను ఒకడిని. Voluntary Arbitration principle కూడ Industrial Truce resolution లో ఉన్నది. యజమానులు ముందుకువచ్చి ఈ Voluntary Arbitration principle ఒప్పుకోలేదు. అంతవరకు వారివల్ల ఉల్లంఘన జరిగింది. అయినా యి యజమానులయొక్క, కార్మికులయొక్క కేంద్ర సంఘాలు చేసుకున్న ఒప్పందం. ఇందులో ఏమైన లోటుపాట్లు జరిగినట్లయితే కేంద్రసంఘాలకు తెలియపరచి వారికి నచ్చచెప్పి దానిని సరిదిద్దేటట్లుగా చూడడం భావ్యం అని నేను అనుకుంటున్నాను. ఇటువంటి పరిస్థితులలో కార్మికులు నిజంగా దేశాభిమానాన్ని చూపెట్టినారు. దేశ సంరక్షణ గురించి, దేశసౌభాగ్యాన్ని గురించి వారు మహత్తరమైన సేవ చేసినారు. కార్మికులలో చైతన్యం లేదు. సామ్యవాద సమాజానికి పనికిరారేమో ననుకునే మాటకు వ్యతిరేకంగా సమయంవచ్చినప్పుడు 'they have risen to the ocassion, అని ఋజువు చేసుకున్నారు. వారిని అభినందించక తప్పదు. రెండు demands వున్నాయి. మొట్టమొదలు నేను transport కు సంబంధించిన కోత శీర్షానాల గురించి చర్చిస్తాను. Motor vehicles కు సంబంధించి tax structure చక్కగా లేదు. ప్రభుత్వం transport విధానం కూడ సవ్యంగా లేదు, అని పలువురు మిత్రులు చెప్పినారు. నేను యింతకుపూర్వం మనవిచేశాను. మూడు చట్టాలు సమన్వయ పరచి single point tax విధించబడుతోంది. ఏమాత్రంకూడ quantum of taxation లో, rate of taxation లో పెంచలేదు. ఉన్నది ఉన్నట్లుగానే విభజించడం జరిగింది. ఆంధ్రకు, తెలంగాణాకు ఉన్న వ్యత్యాసం తొలగించబడ్డది. Rate of taxation లో ఆంధ్రకు, తెలంగాణాకు 20 రూపాయల difference per seat per quarter, అదే విధంగా ఉంచబడింది. లారీలవరకు తెలంగాణాలో rates యథా తథంగా ఉంచబడినాయి. ఆంధ్రలో rates ఆ విధంగానే ఉంచబడినాయి. క్రొత్తగా tax విధించినారనే భావం ఎవరిలోనైనా ఉన్నట్లయితే అది సరైనదికాదని నేను మనవి చేసుకుంటున్నాను. Nationalization మంచిదికాదని కొందరు, మంచిదని వాదించేవారు కొందరు. ఈ రెండు Points of View House లో ఉన్నమాట నిజం. ఇంతకుపూర్వం అనుభవాన్నిబట్టి ఇప్పుడు ఏ District లోనైనా nationalise చేయాలని అనుకొన్నట్లయితే Road Transport Corporation వారు యిప్పుడు కొంత జాగ్రత్త పడ్డారు. మొట్టమొదట land acquisition proceedings జరపాలి. Land వచ్చినతరువాత Depots, Workshop, maintenance office మొదలైన వన్నీ కట్టుకోవాలి. రోడ్లన్నీ బాగున్నాయా లేదా అని చూసుకోవాలి. త్వరిత

గతిని nationalise చేయాలనేఅభిప్రాయం ప్రభుత్వానికి ఉన్నది గాని nationalise చేయాలంటే కనీసం 2 కోట్ల రూపాయలు అవసరంగా ఉంటాయి. షుమారు 1½ కోటి రూపాయలు Bus faces, bus bodies కట్టుకోడానికి అవసరంగా ఉంటాయి. 50 లక్షల రూపాయలు కనిష్టం quarters వగైరా కట్టుకోడానికి అవసరం కనుక ఇప్పుడు ఉండేటటువంటి పరిస్థితులలో, ఈ ఆర్థిక మాంద్యంలో యింతకంటె quick గా nationalise చేయడానికి వీలులేదని మనవిచేస్తున్నాను Road Transport Corporation కు సంబంధించిన బస్సులు చాల ఆలస్యంగా పోతున్నవి, cancellations కూడ జరుగుతున్నవి అని చాలమంది సభ్యులు చెప్పినారు. దానికి అనేక కారణాలు ఉన్నవి. (1) రోడ్లు బాగాలేకపోవడం, (2) Certain Essential Spare Parts దొరకకపోవడం, (3) అప్పటికప్పుడు కార్మికులు suddenగా absent కావడం లేదా ఆలస్యంగా రావడం. ఈ మూడింటియొక్క cumulative effect cancellation కు ఆలస్యాలకు కారణం అని నేను మనవి చేస్తున్నాను. ప్రభుత్వం యిది కేవలం analyse చేసి ఊరుకున్నదా, Corporation వారు దీనికి ఏమైన మార్గం కనిపెట్టినారా అని ఆలోచిస్తే ఇదివరకు ఎంత amount అయితే రోడ్ల maintenance కొరకు కేటాయించబడి ఉన్నదో అంతకు మించి, అదనంగా ఈ సంవత్సరం 75 లక్షల రూపాయలు ఖర్చుపెట్టాలి అని అనుకున్నాము. ఇవే లెక్కలు దానికి సంబంధించిన మంత్రిగారు House లో చెప్పినారు. ఈ 75 లక్షల రూపాయలుకూడ R.T.C. buses ఎక్కడ నడుస్తాయో అక్కడనే ఎక్కువ ఖర్చు పెట్టాలి, వాటిని బాగుచేయడానికి ప్రయత్నించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. Absenteeism, late coming గురించి కార్మికులందరికి చెప్పాలి. కొందరు గౌరవ సభ్యులు వారిది తప్పులేదు అన్నట్లుగా మాట్లాడుతారు. కేవలం వారిదే తప్పు అని నేను వాదించడంలేదు. 1/3rd staff ఎక్కువ పెట్టుకుంటున్నప్పటికి absenteeism ఎక్కువ ఉన్నట్లయితే వారిని ఆవిధంగా ప్రోత్సహించేబదులు వారిని అదుపులో పెట్టుకొని check చేయాలి. ఇది జాతీయమైన సంస్థ. Absence of belonging అనేది మనకు ఉండాలి. సామ్యవాద సమాజాన్ని build up చేయాలిఅనేటట్లయితే జాతీయసంస్థలలో తమయొక్క బాధ్యతలను ఎక్కువ నిర్వహిస్తేనే సమాజానికి తోడ్పాటు చేసినట్లుగా ఉంటుంది. అండదండగా నిలబడ్డట్టుగా ఉంటుందని చెప్పే బదులు, అదిమాత్రం వారితప్పుకాదు, అదంతా పైనఉండే అధికారులతప్పు. spare part తప్పు, రోడ్డు తప్పు అంటే నేను మొదటే మనవిచేసుకున్నాను. ఎవరిది తప్పు ? అందరిది కలిసి total తప్పు. ఈవిధంగా ఆలస్యాలు జరుగుతున్నాయి. As absenteeism ను తక్కువ చేయటానికికూడ కొన్ని incentive schemes corporation వారు తీసుకుంటున్నారు. అంతేకాదు, ఇదివరకు ఎక్కడ

చెడిపోయినప్పటికి మెకానిక్ తన డిపోనించి పోయేవరకు దానిని ముట్టుకొనే అలవాటు లేకుండె. దానికి బదులుగా డ్రైవర్స్‌కే అవసరమైనపనిముట్లు సరఫరా చేసి, వారంతటవారే మైనర్ రిపేర్లు చేసుకునే సౌకర్యం కల్పించడంజరుగుతున్నది. స్పేర్ పార్ట్సుకు సంబంధించి యిదివరకు ప్రతీదీ హైదరాబాదునుండే వెళ్ళేఆచారం వుండేది. ఇప్పుడు లోకల్ పర్‌చేజ్‌కి అవకాశం ఇవ్వడం జరిగింది, దీనివలన అవసరమైన వస్తువులను వెనువెంటనే వారు పర్‌చేజ్ చేసుకొనడానికి అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను. మిత్రులొకరు చిలకలూరిపేటలో డిపో ఎందుకు తెరవకూడదని అడిగారు. డిపో ఎక్కడ తెరవాలన్నా కనీసం నాలుగులక్షల రూపాయలు ఖర్చుఅవుతుంది. అవి ఆ యా ప్రాంతాలలోని ట్రాఫిక్ మొదలైన ఆపరేషనల్ నీడ్స్‌నుబట్టి తెరవబడతాయి. ఎక్కడపడితే అక్కడ వీటిని తెరవడానికి అవకాశం వుండదు. గుంటూరుజిల్లాలోని పొన్నూరులో ఒకటి ఏర్పాటు చేయడానికి శాంక్షన్ చేశారు. ఆ ప్రాంతంలో అది చాల వుపయోగపడుతుందని మనవి జేస్తున్నాను. ఆతరువాత, బస్సుస్టేషన్స్, బస్సుషెల్టర్స్ కట్టకపోవడంవలన చాలా యిబ్బందిగా వున్నదని చెప్పారు. నాకువచ్చిన భోగట్టాప్రకారం అలా ఫండ్సు వున్నంతమేరకు వీటిశాంక్షను చేయడం జరిగింది. ఈ సంవత్సరం 26 పట్టణాలలో యిటువంటి బస్సుస్టేషన్సు షెల్టర్సు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని మనవి జేస్తున్నాను.

ప్రైవేటుబస్సులు నడిచేచోట్ల రోడ్లు బాగాలేవన్నారు. నేనీ విషయానికి సంబంధించి చెప్పాను. జిల్లాపరిషత్తులవారుకూడ రోడ్లకొరకు చాలా ఖర్చుచేస్తున్నారు. ఇంతకుముందు దీనిలో 48 లక్షల రూపాయలు ఖర్చుగూర్చి నేను ప్రస్తావించాను. దీనివలనకూడా కొంత పరిస్థితి మెరుగుకావడానికి అవకాశమున్నదని మనవిచేస్తున్నాను.

మోటారుబండ్లపై పన్నులు పెంచడం కారణంగా ప్రైవేటుబస్సులు సంఖ్య తగ్గిపోయింది అన్నారు. అది నిజంకాదని మనవిజేస్తున్నాను. అప్లికేషన్స్ కొరకు invite చేస్తే మరి అక్కడ రోడ్డు లేకపోయినాసరే, డొంకఅయినా సరే నడపటానికి సిద్ధంగా వున్నామంటూ ముందుకువస్తున్నారు. అందువలన ప్రైవేటు సర్వీసుకు ముందుకు రావటంలేదనుకోవడం సరికాదని మనవిజేస్తున్నాను.

Staff కు **quarters** కట్టించడంలేదని కొంతమంది చెప్పారు. ఏడున్నర లక్షల రూపాయిల ఖర్చుపెట్టి విజయవాడ, ఏలూరులలో కట్టించవలయునని వుద్దేశమున్నది అదేవిధంగా అసిఫాబాదులో పది, దేవరకొండలో ఆరు, హనుమకొండలో పది, నార్కెట్‌పల్లిలో ఆరు, కొత్తగూడెంలో పది. మెదక్‌లో పది

యీావిధంగా వర్కర్సుకు క్వార్టర్సు కట్టించవలయునని వుద్దేశం : అదేవిధంగా కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరులలో డిపోలను ఏర్పాటు చేయడానికి, అక్కడ వుండే స్టాఫ్‌కు క్వార్టర్సు కట్టించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

పెడ్యూలుపైము ప్రకారంగా బస్సులు రావడంలేదు అని చెప్పారు. దానికి నేను యింతకుముందే సమాధానం చెప్పాను. వెయిటింగు రూములు, టాయిలెట్‌కు అవకాశాలు. యితరసౌకర్యాలు ఆ యా సెంటర్సులో యిదివరకే ప్రొవైడ్ చేయడం జరిగింది. సికిందరాబాదు, కామారెడ్డి, నిజాంసాగర్, కొత్త గూడెం, నల్గొండ, దేవరకొండ మొదలైనచోట్ల బస్సుస్టేషన్సు ఏర్పాటవుతున్నాయి. బస్సులసంఖ్య తక్కువగా వున్నందువలన వత్తిడి ఎక్కువగా వున్నదని చెప్పారు. అది కొంత నిజమే అయినప్పటికి, యిప్పుడే ప్రభుత్వనిర్ణయాన్ని గూర్చికూడ చెప్పారు. 25% స్టాడింగ్‌పాసింజర్స్ కెపాసిటీ పెంచమని వుత్తర్వులు యివ్వడం జరిగింది. దీనివలన కొంత రిలీఫ్ కలుగుతుందని భావిస్తున్నాను. సికిందరాబాదు నుండి సరోజినీదేవి హాస్పటల్‌వరకు, ఇండిస్ట్రియల్ ఏరియానుండి సరోజినీదేవి హాస్పటల్‌వరకు, అక్కడనుండి కేశవగిరికి కొత్తసర్వీసులు ప్రారంభించడం జరిగింది. ఇవేగాక మరికొన్ని అడిషనల్ సర్వీసులుకూడ సికిందరాబాదు, హైదరాబాదు పట్టణములలో ప్రారంభించబడ్డాయి. హైదరాబాదునుండి వేములవాడకు ఎక్స్‌ప్రెస్ సర్వీసు, హైదరాబాదునుండి కొత్తగూడెం డీలక్స్‌సర్వీసు ప్రారంభించబడ్డాయి. ఇవేగాక ఇంకాస్త దూరప్రాంతాలైన హైదరాబాదునుండి మదునూరు వయా నిజాంసాగర్, బోధనుకు, కల్వకుర్తికికూడ కొత్తసర్వీసులను ప్రారంభించాలని కార్పొరేషన్ ఆలోచిస్తున్నది. అప్పారావుగారుమాట్లాడుతూ కండక్టర్లు, డ్రైవర్లు, కొన్నిస్టేజీలవద్ద నిలవడంలేదని, దీనివలన ప్రయాణీకులకు చాలాయిబ్బంది కలుగుతున్నదని చెప్పారు. రూల్సుప్రకారము వారుతప్పక నిలబెట్టాలి. అటువంటి పొరపాటు ఎవరివల్ల జరిగినా దానిని కార్పొరేషన్ దృష్టికి తీసుకువస్తే వెంటనే చర్యలు తీసుకోబడతాయని మనవిజేస్తున్నాను. కొన్ని సందర్భాలలో కార్పొ

(Mr. Speaker in the Chair)

రేషన్ యిటువంటి విషయంలో చర్యలు తీసుకున్నదనికూడ తెలియజేస్తున్నాను. లగేజ్‌విషయంలో కండక్టర్సు సామాన్యంగా పాసెంజెర్సుకు సహాయం చేయడం లేదని చెప్పారు. సర్వీసు కండిషన్సులోమాత్రం కండక్టర్సుపైకూడ యీ విషయంలో బాధ్యతవుంది. ఎక్కడయినా ఆవిధంగా వారు దానిని నిర్వహించక పోవడం జరుగుతూవుండవచ్చును. అంతేగాక, అక్కడక్కడ లైసెన్సుకూలీలను నియమించడం జరిగింది హెవీట్రాఫిక్ వున్నచోట ప్రయోగాత్మకంగా వీరిని

ఏర్పాటుచేశారు. ఆప్రయోగం పూర్తిఅయితే మిగతాచోట్లకూడా ఆ పద్ధతిని అమలుజరపటానికి కార్పొరేషన్ ఆలోచిస్తుంది. మైనర్ బ్రేక్ డౌన్స్ గూర్చి చెప్పారు. వీనికి అవసరమైన టూల్సు సరఫరాచేయడం అవసరంఅని చెప్పారు. అందుకు ప్రత్యేకమైన స్టాఫ్ అవసరంఅని చెప్పారు విజయవాడలో ముఖ్యంగా అవసరంవున్నదని కాకాని వెంకటరత్నంగారనుకుంటాను, చెప్పారు. అక్కడ ఏ విధమైన ఏర్పాట్లు లేవన్నారు. అది కొంతవరకు నిజమే. అక్కడ ఒక రీజియనల్ వర్కుషాపు ఏర్పాటు చేయవలయుననుకొంటున్నారు. ఇదివరకు కృష్ణా, గుంటూరు జిల్లాలలో ట్రైనింగ్ లేనివారిని తీసుకున్నారు. వారికికూడా ఇప్పుడు ట్రైనింగ్ యివ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. తద్వారా వారు మరింత టెక్నికల్ నాలెడ్జి పొందటానికి అవకాశం కలుగుతుంది. వర్కుషాపులు ఏర్పాటు చేయవలయునని దశరథరామిరెడ్డిగారు కూడ చెప్పారు. రీజియనల్ బేసిస్‌లో విజయవాడ, రాయలసీమ. కడప మొదలైనచోట్ల వీటిని ఏర్పాటు చేయవలయుననుకుంటున్నారు. ప్రైవేటు బస్సులలోకంటె, నేషనలైజ్డ్ బస్సులపై సంపాదన చాలా తక్కువగా వున్నదన్నారు. ఈవ్యత్యాసం తప్పకుండా వుంటుందని మనవిజేస్తున్నాను. ఎందుకంటే — కార్మికుల సంక్షేమందృష్ట్యా ప్రభుత్వమువారికి అనేక సౌకర్యాలు కలుగజేయవలసివుంటుంది. ఇతర ఓవర్ హెడ్ చార్జెస్ కూడా ఎక్కువగావుంటాయి. స్టాఫ్‌కు ఎక్కువజీతాలు యివ్వవలసివుంటుంది. ఎక్కువ స్టాఫ్‌ను వేసుకోవలసి వుంటుంది. వారికి క్వార్టర్సు కట్టవలసివుంటుంది. వారికి ప్రావిడెంటుఫండుసౌకర్యం కల్పించవలసివుంటుంది. యితర రిక్రియేషనల్ సదుపాయాలు కల్పించవలిసి వుంటుంది. అందువలన ఈ వ్యత్యాసం యిందులో వుంటుందని మనవిజేస్తున్నాను. భీమవరంలో బస్సుల పరిస్థితి అధ్వాన్నంగా వున్నమాట నిజం. అక్కడ ఒకటి, రెండు బస్సులు మాత్రమే పనిచేస్తున్నాయి, మిగతా బస్సులు పనిచేయడం లేదన్నారు. నేను వివరాలు తెప్పించాను. ఇప్పుడు 30—40 బస్సులు పనిచేస్తున్నవి. మొత్తం 50 బస్సులలో 30 బస్సులు పనిచేస్తున్నాయని చెప్పారు. అదికూడ మంచిగా వున్నదని నేను ఒప్పుకోవడం లేదు. ఇంప్రూవ్‌మెంటుకు యింకా స్కోప్ వున్నదని మనవి చేస్తున్నాను. సత్యనారాయణగారు రెండు విధాలైన ఎంప్లాయీస్ వున్నారు, కొందరికి రైల్వేటరమ్స్, కొత్తగావచ్చినకొందరికి ప్రభుత్వంలో ఏరూల్సు అప్లయి చేయబడుతున్నాయని చెప్పారు. పూర్వం రోడ్ ట్రాన్స్‌పోర్టు అంతా ఒకే డిపార్టుమెంటుక్రింద వుంచి రైల్వే ఆధ్వర్యాన నడుపుతూ వుండేవారు. అప్పుడు ఎంప్లాయీస్‌గా చేరినవారు ఆ సర్వీసు రూల్సుతోగవరన్ చేయబడుతున్నారు, ఆ తరువాత చేరినవారు ఆంధ్రప్రదేశ్ లీవు రూల్సు ఒప్పుకున్నారుకనుక యీ తారతమ్యం వుంది. ఇది నిజమే. వెంకటేశ్వర్లుగారు జగ్గయ్యపేట గురించి చెప్పారు నేనీమధ్య వారివెంట పోవడం జరిగింది. పాత స్టాండింగునే తీయకుండా వుండాలని

చెప్పారు. అదికూడ ఒక పికప్ పాయింట్‌గా పరిగణించాలి, పూర్తిగా ఎబాన్డన్ చేయకూడదని నిర్ణయించుకున్నారు. అది వారికి తెలిసిన విషయమే. హైదరాబాదు నుంచి మసులా రోడ్డుకు వే సైడ్ షెల్టర్స్ వేయాలన్నారు. సైట్స్ సెలక్టుచేశారు, లాండ్ అక్విజిషను ప్రొసీడింగ్సు జరుగుతున్నాయి. పూర్తి అయినతరువాత అది కూడ పూర్తి అవుతుందని మనవి చేస్తున్నాను. అంజయ్యగారు కండక్టరులకు అన్యాయం జరుగుతోంది, ప్రతినెలా 40—50 మందిని తీసేస్తున్నారు. అపీలు చేసుకోడానికి కూడ అధికారం లేదు అన్నారు. డిస్మిస్ చేయబడిన కండక్టరులుగాని, సస్పెండు చేయబడిన కండక్టరులుగాని పైనవుండే అధికారికి మూడు నెలలలోపున అపీలు చేసుకొనే అధికారం వుంది. అతనుకూడ త్రోసిపుచ్చితే కార్పొరేషనుకు అపెలెట్ మెర్సీ పిటీషను పెట్టుకోవచ్చు. మూడు నెలల్లోపల చూస్తారు. ఆ తరువాత తీసేస్తారు గాని యిష్టం వచ్చినట్లుగా ఎట్ రాండం తీసేసే ఆచారంమాత్రం లేదు. తప్పుచేస్తేనే సస్పెన్షనుగాని, డిస్మిసిల్స్‌గాని జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను. వారు బోనస్ విషయంకూడ చెప్పారు. సామాన్యంగా ప్రోఫిట్స్ తక్కువగా వున్నాయి. ఇప్పుడే బోనసులివ్వడం ప్రవేశపెట్టితే నేషనలైజేషను స్కీము, కొత్త బస్సులను కొని ఎక్కువ సర్వీసులను ఎఫిషియంటుగా రన్ చేయాలనే వుద్దేశం దెబ్బ తింటుంది కనుక యిప్పుడే కార్పొరేషను యీ విషయం ఆలోచించడం లేదని మనవి చేస్తున్నాను. కో-ఆపరేటివ్ సొసైటీలకు ప్రత్యేకంగా ఒక విధానం వుండాలని నాగభూషణరావుగారు చెప్పారు. కో-ఆపరేటివ్స్‌కు లైసెన్సులిచ్చే విషయంలో మార్పు తేబడుతోంది గాని కాంపెన్సేషను మున్నగు యితర విషయాలలో ప్రత్యేకంగా చూస్తే ఏర్పాటేమీ లేదు. ప్రయివేటు ఆపరేటర్సుగానే ట్రీట్ చేయబడుతున్నారు. నేషనలైజ్ చేస్తే వారి బస్సులకుకూడ బస్సుకు నెలకు 200 రూపాయలున్నది, అంతకంటె ఎక్కువ చేయడానికి చట్టంప్రకారం వీలులేదని చెబుతున్నాను. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి పాయింట్స్‌కన్నింటికీ జవాబు చెప్పాననుకుంటాను. ఒక విషయం వుంది. సడెన్‌గా బస్సు ఆగిపోతే మిగతా ఫేర్ యిచ్చే అలవాటు లేదని వారన్నారు. అక్కడపనిచేసే కొంతమంది కండక్టరులు ఇవ్వకపోవచ్చునేమో గాని యివ్వాలని ఇన్‌స్ట్రక్షన్సు యివ్వబడినాయి. ఇన్‌డివిడ్యుయల్‌గా అటువంటి పొరపాట్లు జరిగివుండవచ్చుగాని స్కీమ్ ఆఫ్ థింగ్స్‌లో మాత్రం ఆటువంటిదేమీ లేదని మనవి చేస్తున్నాను. ఓవర్‌లోడ్ విషయంలో 25 పర్సంటు ఎక్కువ చేయడానికి ప్రభుత్వం ఉత్తరువులిచ్చిందని చెప్పాను. స్పీడును గురించి వెంకటరావు చాలా ప్రమాదాలు వుంటున్నాయి, కొందరు చనిపోతున్నారు, కొందరు వికలాంగులవుతున్నారు, వీటిని అరికట్టాలి అని చెప్పారు. ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంది. సేఫిటీ ఫస్ట్ వీక్స్ జరుపుట. అక్కడక్కడ ట్రాఫిక్ సైన్‌బోర్డులు పెట్టడం. ఇన్ని మైళ్ళకు మించి పోకూడదని రెస్ట్రిక్ట్ చేయడం, డ్రైవర్సుకుకూడ ట్రాఫిక్ సిగ్నల్స్

గురించి కావలసిన ఇన్‌స్ట్రక్షనులివ్వడం. కంజెషన్ ఆఫ్ ట్రాఫిక్ వున్నచోట్లలో వన్ వే ట్రాఫిక్ చేయడం, స్పీడు లిమిట్స్ పెట్టి, స్పీడ్ ట్రాప్స్ వేసి పట్టుకొని ప్రాసిక్యూట్ చేయడం జరుగుతోంది. టెకోగ్రాఫ్స్ పెట్టాలనికూడ వుంది. కాని అది ఖర్చుతో కూడిన విషయం కనుక ప్రభుత్వం యిప్పుడే ఆలోచించడం లేదని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు నిరుద్యోగం గురించి చెప్పారు. ఇది సామాన్యమైన సమస్య కాదు. కేవలం ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలవల్లనే నిరుద్యోగ నివారణ జరగాలనేది సరైనది కాదు. అవి కేవలం ఎంప్లాయ్‌మెంటును రెగ్యులేటు చేస్తాయి కాని క్రియేట్ చేసే సంస్థలు కాదు. ఇక్కడవున్న లెక్కలనుబట్టి విమర్శ చేశారు. కాని అవి నిరుద్యోగులై ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజిలో రిజిస్టరు చేసుకొన్నవారివి మాత్రమే. పబ్లిక్ సర్వీసు కమిషను, రైల్వే సర్వీసు కమిషను, పోస్ట్ అండ్ టెలిగ్రాఫ్ మున్నగు ఇతర సంస్థలలో, ఇండిపెండెంట్ ఏజెన్సీలలో ఉద్యోగాలు లభిస్తాయి. ఆ లెక్కలు యిందులో రాలేదు. మన రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి జరగనంతవరకు నిరుద్యోగం పోవడం సాధ్యమయ్యేది కాదు. పదికోట్ల ఖర్చుతో కూడిన సింథటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీ, 80 కోట్ల రూపాయల ఖర్చుతో హెవీ ఎలక్ట్రికల్—ప్లాంట్ స్థాపించుతున్నారు. ఇవి రెండూకూడ యిప్పుడు సాఫీగా జరిగిపోయేటట్లు కనబడుతోంది. ఇవి పూర్తి అయినతరువాత యీ రెండు పరిశ్రమలు, వాటికి సంబంధించిన ఏన్సిలరీ పరిశ్రమల ద్వారా పదివేలమందికైనా ఉద్యోగాలు లభించడానికి వీలవుతుంది. పరిశ్రమల విషయంలో మంచిర్యాల బెల్ట్ ఆంధ్రప్రదేశ్ లో మాంచెస్టర్ ఆఫ్ ఇండియా అని ఒకప్పుడు ఒకరు జోశ్యం చెప్పారు. రాణిగంజి బెల్ట్ చాల మినరల్స్‌తో కూడివుండిన బెల్ట్‌గా పరిగణించబడుతోంది. అట్లాగే కొత్తగూడెంనుంచి రామగుండం బెల్ట్ కూడ మనం వినియోగించుకుంటున్నాము. అక్కడ థర్మల్ ప్లాంటు ఏర్పాటు చేసుకుంటున్నాము. పరిశ్రమల విషయంలో శాచురేషన్ పాయింట్ రీచ్ అయిన మద్రాసు, బొంబేలకంటె ఆంధ్రప్రదేశ్ కే ఉజ్వల భవిష్యత్తు వుంది. మన రాష్ట్రం వ్యవసాయ విషయంలో అగ్రస్థానం వహించినట్లుగా పరిశ్రమలలోకూడ అగ్రతాంబూలం పుచ్చుకుంటుంది. మనం కృషిచేస్తే పరిశ్రమలభివృద్ధికావటానికి వీలుంది. ఎంప్లాయ్‌మెంటు పొటెన్షియల్ కూడ పెరగడానికి వీలుంటుంది. రూరల్ ఏరియాలకు సంబంధించి 8 ప్రాజెక్టులు మాత్రమే కేంద్రప్రభుత్వం మంజూరు చేసింది. ఒకటి అనంతపురం, ఒకటి గుంటూరు, ఒకటి నల్గొండ. ఇరవై లక్షల రూపాయిలు ఒక్క ప్రాజెక్టు విలువ ఉన్నది. వాటిని మూడవ ప్రణాళిక నాలుగు సంవత్సరాలలో పూర్తికావాలి అని అనుకుంటున్నారు. ఇవి పూర్తి అయితే చాలావరకు rural industrialization జరగడానికి employment అవకాశాలు పెరగడానికి అవకాశం ఉంటుంది. ఇపుడు నిజంగా employment అవకాశాలు లేనేలేవా అంటే — ప్రస్తుత emergency situation లో

army లో వేలాది కొలువులున్నాయి. ముందుకు వచ్చి army లో చేరడానికి training facilities పొందడానికి మనవారు తయారుకావడంలేదు. ఆంధ్రప్రదేశ్ కు సంబంధించినంతవరకు 5 వేలమందికి ట్రయినింగ్ facilities ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం కోరింది. అయినా 650 మందిని train చేసే ఏర్పాటుచేస్తే 40 మంది candidates మాత్రమే ఇంతవరకు వచ్చి training పొందుతున్నారు. అదేవిధంగా ఎంతోమంది Craftsmen అవసరమై ఉన్నారు. 40-50 వేలమంది మోటారు ట్రాన్స్పోర్టు డ్రైవర్లు దేశం అంతటా కావలిసి ఉండెను. 5 వేలు మనం ఇవ్వాలని కోటా ఇస్తే దాసికి వచ్చినవారు లేరు. రేడియో ఆపరేటర్లకు టెక్నీషియన్సుకు ఖాళీలున్నాయి. ఎవరూ combatant units లోనికి వచ్చి భర్తీ చేయడానికి సిద్ధంగా లేనందువల్ల unemployment situation worsen అయి ఉన్నది. పంజాబులో మాదిరి అన్నింటిని మనం వినియోగించుకుంటే unemployment ఇంత severe గా ఉండదని భావించబడుతోంది. Higher grade typists, qualified steno-typists, trained nurses, trained teachers, Mechanical and Civil Engineers, draftsmen, instruments mechanics-ఇవన్నీ shortage categories. ఎవరైనా వచ్చి నేర్చుకొంటారేమో అని training facilities కల్పించారు. Training పొందడానికి ఎవరూ సిద్ధంగా లేరు. అందువల్ల facilities for employment లేవన్నమాట నిజంకాదని ఆంధ్రుల మనస్తత్వానికి ఇవి కుదరలేదేమో అనిపిస్తుంది. అందువల్ల unemployment position కొంతవరకు aggravate అయినది. వ్యవసాయ కార్మికులకు సంబంధించి Agricultural Minimum Wages Act implement చేయాలని పలువురు సభ్యులు చెప్పారు. ఈ చట్టం ప్యాసైనమాట నిజమే. దానికి సంబంధించిన యంత్రాంగం ఏది ఉండాలి, effective machinery దేనిని create చేయాలనేది ప్రభుత్వ ఆలోచనలో ఉంది. రివెన్యూ డిపార్టుమెంటుకు అప్పగిస్తే దానికి కనీసం 12 లక్షల 65 వేలు రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తేనే, ఒక డిప్యూటీ కలెక్టరు హోదా కలిగినవారిని Head గా పెట్టి ప్రతి జిల్లాలోను దానికి సంబంధించిన సిబ్బందిని పెడితేనే ఆ పని నిర్వహణచేయటానికి వీలుంటుందని అన్నారు. State Labour Advisory Board వారు విచారించి మునిసిపాలిటీలకు పంచాయతీలకు అప్పగిస్తే బాగుంటుందేమో అంటే మావల్ల అయ్యేపని కాదన్నారు. దానివల్లనే జాప్యం జరుగుతోంది. అత్యవసర పరిస్థితులలో 12 లక్షలు సంవత్సరానికి ఖర్చుపెట్టి సిబ్బందిని తయారుచేయడం స్వల్పమైన విషయంకాదు. కనుక minimum wages for Agricultural workers implement చేయడం ఆలస్యం అవుతోంది. Goldsmiths కు సంబంధించినంతవరకు ఇదివరకే ముఖ్యమంత్రిగారు ఇదే సభలో చెప్పారు. వారి rehabilitation గురించి 2.5 లక్షలు కేటాయించారు. ఇందుకు

అనుకూలమైన స్కీమును సిద్ధపరచవలెనని Director of Industries and Commerce కు ఉత్తర్వులు చేయబడ్డాయి. వారు తయారు చేస్తున్నారు. తరువాత వారిని rehabilitate చేయడానికి ప్రభుత్వం అన్నివిధాలా సిద్ధంగా ఉందని మనవి చేస్తున్నాను. Equal pay for equal wages అన్నారు. I. L. O. Convention 100 ప్రకారం సమానంగా పనిచేసేవారికి స్త్రీలైనా, పురుషులైనా సమానమైన వేతనాలు ఇవ్వాలి. రెండు సూత్రాలు మాత్రం అందులో ఇమిడి ఉన్నాయి. Piece rate system, time rate system. Piece rate system క్రింద స్త్రీలైనా, పురుషులైనా quantum of work ను బట్టి సమానంగా ఇవ్వబడుతుంది. Time rate system క్రింద దినమునకు ఇంత రేటు అని ఉంటుంది. కనుక ఇందులో సామాన్యంగా మగవారిని prefer చేసే ఆచారం ఉంది కనుక వారు ఎక్కువ పని చేస్తారు కనుక ఆ preference వారికి ఇవ్వబడుతోంది. సామాన్యంగా చూస్తే ఈ principle తప్పకుండా అనువర్తింపబడిందని చెబుతున్నాను. సమానంగా ఇస్తే స్త్రీలకే కొంత దీనివల్ల నష్టం ఉంటుందేమో. ఎందుకంటే - మగవారినే prefer చేస్తారు కాబట్టి ఒకే rate అయితే స్త్రీలకు ఉద్యోగం లభించడమే కష్టం అవుతుంది. కొంచెం వ్యత్యాసం ఉంటేనే స్త్రీలకు ఉద్యోగాలు లభించడానికి ఎక్కువ అవకాశాలున్నట్లుగా భావిస్తాను. గృహ, ఆరోగ్య, విద్య, విశ్రాంతులను గురించి insurance గురించి ఒక స్కీము ఉంది. E.S.I. పథకంద్వారా medical facilities దొరుకుతున్న సంగతి మిత్రులకు తెలుసు. ప్రావిడెంటు ఫండు విషయమై కూడా తెలిసినదే. దానిని కేంద్రప్రభుత్వమే నిర్వహిస్తోంది. Workers education classes పలుచోట్ల మన ప్రాంతాలలో తెరిచారు. ఫాక్టరీయాక్టుద్వారా వారికి కావలసిన కొన్ని సౌకర్యాలు లభించాయి. Subsidized Industrial Housing ను ఇంత వరకు 82 లక్షల 21 వేలు ఖర్చు చేశారు. దానివల్ల కొంతవరకు Industrial Workers కు ఇండ్ల సౌకర్యం ఏర్పడిందని మనవి చేస్తున్నాను. Industrial cases గురించి వేమయ్యగారు చెప్పారు. చాలా time పడుతుంది కనుక ఆఖరున సమాధానం ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాను. Payment of workers compensation విషయంలో జాప్యం జరుగుతోందని చెప్పారు. ఈమధ్య ఒక Assistant Commissioner of Labour ను దీనిక్రింద నియమించడం జరిగింది. తరువాత చాలా చురుకుగా పని సాగుతోందని మనవిచేస్తున్నాను. ప్రావిడెంటుఫండుగురించి చెప్పారు. ఇంతకుముందే మనవిచేశాను దీని administer చేస్తున్నది Central Government అని, సిబ్బందికూడా వారికి సంబంధించినదే కాని స్టేటు గవర్నమెంటుకు ఏవిధమైన ప్రమేయం లేదు. నిజాంసాగర్ ప్రాజెక్టులో కొందరు work-charged staff కు మాత్రం ప్రాజెక్టు అలవెన్సు ఇవ్వడంలేదు. H.R.A. ఇవ్వడం

లేదు అన్నారు. Rent free quarters ఇవ్వడం జరుగుతుంది. కాని అక్కడ లేదు. వారికి H.R.A. ఇవ్వాలనే ఉద్దేశం ఉందని తెలుస్తోంది. దానిని గురించి ప్రభుత్వం పరిశీలిస్తుంది-ఆ డిపార్టుమెంటుకు సంబంధించినంతవరకు, ఆంధ్ర కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు గురించి మాట్లాడుతూ వారు ఏదో Act లోని కొన్ని నిబంధనలను ఉల్లంఘించారని, వారిపై చర్య తీసుకోలేదని అన్నారు. నేను తెప్పించిన ఫోగట్టా చూస్తే prosecution of occupier cum manager prosecute చేయబడతారు. దీనిపట్ల ప్రభుత్వం ఏమీ అశ్రద్ధ వహించడంలేదు, Conciliation proceedings కు రానంతమాత్రాన ఏ చర్య తీసుకోడానికి ప్రస్తుత చట్టాలనుబట్టి ఏమీ లేదు కనుక అటువంటి పని చేయడానికిలేదు, వ్యవసాయకూలీలకు సంబంధించి ఇదివరకే మనవి చేశాను. బీడీ industry గురించి మిత్రులు చెప్పారు. వారే సమాధానం చెప్పారు. High Court లో writ వేసి ఒక conditional stay తెచ్చారు. ప్రభుత్వం ఏమాత్రం ఇందులో జోక్యం కలిగించుకోలేదు. దీనిని తొందరగా dispose of చేయడానికి ప్రయత్నం చేయాలని అన్నారు. అది వాస్తవం కాదు. Anti-affidavit ప్రభుత్వం చేయవలసిన బాధ్యత ఉంది. అది ఇదివరకే చేశారు. తొందరగా stay vacate చేయడానికి ప్రభుత్వం నిర్ణయించుకున్నది. మినిమం వేజెస్ ప్రయివేటుసెక్టారులోవలె పబ్లికుసెక్టారులోకూడా ఉండాలన్నారు. ఒకేవిధముగా ఈవరకే ఉండెను. ఈమధ్యనే stone breaking, stone crushing విషయంలో P. W. D. వారు Highway Department వారు సరిగా చేయలేదని కొందరు represent చేస్తే వారినికూడా తప్పకుండా యిది honour చేయాలి, minimum wages యీ రెండు industries లో ఉండేవారికి యివ్వాలని వారికి వ్రాయడం జరిగింది. మోటారువర్కర్సు ఆక్టుగురించికూడా మిత్రులు చెప్పారు. ఆక్టు పాసయినమాట నిజం. దానికి సంబంధించిన చిత్తునిబంధనలు publish చేయడం, వాటికి సంబంధించిన ఆక్షేపణలు సలహాలు వచ్చాయి. అవి పూర్తి అయినతరువాత ఆక్టును రూల్సును అమలులో పెట్టడానికి వీలుంటుంది. అయినా దానికి సంబంధించిన సిబ్బందికూడా అవసరం. 6 వేల రూపాయలు ఖర్చుతో కూడిన విషయమని ఫైనాన్సు డిపార్టుమెంటుకి రిఫరు చేస్తే Cabinet Finance Sub-Committee కి రిఫరు చేసినారు. కాబట్టి, యిప్పుడే ఇదమిద్ధమని చెప్పడానికి వీలులేదు. సింగరేణి కోల్ వర్కర్సుకి ఇండ్లు కట్టించలేదని చెప్పినారు. సామాన్యంగా ఒక మైలు లోపలనే pit వుంటుంది. బర్లి పిట్ లో ఉండేవారు మాత్రమే కొత్తగా ఇండ్లకు పోవడంలేదు. దూరంగాఉండి అలవెన్సు ఇవ్వాలంటే సింగరేణి యజమానులు ఇండ్లుకట్టి యిచ్చినతరువాత రాకుండా దూరంగాఉంటే అలవెన్సు యివ్వడానికి వీలులేదని తెలిపినారు. ఆల్విన్

మెటల్ వర్కర్సుకు సంబంధించి తగాదాలున్నట్లు శ్రీ సత్యనారాయణగారు చెప్పినారు. తగాదాలను వారే కూర్చొని తేల్చుకున్నారు. దానివల్ల one fourth of the minimum wage, సంవత్సరానికి సుమారు మూడు నెలలకోసను యివ్వబడ్డది. దానిగురించి ఆలోచించడం అప్రస్తుతం అనుకుంటాను. ఇంకొక allegation కూడా మిత్రుడు చేసినాడు, నేను మంత్రిగాఉండి కొన్ని యూనియన్లను encourage చేయాలని నేను ఆలోచిస్తున్నట్లుగా చెప్పారు. నిజంగా చూస్తే చైనీస్ దురాక్రమణవల్ల ఏర్పడిన దుస్థితివలన తమయొక్క పలుకుబడి కార్మికులలో క్షీణిస్తూఉంటే దానికి కారణం ప్రభుత్వంలోఉండే తేబరుమినిస్టరని భావించడం న్యాయంకాదు. అవిధముగా నేరారోపణ చేయడం మంచిదికాదు. I. N. T. U. C. కి సంబంధించినప్పటికీ A.I.T.U.C. కి సంబంధించినప్పటికీ వారి conference ను inaugurate చేశాను. శ్రీరాజాబహదూరుగౌడుగారి అధ్యక్షతను ఉన్న Bank Employees Federation వారు conference పెట్టుకుంటే inaugurate చేసినది నేను. హోటలు వర్కర్సుయూనియను తరఫున కమ్యూనిస్టుసోదరులు శ్రీ సాంబమూర్తిగారు పిలిస్తే వెళ్ళాను. సినమాకు సంబంధించి minimum wages ప్రభుత్వం నిర్ణయించినతరువాత వారుకూడా ఆహ్వానించారు. దానిని కూడా inaugurate చేశాను. ప్రెస్సువర్కర్సు తరఫున శ్రీరాజబహదూర్ గౌడు పిలిస్తే పోయాను. Disputes ను relative merits పైన refer చేయబడతవి గాని కొన్ని చేయాలి, కొన్ని చేయకూడదనే ఉద్దేశ్యము ఏమాత్రము లేదని మనవి చేస్తున్నాను. Food stuffs వగైరా ధరలను curb చేయడంలేదు. ధరలు పెరుగుతున్నాయి అన్నారు. ఈ సందర్భంలో Industrial areas లో Consumer Co-operatives స్థాపించమన్నాం. Food-stuffs మాత్రమే కాకుండా necessities of life కూడ వాటిద్వారా సరఫరా చేయడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినది. దానివల్ల కూడా చాల లాభకరంగావుందని చాలామంది యిదివరలో ఒప్పుకున్నారు. Exchanges సరిగాలేవని శ్రీ గోపాలకృష్ణయ్యగారన్నారు. అయినా గుంటూరువరకు స్వయముగావెళ్ళి చూసి మంచి సర్టిఫికేటు యిచ్చి వచ్చినా కంట్రిబ్యూషనుగురించి నాగయ్యగారు మాట్లాడుతూ voluntary గా చేయడంలేదు, కొంతవరకు coercion చేశారు అన్నారు. అందులో నిజం ఏమాత్రం లేదు. రామదాసు మోటారు ట్రాన్సుపోర్టులో 17 మందిని డిస్మిస్ చేసిన సంగతి దృష్టికి తెచ్చారు. Conciliation proceedings ప్రారంభించాము. ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉన్నదనడం న్యాయంకాదు. ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీకి సంబంధించినంతవరకు యింతవరకు complaint రాలేదు. అటువంటిది ఏదయినా వస్తే తప్పకుండ ప్రభుత్వం పరిశీలించి తగుచర్య తీసుకుంటుంది. కోయిన

రాములుని dismiss చేసినారని చెప్పారు. Recovery of money due to Koyna Ramulu అని తెలిగ్రాముద్వారా అపీలుచేసినారు. ఆ వ్యవహారం ఇప్పుడు జిల్లాకోర్టులో ఉంది. సుదర్శనకం పెపి, విజయవాడగురించి నాగయ్యగారు చెప్పినారు. యజమానిచనిపోయినతరువాత ఫిక్టరీ దేటులయినది. Commisioner of Labour Collector యిద్దరూ కలిసి దానికి సంబంధించిన బకాయీలు retrenchment compensation రూపంగా తీసుకోవాలనే ఉద్దేశ్యంవుంది. అయితే అది మూసివేయబడ్డది. దివాళా తీసినది. అటువంటికష్టం దానికి సంబంధించిఉన్న దని మనవిచేస్తున్నాను. Beedi Workers కు బోనస్ యివ్వలేదన్నారు. డిపార్టు మెంటునుంచి వచ్చిన ఫోగట్టానుబట్టి చూస్తే Guntur filed a petition with drawing the dispute అని తెలిసినది. కార్మికసంఘంవారు పోయి సెటలుచేసు కొన్నాం అన్నతరువాత ప్రభుత్వంఅందులో చేయవలసినది ఏమీలేదని అనుకుంటాను. శేషగిరిరావుగారు ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ వర్కర్సుగురించి చెప్పినారు. Reinstate చేయలేదని అన్నారు. Reinstate చేయబడ్డారు. కాని Revised Scales of Pay యింతవరకు వారికి యివ్వబడలేదు. దానిగురించి Evaluation and Implementation machinery వారు ఆలోచిస్తున్నారు. కె. సి. పి. లిమిటెడ్, వుయ్యూరు. రామకృష్ణా సిమెంటుఫ్యాక్టరీ, మాచెర్లలో minimum wages ను implement చేయలేదన్నారు. Minimum wages ను ఈ రెండు ఫ్యాక్టరీలలో enforce చేయబడ్డాయి. కనీసవేతనాలు యివ్వబడ్డాయని తెలుస్తోంది. Recognition of Unions గురించి కొందరుమిత్రులు చెప్పినారు. Code of discipline ప్రకారంగా verification అయినతరువాత తప్పకుండా అటువంటి recognition, గుర్తింపు యివ్వడం అవసరం. ఆలస్యంకూడా అప్పుడప్పుడు అవు తున్నమాట నిజం. అయినా లేబరుడిపార్టుమెంటువారు దానిని pursue చేస్తు న్నారు. ఎక్కడెక్కడయితే ఆలస్యం జరుగుతున్నదో అక్కడ గుర్తింపు, మాన్యత రావడానికి యత్నిస్తున్నారు. శ్రీ విశ్వనాథంగారు మాట్లాడుతూ ఒక డిప్యూటీ డైరెక్టరుగారిని హోదా తక్కువచేసి ట్రాన్సుఫరు చేసినట్లుగా చెప్పినారు. నిజంగా చూస్తే ఇతడు స్టేటుసర్వీసుకి రాకముందు అసిస్టెంటు డైరెక్టర్‌గా కేంద్రప్రభు త్వంలో ఉండేవాడు. ఇక్కడికి వచ్చినతరువాత డిప్యూటీడైరెక్టర్‌గా ఉన్నాడు. అయినా యింతవరకు అతని సర్వీసు కండీషన్సు రెగ్యులరైజు చేయబడలేదు. Cabinet కి సంబంధించిన Economy Committee డిప్యూటీడైరెక్టరు పోస్టు అనవసరమని సిఫారసు చేసినారు. ప్రభుత్వపు లేబరుడిపార్టుమెంటు దానిని ఒప్పు కొని ఆ పోస్టును ఎబాలిష్ చేశారు. నిజానికి చూస్తే ఏ కండిషన్‌మీద అతడు వచ్చినాడో దానిప్రకారం పూర్తిగా సర్వీసునుండే రిమూవు చేయడానికి వీలుంది. కాని sympathetic attitude తీసుకొని పూర్తిగా తీసివేసేబదులు అదే

emoluments అట్లానే స్థిరపరచి రీజియనల్ ఎంప్లాయిమెంటు ఆఫీసరుగా నిర్ణయించడం జరిగింది. హోదా తక్కువైనదని అంటున్నారు. అది సరియైనమాట కాదు. Emoluments పూర్తిగావున్నాయని మనవిచేస్తున్నాను. Wage Boards ని గురించికూడా వారు చెప్పినారు. Wage Board కి సంబంధించినది కేంద్రప్రభుత్వం చేస్తుంది. దానిని ఆచరణలో తీసుకొనివచ్చేదిమాత్రం రాష్ట్రప్రభుత్వం. వీలయినంత వరకు వర్కింగు జర్నలిస్టులయొక్క స్థితిగతులను బాగుపరచడానికి చట్టరీత్యా అన్ని విధాలా సహకరించడానికి లేబరు డిపార్టుమెంటు సిద్ధముగా ఉంది. ఇదివరకు ప్రెస్సులగురించి వచ్చినపుడు వీలయినంతవరకు సహాయం చేసినారని మనవిచేస్తున్నాను. ట్రాన్సుపోర్టులు minimum wages గురించి నాయుడుగారు చెబుతూ తక్కువ తీసుకొని మొత్తం ముట్టినట్లు రసీదునుఇచ్చే ఆచారం ఉందిఅన్నారు. దానిని అరికట్టేది ప్రభుత్వంకాదు. లేబరుడిపార్ట్ మెంటు కాదు. కార్మికులదగ్గరకు వెళ్ళి కార్మికులనాయకులు ప్రబోధంచేసి ఎంతయిస్తే అంతకే రసీదులుయివ్వాలని, minimum wages యిస్తేనే దస్కతు చేస్తామని చెప్పేటట్లుచేస్తేనే malpractice అగుతుంది. కాని ఇద్దరూఇచ్చేవారు, తీసుకొనేవారు ఒప్పుకొని సంతకంపెడితే దానికి బాధ్యత ప్రభుత్వం వహించడానికి వీలులేదని చెబుతున్నాను. బీడీవర్కర్సు గురించి ఇదివరకేమనవిచేశాను. Contract system ను abolish చేయాలనిచెప్పారు. ఇంతకు ప్రశ్న ఉత్తరాలసమయములో చెప్పాను. దానికి ఒక సబ్-కమిటీ వేయబడినది. కమిటీరిపోర్ట్ వచ్చినతరువాత పరిశీలించబడుతుంది. Workers participation in management అని అంజయ్యగారు చెప్పారు, నిజాం షుగర్ ఫ్యాక్టరీలోను, R. T. C. లోను participation ఇవ్వాలని యిదివరకే ఒప్పుకొనడము జరిగింది. Management Board లో పెట్టి నిర్ణయము చేయాలి ఏమిచేసినది తెలియదు. బహుశా వారు ఒప్పుకోవచ్చునని ఆశించబడుతున్నది. Legal aid సాధ్యముకాదని భావింపబడుతున్నది. అజంజాహిమిల్సులో retrench చేశారు అని నాగభూషణ రావుగారు చెప్పారు. Ration alisation పేరటనో, fixation of work load పేరటనో కార్మికులు, యజమానులు ఒక వప్పందానికి వచ్చినపుడు ఇందులో ప్రభుత్వము ఏవిధముగాను interfere కావడానికి వీలులేదు. వారే బాధ్యులుఅని అనిపిస్తున్నది. Textile mills లో Wage Board నిర్ణయాలను implement చేయలేదని అన్నారు. విచారిస్తే అజంజాహిమిల్సులో పూర్తిగా implement చేసినట్లు తెలుస్తున్నది. T. B. among workers in textile mills గురించి చెప్పారు. Workmen Compensation Act ప్రకారము వారికికూడ compensation ఇప్పించడానికి ఆలోచించాలని అన్నారు. ఇది ప్రభుత్వముచేసేది కాదు. Compensation ఇవ్వడానికి వీలున్న diseases యొక్క category మార్చవలసి

వస్తుంది. ఆ diseases modify చేస్తే టి.బి. వచ్చిన కార్మికులకు Workmen Compensation Act ద్వారా సహాయము దొరుకుతుంది. దీనిలో ప్రభుత్వముతీసుకొనే చర్య ఏమీలేదని మనవి చేస్తున్నాను. Delay in implementation of awards అని వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. నేను డిపార్టుమెంటును విచారిస్తే సత్తెనపల్లి లక్ష్మికిన్ అండ్ ఆయిల్ మిల్సుగురించి చెప్పవుండవచ్చునని అన్నారు. ఆమిల్లు పూర్తిగా మూసివేయబడినది. కనుక ఎక్కువగా ప్రయత్నముచేసినా లాభించలేదు. దానిని తెరిపించాలనే ప్రయత్నము జరిపించబడుతోంది. అయినా వర్కర్సుతరఫునుంచి ఏమీ క్లెయిమ్స్ (claims) వేయబడలేదు. అధ్యక్షా, రెండు డిమాండ్లకు సంబంధించి చర్చల్లో చెప్పిన పాయింట్లకు వీలయినంతవరకు అర్థము చేసుకొని సమాధానమివ్వడానికి ప్రయత్నము చేశారు. కాబట్టి cut motions ని గౌరవసభ్యులు withdraw చేసుకొని ఈ రెండుడిమాండ్లకు మంజూరు ఇవ్వాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : R. T. C. ఆదాయము గురించి చెపుతూ 19 లక్షలు లాభము వచ్చినదని చెప్పారు. దీనిలో net rate on capital అని పెర్సంటేజీ ఇస్తూ 1960-61 లో 4.91 ఇచ్చారు. 1961-62 లో 2.96 ఇచ్చారు. దాదాపు 2% తగ్గిపోయినది. దానికికారణము చెప్పగలరా ? వారిచ్చిన లెక్కలప్రకారమే live register లో 1,18,000 మంది వున్నారని తెలుస్తున్నది. ప్రతిసంవత్సరము live register తో పాటు ఇంకొక item ఇస్తున్నారు. Number of applications who ceased to be on live registers for reasons other than placements. అనివుంది. ప్రతిసంవత్సరము 1.68,000 మంది దానిలోనుంచి తగ్గిపోవడము ఈ బాధలు పడలేకనా. మొత్తము 8.00,000 చిల్లర list లో వున్నారు. ఈ రెండింటికి కారణాలు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి. పోతరాజు (విజయవాడ-సౌత్) : అధ్యక్షా, మునిసిపల్ వర్కర్సుకి సంబంధించినంతవరకు compensatory allowance ని 1901 నవంబరు నుంచి అమలు జరుపవలసి వుంటుంది. 1962 డిసెంబరులో అమలు జరిపారు. 1962 డిసెంబరు, 1963 జనవరి, ఫిబ్రవరి నెలలు రూ 2/- ల చొప్పున ఇచ్చారు G. O. Ms. No. 608 Health, Housing and Municipal Administration ప్రకారం మునిసిపల్ వర్కర్సు అందరిని whole time workers గా treat చేసి compensatory allowance ఇవ్వండని చెప్పారు. 3 మాసాలు రూ. 2/- ల చొప్పున రూ. 6/- లు ఇచ్చారు. G. O. Ms. No. 1555 dated 28-11-1961 ప్రకారం వీరిని contingency work-charged workers క్రింద treat చేసి ఇచ్చిన రూ 6/-లు

మార్చి మాసము జీతములో cut చేయాలనే ప్రతిపాదన బెజవాడ మునిసిపాలిటీలో వచ్చింది. National emergency ని దృష్టిలో పెట్టుకొని మునిసిపల్ వర్కర్సు సమ్మె చేయడంలేదు. మనకు రూ 2/- లు అంటే చిన్న విషయము, వారికి పెద్ద విషయమే. మంత్రిగారికి కూడ వాళ్లు టెలిగ్రామ్ యిచ్చివుంటారు. "Municipal workers demonstrated protest — cut in compensatory allowance — demand payment ... ... Municipal Workers." సాఫీగా వారి అభిప్రాయాన్ని తెలియచేసినపుడు విపరీత అర్థాన్ని యిచ్చే G. O. ని సర్దుబాటు చేస్తే బాగుంటుంది. వేరే చర్యలు తీసుకొనే ప్రయత్నానికి పెట్టకూడ దని మనవి చేస్తున్నాను,

మిస్టర్ స్పీకర్ : గౌరవ సభ్యులకు ఒక విజ్ఞప్తి. కొత్త విషయాలు తీసుకొని రాకుండా ఇదివరకు చర్చల్లో చెప్పిన పాయింట్లకు మంత్రిగారు సమాధానము చెప్పకపోతే వాటిని జ్ఞాపకము చేయండి, కాని కొత్త విషయాలు దయచేసి తీసుకొని రావద్దని మనవి చేస్తున్నాను. Even if they bring new things, the hon. Minister is not bound to reply to those things.

శ్రీ వంకా సత్యనారాయణ : అధ్యక్షా, మోటారు వర్కర్సు ఎక్కువగా absent అవడమువల్ల, sick leave పెట్టడమువల్ల delay కి ప్రధానకారణమవుతున్నదని మనవి చేశారు. ప్రధానముగా ఒక defect వుంది. రైల్వే కేడర్ కి మన ఆంధ్రప్రదేశ్ కి వచ్చిన కేడర్ కి leave విషయములో తేడా వచ్చింది. $33\frac{1}{3}\%$ staff వున్నప్పటికి వారికి వీరికి 9 days తేడా రావడమువల్ల ఒకరకముగా కొదవ అయినది. Over time work ని calculate చేయడములో లోటు జరుగుతున్నది. ఒక వర్కరు over-time పని చేసినపుడు ఒకరోజు శెలవు పెడితే దానిని absent గా తీసివేయడమువల్ల ఈ defect వస్తున్నది. ఇది మంత్రిగారి దృష్టికి తెచ్చాము.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు : అధ్యక్షా, R.T.C. Buses ఆలస్యముగా రావడానికి కారణాలు కొన్ని చెప్పారు. కాని పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం, ఏలూరులలో 6 level crossings వుండుటవల్ల ప్రతిసారి రైలు వచ్చినపుడు 20 నిమిషాలు బస్సులు ఆగిపోతున్నవి. ఈ విషయాన్ని కార్పొరేషన్ దృష్టికి ఒక సంవత్సరముక్రితము తెచ్చాము. కొంత డబ్బు కార్పొరేషనుచేత ఇప్పించినట్లయితే మిగిలినది మునిసిపాలిటీచేత ఇప్పిస్తాము. మనోరమ బస్సుకు సంబంధించి కొన్ని సదుపాయాలు చేశారు. రెండవది మనోహర (Delux) బస్సులున్నవి. వాటికి curtains provide చేయాలి. ముందువచ్చే స్టేషను పేరు, ఎన్నిగంటలకు చేరుతుంది అనే వివరాలతో ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : Pension Codeలో 'when a post is abolished a super-numerary post shall be created until the incumbent retires' అని వున్న విషయము మంత్రిగారికి తెలుసునో, తెలియదో కాని ఒక post విషయము మాట్లాడుతూ "అది తీసివేయడానికికూడ ప్రభుత్వానికి హక్కు వుంది" అని మంత్రిగారు చెప్పారు కాబట్టి ఆ విషయము చెప్పాలని మనవి. R.T.C. accounts విషయములో కార్పొరేషన్ టాక్సుకు ప్రొవిజన్ ఏమైన చూపించారా? Decision మనకు వ్యతిరేకముగా వచ్చినట్లయితే కార్పొరేషన్ టాక్సు ఇచ్చుకోవలసి వస్తుంది కదా. బడ్జెటులో ఏమైన allotment చూపించారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎస్. వేమయ్య : అధ్యక్షా, ఎవార్డ్సు పాస్ చేసినతరువాత ఇంప్లిమెంట్ చేయటంలో జాప్యానికి మిషినిరి నే వేశామన్నారు. దానికి సంతోషం. ఇంప్లిమెంటేషన్‌లో సంవత్సరాల తరబడి జాప్యం జరుగుతున్నది. Workers చనిపోతున్న ఉదంతాలు కూడా వున్నాయి. Revenue department వారు Land Recovery Act క్రింద వసూలు చేయాలనటంవల్ల అక్కడ జరుగుతున్నది. అలాగాక Labour department కు అలాంటి అధికారం ఇస్తే జాప్యం కాకుండా వుంటుంది కనుక అలా చేస్తారా ?

శ్రీ కె. అప్పారావు : లారీల వేగాలను అరికట్టకపోవటంవల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అవి తప్పుకోకపోవటంవల్ల R.T.C. బస్సులు late గా run అవుతున్నాయి. ప్రాణాలను అరిచేతుల్లో పెట్టుకొని లారీలకు వెడంగా తిరగవలసి వస్తోంది కనుక వాటిని అరికట్టటానికి ప్రభుత్వం ఏ చర్యలు తీసికొంటున్నదో వివరిస్తారా ?

శ్రీ పి. సత్యనారాయణ : యూనియన్స్ పంపిన cases ను ట్రిబ్యునల్‌కు పంపించే విషయంలో సమదృష్టి లేదని చెప్పాను. దానికి సమాధానం రాలేదు. ఇక, ప్రాగా టూల్స్‌లో రీసెంట్‌గానే ఒక ఎగ్రిమెంట్‌ను వెలేట్ చేస్తూ రిట్రెంచ్ చేయటం జరిగింది. దాని గురించికూడా వారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ వెంకటస్వామి : అధ్యక్షా! నిన్న చర్చల సందర్భంలో కమ్యూనికేషన్స్, రోడ్స్, ట్రాన్స్‌పోర్టు శాఖలు రెంటిని ఒకే మంత్రిక్రింద వుంచితే బాగుంటుందని చెప్పాను. దానికి సమాధానం రాలేదు.

శ్రీ బి. వి. గురుమూర్తి : Roads, R.T.C. ఒకే Minister క్రింద వుండాలన్నారు. వారు ఈనభా వేదికనుండి ఎస్యూరెన్స్ ఇవ్వాలని కోరుతున్నారేమో !

అదంత సులభంకాదు. ఆ విషయం note చేసుకొన్నాను. శ్రద్ధగా పరిశీలన చేస్తానని మనవి చేస్తున్నాను, ప్రాగా విషయం సత్యనారాయణగారు చెప్పారు, రిట్రెంచ్ చేయటం జరిగిందని. ఎందుకు జరిగిందని కమీషనర్ గారిని విచారించాను. వారు కూడా దానికి కావలసిన ఫిగర్స్, కారణాలు తెప్పిస్తున్నారు. ప్రభుత్వం ఏమీ neglect చేయలేదని చెబుతున్నాను. ఎవార్డ్స్ గురించి వేమయ్యగారు అది Revenue department చేసే బదులు Labour department implement చేస్తే బాగుంటుం దని చెప్పారు దానిగురించి ఇప్పుడే చెప్పటం సాధ్యంకాదు, పరిశీలిస్తామని చెబు తున్నాను. పెన్షన్ కోడ్ ప్రకారం డెప్యూటి డైరెక్టరు గురించి చెప్పారు. ఇంకా వారి సర్వీసెస్ రెగ్యులరైజ్ కాలేదని చెప్పాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : ఆ officer గురించి కాదు, ఆ rules గురించి నేను అడిగాను.

శ్రీ బి. వి. గురుమూర్తి : I am not aware of Pension Code, Sir. That will be examined సర్వేశ్వరరావుగారు మనోహర్ బస్ కు కర్టెన్స్ వగైరా provide చేయాలన్నారు. అవి కార్పొరేషన్ వారి దృష్టికి తేబడతాయి. వారు సరిచేస్తారని ఆశిస్తున్నాను.

బెజవాడ మున్సిపాలిటిలో కొన్ని G.O. లు గురించి చెప్పారు. వాటిగురించి నావద్ద మెటీరియల్ లేదు కనుక ఇప్పుడే చెప్పలేనని మనవి చేస్తున్నాను. Abolition of wheel tax ను బట్టి payment of compensation ఇవ్వబడిందని వారికి చెబుతున్నాను. అయితే లైఫ్ రిజిష్టరునుండి ఆ పేర్లు, నెంబర్లు ఎందుకు వ్యత్యాసం వున్నాయని గోపాలకృష్ణయ్యగారు అడిగారు. వారు మూడు నెలలలో పేర్లు రిన్యూ చేయకపోతే ఆ list నుండి ఆ పేర్లు తీసివేయబడతాయి. వారికి యిచ్చిన jobs తీసికోకపోయినా తీసివేయబడతాయి. మూడుసార్లు పిలిచినా రాకపోతే ఆ list నుండి తీసివేయబడతాయని మనవి చేస్తున్నాను, R.T.C. గురించి గోపాల కృష్ణయ్యగారు చెప్పింది నాకు వినబడలేదు. Profits లో తేడా వుందని వారి అభి ప్రాయం అయితే ఆ facts వారు తీసుకువస్తే నేను కార్పొరేషన్ అధారిటీస్ ను కనుక్కొని సమాధానం ఇవ్వటానికి ప్రయత్నిస్తాను

శ్రీ కె. అప్పారావు : లారీల విషయం చెప్పాలి.

శ్రీ బి. వి. గురుమూర్తి : లారీల విషయం చాలా detailedగా చెప్పినప్పుడు వారిక్కడ లేరు. One way traffic పెట్టటం, speed limits పెట్టటం, signals

పెట్టటం, అక్కడక్కడ వెహికిల్స్‌ను చెక్ చేయటం యివన్నీ జరుగుతున్నాయని చెప్పాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : మన బడ్జెటులో income tax విషయంలో మనకు, కేంద్రప్రభుత్వానికి తగువు వుందని తెలుస్తున్నది. దానికి ఎక్కడా provision వున్నట్లు కన్పించలేదు. ఎక్కడైనా వున్నదా ?

శ్రీ బి. వి. గురుమూర్తి · Administration Report లో slab గా 50% R.T.C. కి అని వుంది. అందువల్ల కొంత లాభిస్తుందని report లో వుంది. లెక్కలలో కూడ వుంది.

అధ్యక్షా, గౌరవసభ్యులందరినీ ఈ Demand ను పాస్ చేయవలసిందిగా కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,06,99,100/- for Taxes on Vehicles by Rs. 100/-

To discuss the tax structure on Vehicles and of the transport Policy of the Government.

The cut motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,06,99,100/- for Taxes on Vehicles by Rs. 100/-

To discuss the go slow policy of the Government regarding nationalisation of Bus Transport in the State.

The cut motion was negatived.

A poll was demanded. The House divided.

(Ayes...36; Noes.107; Neutrals...nil).

The cut motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,06,99,100/- for Taxes on Vehicles. by Rs. 100/-

For not running the R.T.C. buses at scheduled trainings in Guntur District:

To reduce the allotment of Rs. 1,06,99,100/- for Taxes on Vehicles by Rs. 100/-

For not opening R.T.C. depots at Chilakaluripet and Ponnur in Guntur District.

To reduce the allotment of Rs. 1,06,99,100/- for Taxes on Vehicles by Rs. 100/-

ప్రయివేటు సర్వీసు బస్సులు నడుచు త్రోవలను మైన్‌లైన్ చేయకపోవటం గురించి చర్చించుటకు గాను.

To reduce the the allotment of Rs. 1,06,99,100/- for Taxes on Vehicles by Rs. 100/-

మోటారు బండ్లపై పన్ను పెంచటం కారణంగ ప్రయివేటు సర్వీసు బస్సులు సంఖ్య తగ్గిపోవటం, ప్రయాణ చార్జీలు పెరగటం గురించి చర్చించుటకు గాను.

To reduce the allotment of Rs. 1,06,99,100/- for Taxes on Vehicles by Rs. 100/-

ఆర్. టి. సి. డిపోలున్నచోట, వర్కుషాపులున్నచోట, స్టాఫుకు కావాల్సిన ఇండ్ల వసతి కల్పించకపోవటం గురించి చర్చించుటకు గాను.

To reduce the allotment of Rs. 1,06,99,100/- for Taxes on Vehicles by Rs. 100/-

ఆర్.టి.సి. బస్సులు షెడ్యూల్డు వేళకు బయలుదేరని కారణంగ ప్రయాణీకులకు జరుగుతున్న ఇబ్బందుల చర్చించుటకు గాను.

To reduce the allotment of Rs. 1,06,99,100/- for Taxes on Vehicles by Rs. 100/-

ఆర్. టి. సి. బస్సులు ఆగు స్థలాల్లో జిల్లా, తాలూకా కేంద్రాల్లో కూడా ప్యాసింజర్సు షెల్టర్సు నిర్మాణం జరుపకపోవటం గురించి చర్చించుటకు గాను.

To reduce the allotment of Rs. 1,06,99,100/- for Taxes on Vehicles by Rs. 100/-

ఆర్.టి.సి. బస్సులసంఖ్యను పెంచనికారణంగ జరుగుతువున్న ఓవర్ లోడ్ కు డ్రైవర్సు, కండక్టర్సు కారణమని శిక్షించు పద్ధతిని నిరసించుటకు గాను.

To reduce the allotment of Rs. 1,06,99,100/- for Taxes on Vehicles by Rs. 100/-

ఆర్. టి. సి. బస్సుల సంఖ్య ప్రయాణీకుల ఒత్తిడిని బట్టి బస్సుల సంఖ్యను పెంచకపోవటం గురించి చర్చించుటకు.

The cut motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,06,99,100/- for Taxes on Vehicles by Rs. 100/-

To criticise the working of the A. P. State Road Transport Corporation in cancelling the journeys, delying buses, for not providing any shelters and privacy arrangements at the important bus stations in Guntur Krishna and West Godavari bus stops to the passengers in the hot sun and heavy rains, and not providing work to the drivers and conductors making them wait for hours together at the bus depot at the sametime complaining short of staff and allowing the bus to be kept on the way to wait for repairs and machinical adjustments.

To reduce the allotment of Rs. 1,06,99,100/- for Taxes on Vehicles by Rs. 100/-

To impress upon to exempt the R.T.C. buses from over load restiction of the bus routes, and timings when they are giving additional convenience to the passengers as it is a Government concern and instruct the police, Road traffic staff not to obstruct and charge them.

The cut motions were negatived.

Demand No. XXVI—Labour and Employment— Rs. 31,76,000/-

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 31,76,000 for Labour & employment.

To point out the alarming increase of unemployment among the economically weaker sections of the population in the rural of urban areas.

To reduce the allotment of Rs. 31,76,000 for Labour & Employment by Rs. 100/-

వ్యవసాయ కార్మికుల కనీస వేతనములు ప్రస్తుత కాలమునకు అనుగుణ్యంగా నిర్ణయించక వున్నటువంటి ప్రభుత్వ విధానమును చర్చించుటకు.

To reduce the allotment of Rs. 31,76,000 for Labour & Employment by Rs. 100/-

రాష్ట్రములో వ్యవసాయ కార్మికులకు నిర్ణయించబడిన కనీస వేతనములను అమలు పరచుటకు తగు సిబ్బందిని ఏర్పాటు చేయనటువంటి ప్రభుత్వ విధానమును చర్చించుటకు.

To reduce the allotment of Rs. 31,76,000 for Labour & Employment by Rs. 100/-

For the failure of the Government to show employment to the Goldsmiths from unemployment arising out of gold control order.

To reduce the allotment of Rs. 31,76,000 for Labour & Employment by Rs. 100/-

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనములు, నిర్ణయించుటలో, సమాన పనికి సమాన వేతనము అను సూత్రమును అనుసరించని ప్రభుత్వ విధానము చర్చించుటకు.

To reduce the allotment of Rs. 31,76,000 for Labour & Employment by Rs. 100/-

కార్మికుల వేతనాలు జీవిత అవసర వస్తువుల ధరలతో పోటీ పడలేకను, గృహ, ఆరోగ్య, విద్య, విశ్రాంతి, ఇన్సూర్యెన్సు, ప్రావిడెంటు ఫండు సెలవు సౌకర్యములు తగురీతిగ సరిదిద్దని ప్రభుత్వపు విధానమును చర్చించుటకు.

To reduce the allotment of Rs. 31,76,000 for Labour & Employment by Rs. 100/-

For the failure of the Government to disburse the compensation to the mica mine workers of the following cases for which managements have paid the money.

(1) case 10/59 Kovur. Pencheiah Rs. 2016/-

(2) „ 76/59 Patnam Jayaramaiah Rs. 453-60

(3) „ 171/59 Kothapalli Lakshmaiah Rs. 735/-

To reduce the allotment of Rs. 31,76,000 for Labour & Employment by Rs. 100/-

For the failure of the Government to pass decrees in the following silticosses cases of compensation

(1) case No. 87/60 Gundala China Venkataiah Mica Mine worker

(2) „ 154/59 Gunjee Penchelamma Mica Mine worker Nellore District

To reduce the allotment of Rs. 31,76,000 for Labour & Employment by Rs. 100/-

For the failure of the Government to authorise Collector of Nellore to collect the compensation in the following mica mine workers in Nellore district.

(1) Case 152/61 Palli Eswaraiah Rs. 1776/-

(2) „ 205/60 Yaturu. Siddiah Rs. 630/-

(3) „ 83/-59 Ch. Penchalu Rs. 1008/-

(4) „ 204/60 T. Burreyya Rs. 1764/-

(5) „ 158/59 N. Ramaraju Rs. 1490/-

(6) „ 84/60 Narre Subbaiah Rs. 1196/-

To reduce the allotment of Rs. 31,76,000 for Labour & Employment by Rs. 100/-

For the failure of the Government to implement the payment of Minimum wages to the Meenakshi Sundaram mica mine works, Nellore dt. and urge on Government to take immediate action against the management in the matter.

To reduce the allotment of Rs. 31,76,000 for Labour & Employment by Rs. 100/-

To urge on Government to expedite the following cases of Silticoses of Nellore dt. (1) S. Ankaiah (2) M. Buddiah (3) M. Pendiah (4) Ch. China Venkataiah (5) Y. Penchiah.

The cut motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 31,76,000 for Labour & Employment by Rs. 100/-

For the failure of the Government to arrest the unemployment and under employment that is prevalent in the State now.

The cutmotion was negatived.

A poll was demanded. The House divided:

(Ayes...36; Noes. 108; Neutrals...nil)

The cut motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 31,76,000 for Labour & Employment by Rs. 100/-

For abnormal delays in payment of Compensation to the workers for which awards were passed and authorisations were given to the Revenue Officials.

The cut motion was negatived.

The poll was demanded. The House divided.

(Ayes...37; Noes...109 Neutrals...nil).

The cut motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 31,76,000 for Labour & Employment by Rs. 100/-

To urge on the Government to expedite the sanctioning of the Provident fund to the Mica Mine workers Gudur, Nellore district, whose applications are pending.

To reduce the allotment of Rs. 31,76,000 for Labour & Emploment by Rs. 100/-

To urge the Government to pay the Provident Fund to the Ceramic Factory workers of Nellore Town, Nellore district.

To reduce the allotment of Rs. 31,76,000 for Labour & Employment by Rs. 100/-

నాగార్జున సాగర్ ప్రాజెక్టులో పనిచేయు ఉద్యోగులకు, ఔంవరరీ మేస్త్రీలకు, ఇతర వర్కు చార్జిడు ఉద్యోగులకు ప్రాజెక్టు అలవెన్సు మరియు హౌసింగు అలవెన్సు ఇప్పించకపోవటం గురించి చర్చించుటకుగాను.

The cut motions were negatived

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 31,76,000 for Labour and Employment by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లాలో స్టేటు బస్సు సర్వీసు అధ్వానంగా ఉన్నదని తెలిసివుండి కూడ సదరు జిల్లాలోని ఆర్. టి. సి. బస్సులను సక్రమంగా నడిపించుటకుగాను ప్రభుత్వం తగు శ్రద్ధ వహించనందులకు.

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour & Employment by Rs. 100/-

వ్యవసాయ కూలీల కనీస వేతనాల చట్టాన్ని యింతవరకు రాష్ట్ర వ్యాపితంగా సమర్ధవంతంగా అమలు జర్పనందుకు చర్చించటానికి-గాను.

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

నీటి వనరులు లేని తెలంగాణా ప్రాంతములో వ్యవసాయానికై విద్యుచ్ఛక్తి సరఫరా చేయుటలో ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్యవైఖరిని చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

వ్యవసాయానికై సప్లయి చేయు విద్యుచ్ఛక్తి ధరను పెంచటం గురించి నిరసించుటకుగాను.

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

బీడి పరిశ్రమలో యింతవరకు కనీస వేతనాల చట్టాన్ని అమలు పర్చటానికి పూనుకోనందుకుగాను.

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

మినిమమ్ వేజెస్ ప్రభుత్వ రంగాల్లో ప్రకటించినప్పటికి అమలు జరుపక పోవటంగురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by 100/-

విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని పెంచి రాష్ట్ర వ్యవసాయం మరియు పారిశ్రామిక అవసరాలు తీర్చుకొనుటకుగాను నాగార్జునసాగర్ హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము శ్రీశైలం ప్రాజెక్టు నిర్మించుటకు కేంద్ర ప్రభుత్వం పెడ్తూవున్న అడ్డంకులను, అవరోధాలను అధిగమించుటలో రాష్ట్ర ప్రభుత్వం విఫలత జెందటం గురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

కేంద్రప్రభుత్వం మోటారు వర్కర్సు సౌకర్యార్థమై చేసిన చట్టాన్ని ఆంధ్ర ప్రభుత్వం వర్తింపచేస్తూ ప్రకటించినప్పటికి అమలు జరుపుటకు అవసరమైన స్టాఫ్ నియామకం చేయికపోవటం గురించి చర్చించుటకుగాను.

The cut motions were negatived

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

ఆంధ్రప్రదేశ్ లోని వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించుటకు వేసిన కమిటీ యిచ్చిన సూచనలను ప్రభుత్వము సూత్రప్రాయంగా అంగీకరించినా అట్టి ఆర్డరును అమలు జరుపకుండా నిర్లక్ష్యాలు చేస్తున్న ప్రభుత్వ వైఖరి చర్చించుటకు.

The cut motion was negatived.

A poll was demanded. The House divided.

(Ayes..37; Noes.. 109; Neutrals...nil)

The cut motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

For not considering the demand of the coal-miners in Singareni Collieries for payment of conveyance allowance in cases where the mines are not provided with housing at far off mines.

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

For the failure of the Government in settling the Bonus dispute between the workers and employers in Allwyns Metal Industry Hyderabad.

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

The failure of the Government in settling the dispute between the workers and employers in the Beedi Industry where the the employers are resorting to delaying tactics in implementing the minimum wages committee recommendations by way of going to High Court.

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

I.N.T.U.C. యూనియన్ల ప్రయోజనాలను మాత్రమే కాపాడుతున్నందుకు, నిరుద్యోగుల సంఖ్య పెరుగుతూ వున్నందుకు.

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

To urge the Government to instruct all the District Employment Exchange Officers to register the Goldsmiths and to help them secure employment as a top priority.

The cut motions were negatived.

Mr. Speaker : The quession is :

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

To criticise the Government for not having any scheme to releive the unemployment in the Educated young men in particular and in all sections in general.

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

To criticise the Government in delaying implementing the Awards in Labour disputes.

To reduce the allotment of Rs. 31,76,000/- for Labour and Employment by Rs. 100/-

To criticise the Government in showing discrimination nepotism and favoritism in recommending the candidates for employment from the Employment Exchange.

The cut motions were negatived.

Mr Speaker : The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 1,06,99,100 under Demand No. III - Taxes on Vehicles."

"That the Government be granted a sum not exceeding Rs. 31,76,100 under Demand No. XXVI - Labour and Employment."

The motion was adopted and the Grants made.

Demand No. XVIII — Medical — Rs. 6,29,59,000/-

Demand No. XIX — Public Health — Rs. 3,10,55,000/-

Demand No. XLIII — Capital Outlay on Improvement of Public Health — Rs. 1,01,09,000/-

The Minister for Health and Medical (Sri Y. Sivarama Prasad): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 6,29,59,000 under Demand No. XVIII - Medical."

"That the Government be granted a sum not exceeding Rs, 3,10,55,000 under Demand No. XIX - Public Health."

"That the Government be granted a sum not exceeding Rs. 1,01,09,000 under demand No. XLIII- Capital outlay on Improvement of Public Health."

Mr Speaker ; Motion moved.

Sri. Y. Sivarama Prasad: Sir, a* statement explaining the demands is placed on the Table of the House; it may be taken as read. There are a few corrections which have to be made in that statement as below:

Page 7 - In the first paragraph, the first sentence has to be deleted and in the third paragraph instead of 3, it must be read as 2 dispensaries.

Page 9 - Last but one line - instead of 33 units, it must be read as 33.5 Units.

Page 10 - Under the heading "B.C.G. Vaccination" instead of 71 lakhs it must be read as 0.71 lakhs.

The discussion may now be permitted. I will reply at the end of the debate.

Mr Speaker: Members will please move their cut motions now.

Sri S. Vemayya: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

To urge on Government to provide a Hospital at Sangam Village, Kovur Taluk, Nellore Dist. as it is essentially needed there and as there is no other hospital within a distance of ten miles.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

* Vide appendix.

To urge on Government to provide a hospital at Chinnur Village, Kovur Taluk, Nellore Dist. as it is essentially needed there.

Mr Speaker: Cut motions moved.

Sri S. Vemayya: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Re. 1/-

For the failure of the Government to carry out the repairs to the Government Head Quarter Hospital Nellore, as it is in disrepairs.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

ప్రభుత్వ ఆసుపత్రులకు యిచ్చే కొద్దిపాటి మందులను అచ్చటి ఉద్యోగులు, వెలుపల అమ్మటం, రోగులపట్ల అలక్ష్యంగా ప్రవర్తించటం, విపరీతంగా లంచాలు తీసుకొనటం లాంటి అవినీతికర చర్యలను అదుపులో పెట్టలేని ప్రభుత్వ వైఖరిని విమర్శించుటకు సక్రమంగా నిర్వహించమని కోరుటకు.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

For the failure of the Government to appoint Eye Specialists in all Government Headquarters Hospitals in the State.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

నెల్లూరు జిల్లా కనిగిరి హాస్పిటలుకు సరిపోవు మందులు లేక పేషెంట్సు చాలా బాధపడుచున్నారు. దానికి ఎక్కువ అలాటుమెంటు యివ్వనందుకు.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Re. 1/-

For the policy of the Government in allowing the medicines to be sold in black-market which are intended to be used on the patients in the Government Hospitals.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Re. 1/-

To express dissatisfaction regarding the improper functioning of Government Hospitals Advisory Committees in the State.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Re. 1/-

To urge on Government to commence the construction of 'Dodla Subba Reddy' Government Headquarters Hospital at Nellore during the current year.

Mr Speaker: Cut motions moved.

Sri Bh. Nagabhushana Rao: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

For not giving proper grants to Ayurvedic colleges and for not starting short courses in Medicine, suitable to Village life.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Midical by Rs. 100/-

For giving freedom to the Government Doctors to have private practices.

Mr Speaker: Cut motions moved.

Sri S. Vemayya: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

To express disagreement with the Government for ousting of Midwives by Zilla Parishad, Nellore, who have put in several years of service, and whose probations have been declared, without protecting their rights in pursuance of Director of Medical Services' instructions issued in his No. 119566/NC/59 dt. 20-5-1960 and No. 109180/60 dated 15-10-1960.

Mr Speaker: Cut motion moved.

Sri N. Venkataswamy: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

To regret for the delay in constructing the new buildings for the Government Hospital in Chirala, Guntur District.

Mr. Speaker Cut motion moved.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

పశ్చిమగోదావరి జిల్లా బుట్టాయిగూడెం బ్లాకులోని బుట్టాయిగూడెంలో ప్రయిమరీ హెల్తు సెంటరు ప్రారంభించనందున.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

పశ్చిమగోదావరి జిల్లా పోలవరం తాలూకాలోని కన్నాపురంలో లేడీ హాస్పటల్ ప్రారంభించనందుకు.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

పశ్చిమ.గోదావరి జిల్లా పోలవరం తాలూకా బుట్టాయిగూడెం బ్లాకులో గల ములగలంపల్లిలో డిస్పెన్సరీ ప్రారంభించనందుకు.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

పశ్చిమగోదావరి జిల్లా పోలవరం తాలూకా కన్నాపురంలోనున్న డిస్పెన్సరీకి మందులు సప్లయి చేయనందుకు.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

పశ్చిమగోదావరి జిల్లా పోలవరం తాలూకా జంగారెడ్డిగూడెంలోని హాస్పటల్‌లో రోగుల మంచములు పెంచనందుకు.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

పశ్చిమగోదావరి జిల్లా పోలవరం తాలూకా జీలుగుమిల్లిలోని హాస్పటల్‌కు రోగుల మంచములు పెంచనందుకు.

To reduce the allotment of Rs 6,29,59,000/- for Medical by Rs, 100/-

పశ్చిమ గోదావరి జిల్లా పోలవరంలోని హాస్పటల్ రోగుల మంచములు పెంచనందుకు.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం బ్లాకులోని లక్ష్మీనారాయణదేవిపేటలో ప్రయిమరీ హెల్తు సెంటరుకు డాక్టరు లేనందున.

Mr. SPeaker: Cut motions moved.

Sri M. Pitchaiah: Sri, I beg to move:

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

విశాఖజిల్లా, అనకాపల్లి గవర్నమెంటు హాస్పటలు డాక్టరు రోగులవద్ద డబ్బు పుచ్చుకొనే విషయము, రోగులను సరిగా చూచి వైద్య సహాయము యివ్వని విష

యాలు, శాసన సభ్యులు, అనకాపల్లి మునిసిపల్ కౌన్సిలర్లు, పార్లమెంటు సభ్యులు, ప్రజలు, ఆరోగ్యశాఖామాత్యుల దృష్టికి తీసుకువచ్చినను, యింతవరకు ఎలాంటి చర్య తీసికొననందుకు.

Mr. Speaker: Cut motion moved.

Sri Syamasundara Rao: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs 100/-

పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ సరిగా వైద్యం చేయుటలేదనీ – రోగులను అసలు సరిగా చూడడనీ, రోగులను వారి తాలూకు బంధువులలో మొరటుగా వ్యవహారిస్తాడనీ అనేకమైన ఫిర్యాదులు ఒక దఫా కాకుండా అనేక దఫాలు పై అధికార్లకు వచ్చిన అతనిపై తగిన చర్య తీసుకొనక అక్కడనుండి అతడిని మార్చకుండా కాలయాపన చేస్తున్నందులకు విచారము తెలుపుటకు.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

ప్రభుత్వ వైద్యశాలలలో కుక్కకాటుకు తగిన వైద్యం వెంటనే చేయించుటకు బదులుగా గ్రామాధికారి, తహసిల్‌దారు మొదలైన అధికారుల సర్టిఫికేట్లు వుంటేనేగాని వైద్యం చేయబడదని చెప్పడంవంటిది తిరిగి ఆలోచనచేసి అటువంటి యిబ్బందులు లేకుండా కుక్కకాటుకు గురియైన వెంటనే ఉచిత వైద్య సదుపాయం చేయించుటకున్నూ అందుకు తగిన మందులు అన్ని ఆసుపత్రులలోనూ వుండునట్లు చేయనందులకు విచారం తెలుపుటకు.

Mr. Speaker: Cut motions moved.

Sri M. Pitchaiah: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

1962 సంవత్సరం గుంటూరు మెడికల్ కాలేజీ విద్యార్థులను హాస్పటల్‌కు కాలేజీకి తీసుకెళ్ళే బస్సును చెడిపోతే దాన్ని బాగుచేయించి ఉపయోగంలోనికి

తేవడంలో విఫలమై విద్యార్థుల్ని సంవత్సరమంతా యిబ్బందులకు గురిచేసిన ప్రభుత్వ అసమర్థతను విమర్శించుటకు.

Mr. Speaker: Cut motion moved.

Sri N. Mohan Rao: Sir, I beg to move:

To reduce the allotment of Rs 6,29,59,000/- for Medical by Rs. 100/-

జిల్లా కేంద్ర వైద్యశాలలో ఎక్సరే ప్లాంటులేని కారణంగా క్షయరోగులను తమదగ్గర ఎక్సరే తప్పక తీసుకోవాలన్న నిర్బంధాలు పెడ్తూ టి. బి. స్పెషలిష్టుగా పంపబడిన గవర్నమెంటు డాక్టరు రోగులను పీడించుటగురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

నల్లగొండజిల్లా వైద్యశాలలో సంవత్సరాల తరబడి అంబులెన్సు కారు ఎక్సరే ప్లాంటులాంటి అత్యవసర ఏర్పాట్లు చేయకపోవడం గురించి చర్చించుటనుగాను.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

నల్లగొండజిల్లా కేంద్రవైద్యశాలలో క్షయవ్యాధి చికిత్సకై వుంటూవున్న రోగులు సంవత్సరాలుగ సక్రమ వైద్యపర్పాట్లు లేక ప్రభుత్వం నిర్ణయించిన మేర కైన డయట్ సప్లయి గాక ఇబ్బందులకు గురి అవుతున్న పరిస్థితుల చర్చించుటకుగాను

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

క్షయవ్యాధికి గురియైన రోగులకు హాస్పిటల్‌లో ప్రవేశం దొరకక పడుతున్న ఇబ్బందుల గురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

జిల్లా వైద్యశాలల్లో అంబులెన్సు కార్లు ఎక్సరే ప్లాంట్సు, ఇతర రకములైన సైంటిఫిక్ ఇన్‌స్ట్రుమెంట్స్ లేకపోవటం గురించి చర్చించుటకు.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

కుష్టు వ్యాధి నిర్మూలనకు, రోగుల చికిత్సకుగాను కనీసం జిల్లాకొక హాస్పిటల్ ను పెట్టకపోవటం గురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

క్షయ వ్యాధి నేడు మన రాష్ట్రంలో వ్యాపించిన తీరునుబట్టి హాస్పిటల్స్, సేనిటోరియమ్సు పెట్టకపోవటం గురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

రాష్ట్ర వ్యాపితంగా నేడున్న కుష్టు వ్యాధి గురించి సంపూర్ణ పరిశీలన జరిపి వ్యాధి నివారణకు అవసరమైన పథకం వేయటంలో విఫలత చెందినందులకు చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

వరంగల్ లో కుష్టు వ్యాధి ఆసుపత్రిని పెట్టేందుకు చర్చించటానికిగాను.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

M. G. M. హాస్పటల్ వరంగల్ లో కాకతీయ మెడికల్ కాలేజీ విద్యార్థుల బోధనా కేంద్రంగా రూపొందించకపోవటం గురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

జిల్లా, తాలూకా కేంద్రాల్లోని వైద్యశాలల్లో డాక్టర్సు కొరత కారణంగా ఏర్పడిన పరిస్థితుల గురించి చర్చించుటకుగాను.

Mr. Speaker: Cut motions moved.

Sri V. Visweswara Rao : Sir, I beg to move:

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

తిరువూరులో, వీరవల్లి బ్లాక్స్‌లలో ప్రయిమరీ హెల్త్ సెంటర్ల నిర్మాణంకు పూనుకోకపోవుటను గురించి.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

స్థలం సేకరించి కూడా విజయవాడలో హాస్పటల్‌ని నిర్మాణమునకు పూనుకోకపోవుటను గురించి.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

హాస్పటల్స్‌కు కాటన్, గాజ్, స్పిరిట్ కూడా సప్లయి చేయకపోవుటను గురించి.

Mr. Speaker: Cut motions moved.

Sri A. Venkateswara Rao : Sir, I beg to move:

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

For not providing sufficient funds for extention of M.G.M. Hospital Hanmakonda.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

Failure of the Government in providing funds for extension of Hospital Building and further funds to meet the requirements of Narsampet Taluk, Warangal District.

Mr. Speaker : Cut motions moved.

fore to bring home the failure of the Government to provide more facilities for easy admission of the poor patients to T.B. Hospitals.

Mr. Speaker: Cut motion moved.

Sri K. S. A. Naidu: Sir; I beg to move:

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

చీపురుపల్లి తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్పిటల్‌లో డాక్టరు లేకుండుట చేత చర్చించుటకుగాను.

Mr. Speaker: Cut motion moved.

Sri Vavilala GopalaKrishnayya: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

To criticise the Government for not extending the date of registration of the Ayurvedic-Homoeopathic and Naturopathic practitioners upto 31st December, 1963.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

To criticise the Government for not granting the full pay to the staff of the Hospitals provincialised since 1959 for example Sattenapalle etc.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

To criticise the Government for not finalising the syllabus, courses and curriculum for the Ayurvedic Colleges in the State taking the Melkote Report as final.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

To criticise the Government for not providing sufficient treatment to poor.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

To criticise the Government for not paying the subsidy to the Ayurvedic Rural Dispensary, Gundlapalli, (Rajapalem Samithi) Sattenapalli Taluk, since two years.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

To criticise the Government for not taking serious action to curb the epidemics like small-pox, cholera, Malaria etc., which are taking a heavy toll in the State.

To reduce the allotment of Rs. 6,29,59,000/- for Medical by Rs. 100/-

To criticise the Government for not providing grants to the Naturopathic.

Mr. Speaker : Cut motions moved.

Demand No. XIX—Public Health—Rs. 3,10,55,000/-

Sri S. Vemayya : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 3,10,55,000/- for Public Health by Rs. 100/-

To urge on Government to exempt the Assistants who have put in several years of service, from the Sanitary Inspector's course.

To reduce the allotment of Rs. 3,10,55,000/- for Public Health by Re. 1/-

For the failure of the Government to prevent the outbreak of cholera and small-pox in the State in the recent months.

Mr. Speaker : Cut motions moved.

Sri Bh. Nagbhushna Rao : Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,10,55,000/- for Public Health by Rs. 100/-

Having not shown proper health facilities to the villagers to eradicate small-pox, Malaria and Hi-cough.

Mr. Speaker : cut motion moved.

Sri N. Venkataswamy : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 3,10,55,000/- for Public Health by Rs. 100/-

To regret the high incidence of cholera and small-pox in the State.

Mr. Speaker : Cut motion moved

Sri. M. *Pitchaiah* : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 3,10,55,000/- for Public Healh by Rs. 100/-

విశాఖ జిల్లా నర్సీపల్లి గ్రామంలో నానాట పెచ్చుపెరిగిపోతున్న కుష్టు వ్యాధిని అరికట్టలేని ప్రభుత్వ అసమర్థతను చర్చించుటకు.

Mr. Speaker : Cut motion moved.

Sri B. Dharmabhiksham : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 3,10,55,000/- for Public Health by Rs. 100/-

కలరా, మశూచిలాంటి అంటువ్యాధుల నివారణకు చర్యలు తీసుకొనుటలో జరిగిన నిర్లక్ష్యం గురించి చర్చించుటకుగాను.

Mr. Speaker : Cut motion moved.

Sri Pula Subbaiah : Sir I beg to move :

To reduce the allotment of Rs. 3,10,55,000/- for Public Health by Rs. 100/-

For not providing adequate supply of insulin bottles and bleaching powder for cholera affected areas in the State.

Mr. *Speaker* : Cut motion moved.

Sri V. Visweswara Rao : Siri beg to move :

To reduce the allotment of Rs. 3,10,55,000/- for Public Health by Rs. 100/-

(Small pox) స్మాల్ పాక్స్ నివారణ కార్యక్రమమును రాష్ట్రంలో విస్తరింపచేయనందులకు.

To reduce the allotment of Rs. 3,10,55,000/- for Public Health by Rs. 100/-

హాస్పటల్స్‌కు తగినన్ని కలరా నివారణ మందులు సప్లయి చేయకపోవుటను గురించి.

To reduce the allotment of Rs. 3,10,55,000/- for Public Health by Rs. 100/-

కుష్టువ్యాధులవాళ్ళు ముఠాలుగా విజయవాడ పట్టణంలో జనసమర్థత యున్న ప్రాంతాలలో తిరుగకుండా అరికట్టకపోవుటను గురించి.

To reduce the allotment of Rs. 3,10,55,000 for Publice Health by Rs. 100/-

రాష్ట్రంలో అంటువ్యాధుల నివారణకు సత్వర చర్యలు తీసుకోక పోవుటను గురించి.

Mr. *Speaker :* Cut motions moved :

Sri A. Sarveswara Rao : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 3,10,55,000 for Public Health by Rs. 100/-

ప్రజారోగ్యశాఖ ప్రజల అనారోగ్యశాఖగా వున్నందువల్లనూ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ డైరెక్టరేట్లను కలిపి ఒకే డైరెక్టరేటుగా మార్చునందువల్లనూ.

Mr. Spepker : Cut motion muved :

Demand No. XLIII — Capital Outlay on Improvement of Public Health Rs. 1,01,09,000.

Sri K. S. A. Naidu : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,01,09,000/- for Capital Outlay on Improvement of Public Health by Rs. 100/-

చీపురుపల్లి తాలూకా గర్భాం గ్రామంలో రూరల్ డిస్పెన్సరీ పెట్టేటందుకు గాను చర్చించుటకు.

Mr. Speaker : Cut motion moved.

Sri Vavilala Gopalakrishnayya : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,01,09,000/- for Capital Outaly on Improvement of Public Health by Rs. 100/-

To criticise the Government for not utilising the epidemic diseases centre at Koritapadu, Guntur at a huge cost and kept locked since three years.

Mr. Speaker : Cut motion moved.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) : అధ్యక్షా, వైద్య ఆరోగ్యశాఖ పద్దుక్రింద 10 కోట్ల రు. పైగా కేటాయింపుకోసం ఇక్కడ మంత్రిగారు డిమాండ్స్ ప్రవేశ పెట్టారు. ఈ యిచ్చినడబ్బు సరిపోదని మంత్రిగారే అంగీకరించటం జరిగింది. 61-62 బడ్జెట్ లో యీ పద్దులోఉన్న కేటాయింపులుగురించి ఇంతకుముందు ఉన్న ఆరోగ్యశాఖామంత్రిగారు ఒకవిషయం చెప్పారు — When compared to the great tasks lying, ahead, the funds asked for the Medical and Public Health are meagre and inadequate and therefore, the Department may not include more ambitious schemes." అనిచెప్పారు. అలాగే ఈమంత్రిగారు

కూడ తాము ఇచ్చిన స్టేట్‌మెంట్ ముగింపులో ఒకవాక్యం చెప్పారు. The health of the Nation is its greatest wealth. వైద్యశాఖకు చేసిన కేటాయింపుల విషయంలో ఉన్న లోపాన్ని, అశక్తతనుగురించి మంత్రిగారే అంగీకరించినతరువాత దానినిగురించి ఎక్కువ మేము చెప్పనక్కరలేదు. అయితే వారు లక్ష్యాలుగురించిమాత్రం చాలా గొప్పగా చెబుతున్నారు. ప్రారంభంలో జాతి ఆరోగ్యమే మహాభాగ్యమని ఒకసూక్తి నిర్వచించారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రజారోగ్యశాఖ హెచ్చుశ్రద్ధ వహించాలని, అది జాతికి చాల అవసరమని ఇక్కడ సభ్యులు చాలాసార్లు ప్రభుత్వానికి చెప్పారు. భోర్ కమిటీ తన నివేదికలో ఈవిధంగా చెప్పింది — "No individual should fail to secure adequate medical care because of inability to pay for it." వైద్యశాఖకు సంబంధించిన నిపుణులు చెప్పినవి ఈవిధంగా ఉన్నవి. అమెరికా పర్యటన చేసి వచ్చిన గుంటూరు కాలేజి ప్రిన్సిపాల్ జగన్నాధరెడ్డిగారు "The care of the health of the people is the exclusive responsibility of the Government. Medical care is very costly and forms a good percentage of national budget and this investment is necessay." అని చెప్పారు. ప్రజారోగ్యం వైద్యం విషయంలో వేసిన కమిటీలు అనేకంఉన్నవి. ఇండియాకు స్వతంత్రం రాకముందు, బ్రిటిష్‌ఇండియా పరిపాలనలో ప్రజల ఆరోగ్య వైద్యసౌకర్యాలు పరిశీలించి రికమండేషన్స్ చేయుటకు 1943 అక్టోబరులో భోర్ కమిటీని వేస్తే, అది 1946 లో రిపోర్టు సబ్‌మిట్‌చేసింది. భారతదేశానికి స్వతంత్రంవచ్చినతర్వాత వచ్చిన పరిణామాలను దృష్టిలో పెట్టుకొని దానిపై రికమెండేషన్స్ యివ్వమని మరొక కమిటిని మొదలియార్ కమిటిని 1959 జూన్ 12 వ తేదీన వేస్తే 1961 అక్టోబరులో తన నివేదికను ప్రభుత్వానికి అందించింది. ఈమధ్య రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్‌వారిని ఒకనిపుణున్ని పంపమని భారతదేశం అడిగితే, ఆయనవచ్చి ఇచ్చిన రిపోర్టుకూడ బహుశః మంత్రిగారు చదివివుంటారనుకుంటాను. సదరన్ హెల్త్ మినిస్టర్స్ కాన్‌ఫారెన్స్‌లు జరుగుతున్నవి. అక్కడ కొన్ని నిర్ణయాలు తీసుకొన్నారు. సెంట్రల్ హెల్త్ కౌన్సిలు అప్పుడప్పుడు సమావేశమవుతూ, కొన్ని సూచనలు చేస్తూఉన్నది. మన ప్రయిమరీ హెల్త్ సెంటర్స్ ఎలా ఫంక్షన్ చేస్తున్నవో వాటిలోఉన్న లోపాలు ఏమిటో పరిశీలించటానికి కేంద్ర హెల్త్‌మినిస్ట్రీ భోర్ మెన్ కమిటీని వేసింది. వాటి రిపోర్టులు మనకు ఎప్పటికప్పుడు అందుతూనేఉన్నవి. మనంవేసిన కమిటీలు ఇచ్చినరిపోర్ట్స్ మనంఎంతవరకు పరిశీలిస్తున్నాం ? —వాటిని ఎంతవరకు అచరణలో పెడుతున్నాం ? అన్నదిచూస్తే చాలాదారుణంగా పరిస్థితి ఉన్నది. జీవరాసులలోఉన్న ఒక జీవరాసి తనసంతానాన్ని తానే తినేస్తుందట. మన ప్రభుత్వంవేసిన కమిటీల రిపోర్టులను రికమండేషన్స్‌ను మనప్రభుత్వమే అమలుజరప

టానికి శ్రద్ధచూపకపోవడం చాలాదారుణం. ప్రభుత్వం ..., if healthy living man power is to be properly utilised...the foremost requisite of public health measure is adequate number of doctors and para - medical personnel... ఈ రిపోర్ట్సుఅన్నీ జాగ్రత్తగా పరిశీలించి వాటిని అమలు జరపవలెనని విజ్ఞప్తిచేస్తున్నాను. ఆరోగ్యమే దేశానికి మహాభాగ్యం అనుకొన్నప్పుడు-ప్రజలందరికీ అన్నివర్గాల ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా వైద్యసౌకర్యాలు కల్పించటానికి ప్రాతిపదిక వేసుకోవాలి. అది ఈ ప్రభుత్వానికి చేతగాకపోతే, అందుకు యీ ప్రభుత్వానికి సామర్థ్యం లేకపోతే కనీసం ఇన్సూరెన్సుస్కీము ద్వారా ప్రజలకు వైద్యసౌకర్యం అందించటానికి ప్రయత్నం చేయాలి, మొదలియార్ కమిటీవారు "U. K. and the Communist Countries are the only places where completely free medical care is provided by the State." అని చెప్పారు. కమ్యూనిస్టురాజ్యాలలో, యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఫ్రీమెడికల్ ఇచ్చే సౌకర్యాలు ఉన్నవి. అలాంటి నేషనలైజ్డ్ సర్వీసుతో ప్రజల ఆరోగ్యాన్ని రక్షించే సౌకర్యాలు ఉన్నవని మొదలియార్ కమిటీవారు ఇచ్చిన రిపోర్టును ప్రభుత్వందృష్టిలో పెట్టుకోవాలి. యు. ఎస్. ఎ. లో ఈ ఇన్సూరెన్సు స్కీముద్వారా ప్రజలకు వైద్యసౌకర్యాలు అందిస్తున్నారు. కాని అవి చేయడానికి మనప్రభుత్వం తనఅశక్తతను వెలిబుచ్చుతున్నది. " With the existing number of hospitals, dispensaries and health personnel in the country, the development of medical care programme on the nationalised health Services cannot be considered as a practical proposition." దగ్గర భవిష్యత్‌లో ఇలాంటిదానిని నెత్తిన వేసుకొనే సమర్థత లేదని ప్రభుత్వం తన అసమర్థతను తాను ప్రకటించుకొనే పరిస్థితి ప్రభుత్వముయొక్క యీ వైద్యశాఖావిధానంలో స్పష్టంగా కనబడుతున్నది. ప్రభుత్వం వైద్యసౌకర్యాలు ఇవ్వలేదు. ప్రయివేట్ ప్రాక్టీషనర్సు దగ్గరకుపోయి వైద్యసౌకర్యాలు పొందే ఆర్థికస్థితి ప్రజలకులేదు. ఈ కమిటీస్ చేసిన రికమెండేషన్సుద్వారా ప్రజలకు వైద్యసౌకర్యాలు కలుగజేయటానికికూడ ప్రభుత్వం శ్రద్ధ వహించటంలేదు. ఎంప్లాయ్‌మెంట్ స్టేట్ ఇన్సూరెన్సుస్కీము అని ఒకటి ప్రవేశపెట్టారు. అట్లాగే కంట్రిబ్యూటరీ హెల్త్‌సర్వీసుస్కీము ఫర్ సెంట్రల్‌గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఇన్ న్యూఢిల్లీ - అని ఒకటి పెట్టారు, ఆ స్కీముఅయినా, మొత్తం అన్ని డిపార్ట్‌మెంట్సుకు, (ఒక్క న్యూఢిల్లీలోనేగాక) ఇతర ఏరియాస్‌కు విస్తరింపజేయటానికి ప్రయత్నిస్తున్నారా అంటే అదీలేదు. 1960-61 లో ఆరోగ్యశాఖామంత్రిగారు తమ ఉపన్యాసంలో ఒకహామీ ఇచ్చారు. With a view to extend medical facilities and make them easily accessible to the urban and rural population of the State, the

Government are contemplating to formulate a schemə called, Co-operative Health Insurance Scheme, with the assistance from the Governmet of India. అని ఆనాడు చెప్పారు. తర్వాత రెండు సంవత్సరాలు గడిచిపోయినా, మళ్ళీ అది ఎక్కడా కనుపించలేదు. అది అదృశ్యమైంది. అది మంత్రిగారే మరిచిపోయారో, ప్రభుత్వమేమరచిపోయిందో తెలియదు. మంత్రిగారు చేసిన బాధ్యతాయుతమైన వాగ్దానం తర్వాత ఏమవుతున్నదో తెలియని పరిస్థితి ఏర్పడుతున్నది. ప్రజలకు ఆరోగ్యవైద్యసౌకర్యాలు కలిగించటానికి ఇంకేమైనా పద్ధతులు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు కనుపించటంలేదు. సిస్టమ్ ఆఫ్ లెవి ఇన్ పబ్లిక్ హాస్పటల్స్ — డబ్బు కట్టగలిగినవారినుండి లెవీ వసూలుచేసి, డబ్బు కొంత సమకూర్చి, డబ్బుకట్టలేని పేదప్రజానీకానికి వైద్యసౌకర్యాలు ఉచితంగా కలుగ జేయడానికి ప్రయత్నించవచ్చును. 1956—57 నుండి యీ వైద్య ఆరోగ్య శాఖలపై కేటాయింపులు ఎట్లా పెరుగుతున్నవో చూపించారు. ప్లానులో యీ పద్దుక్రింద యిచ్చిన మొత్తాలసంఖ్య చూద్దాము. మొదటి పంచవర్ష ప్రణాళికలో 2,856 కోట్ల రు. మొత్తం ప్లాను అవుట్ లే అయితే హెల్త్ కొరకు కేటాయించినది 145 కోట్ల రు.లు అంటే 5 పర్సెంట్—అందులో ఖర్చు పెట్టింది 101 కోట్ల రు.లు అంటే 72,14 పర్సెంట్ ఖర్చుపెట్టింది. రెండవ ప్రణాళికలో మొత్తం ప్లాన్ అవుట్ లే 4,500 కోట్ల రు.లు దాంట్లో హెల్త్ క్రింద కేటాయించింది 225 కోట్ల రు.లు ఎలాకెటెడ్ ఎమెంట్ లో 90 పర్సెంట్ ఖర్చుపెట్టబడింది. మూడవప్లానులో 8000 కోట్ల రు.లు పబ్లిక్ సెక్టారులో ఖర్చుపెట్టవలసిఉంటే, 341.9 కోట్ల రు.లు హెల్త్ సర్వీసెస్ కొరకు కేటాయించారు. పర్సంటేజ్ 4.25. మొదటి ప్రణాళికలో 5.9 పర్సెంట్. రెండవప్రణాళికలో 5 పర్సెంట్. మూడవప్రణాళికలో 4.25 పర్సెంట్. కేటాయించిన డబ్బు లెఖ్ఖచూస్తే పెరుగుచున్నది. పెరుగుతున్న ఖర్చు — పర్సంటేజ్ చూస్తే తగ్గుతున్నది. మనం సరైన అంచనాలు వేసుకొనే పద్ధతి అవలంబించాలని నేను అనేకసందర్భాలలో ప్రభుత్వానికి చెప్పటం జరుగుతున్నది. Public finance తెలిసినవారు, ఆర్థిక శాస్త్రవేత్తలు చాలామంది చెప్పారు "two and two do not make always four" అని. దానిని ఖర్చుపెట్టే పద్ధతి, ఆ allocations వినియోగపెట్టే పద్ధతి, దానివల్ల ప్రజలకు జరిగే సౌకర్యం అంతా పరిశీలించినప్పుడే వాటిని గురించి మనం ఒక నిర్ణయానికి రాగలుగుతాము. ఈ అంకెలను చూసి, డబ్బును చూసి నిర్ణయానికి రావడంమాత్రం సరికాదు అని నేను మనవి చేయదలచుకున్నాను. Central Council of health, Budget మొత్తంలో 10% అయినా health క్రింద ఖర్చు పెట్టమని ఎంత strong గా recommend చేసినా, 5.9% ఉన్నదానిని Third plan కు వచ్చేటప్పటికి 4.2% కు దిగకోసినది అంటే—ప్రజా ఆరోగ్యశాఖ విషయంలో ఎంత నిర్లక్ష్యం, ఎంత అశ్రద్ధ

వహిస్తున్నది మన Central plan చూచినప్పుడు తెలుస్తుంది. మన plans కూడ మొత్తంగా పరిశీలిస్తే ఎలాంటి ఉత్సాహం, ఎలాంటి పట్టుదల ప్రజారోగ్య విషయంలో చూపిస్తున్నట్లు కనబడదు. దానిని దృష్టిలో పెట్టుకొని చేయాలని మనవి చేస్తున్నాను. ఈవేళ మనకు ఉన్న వైద్యసౌకర్యాలగూర్చి పరిశీలించుదాము. మూడు సంవత్సరాలనాడు వైద్యశాఖ మంత్రిగారు ఏ సూత్రాలు చెపుతారో, ఏ లక్ష్యాలు చెపుతారో, మూడు ఏండ్లనుంచి records తీసి చూస్తే, అవే, 7 పాయింట్లు, 8 పాయింట్లు చేస్తాము అనేమాట వరసగా ఉంటుంది. District headquarters hospitals లో bed strength 250 కి పెంచుతాము. తాలూకా headquarters hospitals అన్నిచోట్ల bed strength 80 కి పెంచుతామని, specialised training యిస్తామని మూడు ఏండ్లనాడు ఏ 9 పాయింట్లు చెప్పారో, మూడు ఏండ్లు అయిన తరువాతకూడ ఆ 9 మాత్రమే list వ్రాస్తూ వుంటారు. దానిని copy కొట్టి వచ్చేటటువంటి పద్ధతి కాకుండా what is new in budget? ఈ దేశానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాము. ఏమి క్రొత్త మార్పులు తీసుకువస్తున్నాము అనే విషయాలను తీసుకొని, ఆలోచనచేసి దానిమీద చర్చ జరిగితే ఉపయోగం ఉంటుంది గాని లేకపోతే ఏమి ప్రయోజనం లేదని చెపుతున్నాను. District hospitals లో వెంటనే bed strength పెంచాలి. ఇవ్వాళ ఉన్నటువంటి ఆరోగ్య పరిస్థితులు చూస్తే ప్రత్యేకమైన కేటాయింపులు చేసి పెంచేటటువంటి ప్రయత్నం చేయాలి. అన్ని District headquarters hospitals గురించి నేను విడివిడిగా చెప్పడం కాదు. ఇలాంటి శ్రద్ధ వహించేటటువంటి ప్రయత్నం ప్రభుత్వం చేయాలని మనవి చేస్తున్నాను.

Linkage of the hospitals to the teaching colleges కు సంబంధించి. ఒక region లో ఒక teaching college ఉంచి, ఆ region లో ఉండే hospitals అన్నీ దానితో link చేసేటట్లయితే specialised diagnosis గాని, Curative techniques గాని అన్ని hospitals కు అందజేయడానికి అవకాశం ఉంటుంది. అటువంటిది ప్రభుత్వం ఆలోచించి తన విధానాలలో ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేయాలని చెపుతున్నాను. తాలూకా ఆస్పత్రులు ఉన్నాయి. వాటి equipment ఏమిటి? District hospitals లో rush ఎక్కువ అవుతున్నది. Out patients లో గాని, inpatients లో గాని ఈ rush ను తగ్గించాలంటే తాలూకా ఆస్పత్రులను, వాటికి ఉండే equipment, staff పెంచినట్లయితే ఈ rush తగ్గుతుంది. ఆ విషయం ప్రభుత్వం ఆలోచించకపోతే District hospitals లో యివ్వాళ కోప్ అప్ చేయడానికి అవకాశం ఉండదు. Operation theatre, X-ray plant ఏర్పాటుచేసి qualified staff ను కనీసం diploma holding specialist నైనా అక్కడ వేసి.

కొన్ని అక్కడే చేయగలిగే పరిస్థితులు కల్పించాలి. అలాంటివి అన్నీ ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని, తాలూకా hospitals ను పెంచాలని మనవి చేస్తున్నాను. వరంగల్ లో ఒక hospital ఉన్నది. అక్కడ Kakatiya medical hospital ఒకటి ఉన్నది. గాంధి medical college ఉన్నది. వాటిని teaching college క్రింద మార్చేటట్లయితే సౌకర్యం కలుగుతుందని memorandums వచ్చాయి. Local పత్రికలలో వేశారు. ప్రభుత్వం ఈ hospital ను medical college కి link చేయడం చాల అవసరం అని విజ్ఞప్తి చేస్తున్నాను. Villages కు వైద్యం అందాలి. గ్రామీణ ప్రాంతాలలో 100 కి 80 మంది గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు నివసిస్తున్నారు. District headquarters hospitals గ్రామాలకు 70, 80 మైళ్ళ దూరంలో ఉన్నాయి. తాలూకా headquarters hospital కు వెళ్ళే సౌకర్యాలు లేవు. రోడ్లు లేక వర్షాలు కురిస్తే వెళ్ళలేక యిబ్బంది ఉన్నది. అటువంటప్పుడు Primary health centres ను దృష్టిలో పెట్టుకొని వాటిని cover చేయాల్సి ఉన్నది. 5, 6 సంవత్సరములు పోతే 90,000 జనాభా ఉన్న ప్రాంతానికి ఒక్కొక్క Primary health centre వస్తుంది. దాని coverage అంత ఉంటుందని కొన్ని అంచనాలు వేశారు కమిటీలో, ఇంత coverage చేయగలుగుతుంది. వాటి equipment సరిపోతుందా అని ఆలోచించినప్పుడు వాటి పరిస్థితి చాల దారుణంగా ఉన్నది. భోర్ కమిటి ఆలోచించిన పద్ధతిలోకూడ మనయొక్క primary health centres లేవు. Bhore Committee recommendations వచ్చినతరువాత యిటీవల వేసిన మొదలియార్ కమిటికూడ దాని స్థాయికి యివి రావడంలేదని స్పష్టంగా చెప్పింది. వాటికి సరైన equipment లేదు. Integrated health service వాటిలో యిచ్చే అవకాశాలు లేవు. వాటి funds చాల minimum. Anti biotics కొని యివ్వగలిగిన పరిస్థితిలో కొన్ని hospitals ఉన్నాయి. చవగ్గా ఉండే drugs కూడ supply చేసే పరిస్థితిలో లేవు అనేదికూడ గమనంలో ఉంచుకోవాలి. U. P. రాష్ట్రంలో చీఫ్ మినిష్టరుగారి అధ్వర్యాన ఒక high power committee వేశారు. స్థానిక వైద్యసౌకర్యాలు ఎట్లా ఉన్నాయి, hospitals ఎట్లా పని చేస్తున్నాయి, వాటికి ఉన్న యిబ్బందులు ఏమిటి ? మొదలైన విషయాలు చెప్పడానికి ఒక కమిటిని వేసి పరిశీలించమన్నారు. వాళ్ళు అనేక సూచనలు చేశారు. Hospitals లో డాక్టర్లు రావడంలేదు. గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళడానికి ఎవరూ సిద్ధపడడంలేదు. ఎక్కడో hospital పెడతారు. Hospital పెట్టేదానిలో రాజకీయాలు పనిచేస్తాయి. పలుకుబడి ఉన్న ఆయన, ఆయన ఉన్న ప్రాంతంలో ఎక్కడో మారుమూలకు తీసుకువెళ్లి పెడితే ఏ సౌకర్యము ఉండదు. గృహసౌకర్యము ఏర్పరచదు. మద్రాసు గవర్నమెంటు ఎక్కడ primary health centre ప్రారంభించినా మొట్టమొదట Staff

quarters కడితేగాని open చెయ్యవద్దు అని నిర్ణయం తీసుకున్నది. ఆ విధంగా మనం చేస్తున్నామా ? వాళ్ళకు అక్కడ కొంపలు దొరుకుతాయా ? ఇతర సౌకర్యాలు దొరుకుతాయా ? వాళ్లు వెళ్ళడానికి రహదారులు ఉంటాయా ? అలాంటివి ఏవి లేనటువంటి పరిస్థితులలో Primary health centre కు డాక్టర్స్‌ను వెళ్ళమంటే వెడతారా ? వాళ్ళను ఉత్సాహపరిచే scales మనం యిస్తున్నామా ? కేంద్ర ప్రభుత్వంలో clerical job లో ఉన్న వాళ్ళకు యిచ్చే జీతంకూడ వాళ్ళకు లేకపోతే ఏ రకంగా ఉత్సాహంగా వెడతారు. వాళ్ళకు Special benefits ఏమైన యిస్తే వాళ్ళకు ప్రత్యేకమైన allowance యిచ్చి ప్రోత్సహిస్తే ఒక రకంగా జరుగుతుంది. College నుంచి Graduates అయివచ్చిన వెంటనే వాళ్ళు compulsory గా అక్కడకు వెళ్ళే నిబంధన పెడితే డాక్టర్స్ అక్కడికి వెళ్ళడానికి అవకాశం ఉంటుంది. అట్లాంటిది పెట్టమని కోరుకున్నాను. మూడు సంవత్సరాలవాడు ఇలాంటి నిబంధన ఒకటి ఆలోచిస్తున్నామని ఉపన్యాసంలో చెప్పారు. Medical Council వాళ్లు యిచ్చిన సూచనలలోకూడ యిది ఉన్నది. ఇలా చేస్తున్నాము, ఆలోచిస్తున్నాము. దానిలో కొన్ని యిబ్బందులు ఉన్నాయి, పరిశీలిస్తాము అని చెప్పేటటువంటివి యింతవరకు ఆలోచించనటువంటి పరిస్థితి ఉన్నది. Primary Health Centre ను బాగా equip చేసి మందులకు కావలసిన ధనం యిచ్చి అక్కడికి వెళ్ళేందుకు డాక్టర్లను ప్రోత్సాహపరచి చేస్తే ఒకరకంగా సౌకర్యం ఉంటుంది. అన్నిటికంటె ముఖ్యమైనది domiciliary service. ఎక్కువ serious case అయితే hospital లో పరీక్షచేసి diognise కు కావలసిన సౌకర్యాలు యిచ్చినప్పటికి వైద్యం యితరచోట్ల చేయించుకోడానికి అవకాశం కలిగించేటట్లు చేస్తారా ? అలాంటిదానికి ప్రధానంగా ambulatary service పెట్టాలి. Training doctors ను పెట్టాలి. Experts ఎవరైన ఉంటే అప్పుడప్పుడు rural areas visit చేసి అక్కడ స్థానికంగా ఉండే డాక్టర్లకు సలహాలు యిస్తారు. Ambulance ఉంటే గ్రామాలనుంచి Primary health centre కు గ్రామాలనుంచి, తాలూకా headquarters కు రోగులను తీసుకురావడానికి, పరీక్ష చేయించడానికి అలాగే District head quarters లో ఉన్నటువంటి doctors తాలూకా head quarters కు వెళ్ళి వారానికి ఒకసారి సహాయం చేయడానికి అవకాశం ఉంటుంది. అలాంటిఏర్పాటు ఏదైన ప్రభుత్వం చేస్తే ఈడబ్బు సక్రమంగా వినియోగం అవుతుందని మనవి చేస్తున్నాను. Primary Health centres లో Doctors యొక్క pay scales విషయంలో Housing విషయలలో promotions, యితర్రా చదువుకోడానికి పోవాలంటే సౌకర్యాలు యిట్లాంటివన్నీ కల్పించాలని మంత్రివర్గం దృష్టికి తీసుకువస్తున్నాను. Medical Education విషయం ఉన్నది. Medical Education Research and community care are the three fundamental functions

and all the medical schools and colleges in the United States fulfill these objectives. అమెరికాలోఉండే medical college విద్యగురించి డాక్టరు జగన్నాథరెడ్డిగారు వెళ్ళివచ్చినతరువాత వ్రాసిన సూచనయిది. ఇక్కడ Research Education committee health care యిదంతా combine చేసి సమన్వయం జరపాలి అని సూచనచేశారు. అది దృష్టిలో పెట్టుకొని చేయడం ప్రధానమైన బాధ్యత అని నేను సూచిస్తున్నాను. Research facilities ఎంత కలిగిస్తున్నాము. చదువుకొన్న విద్యార్థులు research centres కు వెళ్ళాలి. అందుకు కావలసిన ప్రోత్సాహం యివ్వాలి అని చెప్పిఉంటే దానికి మనం ఎంతవరకు అవకాశం కలిగిస్తున్నాము? Teacher - Student ratio కూడ మనం maintain చేయాలి. విద్యార్థులు ఎక్కువ lecturers తక్కువ. Qualified lecturers లేకపోతే standards పడిపోతాయి. Teachers-student ratio maintain చేసేటట్లు శ్రద్ధవహించాలి. Salaries of the Doctors, Professors జీతభత్యాలవిషయం ఉన్నది. Southern States Health Ministers సమావేశం అయినప్పుడు కొన్ని recommendations చేశారు. Uniform scales పెట్టుకోవాలి అనుకున్నారు. Madras implement చేసినది. గత సమావేశంలో మేము ప్రశ్న వేస్తే మంత్రిగారు ఒకకాగితం Table మీద పెట్టారు. ఇప్పుడుఉన్న scales ఏమిటి? వాళ్ళ recommendations అమలుజరపడానికి ప్రత్యేకమైన శ్రద్ధవహిస్తున్నారా? మద్రాసులో private practice చేయకుండా ఉన్నటువంటివాళ్ళకు, ఆ నిబంధనను ఉల్లంఘించనటువంటి వాళ్ళకు 250 రూపాయలు అదనంగా ఇస్తున్నారు. అది యివ్వడానికి మనం ప్రయత్నం చేస్తున్నామా? ఇలాంటి సమయంలో ఇంజనీయర్లు, డాక్టర్లు మొదలైనవారంతా బయటకుపోయి ప్రైవేటుప్రాక్టీసు పెట్టుకోమనడంవలన మెడికల్ కేర్ మొదలైనవి దెబ్బతింటున్నవి. కనుక full time లెక్చరర్సుగా వారిని అక్కడ ఏర్పాటుచేసి వారికికావలసిన వేతనాలు యిచ్చేపద్ధతి వుండాలని ప్రభుత్వదృష్టికి తీసుకురావడంకొరకు నేనీ విషయాన్ని చెబుతున్నాను. అలాగే అన్నికాలేజీలలోని పోష్టుగ్రాడ్యుయేషన్ కోర్సుల విషయమున్నది. డాక్టరు జగన్నాథరెడ్డిగారు తమ ఆర్టికల్‌లో దీనినిగురించి వివరంగా వ్రాశారు. అన్ని కాలేజీలుకూడా full fledged colleges చేయవలయునని, గ్రాడ్యుయేషన్‌కోర్సులు ఏర్పాటు చేయవలయునని, అందుకు అవసరమైన సౌకర్యాలన్నీ కలుగజేయవలయునని అవసరమైతే కేంద్రప్రభుత్వంయొక్క సలహాలను తీసుకొని చేయవలయునని చెప్పడంజరిగింది. అలాగే మెడికల్ ఎడ్యుకేషన్‌కూడ. ఇందులో అవసరమైన మార్పులు వెంటనే తీసుకురావాలి. అలాగే ప్రొఫెషనల్ కోర్సులు అడ్మినిస్ట్రేషన్ కలగాపులగం చేసేస్తున్నారు. ఈవిషయాన్ని గమనించాలి. ఉదాహరణకు అడ్మినిస్ట్రేషన్‌కు స్పెషలైజ్డ్ పర్సనల్ అవసరంలేదు. ఇతరకోర్సులకు ఆఅవసరంవుంటుంది.

కనుక వీటిని కలగాపులగం చేయకుండా యీ పోస్టింగ్స్‌లోను, ట్రాన్స్‌ఫర్స్ మొదలైనవాటిలో మార్పులు తీసుకువస్తేతప్ప మెడికల్ డిపార్టుమెంటులోనున్న దురదృష్టకరమైన పరిస్థితులు మారవని మనవిజేస్తున్నాను. ఇవాళ యిక్కడ మెడికల్ డైరెక్టురేట్‌నుండే అన్నిపనులూ, ఈ విశాలమైన ప్రాంతానికన్నింటికి సంబంధించి చేయడం జరుగుతున్నది. ఆవిధంగా కాకుండా పరిపాలనను మరింత సులభతరం చేసేనిమిత్తం ఆ యా రీజియన్సుపై కంట్రోలునుయిస్తూ డైరెక్టర్సును నియమిస్తే బాగుంటుందని చెబుతున్నాను, కేంద్రంలోనే అసిస్టెంటు డైరెక్టర్సు, డిప్యూటీ డైరెక్టర్సు పేరుతో దాదాపుగా 40 మందివరకు వున్నారు. ఆవిధంగా గనుక వారిని నియమిస్తే జిల్లాకు యిద్దరుచొప్పున వస్తారు. అంతాకలిసి యిక్కడ కూర్చోపెడంకంటే కొంతప్రాంతాన్ని వారి అధీనంలోవుంచి ఆ ప్రాంతంలోని సౌకర్యాలనుగూర్చి ఆలోచించమంటే బాగుంటుందని మనవిజేస్తున్నాను. అలాగే సెకండ్ రాంక్ కేడర్‌నుకూడ తయారు జేసుకోవలసి వున్నది. సోవియట్ యూనియన్‌లో **fully qualified** కాని ఫూ పెర్సుఅనే కొంతమంది పర్సనెల్‌ను తయారుజేశారు. ఈ పర్సనెల్‌లో ఎక్కువభాగం స్త్రీలు వున్నారు. ఈవిధంగా ఈ మెడికల్ పర్సనెల్‌యొక్క అవసరాన్ని వారు పూర్తిచేయడానికి ప్రయత్నించారు. అటువంటి పద్ధతిలోనే యిక్కడా చేయవలసిన అవసరమున్నదని మనవిజేస్తున్నాను.

చివరిగా, మన హాస్పిటల్స్ అడ్మినిస్ట్రేషన్ గూర్చి కొంత చెప్పవలసివుంది. ఇవాళ మన హాస్పిటల్సులో అనారోగ్యం సెలయేర్లుగా ప్రవహిస్తున్నది. కరప్షన్ గూర్చి యిక్కడ ప్రశ్నవేస్తే ' లేదు ' అని సమాధానం వస్తుంది. డిస్ట్రిక్టు హెడ్ క్వార్టర్సుకు హాస్పటల్సుకు ఒకసారివెళ్ళి చూడండి. **Anti-corruption bureau** వున్నది. ఒక్కసారి వారిని వెళ్ళి పరిశీలించమనండి. 25 రూపాయలకు పైగా చెల్లించకపోతే బెడ్ దొరకదు. అవిధమైన పరిస్థితి వుంది. కర్నూలు హాస్పటల్స్ గురించి మునిసిపల్ కౌన్సిల్ ఒక రిజల్యూషన్ పంపించింది. హాస్పిటల్‌లో దారుణమైన పరిస్థితులున్నాయని మునిసిపల్‌కమీషనర్ వివరాలతో పంపినారు. కోర్టులో వుందిగనుక అది సబ్జుడిస్ అవుతుందేమో ఆ డి. యం. ఒ. ను ట్రాన్స్‌ఫర్‌చేసి ఎంక్వయిరీ చేయించండి పరిస్థితి ఏవిధంగావుందీ అర్ధంఅవుతుంది.

గుంటూరు హాస్పిటల్‌లో జరిగిన దారుణమైన పరిస్థితి తామందరికి తెలుసు. రిపోర్టు చేసినందుకు ఒకాయనపై చర్యతీసుకున్నారు. తప్పు విచారణ జరిగిందని పత్రికలలో స్టేట్‌మెంట్‌యిస్తే యూనియన్ ప్రెసిడెంటునే డిస్మిస్ చేశారు, కరప్షన్‌కు సంబంధించి కట్‌మోషన్స్ ప్రత్యేకంగా యివ్వడం జరిగింది, రెండు మూడు

చోట్లగనుక గట్టిచర్యలు తీసుకుంటే కరప్షన్ తప్పకుండా తగ్గిపోతుంది. గుంటూరు, కర్నూలు, కాకినాడ కాలేజీలు ప్రిన్సిపాల్సు లేకుండా ఎంతకాలం నడిచాయి, ఎన్నాళ్ళకు appoint చేశారు; నిన్న సింహాచలం హెల్తు సెంటర్‌కు సంబంధించి ప్రశ్నవేశాము. హెల్తు ఆఫీసర్, వుమెన్ మెడికల్ ఆఫీసర్, హెల్తు విజిటర్ ముగ్గురు లేకుండా మూడు నెలలు ఖాళీగా వున్నది. అక్కడ ఎంక్వయిరీ జరిపారా? అలాగే మంగళగిరిలో మెడికల్ ఆఫీసర్ లేకపోతే వారానికి రెండుసార్లు గుంటూరు నుండి ఎ. డి. యం. హెచ్‌ను వెళ్ళమన్నారు, అక్కడ వారిని అప్పాయింట్ చేయడానికి చాలాకాలం తీసుకున్నారు. ఇంక మంగళగిరి శానిటోరియం వుంది. అక్కడ ఒక ఆపరేషన్ థియేటర్ వుంది. లక్షా 14 వేల రూపాయిల ఖర్చుతో ఏర్పాటు చేశారు. 15 వేలతో ఆపరేషన్ టేబుల్, ఒక థిరోసిక్ సర్జన్‌వున్నప్పటికికూడా యింతవరకు ఆపరేషన్ జరగని పరిస్థితి వుంది. ఇంక స్టాఫ్ విషయమున్నది. 1959లో D.M.O. కు యూనియన్‌కు అగ్రిమెంటు జరిగింది. 10% స్టాఫ్‌ను పెంచుతామని 1959లో చెప్పారు. రోజు రోజుకు పేషెంట్సు సంఖ్య పెరుగుతున్నది తప్ప స్టాఫ్ మాత్రం పెరగడంలేదు. ఎందువలన ఆ అగ్రిమెంటు అమలు జరపలేదు? '58 సంవత్సరంలో కమిటీ చేసిన రికమెండేషన్స్‌కూడ అమలు జరపలేదు. కాంపౌండర్స్ మొదలైన టెక్నికల్ పర్సనెల్‌కు జీతాలు సరిపోవడంలేదు. అనామలీస్ వున్నవని చెబితే దానిపై డిపార్ట్‌మెంటల్ కమిటీని నియమించామని 1960 లో చెప్పారు. గత సంవత్సరం ప్రశ్నవేస్తే 'రిపోర్టు వస్తున్నది' అన్నారు. ఈ సంవత్సరం ఎమర్జెన్సీ పేరుతో ఆ కమిటీని రద్దు చేశామని చెబుతున్నారు. దీనినిబట్టి ఏ విధంగా వ్యవహారాలు జరుగుతున్నాయో తమరే అర్థం చేసుకోవచ్చు. అగ్రిమెంటు ప్రకారం హాస్పిటల్సులో అందరికీ తగిన యూనిఫారమ్ యిస్తున్నారా, అలాగే రిస్కుఎలవెన్స్‌యిస్తున్నారా, మంగళగిరి టి. బి. శానిటోరియంలోవున్న స్టాఫ్‌లో మొదట యిద్దరికి యీ వ్యాధి సోకినది. ఆ తరువాత మరో పది మందికికూడా సోకినట్లుగా తెలుస్తున్నది. వారికి రిస్క్ఎలవెన్స్ యివ్వకపోతే వారి జీవితాలు ఏమికావాలి? ఎందువలన వారికి ఆ ఎలవెన్స్ యివ్వడానికి ప్రయత్నించడంలేదు? స్టాఫ్ యొక్క ఆరోగ్యం, యితర సాధకబాధకాలన్నింటినిగూర్చికూడ జాగ్రత్తగా ఆలోచించవలవలసిందిగా కోరుతున్నాడు.

జనరల్ హాస్పిటల్స్‌లో గైడ్స్, రిసెప్షన్ కమిటీలులేవు. 50 నంబర్ల గదులుంటాయి. ఎక్సరేప్లాంటు ఒకచోట వుంటుంది, లేబొరేటరీ మరొకమూలవుంటుంది. ఎగ్జామిన్ చేసేందుకు మరొక మూల వుంటుంది. మొత్తం యీ విస్తీర్ణం అంతా కలిసి మూడుమైళ్ళు వుంటుంది. ఈ గదులన్నింటి చుట్టూ తిరుగుతూ, వారికి కావలసిన గదులెక్కడ వున్నాయో తెలీక చాలా అవస్థపడుతూ వుంటారు. అందు

వలన గైడ్సు, రెసిడెన్సీ కమిటీలు అవసరమని డాక్టర్ జగన్నాధరెడ్డిగారు తమ రిపోర్టులో ప్రత్యేక సూచనగా చేశారు. ఇలాంటి కనీససౌకర్యాలు చేయవలసిందిగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

ఇంక మెడికల్ స్టోర్సు విషయమున్నది. అలాగే సెంట్రల్ పర్ చేజ్ డిపార్టుమెంటు వుంది. ఎక్కడ ఏ మందులు అవసరమో, ఏ సమయంలోగా అందించవలయునో గమనించి వీరు ఆ విధంగా చేస్తున్నారా? అంటే అదేమీలేదు. ఇది ఒక ఏజెంటుగా మాత్రమే పనిచేస్తున్నది. దీనిని సక్రమంగా, సరియైన పద్ధతిలో పని చేయించడానికి ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాను. టి. బి. పేషెంట్సు లక్ష మందివున్నారని రిపోర్ట్ లో చెబుతున్నారు. ఈమధ్య మంగళగిరి శానిటోరియంలో సర్వే జరిపితే 5% కు పైగా పెరిగిందని తెలిసింది. అంటే ఎంత ఎక్కువగా యీ వ్యాధివ్యాప్తం అయిపోతున్నదో గ్రహించవలసిందిగా కోరుతున్నాను. up to-date రిపోర్టు రావడంలేదు. ఎప్పుడో పాత అంకెలనే యింకా చెబుతున్నారు. మన ఆరోగ్యశాఖా మంత్రిగారు, కేంద్ర ఉప ఆరోగ్య శాఖామంత్రిగారు మంగళగిరి శానిటోరియంకు వచ్చినప్పుడు వుపన్యాసంలో చెప్పారు. మంగళగిరి శానిటోరియంను వెయ్యిపడకల హాస్పిటల్ గా చేయవలయునని, 16 డామిసిల్ సెంటర్సు వుండాలని చెప్పారు. 1962 జులైలో వారీ విషయాన్ని చెప్పారు. కాని దానిని గూర్చి యీ బడ్జెటులో ఏమీలేదు. ప్రజల ఆరోగ్యం విషయంలో యీ విధంగా అశ్రద్ధ చేయడం ఏమీ సమంజసమైన విషయంకాదు. వెంటనే తగు శ్రద్ధ తీసుకోనవలసిందిగా కోరుతున్నాను. నిన్న చెబుతూ 1200 మందికిపైగా కలరా పశ్చిమ గోదావరి జిల్లాలో సోకినట్లుగా చెప్పారు. అందులో 649 మంది చనిపోయారు. అంటే 50% కాజువాలిటీ వున్నదన్నమాట ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి? ప్రతి విలేజిలో isolation ఏర్పాటు చేయాలి. కాని, ఏ విధమైన ఏర్పాట్లకు ప్రభుత్వం డబ్బులేదని చెబుతుంది. ఇది చాల శోచనీయమైన విషయం. కలరాసోకి ఒక ప్రక్కన ప్రజలు చనిపోతువుంటే డబ్బులేదని ప్రభుత్వం చెప్పడం ఎంత సబబుగా వుందో ఆలోచించవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. ఎన్. ఆర్. వి. పి. మూర్తిరాజు (పెంటపాడు): అధ్యక్షా, ప్రస్తుత డిమాండును నేను బలపరుస్తున్నాను. అయినప్పటికీ కొన్ని విషయాలు చెప్పకతప్పదు, హెల్తుకు, మెడికల్ కు కలిపి సుమారు 8 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటే దీనివల్ల ఎంతమందికి ఉపయోగం కలుగుతుందనేదిచూస్తే ఎంత ఎక్కువ డబ్బు ఖర్చుచేస్తే అంత ఎక్కువమంది చచ్చిపోవడం, అంత ఎక్కువమంది రోగులుగా తయారు కావడంతప్ప అంతకంటె ఏమీలేదు. దీనిని అర్థం చేసుకునే పరిస్థితిలో

మన ప్రభుత్వం వున్నట్లు కనపడుటలేదు. గాంధిగారు మనకు స్వరాజ్యం తెచ్చారు. ఆరోగ్య విషయంలో అనేక సూత్రాలు చెబుతూ, అవి వారిమీద స్వయంగా ఉపయోగించుకొని ప్రజలకు పనికివచ్చే మాదిరిగా నిర్ధారణచేసి ప్రకృతి వైద్య సిద్ధాంతాన్ని అమలు చేయాలని ఏర్పాటుచేస్తే మన జాతిపితామహులైనవారు చెప్పిన దానికికూడ మనం సరైన ఆదరణ చూపించలేక పోతున్నామంటే యిక దేనికి గౌరవం చూపిస్తామనేదికూడ సంశయంగానే వుంటుంది. ఆదర్శాలమీద బ్రతికేవారి మీద, వారి ప్రాణాలమీద మన చెలగాటాలాడడం తప్ప ప్రజలకు సహాకారంచేసి, రోగులకు కావలసిన చికిత్సచేసే స్థితి కనబడుటలేదు. దీనికి నిదర్శనం చూడవచ్చు. మూడు సంవత్సరాలక్రితం ప్రకృతికి ఒక లక్ష రూపాయలిస్తే ఇప్పుడు దానికి పద్నాలుగు వేలకు దింపారు. దీనినిబట్టి ఆశయాలమీద, ఆదర్శాలమీద ఎంత శ్రద్ధ వుందని ఆలోచిస్తే, మనం ఆమలుచేసే సిద్ధాంతాలమీద మనకు నమ్మకం వున్నట్లు తోచడంలేదు. ఈ మధ్యవచ్చిన కలరా వ్యాధివల్ల ఎంతోమంది జనం ఆందోళన చెందుతుంటే, చచ్చిపోతుంటే మందులులేవు, డాక్టరులు లేరు అని చెప్పడం తప్ప ప్రకృతి వైద్యంతో ఎంత తేలికగా తగ్గుతుందో అర్థం చేసుకొనే స్థితికూడలేదు, కలరావల్ల చచ్చిపోవడానికి కారణాలేమిటో మంత్రిగారు సరైన నిర్ధారణ చేసుకోకపోవడం ఎవరిలోపం? ఇకముందు ఇంతమంది చనిపోయే పరిస్థితివుంటే—నేను పదవినైనా వదలుతాను కాని ఇంక చావనివ్వను అని వారు ఒక నిర్ధారణ చేసుకోవాలి. ప్రకృతివైద్యం ఉపయోగిస్తే వారి గౌరవం దక్కుతుంది. వారు యిప్పటికైనా కలరా, మశూచికం వంటి రోగాలకు నేచురోపతి తప్ప అలోపతిగాని యింకొక విధానంగాని ఎక్కువ ఉపయోగపడదని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను. కలరా విషయంలో గాంధిగారికికూడ సలహాలివ్వడం, వారు అమలు చేయడం అన్నిచోట్ల క్యూర్ చేయడంకూడ జరిగింది. దానికి సంబంధించిన పాంప్లెట్స్ కావాలంటే ప్రకృతి ఆశ్రమాలనుంచి తెప్పించుకొని పంచిపెట్టించవచ్చు. అమలు చేయడానికి ప్రయత్నించవచ్చు. అట్లా చేయకుండా, అసలు అర్థం చేసుకోని స్థితిలో వుండడం దురదృష్టం. ఒక పెద్ద వైద్యవిధానం వున్నప్పుడు, చిన్న దానినికూడ సరిగా చూడాలనే ధ్యాసకూడ లేకపోవడం అన్యాయం. ప్రకృతి వైద్యం, జాతీయ వైద్యం పరైన పద్ధతిలో నడపడానికి రీసెర్చి ఇన్‌స్టిట్యూషనులు పెట్టడానికి ఎందుకు ప్రయత్నించి, సహాయపడరో నా కర్థం కావడంలేదు. పెద్ద మందులవల్లగాని జనం బ్రతకరని చెబుతున్నారు కాని వాటివల్ల ఎక్కువమంది చనిపోవడం, మతులు చెడడం మున్నగునవి జరుగుతున్నాయి. ఎ. సి. సుబ్బారెడ్డిగారికి ఒకసారి బ్లడ్ పడుతుంటే డాక్టరులు 20 రోజులు టెస్టుస చేశారు. ఆ పరీక్షలలో ఆయనపడ్డబాధ దేవుడికే తెలియాలి. ఇంతా అయ్యాక వారికి తగ్గకపోతే, కొబ్బరికాయనీళ్ళు యీ

వేళ త్రాగండి అని చెబితే వారు తాగ్రారు. రెండురోజులలో తగ్గిపోయింది. ఇటు వంటిది తెలుసుకోడానికి ప్రయత్నం చేయడం తప్పా? పి. వి. నరసింహారావుగారికి నడుము నొప్పి పట్టింది, ఎలక్ట్రిక్ ట్రీట్‌మెంటు చేస్తున్నారు. మంచంమీద పడుకో బెట్టారు లేవనివ్వరు, కదలనివ్వరు, ఎలక్ట్రిసిటీతో ఆ వున్న టిస్యూస్‌కాస్తా తగుల బెట్టేస్తారు. అక్కడితోవున్న నడుముకూడ పోతోంది. అసలు జబ్బు ఎక్కడవుంది అనేది చూడాలి. మలబద్ధం లేనిదే ఆయనకు జబ్బేలేదు. ఎనిమా చేయించాలి, డయట్ తగ్గించి, వళ్లనరం యిప్పించాలి. కాస్త మాలిష్ చేయించాలి. ఇవి చేయిస్తే ఎందుకు తగ్గదో చూద్దాము. లేకపోతే డాక్టరులను రమ్మనండి, నేను చేసి చూపిస్తాను. తేడా వుందేమో అర్థం చేసుకోవచ్చు ఇప్పటికైనాసరే ప్రకృతి సిద్ధాంతాన్ని అర్థం చేసుకొని ప్రతిజిల్లాకు ఒక కేంద్రాని పర్పాటుచేసి కావలసినఫండ్సు యివ్వాలి. నేను ఆ మంత్రిగారిని ఎందుకు తగ్గించారు అని అడిగాను. మట్టికోసం డబ్బు ఎందుకు అన్నారు. కాని మట్టి తేవడానికి మనుషులు కావాలి,మాలిష్ చేయడానికి ప్రచారం చేయడానికి మనుషులుకావాలి, మనుషులను నమ్మించడానికి పుస్తకాలువ్రాయాలి, దీనికంతకూడబ్బుకావాలి.మంత్రిగారుశ్రద్ధతీసుకొని అధమపక్షం 5లక్షలైనాయిప్పిం చాలి. సంవత్సరానికి 5 లక్షలుయిస్తే అన్ని జిల్లాలలోను ఒకొక్కొక్క హాస్పటల్ పెట్ట వచ్చు. కలరావచ్చినా, మశూచికం, హార్టుకంప్లయింట్, బ్లడ్‌ప్రషర్, డైయాబిటీస్ పదివచ్చినాసరే ఆలోపతికంటె బాగా క్యూర్ చేయగలమని నిర్ధారణచేసి చూపి స్తాము. ప్రభుత్వం డాక్టరులచేతకూడ పరీక్ష చేయించి అమలు చేయించడానికి ప్రయ త్నం చేస్తుందని ఆశిస్తున్నాను. హెల్తును మెడికల్‌ను రెండింటినీ కంబైన్ చేయా లని ఆలోచిస్తున్నారు. అదిమాత్రం చేయవద్దు. అవి హైదరాబాదులో కలిసివుండ డం వల్లనే ఎపిడమిక్స్ ఎక్కువ అయినాయి. రెండూ విడివిడిగానే వుండాలి. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషనువారుకూడ ఆరోగ్యం వేరు, మెడికల్ భాగంవేరు అని చెప్పారు. రెంటినీ కలిపి ఎక్కువమందిని ఆహూతిచేయడానికి వీలులేదు కాబట్టి ఆ ఆలోచన ఆవుచేస్తారని ఆశిస్తున్నాను. ఒకటి మాత్రం గమనించాలి. ప్రకృతివైద్య సిద్ధాంతంమీద నమ్మకం లేకపోతే మానవుని జీవితం సరిగా నడవదని అర్థం చేసు కుంటారని ఆశిస్తూ నేను విరమిస్తున్నాను.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు (విజయవాడ-సౌత్) : అధ్యక్షా, ఆరోగ్య శాఖా మంత్రిపుంగవులు ప్రవేశపెట్టిన రెండు డిమాండ్లను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. మొదటి రెండు పంచవర్ష ప్రణాళికలకాలంలో ఏఒక్క శాఖైనా సర్వతోముఖంగా, సమగ్రంగా, సంతృప్తికరంగా అభివృద్ధి చెందిందంటే అది ఆరోగ్యశాఖ అని, మెడికల్ శాఖ అని చెప్పడం ఏమాత్రంకూడ అతిశయోక్తికాదు. ఇది అతిశయోక్తికాదని చెప్పడానికి నేనేమీ కల్పించి చెప్పవలసిందేమీలేదు. మంత్రి

గారిచ్చిన పుస్తకంలోనే వుంది. మొదట ఒక కోటి 30 లక్షలతో యీ శాఖలను ప్రారంభించారు. ఈనాడు యీ డిమాండు 6 కోట్లకు తెచ్చారంటే ఇది అభివృద్ధి అంటారా అభివృద్ధినిరోధకం అంటారా? ఆల్ ఇండియా ఏవరేజ్ చూస్తే మెడికల్ ఫీల్డులో చేసే ఖర్చు నూటికి 6 రూపాయలు. మన రాష్ట్రంలో నూటికి 9 రూపాయలు యిందుకు ఖర్చుచేస్తున్నట్లు యీ నివేదిక చెబుతున్నది. శ్రీకృష్ణగారు మాట్లాడుతూ ప్లానింగు కమిషనువారు నూటికి పది రూపాయలు ప్రొవైడ్ చేయాలంటే మనం ఆ దాపుకుకూడ రాలేదని తెలిపిచ్చారు. మన ప్రభుత్వం నూటికి 9 రూపాయలు ఖర్చు చేస్తుంటే ఇది అభివృద్ధికరమైనదో కాదో అందరూ ఆలోచించాలి. 1953 సంవత్సరం అక్టోబరు ఒకటవ తేదీన ఆంధ్రరాష్ట్రం వచ్చింది; కర్నూలు తాత్కాలిక రాజధానిగా. ఆనాటికి ఆంధ్రప్రాంతంలో జనరల్ హాస్పిటల్ అని చెప్పుకో దగ్గది ఒక్కటికూడ లేదు. ఉన్నవన్నీ జిల్లా హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్సే. కె. జి. హాస్పిటల్ టీచింగ్ హాస్పిటలుగా వుండేది. ఇప్పుడు కర్నూలు, గుంటూరు మున్నగుచోట్ల జనరల్ హాస్పిటల్స్ వున్నాయి. ఈనాడు మన రాష్ట్రంలో పదిహేను టీచింగ్ హాస్పిటల్స్ వుంటే యిది ప్రభుత్వాన్నభినందించవలసిన విషయం అంటారా కాదంటారా? సోవియట్ రష్యా, అమెరికాల విషయాలు చెబుతున్నారు. కాని సోవియట్ రష్యాలో కమ్యూనిస్టు పరిపాలన ఏర్పడి దాదాపు 45 సంవత్సరాలైంది. మనకు స్వతంత్రంవచ్చి పదిహేను సంవత్సరాలయింది. మనకు స్వరాష్ట్రం వచ్చి పది సంవత్సరాలు. పది సంవత్సరాల పిల్లను 45 సంవత్సరాల వ్యక్తితో పోలిస్తే ఎంత సమంజసంగా వుంటుందో చూడండి. స్వాతంత్ర్యం వచ్చిన పది సంవత్సరాలలో మనకువున్న ఆర్థిక వ్యవస్థతో తీవ్రగతిలో అభివృద్ధి అవుతున్న డిపార్టుమెంటును 45 సంవత్సరాలుగా నియంతృత్వ పరిపాలనతోవున్న రష్యాతో పోల్చిచూడడం అర్థరహితమని నేను వేరుగా మనవి చేయవలసిన పనిలేదు. సోవియట్ యూనియన్‌లో డెన్సిటీ ఆఫ్ పాపులేషన్ ఎంత? చదరపు మైలుకు పన్నెండుమందికంటె అక్కడ ఎక్కువ లేరు. మన రాష్ట్రంలో సగటున 336 మంది వున్నారు. ఎక్కడ పన్నెండు, ఎక్కడ 336? జగన్నాథంగారు అమెరికా పర్యటనచేసి వచ్చారని చెప్పారు. నేను అమెరికా వెళ్లలేదు కాని ప్రపంచంలో ధనవంతమైన దేశమని పేరుపొందిన అమెరికాలో ఉచితవైద్యం ఎక్కడా లేదు. పడిశం పట్టినా డబ్బు పుచ్చుకొని వెళ్లాలి. విరోచనాలకు మాత్ర కావాలంటే డబ్బు పుచ్చుకు వెళ్ళవలసిందే. రోడ్డుమీద వెడుతూంటే. కాలికి దెబ్బతగిలితే ఊరికే కట్టుకట్టే ఆసుపత్రికాని, డాక్టరుకాని అమెరికాలో లేదు. మన దేశంలో ఉన్న స్వల్ప ఆర్థికవ్యవస్థలోనే 226 ప్రైమరీ హెల్తు సెంటర్లను ప్రభుత్వం సృష్టించింది అంటే ఇది అభివృద్ధి అని చెప్పుకోవాలా, అక్కరలేదా? లేక, ఎక్కడో 45 సంవత్సరాలుగా చేస్తున్న సోవియట్ యూనియన్‌లో చదరపు మైలుకు 12 మంది ఉన్న

చోట ఏదో చేస్తున్నారనేది చెప్పుకోవాలా? సోవియట్ యూనియన్‌లో గనేరియా అనే అంటువ్యాధి సోకితే ఆ వ్యాధి నివారణ అయ్యేవరకు అయనకు concentration camp లోనో, cell లోనో పెట్టేస్తారు. అలాంటిది ఇక్కడ ఏమైనా చేయ డానికి law provide చేస్తుందా ? మన పార్లమెంటు కాని, విధానసభ కాని ఆలో చించాలి. ఇక్కడ సాధారణంగా గనేరియా వచ్చినా రోగులు చెప్పరు. చెప్పారా, డాక్టరుగారు notify చేశాడా మరల అయనవద్దకు పోడు. నాకు గనేరియా సోకిం దని మునిసిపాలిటీకి రిపోర్టు చేశావు కాబట్టి నేను రాను అంటాడు. రిపోర్టు చేయ కుండా రహస్యంగా చేసే డాక్టర్లు చాలామంది ఉంటారు. అందువల్ల మన దేశానికి అభివృద్ధి చెందిన దేశాలకు అన్ని రంగాలలో ఉన్న వ్యత్యాసాలను దృష్టిలో పెట్టు కొని మాట్లాడితే బాగుంటుంది. అంతే యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఇలా ఉన్నది అంటే – colonial power గా ప్రపంచంలో ఉన్నటువంటి అమాయక ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పిచేసి వారి దేశాన్ని అభివృద్ధి చేసుకున్నారని చెప్పడం వింటు న్నాముకదా – యునైటెడ్ కింగ్‌డమ్‌లో nationalized medical services ఉన్నాయి; ఆంధ్రప్రదేశ్‌లో శివరామప్రసాద్‌గారు ప్రవేశపెట్టలేదంటే ఏమైనా అర్థం ఉన్నదా ? తమరు ఆలోచించవలసిందని కోరుతున్నాను. మనకు ఉన్న ఆర్థిక పరిస్థితులలో మనం చెప్పుకోదగినంత, గణనీయమైన, అభివృద్ధిని సాధించామా, లేదా అంటే సా-ధిం-చా-ము అని ఘంటాపథంగా చెప్పుకోవలసిన అవసరం ఉంది. వారు భోర్ కమిటీ నివేదిక గురించి చెప్పారు. వారు చేసిన రికమెండేషన్లను దృష్టిలో పెట్టుకునే మన ప్రభుత్వం గత ఒకటి, రెండు ప్లానులలో చేశామని 1962–63 లో మాకు ఇచ్చిన నివేదికలో ఉంది. మూడవ ప్లాన్ పిరీడ్‌లో కూడా కొంచెం అవసరమైనచోట్ల స్వల్పమార్పులను చేసుకొని భోర్ కమిటీ చెప్పిన పంథా లోనే ఆ line లోనే అభివృద్ధి సాధించుకున్నట్లు ఇక్కడ చెప్పబడింది. సోదరులు ఏమి చెప్పారంటే – రెవెల్యూషన్ రాకపూర్వం సోవియట్ రష్యాలో సగటు ఆయుర్దాయం ఇంత ఉండేది, లెనిన్ ప్రభుత్వం, వారి ప్రభుత్వం, వీరి ప్రభుత్వం వచ్చినతరువాత ఆ ఆయుర్దాయం ఇంతకు పెరిగింది అన్నారు. అదే గజం బద్దతో మన దేశంలోని పరిస్థితులను కొలవాలని కోరుతున్నారు.

శ్రీ వి. శ్రీకృష్ణ : మీరు ఎంతసేపు కంఠశోష పెట్టుకున్నా, నేను ప్రభుత్వం appoint చేసిన ముదలియార్ కమిటీ రిపోర్టులోనుంచి నా ఉపన్యాసంలో quote చేశాను. ఇంత కంఠశోష అక్కరలేదని నా అభిప్రాయం.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు : కంఠశోష అనే పదానికి నా అభ్యంత రాన్ని తీవ్రంగా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, వారు పడ్డది కంఠశోష కావచ్చును

కాని నాదిమాత్రం కాదు. బహుశా నేను ,సభవారికి మీద్వారా నివేదించే విషయాలు వారికి palatable కావచ్చును. అంతమాత్రంచేత కంఠశోష అని తృణీకరించడం ఏమాత్రం ధర్మంకాదని పార్లమెంటరీ సాంప్రదాయానికి విరుద్ధమని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. ఆయుర్దాయం విషయం సమీక్షచేస్తూ రష్యాలో ఇట్లా వుంది: యు.కె లో ఇట్లా ఉంది, ఆస్ట్రేలియాలో ఇట్లా వుంది, కెనడాలో ఇట్లా ఉందని చెప్పారు. Contest లోనుంచి విడదీసుకొనివచ్చి ప్రభుత్వం ఏమీ సాధించలేదని చెప్పారు. అందువల్ల నేను ముచ్చటించవలసి వచ్చింది కాని దీనినంతటిని గురించి మంత్రిపుంగవులు సమగ్రంగా effective గా చెబుతారు, అది నాపని కాదు. అయినప్పటికి వైద్యుణ్ని అవడంవల్ల, ఇతర దేశాలలోని విషయాలను కొంతకాకపోతే కొంతైనా తెలుసుకోవాలనే ప్రయత్నం శ్రీకృష్ణగారివలెనే చేసినవాణ్ని అవడంవల్ల ఇది వాస్తవమని మాట్లాడుతున్నాను కాని కంఠశోష మాత్రం కాదని మరొకసారి సవినయంగా మనవి చేస్తున్నాను. సోవియట్ రష్యాలో జార్ ప్రభుత్వంనాటి సగటు ఆయుర్దాయం ఇప్పుడు ఎంత అయినది అంటూ చెప్పారు. అదే గజంబద్దతో కొలవండి. మొదటి, రెండు ప్రణాళికలకు పూర్వం మన దేశంలో సగటు ఆయుర్దాయం 23 సంవత్సరాలు నిండే అదృష్టం, యోగ్యత స్త్రీలకుకాని, పురుషులకుకాని ఉండేదికాదు. ఈనాడు 43 సంవత్సరాలకు పెరిగిందని ఆ మొదలియార్ కమిటీవారే చెబుతున్నారు. ఇది అభివృద్ధి అవునో, కాదో అందరూ ఆలోచించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. మొదలియార్ కమిటీ గురించి ప్రస్తావించారు కాబట్టి ఆ కమిటీవారే ఏమిచెప్పారో తమ అనుమతితో ఒక వాక్యం చదువుతాను— The health picture to-day is quite different in many respects from what was presented by the Bohr Committee వారికి అనుకూలంగా ఉన్నవి, విమర్శకు పనికివచ్చేవి చదివారు. అనుకూలంగాలేనివి చదువరు ! ఇతరులు ఖండిస్తే అది కంఠశోష అని మాత్రం మిత్రులు చెబుతున్నారు. అది ఏమాత్రం మంచిపాలసీ కాదని మరొకసారి చెప్పవలసిన అవసరం వచ్చినందుకు క్షమించండి. రెండు ప్రణాళికలలోను భోర్ కమిటీ చెప్పిన ప్రకారమే కొద్ది మార్పులతో ముదలియార్ కమిటీ నివేదిక నిరుడే ప్రకటించారు. రానున్న రెండు సంవత్సరాలలోను మూడవ ప్రణాళికలో ఆ విధంగా చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నట్లు వారి నివేదికలోనే ఉన్నది. మెడికల్ కాలేజీల విషయం చూడండి. ఆంధ్రరాష్ట్రం ఏర్పడి మనం కర్నూలు వచ్చేసరికి గుంటూరులో ఒకటి, విశాఖపట్నంలో ఒకటి రెండే మెడికల్ కాలేజీలు ఉన్నాయి. ఇపుడు ఆంధ్రప్రదేశ్ లో ఎనిమిది మెడికల్ కాలేజీలు ఉన్నాయి, ఇది అభివృద్ధి అంటారా, కాదంటారా ? చాలా విషయాలు చెప్పవలసినవి ఉన్నాయి. శ్రీకృష్ణగారి విషయంలోనే కొన్ని నిమిషాలు పోయాయి

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: మంత్రిగారికి వ్రాసి పంపించవచ్చుకదా!

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు: వ్రాసిపంపిస్తే అసలు మాట్లాడడంలో ఉద్దేశం ఏమిటి, అధ్యక్షా, Food Adulteration Act, Integration of Medical and Public Health departments, National Malarial Eradication Campaign, epidemics, environmental hygiene and sanitation ఇట్లాంటి అనేక ప్రధానమైన విషయాలున్నాయి. వైద్యుడుగా ఈ సభలో వున్నవాణ్ని కాబట్టి ప్రత్యేకం privilege ఏమీ కోరడంలేదు. Average కంటె double అయినా ఇస్తే కొంత న్యాయం చేయగలుగుతాను. అసంపూర్తిగా వదలివేస్తే నా speech effect సభవారికి అందకుండా పోతుందని భయపడుతున్నాను. As a special request అడుగుతున్నాను. పాయింట్లలోనికే వస్తాను. హాస్పటల్సు పెరిగాయని భావిస్తాను. విజయవాడలో హాస్పటలుకై 100 ఎకరాలు సేకరించాము. అక్కడ హాస్పిటల్ ప్రారంభిస్తామని 1962–63 నివేదికలో మంత్రిగారు చెప్పారు. ఈ సంవత్సరం నివేదికలో cryptic గా a sum of 2.30 lakhs has been provided for the hospital at Vijayawada during 1963-64 అన్నారు. ఇది క్రొత్తగా ప్రారంభించబోయే హాస్పటలుకు వర్తిస్తుందా, లేక ఉన్న హాస్పటలును అభివృద్ధి చేయడానికే వర్తిస్తుందా అనేది clarify చేయవలసిందిగా మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను. ఈ సందర్భంలో కృష్ణాజిల్లా ప్రాముఖ్యత గురించి నేను చెప్పనక్కరలేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం కోరే రుణాలలో రాష్ట్రంలోని ఇతర జిల్లాలలో కృష్ణాజిల్లా ఇచ్చినంత అప్పు ఏజిల్లా యివ్వలేదని చెబుతున్నాను. కృష్ణాజిల్లా కోటి ఏడులక్షలు ఇచ్చింది. అన్ని జిల్లాలలో పెద్దదిఅయిన గుంటూరుజిల్లాకూడా కృష్ణాజిల్లా ఇచ్చినంతగా contribute చేయలేదు. అదికాకుండా అన్నిరంగాలలోను ముందంజ వేస్తున్నది కృష్ణాజిల్లా, బెజవాడలో ఒక పెద్దఆసుపత్రి లేకపోవడం విచారకరం. ఈ లోపాన్ని సరిదిద్దడానికి గుణదలవద్ద వందఎకరాలు నిరుడు సేకరించారు. ఈసంవత్సరం పని ప్రారంభిస్తారని ఆశించాము. పని ప్రారంభిస్తారో లేదో తెలియకుండాఉన్నది తప్పకుండా పని ప్రారంభించవలసిందిగా కోరుతున్నాను. క్రొత్తజిల్లాలైన ఖమ్మం, శ్రీకాకుళంలోకూడా క్రొత్త హాస్పటల్సు నిర్మిస్తున్నారు. సంతోషమే. ఆ సందర్భంలో ఎనిమిదిలక్షలు కేటాయించామని అన్నారు. అందులో కొద్దిగా మిగిలిందన్నారు. ఆ మిగిలినమొత్తాన్ని విజయవాడలో గుణదలవద్ద పని ప్రారంభించడానికి ఉపయోగించాలని మనవిచేస్తున్నాను. కనీసం అయిదారు సంవత్సరాలలోనైనా ప్రభుత్వంవారు విజయవాడ జనరల్ హాస్పటలును నిర్మిస్తే ప్రజలు తప్పకుండా పబ్లిక్ సెక్టారులో మెడికల్ కాలేజీకి కావలసిన డబ్బును సేకరించడానికి

సిద్ధంగా ఉన్నారని మనవిచేస్తున్నాను. ఇప్పటికే ఎనిమిది మెడికల్ కాలేజీలున్నాయికదా, మరొకటి ఎందుకు అని అడగవచ్చును. ముదలియారు కమిటీ వారు 8500 మంది జనాభాకు ఒకడాక్టరు కావాలని అన్నారు. ఇపుడు ఎనిమిది కాలేజీలున్నా పదివేలమందికి ఒకడాక్టరు ఉన్నట్లులేదు. మెడికల్ కాలేజి పెడితే ఒక్కొక్క విద్యార్థికి 4 లక్షలు ఖర్చు అవుతుందన్నమాట నిజమే. కాని కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్క విద్యార్థికి 60 వేలువరకు గ్రాంటుయిస్తారు. కనుక జనరల్ హాస్పిటలును మంత్రిగారు ప్రారంభిస్తే పబ్లిక్ సెక్టరునుంచి మెడికల్ కాలేజి పెట్టడానికి కావలసిన డొనేషన్ ఇవ్వడానికి కృష్ణాజిల్లా ప్రజలు సిద్ధంగా వున్నారని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. 1942 సంవత్సరంలో విజయవాడలో పెద్ద హాస్పిటల్ కట్టాలని ఒకకమిటీ ఏర్పడింది, దాదాపు లక్షరూపాయలు వరకు డబ్బు సేకరించారు. దానిని సంజీవయ్యగారు ఆరోగ్యమంత్రిగా వున్నపుడు ప్రభుత్వానికి డిపాజిట్ చేశారు. ఆడబ్బును తిరిగి తీసుకోవాలని గతవారంలో సెక్రటరీగారికి గవర్నమెంటు మెడికల్ ఆఫీసరునుంచి ఉత్తరువు వచ్చింది. ఒకచెంప కమ్యూనిటీ ప్రాజెక్టులకు ప్రజలనుండి డబ్బురావాలని అంటున్నాము. మరొకచెంప 1942 వసూలుచేసినదానిని తిరిగి ఎందుకు తీసుకువెళ్ళాలంటున్నారో మాకు అర్థం కావడంలేదు. అందువల్ల ఆడబ్బు ఉపయోగించుకొని ఈసంవత్సరం కనీసం ఒక లక్ష రూపాయలయినా ఖర్చుచేసి ప్రభుత్వ ఆసుపత్రిపని ప్రారంభించాలని కోరుతున్నాను. ఈ సందర్భంలో ఆక్షేపణ ఏమి చెబుతున్నారంటే ఇరవైమైళ్ళ దూరంలోఉన్న గుంటూరులో ఒక బ్రహ్మాండమయిన జనరలుఆసుపత్రి ఉందికదా మళ్ళి విజయవాడలో ఎందుకంటున్నారు; జంటనగరాల చరిత్ర చూడండి. హైదరాబాదు సికిందరాబాదు జనాభా 14 లక్షలకంటె ఎక్కువ ఉండదు. ఇక్కడ 14 ఆసుపత్రులు ఉన్నాయి. కృష్ణాజిల్లా జనాభా 20 లక్షలు ఉంది. ప్రభుత్వానికి అనేక విధాల ఆర్థికస్తోమతను యిస్తున్న జిల్లాలో జనరలుఆసుపత్రికట్టడం అనవసరం అనుకోవడం సరియైన అభిప్రాయం కాదని సవినయంగా మనవిచేస్తున్నాను. కలరాగురించి శాసనసభలో ఎలాంటిచర్చ జరిగినదో తెలుసును. కలరాకు అక్టోబరు 1962 లో ప్రారంభోత్సవం చేసినది విజయవాడ పట్టణం. మంత్రిగారు విజయవాడకు స్వయముగావచ్చి కీదప్రాంతాలన్నింటినీ తిరిగి, ఆఫీసర్లను, డాక్టర్లను గుంటూరునుంచి పిలిపించి శ్రద్ధ వహించినందుకు అభివందనీయులు, వారు గణనీయమైన సేవచేశారు. ఆఫీసర్లు డాక్టర్లు సేవచేశారు, మ్యునిసిపాలిటీ వారు సేవచేశారు. అందువల్లనే mortality rate తగ్గిపోయింది. ఇదివరకు 50% చచ్చిపోతే యిప్పుడు pamphlets లో చెప్పినదానినిబట్టి 39—40% కంటె morality లేదని తెలుస్తున్నది.

శ్రీ సి. డి. నాయుడు (చిత్తూరు) : అధ్యక్షమహాశయా, ఈ డిమాండుక్రింద ప్రస్తుతం కేటాయించిన మొత్తం రాష్ట్రంలో సామాన్యజనానికి కనీసం వైద్య సౌకర్యం జరగాలంటే చాలదని నాఉద్దేశ్యము. ఈ సంవత్సరంలో మెడికలు హెల్తు డిమాండులక్రింద ఎక్కువగా డబ్బు కేటాయించాలని ప్రార్థిస్తున్నాను. అందరికీ తెలిసినవిషయమే. మునుపటికంటె ప్రస్తుతం అనేకరకాలయిన విపరీతమయిన క్రొత్తక్రొత్త రోగాలు బయలుదేరుతున్నాయి. కారణాలు లేకపోలేదు. నవ నాగరిక పద్ధతిలో దురలవాట్లకు లోనవడం, ఫ్యాక్టరీలలో పని చేయడం, mal-nutrition, under-nutrition వల్ల, అణుయుగంలో atomic explosions వల్ల విపరీతమయిన రోగాలు దేశప్రజలకు వస్తున్నవిషయం అందరికీ తెలుసును. రోగాలను నివారించడానికి బాధ్యత ప్రభుత్వంమీద ఉందని అర్థంచేసుకోవాలి. ఆరోగ్యాభివృద్ధికొరకు డాక్టర్లు, మందులు అవసరమని తెలియజేయక తప్పదు. ప్రభుత్వంవారు కొన్ని ఆసుపత్రులను మెడికలు కళాశాలలను తెరచినందుకు సంతోషమే. కాని ఇంకా ఆరోగ్యం అభివృద్ధిచెందాలంటే ఎక్కువ కళాశాలలను తెరచి ఎక్కువమంది డాక్టర్లను ఉత్పత్తిచేయాలి, మందులు తయారుచేయడానికి ప్రభుత్వం శాయశక్తులా కష్టపడాలని మనవిచేస్తున్నాను. డాక్టర్లను ఎక్కువ చేయాలంటే అత్యవసర పరిస్థితులతో మెడికలుకోర్సుని 5 సంవత్సరాల కోర్సుని నాలుగు సంవత్సరాలకు తగ్గిస్తే బాగుంటుందని సూచనచేస్తున్నాను. ఈసంవత్సరం పైనలు సంవత్సరంలో ఉండే విద్యార్థులను చాల లిబరలుగా పాసుచేస్తే చాల మంది డాక్టర్లై రావచ్చును. అత్యవసర పరిస్థితులలో ఉపయోగపడవచ్చును అను కుంటున్నాను. ఏ గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు ఆసుపత్రిలోగాని, తాలూకా ఆసుపత్రిలోగాని రూరల్ డిస్పెన్సరీలోగాని మందులులేవనే కంప్లయింటు తరచు వస్తున్నది. సంవత్సరానికి కావలసిన మందులు ఇవ్వకుండా రెండునెలలకు సరి పోయే మందులనుమాత్రమే ప్రభుత్వంవారు యిస్తున్నారు. మిగత పదినెలలు మందులు లేకుండా రోగులు బాధపడుతున్నారు. ఆసుపత్రులుండి డాక్టర్లుండినా మందులు లేనందువల్ల ఎంతబాధ కలుగుతున్నదో ప్రభుత్వం ఆలోచించి సంవత్సరం పొడుగునా సరిపోయే మందులను సప్లయి చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. డాక్టర్ల జీతాలు ఎంతయినా పెంచండి కాని గవర్నమెంటు డాక్టర్లు ప్రయివేటు ప్రాక్టీసు పెట్టుకోవడంలో సామాన్య జనానికి చాలా దెబ్బ తగులు తుందనే విషయం గమనించాలి. ప్రయివేటు ప్రాక్టీసు పెట్టుకోవడంవల్లరూరలు ఏరియాలో సామాన్య బీదజనాలు ఆసుపత్రులలో సరైన మందులుగాని చికిత్సగాని చేకూరకుండా ఉండడం జరుగుతుంది. కాబట్టి ప్రయివేటు ప్రాక్టీసు నివారించడానికి కొంత ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

ఈనాడు రోగాలు బలపడ టానికి ఇంకొక కారణం ఉందని నా ఉద్దేశ్యము. పద హారు రూపాయిల రిజిస్టర్డు మెడికలు ప్రాక్టీషనరు అయినా quack డాక్టరుగా ఉండి ఇంజక్షన్లు వాడడం, anti-biotics వాడడం పెద్దపెద్ద మందుల గుణాలు తెలియకుండా వాడడంవల్ల చాల అనర్థాలు వస్తున్నాయి. కనుక quackను నివా రించి చదువుకుని సరిగా అర్థంచేసుకుని రోగాన్ని diagnose చేసి పట్టభద్రులు అయిన వారికే అటువంటి అవకాశాలు యివ్వాలి. పబ్లికు హెల్తు డిపార్టుమెంటులో "Prevention is better than cure" అనే పద్ధతులలో epidemics రాకుండా ఉండ డానికి preventive measures చేస్తే చాలమట్టుకు కలరా మొదలయిన అంటు వ్యాధులు తగ్గుతవి. మ్యునిసిపలు హెల్తు ఆఫీసర్లు ప్రతివాడ, వీధి దర్శించి చక్కగా పనిచేస్తే అంటువ్యాధులు చాలవరకు తగ్గిపోతవి. గ్రామాలలో అనేకమంది పట్టణా లకు వస్తూఉంటారు. గ్రామాలకు Mobile Medical Vans ఏర్పాటుచేస్తే గ్రామా లకు డాక్టరు, మందు అందు బాటులో ఉండడం జరుగుతుంది. కాబట్టి mobile Medical Vans ఏర్పాటు చేయాలని కోరుతున్నాము. రూరలు డిస్పెన్సరీలలో డాక్టర్లు పనిచేయడానికి నిరాకరిస్తారు leave పెడతారు అనే సమాధానాలు ఒప్పు కోతగినవికావు. చిత్తూరు జిల్లా హెడ్ క్వార్టర్సు ఆసుపత్రిలో T. B. వార్డు లేదు. నేను చిత్తూరులో ఉన్నంతకాలం శాసన సభ్యుడను కనుక వందలమంది నా ఆఫీసుకి వచ్చి రికమండేషన్సు అడుగుతూవుంటారు. కనుక T. B. ఎంత తీవ్రమయినరోగమో నాకు తెలుసును. చిత్తూరు జిల్లా హెడ్ క్వార్టర్సు ఆసుపత్రిలో T. B. Clinic ఏర్పాటుచేయాలి. చిత్తూరు పట్టణం చివర Round Road అనే ప్రదేశం ఉన్నది. అది చాల చక్కగా ఉంది. Welfare fund క్రింద జిల్లా కలెక్టరు దగ్గర కొంత డబ్బు idleగా పడిఉంది కాబట్టి దర్యాప్తుచేసి దానితో T. B. clinicను ఏర్పాటు చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. సంజీవరెడ్డి (ఆత్మకూరు): అధ్యక్షా, డిమాండును బలపరుస్తూ మా జిల్లాకు సంబంధించిన కొన్ని సూచనలను చేస్తాను. మా జిల్లా హెడ్ క్వార్టర్సు ఆసుపత్రికి మంత్రిగారు, అధికార్లు అనేకసార్లు రావడం జరిగింది. అక్కడ పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. శ్రీ మూర్తి రాజు గారు నేచరుక్యూరు గురించి శ్రద్ధ వహించడం లేదన్నారు. మా ఆసుపత్రిలో నేచర్యు క్యూరు జరుగుతున్నది. Free air, free water, free light. మందులుమాత్రం free కాదు? పైకప్పుసమంగాలేదు రిపేర్సుకి కేటాయించారని మొన్న మంత్రిగారు చెప్పారు. కాని రిపేరు చేయడం వరమదండుగ అని నిపుణులైన ఇంజనీర్లు అంటున్నారు. అందుచేత రిపేరు చేసే బదులు క్రొత్తగా కట్టడం మంచిదని చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారు నెల్లూరు జిల్లా వచ్చినప్పుడు శ్రీ గొర్రెల సుబ్బారెడ్డిగారనే వదాన్యులు మూడులక్షల రూపా

యలు అనువర్తికిగాను donation ఒక్కడకు జరిగినది. దానికి maching grants గా ఈ బడ్జెటులో యిస్తారేమోనని ఆశించిన నెల్లూరు జిల్లా ప్రజలకు శాసన సభ్యులకు ఆ కేటాయింపు లేక పోవడమే కాకుండా అనుకూల విషయం ఏమీ లేనందుకు నిరాశను చెందారు. ఎందువల్లనంటే గత చరిత్ర కొంత ఉంటే మా జిల్లాలో పాలిటెక్నిక్ విషయంలో రెండు లక్షల రూపాయలను పెద్దలు చెబితే సహాయానికి తీసుకోక మళ్ళ యిస్తామన్న పెద్దలు ఎగకొట్టడం జరిగింది. అయినా పాలిటెక్నిక్ కాలేజి ఇవ్వడం జరిగింది, పెర్మనెంటు చేశారు. అదేమాదిరి కాకుండా అప్పటికప్పుడు మూడులక్షల గ్రాంట్లు యిచ్చినారు. నిరాదరణ చేసినట్లు ప్రజలలో అనుకోవడం జరుగుతుంది. ఇచ్చిన వదాన్యులు ఒక section of the publicను discourage చేయడం జరుగుచున్నది. ప్రభుత్వముయొక్క క్షేమదృష్టితోనే చెబుతున్నాను. ఇచ్చిన వారిని నిరాదరిస్తూ, మొండిచెయ్యి చూపినట్లయితే ఆదరణ దొరుకుతున్నదని మా జిల్లాలో వాడుకగా వుంది అది పోగొట్టుకోవాలని చెబుతున్నాను. నా నియోజకవర్గములో ఇంతకుముందు కొంతమంది దాతలు తమ పేర్లతో 2,3 wards కట్టిస్తాము అని అంటే ప్రభుత్వమే కట్టిస్తుందని ప్రజలనుంచి డబ్బు నిరాకరించారు. అది ఎట్లా జరిగినదో నాకు అర్థం కాలేదు. ఇంతవరకు ఆ wards కట్టడానికి ప్రభుత్వము ముందుకు రాలేదు కాబట్టి దాతల పేరుతో అయినా wards కట్టించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. కోరిమర్ల అను ఒక గ్రామమువుంది. అక్కడ Social Welfare High School వుంది. రాష్ట్రము మొత్తముమీద ఇది రెండవ సోషల్ వెల్ ఫేర్ హైస్కూలు అక్కడ Boys' Hostel, Girls' Hostel వున్నవి. సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటు తరఫున ఒక హాస్టలు ఏర్పాటు చేయాలని Medical and Public Health Department కు వ్రాసినట్లు చెబుతున్నారు. Medical grant లో 3% సోషల్ వెల్ ఫేర్ కు ప్రత్యేకించినట్లు చెపుతున్నారు. అది చూడాలని కోరుతున్నాను. ఇందుకూరు పేట సమితి డాక్టర్సుకు Quarters కట్టించినది. కాని ప్లానింగు డిపార్టుమెంటు Primary Health Centresకు building నే గాని staffకు quarters కట్టడము allow చేయడము లేదు. మారుమూల గ్రామాలలో డాక్టర్లకు quarters లేకపోతే డాక్టర్లు రావడము కష్టము మాటోటి వాళ్ళను పట్టుకొని పీడించి అక్కడనుంచి transfer చేయించుకోవడము జరుగుతున్నది. కాబట్టి డాక్టర్లకు quartersని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అసలు Medical Collegesలో admission ఇచ్చేటప్పుడే పల్లెటూళ్లకు ఇంత percentage వెళ్ళి పనిచేయాలని condition పెట్టినట్లయితే డాక్టర్ల కొరత వుండదు. లేకపోతే private practice పెట్టుకొంటున్నారు. Headquarters Hospitalsకు మందులు సరిగా సప్లై కావడము లేదని చెపుతున్నారు. సంవత్సరానికి సరిపోయేటట్లు మందులు ఇస్తున్నారట కాని అక్కడకు సరిగా అందడములేదు. బజారు

మంచి తెచ్చినమందులు ఖజానుకే వెడుతున్నవా అనేది check చేసి ప్రభుత్వము ఇచ్చే మందులు రోగులకు అందేలాగున చూడాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎస్. ఝాల్, దేవి (ఆంథోల్): అధ్యక్షా, వైద్యశాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తున్నాను. నా నియోజకవర్గములో జోగిపేట పెద్దగ్రామము చుట్టుప్రక్కల చాల చిన్న గ్రామాలున్నాయి. జోగిపేటలో ఒక హాస్పిటల్ వుంది కాని చాల చిన్న హాస్పిటల్. ఎక్కువమంది రోగులువస్తే వరండాలల్లో పరుపులువేసి పరుండబెట్టుతారు. అక్కడ లేడీ డాక్టరు లేరు. కాబట్టి మంచాలు ఎక్కువ చేయాలని, లేడీ డాక్టరును post చేయాలని కోరుతున్నాను. గర్భిణీస్త్రీలు 20 మైళ్ళు ప్రయాణముచేసి రావలసివుంటుంది. ఎద్దు బండ్లలో ప్రయాణముచేసి వచ్చినప్పటికి male doctor మందు ఇస్తాడు కాని చాల ఇబ్బందిగా వుంది. శంకరం పేటలో 6,7 వేల జనసంఖ్య వుంది చుట్టుప్రక్కల గ్రామాలవాళ్లు అంతా ఇక్కడకు రావాలి, ఇక్కడ దాయికూడ లేదు, మందులు దొరకవు. కాబట్టి శంకరంపేటలో ఒక హాస్పిటల్ ఏర్పాటుచేసి ఒక దాయినిగాని ఒక నర్సునిగాని ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. కుష్టురోగులు శంకరంపేట ప్రాంతములో చాలమంది వున్నారు. అంటువ్యాధి కనుక చాలమంది అసహ్యపడుతూ వుంటారు. వారికి ఒక సెంటరును ఏర్పాటుచేసి మందులు ఇచ్చే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈ విషయమై పోయిన సంవత్సరము మంత్రిగారికి అప్లికేషను ఇచ్చివుంటిని. రెండు సార్లు మనవి చేశాను. కాని ఇంతవరకు ఏ విధమైన ఏర్పాటు చేయలేదు. ఈ విషయములో తగు సహాయము చేస్తారని నమ్ముతూ ముగిస్తున్నాను.

శ్రీ కె. గురుస్వామిరెడ్డి (కనిగిరి) : అధ్యక్షా. వైద్యము, ప్రజారోగ్యము చాల ముఖ్యమయిన డిపార్టుమెంట్సు స్వతంత్రము వచ్చినతరువాత ఈ డిపార్టుమెంట్సు పైన ఎక్కువ ఖర్చు పెడుతున్నమాట నిజమేకాని మనదేశములోని జబ్బుల నివారణకు సరిపోయే పద్ధతిలో allotments లేవు అనేది స్పష్టముగా చెప్పుకోవలసి వుంటుంది. ప్రతి 85,000 జనాభాకు ఒక హాస్పిటల్ వుందని ప్రతి 10,000 మందికి ఒక qualified doctor వున్నాడని note లో తెలియజేశారు. కనిగిరి, పొదిలి మొదలైన వెనుకపడిన ప్రాంతాలలో హాస్పిటల్సు చాల తక్కువగా వున్నవి. డాక్టర్సు చాల తక్కువమంది వున్నారు. కనిగిరితాలూకా 1,80,000 జనాభా, అక్కడ ఒక హాస్పిటల్, M. B. B. S., డాక్టరు వున్నాడు, Rural dispensaries 9, 10 వుంటే డాక్టరు వుండడంకాని, treatment ఇవ్వడము కాని చాల అరుదుగావుంది. సరియైన పద్ధతిలో మందులు ఇవ్వడము జరగడము లేదు. వెనుకపడిన ప్రాంతాలు ఆర్థికముగా వెనుకబడివున్నట్లే వైద్యసౌకర్యాల

విషయములోకూడ వెనుకపడిపోతున్నవి. వెనుకపడిన ప్రాంతాలలో ఆరోగ్యము విషయములోనైనా ప్రాధాన్యత ఇస్తారాఅంటే లేదని బోధపడుతున్నది. రోగుల ఎడల డాక్టర్సు నర్సులు ప్రవర్తించే పద్ధతిచూస్తే చాలఆశ్చర్యమువేస్తుంది. రోగులు బాధతో వస్తారు. వారిని ఓదార్చి treatment ఇవ్వాలి అనే పద్ధతిలోకాకుండా డబ్బు యిచ్చినవారికి మందులు యివ్వడము, మిగిలినవారికి ఏవో నీళ్ళు ఇచ్చేపద్ధతిగా ప్రవర్తించడము జరుగుతున్నది. పేదప్రజలకు సరియైనపద్ధతిలో వైద్యసౌకర్యాలు అందేలాగున చూడాలని కోరుతున్నాను. 1,80,000 జనాభావున్న కనిగిరితాలూకాకు బడ్జెటులో 10,12 వేలు మాత్రమే కేటాయిస్తున్నాము. తలఒక్కంటికి ఒక అణాకూడ పడటములేదన్న మాట కాబట్టి వెనుకబడిన ప్రాంతాలలో వైద్య సౌకర్యాలు ఎక్కువచేయాలని మనవి చేస్తున్నాను. Blocks ఏర్పడినతరువాత అక్కడక్కడ కార్మిక ఆరోగ్యకేంద్రాలు ఏర్పాటుచేశారు. అక్కడ డాక్టర్సు వుండరు. ఒకటి, అర వున్నా వుండడానికి వారికి వసతులు లేవు. అనేకమంది డాక్టర్సు సెలవుపెట్టి వెళ్ళిపోవడము జరుగుతున్నది. మాతా శిశుసంరక్షణ ఆసుపత్రులను ఏర్పాటుచేయాలని ప్రణాళికలు వేసుకొన్నాము. అవన్నీ కాగితాల పైన వుంటున్నవికాని అమలులో ఏమీ కన్పించదు. అలాగే టి. బి. విషయములో ఒక van లో తిరుగుతూ ఇంజక్షన్సు వేస్తున్నారు. టి. బి. వున్నదని తెలిసినపుడు ఎక్సురే తీసి treatment ఇస్తే బాగుంటుందికాని లేనిపోని అనుమానాలు రేకెత్తించి టి. బి. వున్నదని భయపెట్టి కృశించిపోయే పరిస్థితితప్ప treatment సరిగా వుండడములేదని • మనవిచేస్తున్నాను. టి. బి. వచ్చినపుడు హాస్పిటల్ లో చేరడానికి seat దొరకడములేదు. వ్యాధియొక్క తీవ్రతనుబట్టి seat provide చేయకపోతే చాల నష్టముఅని మనవిచేస్తున్నాను,

Dr N. Satyanarayana Rao (Ramchendrapuram) Mr. Speaker, Sir : As one goes through the statment of the Minister for Health and Medicine in support of his demands for grants, one cannot but see the great zeal and enthusiasm exhibited by the hon. Minister to provide adequate medical facilities to all the population. He could have asked for more grants : the amount he has asked for is not enough, in my opinion. because health is the primary point for the entire population, not only in India but in the whole world. So, he could have asked for more grants and the limited plan-provision must not be made an excuse for this.

The health of a nation is also necessary for the economic growth of the country as well as for combating any external aggression. The Government can afford to neglect any other department but not the Health Department, because health is very vital to every human being. It has two sides or aspects : the preventive side, and the curative side.

Yesterday in this House a volley of questions have been put to the hon. Minister regarding cholera. He said that the Government was taking all possible steps and doing its best to combat the epedimic. But I feel something more could have been done, had funds been available. They could have anticipated this disease, because some epidemics like cholera, plague and other things were seasonal; and they could have taken more care. They could have got more vaccine and vaccinated all the people. But here, the lack of co-ordination between the Health and Meadical departments is mainly responsible for not getting adequate supply of vaccine.

Suppose an attack has occurred. The Departmeut could have mobilised all the medical personnel of that locality. They could have requested for the help of the private practitioners, which they have not done. Private practitioners, I am sure, would have gladly gone and helped the department and contributed their mite for the amelioration of that disease.

As regards the curative side, I would like to make a few suggestions for the better running of this Department. The population is increasing as well as the diseases. In every hospital, there is a rush of patients. So to relieve the congestion in the District Headquarters hospital, the taluk headquarters hospitals must be made a miniature to the District Headquarters hospitals. Their bed strength must be improved and they must be manned by efficient doctors--at least to meet emergent cases wherever possible; if it is not possible to provide such an able doctor for all

the dispensaries, at least provision of mobile vans must be made, to enable patients in emergent cases being carried to the near Headquarters hospital and timely help rendered to them. Let us imagine how many deaths have been taking place for want of this facility. This is a simple thing and if only the Government has the mind to do it, they can provide for it. Similarly, X Ray plant is necessary for every taluk headquarters hospital. By X Ray, some diseases could be diagnosed very easily without putting the patient to the necessity of going to the District Headquarters hospital. Similarly laboratory facilities may be provided at the Taluk Headquarters hospital and the private practitioner also may be allowed to make use of them.

Medical inspection of children has not been given proper attention in the Taluk level. Unless we build up the strength of these young students and prevent the possible occurrence of these diseases and diagnose their cause and send them for treatment, it is not possible to build up the health of our young children. So I advise the appointment of Doctors for the examination of young children in schools.

Since there is not much time, I wish to state something about the preventive side also. We are hearing from outside that there is a prospect of the integration of the health and medical services. In my opinion such integration is not conducive to the health of the people. Integration does not admit the doctors paying more attention to the preventive side: their attentoin will be more on the curative side than on the preventive side, because it is more lucrative. Similarly District Demonstration Pilot Projects started in four Districts in Andhra Pradesh may prove a failure because of this integration of the medical and health services.

Primary health centres must be brought under the control of the District Health Officers. Each Department

has to deal with a lot of subjects. So, each department must function with reference to its own work and problems, without the two departments (Health aud Medical) being integrated.

Then, there is the Institute of Preventive Medicine. This must also be brought under the control of the Director of Medical Services and not the Director of Health Services. And because these two are now under the control ofthe Director of Medical Services, it was not possible to get sufficient vaccine in the recent Cholera epidemic. Similarly the Sanitary Inspectors course and the Diploma in public health course must be brought under the control of the Director of Health. Village medicine chest boxes must be kept with the Health Inspectors and Sanitary Inspectors and not with police patels and Village teachers etc., because these are the people who can take care of the health in villages. Leprosy work and Domicillary T. B. control work must be brought under the Director of Public Health Services and not the Director of Medical Services becau^e that can be better looked after by the Health Department. Similarly Infectious Diseases hospital should be put under the care of the Director of Health Services.

Another important point is that they have neglected the industrial aspect of the medicine. Due to the springing up of various industries new diseases peculiar to these industries have come up. I propose starting an industrial wing attached to each district headquarters hospital so that these peculiar diseases can be treated there.

Thank you, Sir.

డాక్టర్ కె. నాగన్న (అచ్చంపేట) : అధ్యక్షా, వైద్యం ఆరోగ్యశాఖా మాత్యులు ప్రతిపాదించిన డిమాండ్లను హృదయపూర్వకంగా బలపరుస్తూ కొన్ని విషయాలు మనవి చేయదలచుకొన్నాను. ముఖ్యంగా ఈ బడ్జెటులో ఆరోగ్య విధానానికి సంబంధించి వైద్యబడ్జెటు చాలా ముఖ్యమైనది. లోకలులో మానవుల

జంతువుల ఆరోగ్యమును బాగుపరచేటటువంటి చాల ముఖ్యమైన డిమాండుఇది. ఈ డిమాండుపైన మాట్లాడుతూ ఎందరో సోదరులు ఇప్పుడు ఉండేటటువంటి hospitals సక్రమమైన పద్ధతులలో నడవటంలేనిని చెప్పారు. అది కొంతవరకు నిజమే. వైద్యులు, డాక్టర్లు, హాస్‌ములు తక్కువై పోతున్నారు. కాని రోగులు దినదినానికి పెరిగిపోతున్నారు. ఒక డాక్టరుకు నూరుమంది రోగులు ఉంటారేమో తెలియదు. ఇప్పుడు, పెద్దపట్టణాలలో, సిటీలలో, జిల్లా, తాలూకా కేంద్రాలలో Government hospitals ఉన్నాయిగాని పల్లెటూళ్ళలో లేవు. పల్లెటూళ్ళలోని వారు అక్కడికి రాక తప్పనిపరిస్థితి అయిపోయింది. "అక్కడికి వచ్చినగాని, ఉదయం మొదలుకొని మధ్యాహ్నం 2 గంటలవరకు కాచుకోవలసివస్తున్నది. డాక్టర్లు త్వరగా patient ను పరీక్ష చేసేదానికి అవకాశం లేకుండాఉన్నది. మొత్తానికి మన రాష్ట్రములో డాక్టర్లు, వైద్యులు తక్కువగా ఉన్నారన్నమాట. సరే ప్రభుత్వం ఎన్నోవిధాలుగా సహాయం చేస్తూనేఉన్నది. కాని పట్టణాల లోను జిల్లా కేంద్రాలలో మాత్రమే ఉత్తీర్ణులైన డాక్టర్లను పెట్టగలుగుతున్నారు. పల్లెటూళ్లలో వైద్యసహాయంలేక, చాలామంది రోగాలతో నశిస్తున్నారు. వాళ్లకు రోగాలు వచ్చినపుడు వారు hospitals కుపోవాలంటే చాలాకష్టము. ముఖ్యంగా ఈ సందర్భంలో ప్రభుత్వము దేశీయవైద్యము, ఆయుర్వేదం, యునాని, హోమియోపతి యివన్నీ అభివృద్ధిలోకి తేగలుగుతాయని చెప్పినందుకు వారికి నా ధన్యవాదాలు తెలుపుకొంటున్నాను. అదేవిధంగానే వీటిల్లో ఉత్తీర్ణులైన వైద్యులను ప్రతి గ్రామగ్రామానికి మరల మూలలకు వేసినట్లయితే ప్రజలకు ఎంతో సహాయంగా వుంటుంది. అలోపతిలో M. B. B. S. pass అయినడాక్టర్లు గ్రామాలకు రారు. వారు గ్రామాలలో పనిచేయడంకూడా కష్టము. వారిని గ్రామాలకు పంపాలంటేకూడా, ప్రభుత్వానికి ఎక్కువ ద్రవ్యం ఖర్చుఅవుతుంది. కాబట్టి ఈ Indian Medicine లో తర్ఫీదు పొందినవారిని, registration పొందినవారిని గ్రామాలలో subsidy hospitals లో గాని, rural dispenseries లో గాని, appoint చేస్తే చాలా బాగుంటుంది, ఆవిధంగా చేయవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆవిధంగా చేసినట్లయితే, పల్లెటూళ్లలో ప్రజలకు వైద్యసహాయం అందుబాటులోఉంటుంది. ఇప్పుడు ఎన్నో వైద్యవిధానాలు అవసరం. ఏవిధంగా నైనాసరే ప్రజలకువైద్యసహాయం లభించాలి. రోగబాధనుంచి విముక్తి పొందించిన వాడే నిజమైన వైద్యుడు. మానినదే మందు, ఉండినదే ఊరు అనే సామెత ఉన్నది. కనుక గ్రామాలలో subsidy hospitals ను, rural dispensaries ను ఏర్పాటుచేసి, వాటిలో ఆయుర్వేదము, యునాని, హోమియోపతి, వీటిలో తర్ఫీదు పొందినవారిని వేయవలెనని కోరుచున్నాను. ప్రజలకు ఆరోగ్యమే మహాభాగ్యము. ఎంత ధనవంతుడైనా ఆరోగ్యము లేనిదే ఏమి సుఖపడలేడు.

కనుక ఈ వైద్యంవిషయములో ప్రభుత్వము ప్రజలకు చాలా తోడ్పడుతారని ఆశిస్తూ ఇంతటితో ముగిస్తున్నాను.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి: "ఆయురారోగ్యాభివృద్ధి రస్తు" అని మనపెద్దలు మనలను దీవిస్తారు, మన మంత్రిగారు మనకు ఆయువుదానం చేశారుగాని ఆరోగ్య దానం ఇవ్వలేదు. ఎందుకంటే, 22 సంవత్సరాల నుంచి 42 దాకా ఆయువు పొడిగించబడింది ... కాని ఆరోగ్యంలేని జాతి బలహీనమైన జాతి బలహీనమైన జాతి ఇతరులతో పోటీకి నిలబడలేదు. ఇప్పుడు మనకు మూడు Fronts ఏర్పడినాయి. ఒకటేమో China Front, రెండవది Pakistan Front, మూడవది Epidemic Front, ఈ మూడింటిని ఎదుర్కోవలసి యున్నది. రెండు Frorts మీద యుద్ధము చేయవచ్చుగాని, Epidemic Frontలో సర్వసాధారణంగా మనుష్యులే యుద్ధం చేయవలసి వస్తుంది. దీనికి కేవలం military గాని, లేక డాక్టర్లుగాని ఎదుర్కోలేరు. సాధారణంగా డాక్టర్లు రోగాలన్నీ బాగుచేయగలుగుతారని అనుకోవడం జరుగుతుంది కాని ఈగలు లేకుండా చేయాలంటే, దోమలు లేకుండా చేయాలంటే, డాక్టర్లు చేయాలనా, చైనా దేశములో ఈగలు గాని, దోమలుగాని లేవని అంటున్నారు. అయితే వారు అవి తినేసినారని అనను. వారు కప్పలు తింటారుగాని, వీటిని తినరు. కనుక వారు ఏ విధంగా అయితే ఈగ, దోమ లేకుండా చేశారో మనము ఆ విధంగా చేయాలి. We have to wage a war against the mosquitoes and flies. గ్రామాలలో వస్తున్న నీరు, ఎక్కడబడితే అక్కడనీరు నిలుస్తూ ఉంటుంది. దానివల్ల బాగా దోమలు, ఈగలు తయారవుతాయి. తరువాత మనం నల్లులతో కూడా చాలా బాధపడుతూ ఉంటాము, మనము ప్రతి విషయంలోను బాధపడతాముగాని, కష్టపడే దానిని తొలగించుకొనే అలవాటు మనకులేదు. కనుక మనము కొంత కష్టపడి వాటిని నాశనం చేసే ప్రయత్నం చేయాలి. గ్రామాలలోపోయి, అక్కడ వారు భోజనంచేస్తూ ఉంటే, ఆ భోజనం మీదొక 50 ఈగలు వాలుతూఉంటే, అదిచూస్తే శరీరం పులకరిస్తుంది. ఆ విధంగానే వారు భుజిస్తూ ఉంటారు, కనుక, ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో ప్రజలకు, films ద్వారాను ప్రచారంద్వారాను, బాగా శిక్షణ ఇవ్వవలసిన అవసరం ఉన్నది, తరువాత ఈ Medical Collegesగురించి, ముఖ్యంగా వరంగల్లు కాలేజీ గురించి చెప్పదలచుకొన్నాను. వరగల్ హాస్పటల్‌లో 50 లక్షలు రూపాయలు కావలసిఉంటె, 13 లక్షలు మాత్రమే గవర్నమెంటు ఖర్చుపెట్టింది. కాని Medical Colleges నుంచి వచ్చినటువంటి పట్టభద్రులకు hospitalsలో తర్ఫీదు పొందడానికి తగిన సౌకర్యాలు ఉండాలి. వారికి తర్ఫీదు 3 సంవత్సరాలుకాదు, 4 సంవత్సరాలు కాదు. 5,6 సంవత్సరాలు కావాలి. Anybody should be an expert in anything, అటువంటివాళ్ళే మన దేశాన్ని బాగుచేయగలుగుతారని మనవిచేస్తూ సెలవు తీసు కొంటున్నాను.

شری صلاح الدین اویسی (پتھرگتی) مسٹر اسپیکر سر - آج ہمارے سامنے صحت و طبابت کے جو ڈیمانڈس آئے ہیں انکے بارے میں مین خاص طور شہر حیدرآباد میں جو دواخانے ہیں اور دوسرے یہ کہ یونانی اور آیورویدک کا جس جھگڑا کھڑا ہوا ہے اوس تعلق سے کہونگا کہ حکومت کو غور کرنا چاہئے - شہر کی غریب آبادی جنکے پاس اتنی دولت نہیں ہے کہ وہ خانگی علاج کروائیں یونانی علاج کرواتے ہیں اور اس لئے ایک بڑا یونانی دواخانہ شہر میں مستقل طور پر موجود ہے - دوسری چیز جہاں تک شہر حیدرآباد کا تعلق ہے خاص طور پر پرانے شہر کا تو وہاں یہ عالم ہے کہ فیکٹریز قائم کردی گئی ہیں اور آج تک انکو وہاں سے ہٹانے کا کوئی کام نہیں کیا گیا جسکے نتیجہ میں وہاں کے عوام کی صحت خراب ہورہی ہے -

ایک اور چیز جو ہمارے سامنے آئی ہے وہ یہ ہے کہ ہمارے پاس ہلت کا ایک بڑا محکمہ قائم ہے - میں سمجھتا ہوں کہ اسکو زیادہ سے زیادہ شعبوں میں تقسیم کردیا جائے - عام طور پر یہ خیال کیا جاتا ہیکہ ہلت اور میڈیکل کو ملا دیا جائے یہ کوئی اچھی چیز نہیں ہے خاص طور پر امرجنسی کے حالات میں - جہاں تک اقلیتوں کا تعلق ہے وہ یہ محسوس کرینگے کہ چونکہ اقلیتوں کو ایک موقعہ ملا ہے ان دونوں محکمہ جات کو ملا کر ایک تیسرے شخص کو لیا گیا - یہ نہایت نازیبا بات ہوگی اور شہر کے عوام اسکے خلاف اپنے شدید رد عمل کا اظہار کرینگے - یقیناً انکی یہ آواز موثر ثابت ہوگی کہ اب یہ چیزیں بہت عرصہ تک چلنے والی نہیں ہیں -

ایک اور چیز جو ہمارے سامنے آتی ہے اسکا تعلق لیپرس سے آتا ہے - ہم دیکھتے ہیں کہ جذام کے مریض دواخانہ عثمانیہ کے سامنے بھیک مانگتے نظر آتے ہیں - بلدیہ سے اس ضمن میں مطالبے کئے گئے لیکن وہ اسبارے میں ناکام ہوچکے ہیں - آج سیلکروں ایسے مریض ہیں جو باہر سو رہے ہیں - انکے تعلق سے سو دو سو بڈس کھولنے - جن کی شدید ضرورت ہے -

اوسکے بعد ایک اور چیز جو ہمارے شہر کی خصوصیت رہی ہے وہ وکٹوریہ زنانہ ہاسپٹل ہے - آج وہاں مردوں کے ہاتھ سے زچگیاں کروائی جا رہی ہیں - میں نہیں سمجھتا کہ ہندوستانی تہذیب و تمدن کا لحاظ کرتے ہوئے ایک عورت کسی مرد کے ہاتھ سے زچگی کروانا پسند کریگی - وہ اسکو قطعی پسند نہیں کرتیں - اسلئے میں یہ کہونگا کہ وہاں عورتوں ہی کے ہاتھ سے زچگی کروائی جائے - اور پھر یہ کہ انکو زچگی کے تین دن بعد گھر بھیجدیا جاتا ہے - اخبارات میں اسکے خلاف کئی مراسلے شائع ہوئے کہ انکو وہاں زیادہ دن تک رکھا جائے ورنہ اسکا نتیجہ یہ ہوتا ہے کہ تین دن کے بعد وہاں سے گھر جانے کے بعد وہ طرح طرح کی پریشانیوں میں مبتلا ہو جاتی ہیں اور انہیں پھر واپس دواخانہ آنا پڑتا ہے -

یونیسف - کے تحت کئی امداد دی دواخانوں کو دیجاتی ہیں لیکن وہاں ہم دیکھیں تو دوائیں ہی غائب رہتی ہیں اور اسی طریقہ کی کئی مشکلات ہیں -

آخر میں میں یہ کہونگا کہ ہماری حکومت لوگوں کو پیسہ دیکر - اسکالرشپ دیکر باہر بھیجتی ہے - لیکن جب اعلی تعلیم پاکر وہ واپس آتے ہیں تو چونکہ وہ لندن یا امریکہ میں اعلی تعلیم پاکر آتے ہیں اسلئے وہ صرف شہر حیدرآباد ہی کیلئے مختص ہو کر رہ گئے ہیں - کیا انکو اضلاع پر نہیں جانا چاہئے اور کیا انکا تبادلہ اضلاع پر نہیں کرنا چاہئے - آخر کیا بات ہے محض اسلئے کہ انکی یہاں پر زیادہ سے زیادہ پریکٹس ہو رہی ہے اور ہزاروں روپیہ کی آمدنی کما رہے ہیں اسلئے وہ نہیں چاہتے کہ اضلاع پر جائیں - میں کہونگا کہ اس معاملہ میں حکومت سخت قدم اٹھائے - انکو جب اسکالرشپ دیا گیا تو اسے حکومت کا کوئی اگریمنٹ نہیں تھا کہ انکو شہر حیدرآباد ہی کی حد تک مختص کر کے رکھینگے - آج ضرورت ہے کہ انکو اضلاع پر بھیجا جائے -

శ్రీ టి. పోతరాజు. అధ్యక్షా, ఈ వైద్య ఆరోగ్యశాఖా పద్దులపై మాట్లాడుతూ శ్రీ టి.వి. ఎస్. చలపతిరావుగారు అభివృద్ధి లేదా—అన్నారు. అభివృద్ధి లేదని నేను అనటంలేదు. అభివృద్ధి ఉన్నది. అయితే, ఈ అభివృద్ధి దేనితో పోల్చాలి అన్నదే సమస్య. ప్రజలయొక్క అవసరం ఎంత? మనం సాధించిన అభివృద్ధి ఎంత అన్నది చూడాలి. నేను విజయవాడ పట్టణంయొక్క పరిస్థితి చెబితే, మొత్తం మన రాష్ట్రముయొక్క. పరిస్థితి అర్థం చేసుకోవచ్చును అనుకొంటున్నాను. విజయవాడ పట్టణం 75 ఏళ్ళక్రితం 1888లో మునిసిపాలిటీగా ఫారమ్ అయినది. అప్పుడు దాని జనాభా 98336. అది 5.5 స్క్వేర్ మైల్స్ ఏరియాలోఉండేది. దాంట్లో జనసాంద్రత ఒక స్క్వేర్ మైలుకు 1888 సం.లో 1667 మంది ప్రజలుఉండేవారు. అప్పుడు ఉన్న ఇళ్ళయొక్క సాంద్రత 843. 1941 వ సంవత్సరానికి ఆ ఏరియా 9.25 స్క్వేర్ మైళ్ళకు పెరిగింది. జనం 92781 కు పెరిగారు. ఒక స్క్వేర్ మైలుకు సాంద్రత 10025 కు పెరిగింది. 1961 సెన్సస్‌చూస్తే—ప్రదేశం మాత్రం విస్తృతం కాలేదు. 9.25 స్క్వేర్ మైల్సే ఉన్నది. జనాభామాత్రం 2 లక్షల 33 వేలకు పెరిగింది. జనసాంద్రత 27027కు పెరిగింది. ఇళ్ళసంఖ్య 47,500 ఉంది. ఇండ్లయొక్క సాంద్రత ఒక స్క్వేర్ మైలుకు ఉన్నవి 5135. జనాభా 30 రెట్లు, ఇండ్లసంఖ్య 30 రెట్లు, ఒక స్క్వేర్ మైలుకు ఉన్న జనసాంద్రత 30 రెట్లు పెరిగినపుడు, ఎంతవరకు అక్కడ ప్రజల ఆరోగ్య వైద్య సదుపాయాలకు ప్రభుత్వం చర్యలు తీసుకొంది? అన్నది గమనించాలని కోరుతున్నాను. అక్కడ ప్రజల వత్తిడి చాలా ఎక్కువ ఉన్నది. మొత్తం మీద ఇంచుమించుగా అలాంటి దుస్థితిలోనే మనరాష్ట్రం ఉన్నది. కలరా, స్మాల్ పాక్స్, జాండీస్ మొదలైన ఎపడమిక్స్ చాలా ఉధృతంగా మనరాష్ట్రంలో ఉన్నట్లు అందరికి తెలిసినదే. జాండీస్ గురించి ఆరోగ్య శాఖామంత్రిగారు తమ రిపోర్టులో చెప్పలేదు. లక్షల జనాభా యీ ఎపడమిక్స్‌కు గురౌతున్నారు. వేల సంఖ్యలో మరణిస్తున్నారు. ప్రభుత్వ లెక్కలప్రకారమే మన రాష్ట్రంలో ఒక్క కలరావ్యాధివల్ల 8 వేల చిల్లర మరణించారంటే-అనధికార లెక్కలప్రకారం దానికి రెండుమూడు రెట్లుకూడ చనిపోయి ఉంటారనేది మనకు తెలుసు. ప్రభుత్వ కాకుల లెక్కలమీద మనం ఆధారపడవలసిన పనిలేదు. ప్రభుత్వం చెప్పిన లెక్కలను రెండు, మూడు, పెట్టి హెచ్చిస్తేకాని, వాస్తవమైన కాజువేలిటీస్ లెక్క మనకు తెలియదు.

ఆరోగ్యశాఖ అనారోగ్యకరంగా పనిచేస్తున్నదని చెప్పవలసి ఉంటుంది. విజయవాడ పట్టణంలో ఫ్లొటింగ్ పాపులేషన్ 60 వేల వరకు ఉంటుంది. దాంతో కూడ కలుపుకొని, విజయవాడలో మూడు లక్షలమంది జనాభాకు వసతులు కల్పించాలన్నమాట. ఈ మూడు లక్షల జనాభాకు ఇప్పుడు ఉన్న హాస్పటల్‌చూస్తే—దానిని ఒక మ్యూజియమ్‌లోపెట్టి పాతిక సంవత్సరాల తర్వాత 1988లో ఇటువంటి

హాస్పటల్స్ ఉన్నవని–తెలుసుకోనేదానికి అది పనికివస్తుంది. అంతేగాని, అక్కడ ఉన్న హాస్పటల్ అక్కడి ప్రజల అవసరాలను తీర్చేదిగా మాత్రంలేదు. పేషెంట్స్ వెడితే మందులు లేవంటారు. ప్రభుత్వం ఇస్తున్న ఎలాట్‌మెంట్ కుక్కకాటుకు సంబంధించి యాంటిరేబిస్ వేక్సిన్‌కు సంబంధించిన ఖర్చుకు సరిపోతున్నదని, ఇక మందులు ఎక్కడనుండి తెస్తామని అక్కడవారు చెప్తున్నారు. దేవుడులేని గుడి లాగా–విజయవాడ హాస్పటల్స్ మందులులేని హాస్పటల్‌గా ఉన్నది. విజయవాడలో అక్కడి ప్రజల అవసరాలకు సరిపోయే హాస్పటల్ కొరకు అక్కడి ప్రజలు ముందుకు వచ్చి దాదాపు లక్ష రు.లు వసూలుచేశారు. పౌరకమిటీ ఒకటి ఏర్పడింది. పార్టీ ప్రమేయం లేకుండా, ఇంకా, ఒకటి రెండు లక్షలు వసూలుచేసి ఇస్తామన్నారు. అందుకు వంద ఎకరాల స్థలాన్ని ప్రత్యేకించారు. శంఖుస్థాపన జరిపారు, శంఖు స్థాపన రాయిపైన ఉందికాని, హాస్పటల్‌మాత్రం భూమిలోకి వెళ్ళింది. అక్కడ హాస్పటల్ వస్తుందనే నమ్మకంలేదు. మన బడ్జెట్ కేటాయింపుల్లో విజయవాడ హాస్పటల్‌కు 2 లక్షల 80 వేలు ప్రత్యేకంగా కేటాయించామని ఆరోగ్యశాఖా మంత్రిగారు తమ ఉపన్యాసంలో చెప్పారు. అంతవరకు చేసినందుకు సంతోషము. 2 లక్షల 80 వేల రు.ల పద్దు–ఇప్పుడు ఉన్నటువంటి పాత హాస్పటల్‌ను కొంతవరకు డెవలప్‌చేసి ఎక్స్టెండ్ చేయటానికి ఉపయోగించే పద్దు అని మాత్రమే నేను అనుకొంటున్నాను. ఒక పెద్ద హాస్పటల్, ఒక కొత్త హాస్పటల్‌ను విజయవాడలో కన్‌స్ట్రక్ట్ చేయటానికే ఆ డబ్బు కేటాయించబడిందని అనుకోటానికి వీలులేదు. మెడికల్ సర్వీసెస్ చాలా అసంతృప్తికరంగా ఉన్నది. జనాభా వత్తిడి అధికంగా ఉన్న ప్రాంతాల్లో అంటురోగాలు తీవ్రంగా వ్యాపిస్తున్నవి. ఇప్పుడు విజయవాడ పట్టణంలో మశూచికం చాలా విస్తృతంగా ఉంది. ఇది చలపతిరావుగారికికూడ తెలుసును. జాండిస్‌కూడ విస్తృతంగా ఉంది. అది ప్రభుత్వలెక్కలోకి రాలేదు. ప్రజలు ప్రయివేట్ డాక్టర్స్ వద్దకు ట్రీట్‌మెంట్‌కు వెడుతున్నారు. లేదా, చిట్కా వైద్యంద్వారా వ్యాధి నివారణ చేసుకోటానికి కృషిచేయటం, నివారణ సాధ్యం కాకపోతే చాలామంది చనిపోవటం జరుగుతున్నది. వేల సంఖ్యలో చనిపోతుంటే హెల్తు డిపార్ట్‌మెంట్ ఎంక్వయిరీ జరిపిందా ? ఇందుకు మూలకారణం ఏమిటో పరిశీలించి, సరిచేయటానికి ప్రయత్నించిందా? అంటేలేదు. కలరా కొత్తబియ్యం తిన్నందువల్ల వచ్చిందని, భగవంతుడు వ్యతిరేకంగా ఉన్నందువల్ల వచ్చిందని (ఏదో నవ్వుతూచెబితే అది వేరు విషయంగాని) మంత్రిగారు అన్‌సైంటిఫిక్ థింకింగ్‌లో

ఉండి చెబితే-అది చాలా విచారకరమైన విషయమని మనవిచేస్తున్నాను. అంటు రోగాల వ్యాప్తిని నిరోధించటానికి హెల్త్ డిపార్ట్‌మెంట్ మొట్టమొదట చేయవలసింది-ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి. అది ఆరోగ్యశాఖయొక్క మొదటి ధర్మం. మంచినీటి సరఫరా చాలా ముఖ్యమైనది. మూడులక్షల జనాభా ఉన్న విజయవాడ పట్టణంలో. ఒక లక్ష జనాభాకు మాత్రమే మంచినీటి సరఫరా ఉంది. రెండులక్షల మంది ఏమి త్రాగుతున్నారో తెలియదు. విజయవాడ పట్టణం డ్రయి ఏరియా. అక్కడ ప్రొహిబిషన్ అమలులో ఉన్నది. సారాయి మాత్రం కావలసినంత దొరుకుతున్నది. మంచినీటికి సంబంధించినంతవరకు అది డ్రయి ఏరియాఅని చెప్పవలసిఉంది. గత సమావేశంలో మునిసిపల్ శాఖామాత్యులు చెబుతూ 1963 ఎండకాలానికి కొత్తపేట ప్రాంతమంతా పుష్కలంగా మంచినీరు సరఫరా అయ్యేటట్లు చేస్తామని స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఎండాకాలం వచ్చింది. కాని, ఇంతవరకు అలాంటి అవకాశం ఏమి కల్పించబడలేదు. వచ్చే ఎండాకాలానికైనా నీరు అందుతుందా లేదా, అన్న సమస్య చాలా అనుమానస్పదంగా ఉంది. ఈ సంవత్సరం ఎండాకాలానికి మంచినీటి సరఫరా చేయించగలవని బహిరంగంగా యీ శాసనసభా వేదికమీద ప్రకటించి-తర్వాత-ఆ మాట తప్పిపోయిన తర్వాత పార్లమెంటరీ సాంప్రదాయం ప్రకారం మంత్రిగారు.........

డిప్యూటీ స్పీకర్—సమావేశం రేపు ఉదయం ఎనిమిదిన్నర గంటలవరకు వాయిదా వేయడమైంది.

1-30 P. M. The House then adjourned till Half Past Eight of the clock on Friday the 22nd March, 1963)

అనుబంధం

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం గురించిన వివరణ.

అకౌంటు పద్దు	1961—62 అకౌంట్లు	1962—63 బడ్జెటు అంచనా	1962—63 సవరించిన అంచనా	1963—64 బడ్జెటు అంచనా
	రూ.	రూ.	రూ.	రూ.
పుట 262.				
డిమాండు నెం, XVIII 38/29—వైద్యం (జి.) ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం.	19,54,985	25,71,200	25,55,900	30,04,100

ఆరోగ్యం, వైద్య శాఖల మంత్రి ప్రతిపాదించే
డిమాండు XVIII వైద్యం :— రూ. 6,29,59,000

	1962—63 బడ్జెటు అంచనా	1962—63 సవరించిన అంచనా	1963—64 బడ్జెటు అంచనా
38/29 — వైద్యం (జి) — ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం.			
I. పరిపాలక యూనిట్లు (వెరశి)	75,500	83,500	84,700
II. వైద్య శాలలు	18,95,700	19,52,400	20,79,400
III. మూడవ పంచవర్ష ప్రణాళిక లోని పథకాలు	6,00,000	5,20,000	8,40,000
			30,04,100
లైజాన్ ఆఫీసరు, ఆయన సిబ్బందికి గాను ఉద్యోగుల ప్రభుత్వ భీమా నుంచి నికరపు తగ్గింపు		(—)	8,300
			29,95,800

ఉద్యోగుల ప్రభుత్వ భీమా సంస్థ నుంచి 7/8 వాటా తగ్గింపు.	(–) 18,86,000
నికరపు మొత్తం	11,09,800

1962–63 సవరించిన అంచనాలకన్నా 1963–64 బడ్జెటు అంచనాలలో రూ 4,48,200 హెరుగుదల కన్పిస్తున్నది. ఇందుకు కారణాలు—

(1) భీమా చేయించుకున్నవారి కుటుంబాలకు ఎక్కువ వైద్య సదుపాయం కల్పించే పద్ధతిని విస్తరింప చేయడం;

(2) అత్యవసర పరిస్థితి కారణంగా మందులు మొదలైన వాటి ధరలు పెరగడం;

(3) భీమా చేయించుకున్న వారి సంఖ్యా, యీ పథకంవల్ల ప్రయోజనం పొందేవారి సంఖ్యా అధికం కావడం;

(4) భీమా చేయించుకున్నవారికి వుచిత సౌకర్యాలు మున్నగు అదనపు సదుపాయాలు కల్పించడం;

(5) జీతపు స్కేళ్లు హెచ్చు కావడం;

(6) ఈ పథకం క్రింద నియమించిన స్పెషలిస్టులకు, యీ పథకం క్రింద పని చేసే వైద్యులకు ఇచ్చే ప్రతిఫలం పెంచడం.

ఈ పథకానికయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం, ఉద్యోగుల ప్రభుత్వ భీమా సంస్థ 1:7 దామాషాలో భరిస్తాయి.

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం అనేది మన దేశంలోని పారిశ్రామిక కార్మికులకు విరాళాల పద్ధతిమీద ఆరోగ్య సదుపాయాలు సమకూర్చడానికి వుద్దేశించిన పథకం. పనివారు, యజమానులు కూడ చెల్లించే విరాళాల ద్వారా యీ పథకం పని చేస్తున్నది. ఉద్యోగుల ప్రభుత్వ భీమా సంస్థలో రిజిష్టరు చేయించుకున్న పారిశ్రామిక కార్మికులకూ, వారి కుటుంబాలకూ వైద్య సహాయం సమకూర్చే నిమిత్తం యీ పథకం 1955 లో ఆంధ్రలోను, 1956 లో తెలంగాణాలోను ప్రారంభమయింది.

నెలకు రూ. 400/- మించని ప్రతిఫలంమీద, ఫ్యాక్టరీకి సంబంధించి కాయ కష్టం వున్న పని లేదా కాయకష్టం లేని పని దేనిలోనైనా సరే నేరుగా గాని, కంట్రాక్టరు ద్వారా గాని 20 మందికంటె ఎక్కువ వ్యక్తులను నియమించుకుని విద్యుచ్ఛక్తిని వాడుతున్న ఫ్యాక్టరీలన్నింటికి మొదటి ఉద్యోగుల ప్రభుత్వ భీమా చట్టం వర్తిస్తుంది, కొన్ని సీజన్లలో మాత్రమే పనిచేసే ఫ్యాక్టరీలకు ఇది వర్తించదు.

భీమా చేయించుకున్న పారిశ్రామిక కార్మికులకూ, వారి కుటుంబంలోని వారికి మూడవ పంచవర్ష ప్రణాళిక మొదటి సంవత్సరం చివరి వరకు

ఈ క్రింది సదుపాయాలు కల్పించబడతాయి :—

1. భీమా చేయించుకున్న వ్యక్తులకూ, వారి కుటుంబాలవారికి వైద్య చికిత్స, వైద్య సౌకర్యం.

2. భీమా చేయించుకున్న వ్యక్తికి జబ్బు చేసినప్పుడు అతనికి నిర్ణీత కాల వ్యవధులలో చెల్లింపులు.

3. భీమా చేయించుకున్న స్త్రీ ప్రసవించినప్పుడు ఆమెకు నిర్ణీత కాలవ్యవధులలో చెల్లింపులు.

4. భీమా చేయించుకున్న వ్యక్తికి పనిలో వుండగా తగిలిన గాయం మూలంగా ఏర్పడిన శాశ్వత లేక తాత్కాలిక అశక్తతవల్ల బాధ పడుతున్నప్పుడు అతనికి నిర్ణీత కాల వ్యవధులలో చెల్లింపులు.

5. భీమా చేయించుకున్న వ్యక్తి చట్టంక్రింద వుద్యోగిగా వుండగా పనిలో తగిలిన గాయంవల్ల మరణించినప్పుడు, అతని ఆశ్రితులకు నిర్ణీత కాలవ్యవధులలో చెల్లింపులు.

6. భీమా చేయించుకున్న వ్యక్తి కుటుంబంలోనివారికి ఈ వైద్యశాలల్లో మామూలు బయటి రోగులుగా చికిత్స పొందే హక్కు వుంటుంది.

7. భీమా చేయించుకున్న వ్యక్తులు ప్రత్యేక నైపుణ్యంతో కూడుకొన్న చికిత్స పొందడానికి, ప్రత్యేక ఔషధాలు, ఖరీదైన మందులు, కృత్రిమ అవయవాలు, దంతాలు మొదలైనవి పొందడానికి కూడ హక్కు కలిగి వుంటారు.

పైన వివరించిన సదుపాయాలే కాకుండా, భీమా చేయించుకున్న వ్యక్తులకు, వారి కుటుంబాలకు 1962–63 లో ఈ క్రింది అదనపు సదుపాయాలుకూడ కలుగచేయబడినాయి.—

1. భీమా చేయించుకున్న వ్యక్తి కుటుంబం ఇప్పుడు ఆసుపత్రిలో వుండడం మినహా విస్తృత స్థాయిలో వైద్య సహాయం — అంటే స్పెషలిస్టుల సహాయం, అంబ్యులెన్సు సౌకర్యాలు, ఖరీదైన మందులు, ప్రత్యేక ఔషధాలు మొదలైనవి— పొందడానికి అర్హత కలిగి వున్నది.

2. భీమా చేయించుకున్న వ్యక్తికి పనిలో తగిలిన గాయంవల్ల దృష్టిదోషం ఏర్పడితే అతను వుచితంగా కళ్ళద్దాలు పొందడానికి అర్హత కలిగి వుంటాడు.

3. వైద్య సహాయం ప్రమాణం కూడా పెంచబడింది. మూడవ ప్రణాళిక లోని మొదటి సంవత్సరంలో ఈ క్రింది వైద్యశాలలు తెరవబడ్డాయి.

1. ఉ. ప్ర. భీమా వైద్యశాల, రాజమండ్రి.

2. ,, — ధవళేశ్వరం,

3. ,, — కర్నూలు.

4. ,, — రేణిగుంట.

వీటికి తోడు, గోషామహల్, సనత్‌నగర్‌లలో వున్న రెండు వైద్యశాలల స్థాయి పెంచబడింది. వైద్యశాలల వుపయోగం నిమిత్తం ఆరు అంబ్యులెన్సులను కొనుగోలు చేయడం జరిగింది.

1962–63 లో అంటే మూడవ ప్రణాళిక రెండవ సంవత్సరంలో ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకాల నిమిత్తం ఆరు లక్షల రూపాయిల మొత్తం కేటాయించ బడింది. కాని దరిమిలా యీ మొత్తం రూ. 5.20 లక్షలకు తగ్గించబడింది.

ఈ పథకంక్రింద సాధించిన అంశాలు దిగువ వివరించబడినాయి—

1. గుంతకల్లు, మార్కాపురం, ఖైరతాబాదు, చిక్కడపల్లి — ఈ నాలుగు చోట్లా వైద్యశాలలు తెరవడం.

2. స్పెషలిస్టుల సహాయం.

3. 1961-62 లో నాలుగు వైద్యశాలల్లో రాత్రి కాపలాదార్లను నియమించడం.

4. పరిపాలక యూనిట్టుకు అదనపు సిబ్బందిని నియమించడం.

5. వరంగల్లు, సిర్పూరు కాగజ్‌నగరాలలో అంబ్యులెన్సులకు అదనపు డ్రయివర్లను, క్లీనర్లను నియమించడం.

1963-64 లో ప్రణాళికా బడ్జెటులో రూ. 6.40 లక్షలు కేటాయించబడింది. (ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ. 1.05 లక్షలు) చిత్తూరు, రామగుండం, సిమ్మెంటు నగర్, శ్రీరాం నగర్, నెల్లూరు, మంచిర్యాల అనేచోట్ల క్రొత్తగా ఉ. ప్ర. భీమా వైద్యశాలలు తెరవడానికి సంకల్పించబడింది. మూడవ ప్రణాళి కాంతం నాటికి 500 కంటె ఎక్కువమంది భీమా చేయించుకున్న వ్యక్తులుండే అన్ని తావులకు ఈ ఉద్యోగుల ప్రభుత్వ భీమాపథకం సౌకర్యాలను విస్తరింపచేయాలని వుద్దేశించబడింది.

పూర్తి కాలం పనిచేసే వైద్యశాలలు : ఆంధ్రప్రదేశ్‌లో వుండే భీమా వైద్య శాలల జాబితా దిగువ పొందుపరచబడింది :—

1. కవాడిగూడ భీమా వైద్యశాల.
2. గోషామహల్ భీమా వైద్యశాల.
3. సనత్‌నగర్ భీమా వైద్యశాల.
4. సికింద్రాబాదు భీమా వైద్యశాల.
5. సుల్తాన్‌బజారు భీమా వైద్యశాల.
6. డబీర్‌పుర భీమా వైద్యశాల.
7. విజయవాడ ఎ. సి. సి. భీమా వైద్యశాల.
8. విజయవాడ పట్టణ భీమా వైద్యశాల.
9. గుంటూరు భీమా వైద్యశాల.
10. పెదకాకాని భీమా వైద్యశాల.
11. ఏలూరు భీమా వైద్యశాల.
12. చిట్టివలస భీమా వైద్యశాల.
13. డాబాగార్డెన్స్ భీమా వైద్యశాల.
14. నెల్లిమెర్ల భీమా వైద్యశాల.

15. మార్కాపురం భీమా వైద్యశాల.

16. ఆదోని (తూర్పు) భీమా వైద్యశాల.

17. ఆదోని (పశ్చిమ) భీమా వైద్యశాల.

18. కాకినాడ భీమా వైద్యశాల.

19. విజయనగరం భీమా వైద్యశాల.

20. గిర్మాజిపేట భీమా వైద్యశాల.

21. కరీమాబాదు వరంగల్లు భీమా వైద్యశాల.

22. ఇండస్ట్రియల్ కాలనీ వరంగల్లు భీమా వైద్యశాల.

23. సిర్పిల్క్ మిల్, కాగజ్ నగరు భీమా వైద్యశాల.

24. సిర్పూరు పేపరు మిల్స్, కాగజ్ నగరు, భీమా వైద్యశాల.

25. కర్నూలు ఉద్యోగుల ప్రభుత్వ భీమా వైద్యశాల.

26. రేణిగుంట ఉద్యోగుల ప్రభుత్వ భీమా వైద్యశాల.

27. రాజమండ్రి ఉద్యోగుల ప్రభుత్వ భీమా వైద్యశాల.

28. ధవళేశ్వరం ఉద్యోగుల ప్రభుత్వ భీమా వైద్యశాల.

29. గుంతకల్లు ప్రభుత్వ భీమా వైద్యశాల.

30. మార్కాపురం ప్రభుత్వ భీమా వైద్యశాల.

31. ఖైరతాబాదు ప్రభుత్వ భీమా వైద్యశాల.

32. చిక్కడపల్లి ప్రభుత్వ భీమా వైద్యశాల.

పార్టుటైము పనిచేసే వైద్యశాలలు :

33. గోలకొండ వైద్యశాల.

34. అల్వాల్ ఆస్పత్రి.

35. మంగళగిరి వైద్యశాల.

36. తాడేపల్లి కృష్ణా సిమెంటు వర్క్స్.

Note on Employees' State Insurance Scheme

Head of Account	Accounts for 1961-1962	Budget Estimate 1962-63	Revised Estimate 1962-63	Budget Estimate 1963-64
Page 262 Demand No. XVIII 38/29 Medical (g) E. S. J. Scheme	Rs. 19,54,935	Rs. 25,71,200	Rs. 25,55,900	Rs. 30,04,100

Demand XVIII Medical : Rs. 6,29,59,000 : To be moved by Minister (Health & Medl.)

	Budget Estimate 1962-63	Revised Estimate 1962-63	Budget Estimate 1963-64
38/29 Medical. g – E. S. I. Scheme.			
I. Administrative Unit (Gross)	75,500	83,500	84,700
II. Dispensaries	18,95,700	19,52,400	20,79,400
III. Schemes in III Five Year Plan.	6,00,000	5,20,000	8,40,000
			30,04,100
DEDUCT			
Net from Employees State Insurance towards Liaison Officer and his Establishment		(-)	8,800
			29,95,300

DEDUCT

7/8th Share from Employees' State Insurance Corporation	(–)	18,86,000
NET TOTAL		11,09,330

The increase in the Budget Estimates for 1963–64 over Revised Estimates for 1962–63 is Rs. 4,48,200 which is due to the following reasons :

(1) Extension of enlarged medical benefit to the families of insured persons.

(2) The increased in the rates of medicines etc. due to emergency.

(3) Increase in the number of insured persons and in the number of beneficiaries.

(4) Provision of extra facilities like free facilities to insured persons etc.

(5) Increase in Pay Scales

(6) Increase of remuneration to specialists employed under the scheme and also doctors working under the scheme.

The expenditure will be shared between the State Government and the Employees State Insurance Corporation in the ratio of 1 ; 7 respectively.

The Employees State Insurance Scheme is a scheme of contributory health service for industrial workers in our country. The scheme is run by contributions made by the workers as well as their employers. The scheme has its origin in Andhra and Telangana areas during 1955 and 1956 respectively, to provide medical aid to industrial workers and their families registered with the Employees State Insurance Corporation.

The Employees State Insurance Act applies in the first instance to all the factories other than seasonal ones using power and employing 20 or more persons directly or through a contractor on any work of the factory whether in manual or non-manual capacity on a remuneration not exceeding R. 400/- a month.

The insured industrial workers and their families are entitled for the following benefits up to the end of 1st year of the Third Five Year Plan.

1. Medical Treatment for, and attendance on the Insured persons and their families.

2. Periodical payments to an Insured person in case of sicknses.

3. Periodical payments to insured women in case of confinement.

4. Periodical payment to Insured persons suffering from temporary or permanent disablement as a result of an employment injury.

5. Periodical payments to dependants of Insured persons who die as a result of an employment injury sustained as an employee under the Act.

6. The families of Insured persons are entitled for ordinary outpatient treatment.

7. The insured persons are eligible for treatment of special skill and also for special medicines, costly drugs, artificial limbs, teeth etc.

In addition to the above benefits the following extra benefits were provided to the insured persons and their families during the year 1962-63.

1. The family of an insured person is now eligible for enlarged standard of medical care, except

hospitalization, viz. Specialist service ambulance facilities and costly drugs and special medicines etc.

2. The insured persons are eligible for free spectacles for defective vision due to employment injury.

3. The rate of benefit has since been increased.

During the first year of the III Five Year Plan the following dispensaries have been opened:

1. E. S. I. Dispensary at Rajahmundry.
2. E. S. I. Dispensary at Dowleshwaram.
3. E. S. I. Dispensary at Kurnool.
4. E. S. I. Dispensary at Renigunta.

Besides the above the two dispensaries one at Goshamahal and the other at Sanatnagar have been upgraded. Six ambulances have been purchased for the use of the dispensaries.

During the year 1962-63 i.e. 2nd year of the Third Five Year Plan a sum of Rs. six lakhs was provided for the Employees State Insurance schemes, but later it has been reduced to 5.20 lakhs.

The following are the achievements :—

1. Opening of dispensaries at Guntakal, Markapuram, Khairtabad and Chikkadpalli.
2. Specialist services.
3. Appointment of Night watchmen in the four dispensaries opened during the year 1961-62.
4. Appointment of additional staff for administrative unit.

5. Appointment of additional drivers and cleaners for ambulances at Warangal and Sirpur Khagaznagar.

During the year 1963-65 a sum Rs. 8.50 lakhs (Rs. 1.05 lakhs being State share) has been provided in the Plan Budget. It is proposed to open E.S.I. Dispensaries in the new areas at Chittoor, Ramagundam, Cementnagar, Sriramnagar, Nellore and Mancherial. By the end of the Third Five Year Plan it is proposed to extend the benefits of the Employees State Insurance Scheme to all the places where there are more than 500 insured persons.

The following is the detailed list of dispensaries in Andhra Pradesh:

FULL—TIME DISENSARIES

1. Kavadiguda Insurance Dispensary
2. Goshamahal Insurance Dispensary
3. Sanatnagar Insurance Dispensary
4. Secunderabad Insurance Dispensary
5. Sultan Bazar Insurance Dispensary
6. Dabeerpura Insurance Dispensary
7. Vijayawada A.C.C. Insurance Dispensary
8. Vijayawada Town Insurance Dispensary
9. Guntur Insurance Dispensary
10. Pedakakani Insurance Dispensary
11. Eluru Insurance Dispensary
12. Chittivalsa Insurance Dispensary
13. Dabagardens Insurance Dispensary
14. Nellimerla Insurance Dispensary
15. Malkapuram Insurance Dispensary

16. Adoni (East) Insurance Dispensary
17. Adoni (West) Insurance Dispensary
18. Kakinada Insurance Dispensary
19. Vijayanagaram Insurance Dispensary
20. Girmajipet Insurance Dispensary
21. Kareemabad Warangal Insurance Dispensary
22. Industrial Colony, Warangal Insurance Dispensary
23. Sirsilk Mill, Kagaznagar Insurance Dispensary
24. Sirpur Paper Mills Insurance Kagaznagar Dispensary
25. Kurnool E. S. I. Dispensary
26. Renigunta E. S. I. Dispensary
27. Rajahmundry E. S. I. Dispensary
28. Dowleswaram E. S. I. Dispensary
29. Guntakal E. S. I. Dispensary
30. Markapuram E. S. I. Dispensary
31. Khairtabad E. S. I. Dispensary
32. Chikkadpalli E. S. I. Dispensary

PART-TIME DISPENSARIES

33. Golconda Dispensary
34. Alwal Hospital
35. Mangalagiri Dispensary
36. Tadepalli (Kistna Cement Works) Dispensary.

అనుబంధం

వైద్య, ప్రజారోగ్య శాఖలకు సంబంధించిన డిమాండ్లపై వివరణ

శ్రీ వై. శివరామప్రసాద్ :

అధ్యక్షా !

'18-వైద్యం' అనే పద్దుక్రింద ఆరుకోట్ల ఇరవై తొమ్మిది లక్షల యాభై తొమ్మిదివేల రూపాయలకు, '19-ప్రజారోగ్యం' అనే పద్దుక్రింద మూడుకోట్ల పది లక్షల యాభై అయిదువేల రూపాయలకు, '48-ప్రజారోగ్యం అభివృద్ధి కార్యక్రమాలపై పెట్టుబడి' అనే పద్దుక్రింద ఒక కోటి లక్షా తొమ్మిదివేల రూపాయలకు మించని మొత్తాన్ని ప్రభుత్వానికి మంజూరు చేయవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

వైద్యం, దేశీయ వైద్యం

"జాతి ఆరోగ్యమే జాని మహా భాగ్యం" అనే సూక్తి ఉన్నది. మన రాష్ట్రం లోని ప్రజలు ఎక్కువమంది గ్రామాలలో అనారోగ్య పరిస్థితులలో నివసిస్తున్నవారే. ప్రజలందరికీ శారీరకంగాను, మానసికంగాను కూడ సంక్షేమాన్ని చేకూర్చడమే మన వైద్య ప్రజారోగ్య శాఖల ఆశయమూ, లక్ష్యమూ. ఈ రంగంలో మన ప్రయత్నాలు ఫలిస్తున్నాయని చెప్పడానికి సంతోషిస్తున్నాను. 1947 లో ఒక లక్ష జనాభాకు ఒక ఆసుపత్రి లేక వైద్యశాల, 85,000 వేలమందికి ఒక డాక్టరు చొప్పున ఉండగా ఇప్పుడు మనకు 85,000 మందికి ఒక ఆసుపత్రి ఉన్నది, 10,000 మందికి ఒక డాక్టరు చొప్పున ఉన్నాడు. ఆర్థిక వనరుల్లు ఎంత పరిమితంగా ఉన్నా, సుశిక్షిత సిబ్బంది కొరత మూలంగా ఎన్ని ఇబ్బందులు ఏర్పడినా సమాజానికి వ్యాధి నిరోధక సౌకర్యాలు, చికిత్సా సౌకర్యాలు తగినంతగా కల్పించేందుకు ప్రభుత్వం తన శక్తి మేరకు కృషిచేస్తున్నది. రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభంనుంచి ప్రభుత్వం ఖర్చుచేస్తూ వచ్చిన మొత్తాలను పరిశీలించినట్లయితే ఈ రంగంలో ఎంతమేరకు విజయాన్ని సాధించగలిగామో స్పష్టం కాగలదు.

ఆరోగ్య, వైద్య సౌకర్యాలకు ఖర్చుచేసిన మొత్తం

సంవత్సరం	డిమాండు నెం-18 వైద్యం	డిమాండు నెం-19 ప్రజారోగ్యం
	రూ. లక్షలలో	రూ. లక్షలలో
1956–57	185.17	78.61
1957–58	298 88	125.50
1958–59	349.24	116.76
1959–60	405.85	141.77
1960–61	548.79	224.27
1961–62	510.04	252.87
1962–63	578.62	267.83

రెండవ, మూడవ పంచవర్ష ప్రణాళికలలో ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య, వైద్య కార్యక్రమాల ముఖ్యాంశాలను గురించీ, ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన వాటిని గురించీ వివరిస్తాను.

అండర్ గ్రాడ్యుయేటు వైద్య విద్య

వైద్య సేవల విస్తరణ, వాటి సక్రమ నిర్వహణ అన్నవి డాక్టర్ల లభ్యతపై ఆధారపడి ఉంటాయి. జనాభా పెరుగుదలతో పోల్చిచూస్తే మొదటి రెండు ప్రణాళికలలో డాక్టర్ల శిక్షణ సౌకర్యాల విస్తరణ తగినంతగా లేదు. పదివేల మందికి ఒక డాక్టరు చొప్పున ఉన్నాడు.

డాక్టర్ల కొరత తీర్చడానికిగాను వైద్య కళాశాలల స్థాయి పెంచేందుకు, ఎక్కువమంది విద్యార్థులను చేర్చుకొనేందుకు, క్రొత్త వైద్య కళాశాలలను స్థాపించేందుకు చర్యలు తీసుకోబడినాయి. ప్రస్తుతం మన రాష్ట్రంలో ఎనిమిది వైద్య కళాశాలలు ఉన్నాయి. వాటిలో రెండు ప్రయివేటువి. ఏటా వాటిలో 850 మంది విద్యార్థులు చేర్చుకోబడతారు. నేటి జాతీయ అవాంతర పరిస్థితిని ఎదుర్కొనే నిమిత్తం, 1968 విద్యా సంవత్సరంనుంచి వివిధ వైద్యకళాశాలలలో 150 మంది విద్యార్థులను అదనంగా చేర్చుకోవడానికి సంకల్పించబడింది. అదనంగా చేర్చుకొనేవారి విషయంలో కేంద్ర ప్రభుత్వం సహాయం ఇస్తున్నది.

1959-60 లో నర్సింగ్ కళాశాలను మన రాష్ట్రంలో స్థాపించుకున్నాం. దేశంలో ఇదే మొట్టమొదటిది. ఇందులో ఏటా 20 మంది చేర్చుకోబడుతున్నారు. అమెరికను నిపుణుల సహాయంతో దీన్ని అభివృద్ధి చేయడం జరుగుతున్నది. ఇందులో శిక్షణ పొందేవారి సంఖ్యను 25 కు పెంచాలని సంకల్పం.

1. పోస్టు గ్రాడ్యుయేటు వైద్య విద్య :— అధ్యాపక సిబ్బంది అవసరం నానాటికి పెరుగుతున్నది. దీన్ని తీర్చే నిమిత్తం హైదరాబాదులోని ఉస్మానియా వైద్య కళాశాలలోను, గుంటూరు వైద్య కళాశాలలోను, కర్నూలు వైద్య కళాశాలలోను పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులు ప్రారంభించబడినాయి. హైదరాబాదులోని గాంధీ వైద్యకళాశాలలో పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులను ప్రారంభించేందుకు ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి.

అనుబంధ సిబ్బందికి శిక్షణ :– డాక్టర్లకు తోడు వైద్య సేవల అభివృద్ధికోసం ఏర్పాటు చేసిన వివిధ ఉద్యోగాలను భర్తీ చేయడానికి శిక్షణ పొందిన ఉద్యోగులు కావలసి ఉన్నారు. కనుక వైద్యశాఖ ఈ క్రిందివారికి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నది :—

1. నర్సులు.
2. అగ్జిలరీ నర్సు మంత్రసానులు.
3. మెటర్నిటీ అసిస్టెంట్లు.
4. లేబరేటరీ టెక్నీషియన్లు.
5. లేబరేటరీ అసిస్టెంట్లు.
6. ఆప్టీషియన్లు, రిఫ్రాక్షనిస్టులు.
7. మెడికో-సోషలు వర్కర్లు.
8. రేడియోగ్రాఫర్లు.
9. ఫార్మసిస్టులు.

రాష్ట్రంలోని పది ఆసుపత్రులలో నర్సింగు కోర్సులో చేర్చుకొనేవారి సంఖ్యను 889 కు, అగ్జిలరీ నర్సు మంత్రసానుల కోర్సులో చేర్చుకొనేవారి సంఖ్యను 800 కు పెంచడం జరిగింది.

2. బోధన సౌకర్యాలు ఉన్న ఆసుపత్రులు:— రాష్ట్రమంతటా వైద్యసహాయం అవసరాలు పెరుగుతున్నందున అనేక జిల్లా హెడ్ క్వార్టర్సు ఆసుపత్రులలోను, తాలూకా హెడ్ క్వార్టర్సు ఆసుపత్రులలోను పడకల సంఖ్యను హెచ్చించడం

జరిగింది. బోధన సౌకర్యాలున్న ఆసుపత్రులు మన రాష్ట్రంలో 15 ఉన్నాయి. వాటిలోని మొత్తం పడకల సంఖ్య 6,570. శ్రీ రాంనారాయణ్ రూయా ఆసుపత్రి అనే క్రొత్త ఆసుపత్రి ఒకటి తిరుపతిలో 1961-62 లో స్థాపించబడింది. ఇది శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాలకు బోధన ఆసుపత్రిగా ఉపయోగపడుతుంది. అందులోని పడకల సంఖ్య 100. మూడవ ప్రణాళికా కాలంలో ఈ ఆసుపత్రిలోని పడకల సంఖ్యను 300 కు పెంచాలని సంకల్పించబడింది. 1962-63 లో వరంగల్లుతోగల బోధన ఆసుపత్రిలో 250 అదనపు పడకలు, కాకినాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 50 పడకలు ఏర్పాటు చేయబడినాయి. రాష్ట్రంలో 15 బోధన ఆసుపత్రులు కాక 17 జిల్లా హెడ్ క్వార్టర్సు ఆసుపత్రులు ఉన్నాయి. వాటిలోని పడకల సంఖ్య 11,467.

3. జిల్లా ఆసుపత్రులు, తాలూకా ఆసుపత్రులు:— మూడవ ప్రణాళికా కాలంలో రాష్ట్రంలోని ప్రతి జిల్లా ఆసుపత్రిలోను పడకల సంఖ్యను 250 కు పెంచాలని, కొన్ని హెడ్ క్వార్టర్సు ఆసుపత్రులకు క్రొత్త భవనాలు నిర్మించాలని ఉద్దేశించబడింది.

తాలూకా ఆసుపత్రుల విషయంలో 2,162 పడకలు లక్ష్యం కాగా, 297 పడకలను అదనంగా ఏర్పాటు చేయడం జరిగింది.

1962-63 లో జిల్లా ఆసుపత్రులలో అదనంగా పడకలనేమీ ఏర్పాటు చేయలేదు. తాలూకా ఆసుపత్రుల విషయంలో మహబూబ్‌నగరు జిల్లా, వనపర్తిలో గల ప్రభుత్వ తాలూకా ఆసుపత్రిలోనే 20 అదనపు పడకలను ఏర్పాటు చేయడం జరిగింది. 1962-63 లో ప్రభుత్వం నిర్ణయించిన ప్రణాళికా పరిమితి మూలంగా పడకలను ఎక్కువ చేయడం సాధ్యం కాలేదు. 1963-64 లో కూడ ప్రణాళికా కేటాయింపు పరిమితంగా ఉన్నందువల్ల జిల్లా ఆసుపత్రులలోగాని, తాలూకా ఆసుపత్రులలోగాని పడకల సంఖ్యను హెచ్చించే ఉద్దేశం లేదు.

1963-64 లో 100 పడకలతో శ్రీకాకుళంలో ఒక క్రొత్త హెడ్ క్వార్టర్సు ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని సంకల్పించబడింది. ఇందుకోసం బడ్జెటులో రూ. 2.00 లక్షల మొత్తం ప్రత్యేకించబడింది. 1963-64 లో విజయవాడలోని ఆసుపత్రికోసం రూ. 2.30 లక్షల మొత్తం కేటాయించబడింది.

1963-64 బడ్జెటులో వైద్యానికి (అంటే దేశీయ వైద్యం, ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం మినహా అల్లోపతీ వైద్యానికి) కేటాయించిన మొత్తాలు రూ. 8.39 లక్షలు పెంచదలిచామని సభవారికి తెలియజేయడానికి సంతో

పిస్తున్నాను. మహబూబునగరు, ఖమ్మంల లోని జిల్లా హెడ్ క్వార్టర్సు ఆసుపత్రులకోసం స్థలం సేకరించడానికి, నల్గొండ, శ్రీకాకుళంలలో ఇదివరకే సేకరించిన లేదా ప్రభుత్వ అధీనంలో వున్న స్థలాలలో జిల్లా హెడ్ క్వార్టర్సు ఆసుపత్రులను నిర్మించడానికి ఈ మొత్తం వినియోగించబడుతుంది. ఈ మొత్తం నుంచే వరంగల్లులోని ఎం. జి. ఎం. ఆసుపత్రిలో బయటి రోగులకు ఆపరేషను సౌకర్యాలను ఎక్కువ చేయడం, ఇప్పుడున్న వంటశాలను అభివృద్ధి చేయడంకూడ జరుగుతుంది. అందులో ఇంకా ఏమైనా మిగిలితే అది బోధన ఆసుపత్రులపైనా, ప్రభుత్వ వైద్య కళాశాలలపైనా వెచ్చించబడుతుంది.

లోకల్ ఫండ్ డిస్పెన్సరీలను ప్రభుత్వాధీనం చేసుకోవడం

రాష్ట్రంలోని వైద్య సౌకర్యాల స్థాయిని పెంపొందించడంకోసం రెండవ ప్రణాళికా కాలంలో 43 లోకల్ ఫండ్ వైద్యసంస్థలను ప్రభుత్వపరం చేసుకోవడం జరిగింది. ఇందుకోసం రూ. 12.58 లక్షల మొత్తం ఖర్చుచేయబడింది. మూడవ ప్రణాళికా మొదటి సంవత్సరంలో తాలూకా ఆసుపత్రులు కాక ఆరు లోకల్ ఫండ్ వైద్యసంస్థలను ప్రభుత్వ పరం చేసుకోవడం జరిగింది.

ద్రవ్య సహాయం పొందే గ్రామీణ ఆసుపత్రులు

ప్రస్తుతం 287 సబ్సిడైజ్డు రూరల్ డిస్పెన్సరీలు పనిచేస్తున్నాయి. ఎంతో కాలంగా ఉపేక్షింపబడ్డ గ్రామీణులకు అవి వైద్యసహాయం అందజేస్తున్నాయి.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు

గ్రామీణ ప్రాంతాలలో వ్యాధినిరోధక సౌకర్యాలను చికిత్సా సౌకర్యాలను ఏకంచేయడానికిగాను బ్లాకులలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు స్థాపించడం జరుగుతున్నది. ప్రస్తుతం రాష్ట్రంలో 225 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పనిచేస్తున్నాయి. 1963-64 లో క్రొత్తగా 66 కేంద్రాలను స్థాపించాలని సంకల్పం. మూడవ ప్రణాళిక ఆఖరుకు రాష్ట్రంలోని ప్రతి బ్లాకుకు ఒక కేంద్రం ఉంటుంది.

క్షయ నివారణ

మన రాష్ట్రం జనాభా 35.95 మిలియన్లు. ఇందులో సుమారు ఒక లక్ష మంది క్షయ వ్యాధితో బాధ పడుతున్నారు. భయంకరమైన ఈ వ్యాధిని అరికట్టడం కోసం జిల్లా హెడ్ క్వార్టర్సు ఆసుపత్రులలోను, కొన్ని ముఖ్యమైన

తాలూకా ఆసుపత్రులలోను టి. బి. క్లినిక్కులు ఏర్పాటు చేయబడ్డాయి. వీటికి తోడు జిల్లాలలో 1,000 టి. బి. ఐసొలేషను పడకలు ఏర్పాటు చేయబడ్డాయి మదనపల్లిలో ఒకటి, రాజమండ్రిలో ఒకటి — మొత్తం రెండు టి. బి. శానిటోరియములు, 6 ప్రభుత్వ టి. బి. ఆసుపత్రులు వున్నాయి. వీటన్నిటిలోని మొత్తం పడకల సంఖ్య 1,500. క్షయవ్యాధి నిర్మూలనకు సంబంధించిన ప్రదర్శన శిక్షణ కేంద్రం ఒకటి హైదరాబాదులోని ఇర్రంనుమాలో నెలకొల్పబడింది. రాష్ట్రంలో క్షయవ్యాధి నివారణకు సంబంధించిన ప్రధాన కార్యస్థానం ఇదే. క్షయవ్యాధి నుండి బయటపడిన రోగులకు పునరావాస కేంద్రమొకటి 1962 సెప్టెంబరులో హైద్రాబాదునందు స్థాపించబడింది.

కుష్ఠువ్యాధి నివారణ

ఆంధ్రప్రదేశ్‌లో కుష్ఠువ్యాధి ప్రబలంగా వున్నది. ఆంధ్రప్రదేశ్‌లోని ఏ జిల్లాకూడ కుష్ఠువ్యాధికి లోనుకాకుండాలేదు. మహబూబునగరు, తూర్పుగోదావరి, శ్రీకాకుళం మొదలైన కొన్ని జిల్లాలలో ఈ వ్యాధి మరీ తీవ్రంగా వున్నది. కృష్ణా జిల్లాలోని గన్నవరం మొదలైన ప్రాంతాలలోకూడ ఈ వ్యాధి ప్రబలంగావున్నది. కుష్ఠువ్యాధి నివారణ అధికారినొకరిని నియమించడం జరిగింది. రెండవ ప్రణాళికా కాలం ఆఖరుకు 15 కుష్ఠువ్యాధి నివారణ కేంద్రాలు రాష్ట్రంలోని వివిధచోట్ల నెలకొల్పబడినాయి. మూడవ ప్రణాళికా కాలంలో 14 కేంద్రాలను స్థాపించడం లక్ష్యంగా పెట్టుకోబడింది. 1961–62 లో రెండు తెలంగాణాలోను, ఒకటి ఆంధ్రలోను — మొత్తం మూడు కేంద్రాలు స్థాపించబడినాయి. కుష్ఠువ్యాధి నివారణ విషయమై పనిచేసే సంఘసేవకులకు శిక్షణఇచ్చే నిమిత్తం అకరంపల్లిలోను, తిరుపతిలోను శిక్షణకేంద్రాలు స్థాపించబడినాయి. తెలంగాణాలోని నారాయణపేటలో కుష్ఠువ్యాధి నివారణకు సంబంధించిన ఒక పైలట్ ప్రాజెక్టునుకూడ నెలకొల్పడం జరిగింది. డబ్బు కొరత కారణంగా 1962-63 లో కొత్తకేంద్రాలను ఏర్పాటుచేయడం సాధ్యంకాదు.

సుఖవ్యాధుల నివారణ

మన దేశంలో సిఫిలిసు, గనేరియా వ్యాధులు ఎక్కువగా వున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో సుఖవ్యాధి సోకినవారి సంఖ్య 2,47,786 అని లెక్కకట్టబడింది. సుఖవ్యాధి నివారణ కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలుపరిచేటందుకు, పర్యవేక్షించేటందుకుగాను 1958 జూన్‌లో రాష్ట్ర సుఖవ్యాధి నివారణాధికారినొకరిని నియమించడం జరిగింది. ఉస్మానియా జనరలు ఆసుపత్రిలో ఈయన ప్రధాన కార్యస్థానం వున్నది. రెండవ ప్రణాళికాకాలంలో రాష్ట్రమంతటా 18

సుఖవ్యాధి చికిత్సా కేంద్రాలు స్థాపించబడినాయి. 1961—62 లో మరో 3 కేంద్రాలు ప్రారంభించడం జరిగింది.

రేడియం ఇన్‌స్టిట్యూట్, కేన్సరు ఆసుపత్రి

హైదరాబాదులోని రేడియం ఇనిస్టిట్యూటు, కేన్సరుఆసుపత్రి 1955 లో ప్రారంభించబడింది. కేన్సరు తగిలిన రోగులకు ఆధునిక చికిత్సా సదుపాయం కల్పించేనిమిత్తం ఈ సంస్థ స్థాయిని పెంచడం జరిగింది. ఎక్స్‌రే, శస్త్రవైద్యం రేడియం, కోబాల్టులద్వారా కేన్సరు చికిత్సకుగాను ఈ ఆసుపత్రిలో సదుపాయాలున్నాయి. వైద్యశాస్త్రంలో పట్టభద్రులు రేడియాలజీలో డిప్లొమా పొందడానికి అవసరమయిన కోర్సులకుగాను ఈ సంస్థ శిక్షణ సదుపాయాలను కలిగిస్తున్నది. ఈ ఆసుపత్రిలోని పడకలసంఖ్య 150. మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఈ సంఖ్యను 250 కి పెంచేటందుకు ప్రతిపాదించబడింది.

దంత వ్యాధుల చికిత్సా కేంద్రాలు

రెండవ ప్రణాళికా కాలంలో 13 దంతవ్యాధుల చికిత్సా కేంద్రాలు జిల్లా ఆసుపత్రులలో ప్రారంభించబడినాయి. బి. డి. యస్. డిగ్రీ పరీక్షల కోసం హైదరాబాదులోని ఉస్మానియా వైద్యకళాశాలలో దంతవైద్యవిభాగం కూడ నెలకొల్పబడింది. యిందులో ఏటా 25 మంది విద్యార్థులను చేర్చుకొనే వీలున్నది. మూడవ పంచవర్ష ప్రణాళికయొక్క మొదటి సంవత్సరం (1961-62) లో మరో నాలుగు దంతవ్యాధుల చికిత్సా కేంద్రాలు ప్రారంభించబడినాయి.

సెంట్రల్ లేబరేటరీలో వ్యాధి నిరోధక ఔషధాల తయారీ, లేబరేటరీ సౌకర్యాలు

హైదరాబాదులోని నారాయణగూడాలో వున్న పబ్లిక్ హెల్త్ లేబరేటరీలకు 'ఇనిస్టిట్యూటు ఆఫ్ ప్రివెంటివ్ మెడిసన్' అన్న కొత్తపేరు పెట్టడం జరిగింది వివిధరకాల వాక్సినులు, సీరముల విషయంలో రాష్ట్రాన్ని స్వయంసమృద్ధం చేయటమే ఈ సంస్థయొక్క లక్ష్యం. మద్రాసులోని గిండీలో వున్న కింగ్ ఇనిస్టిట్యూటువంటి సంస్థల పద్ధతిలో ఈ సంస్థకూడ అభివృద్ధి చేయబడుతుంది. ఇప్పుడున్న భవనాలు చాలినంతగా లేనందువల్ల భవిష్యత్తులో ఈ సంస్థ విస్తరణ నిమిత్తం మూడవ ప్రణాళికలో రూ. 12 లక్షల మొత్తం కేటాయించబడింది.

గుంటూరు, కర్నూలు, వరంగల్లులలో ప్రాంతీయ లేబరేటరీలు స్థాపించబడినాయి. వివిధ జిల్లా కేంద్ర ఆసుపత్రులలో ప్రారంభించిన 9 జిల్లా లేబరేటరీలకు

తోడు మరొక ప్రాంతీయ లేబరేటరీని, 6 జిల్లా లేబరేటరీలను మూడవ ప్రణాళికా కాలంలో ప్రారంభించేటందుకు ప్రతిపాదింపబడింది.

కార్డియాక్ సర్జరీ

హైద్రాబాదు ఉస్మానియా జనరలు ఆసుపత్రిలో కార్డియాక్ సర్జరీ విభాగమొకటి 1962-63 లో నెలకొల్పబడింది.

ఉద్యోగుల ప్రభుత్వ భీమాపథకం

పూర్వపు హైదరాబాదు, ఆంధ్రరాష్ట్రాలలో ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం 1955 లో ప్రవేశపెట్టబడింది. ఈ పథకం క్రింద భీమా చేసిన వ్యక్తుల కుటుంబాలకు వైద్యసహాయం అందజేయబడుతుంది.

రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఆంధ్రలో 6, తెలంగాణాలో 3— మొత్తం 9 వైద్యశాలల స్థాయిని పెంచడం, కొత్తగా 9 వైద్యశాలలకు తెలంగాణా ప్రాంతంలోను, 3 వైద్యశాలలను ఆంధ్రప్రాంతంలోను ప్రారంభించడం జరిగింది. 65,000 మంది కార్మికులకు ఈ పథకం వర్తిస్తుంది. రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో మోడలు వైద్యశాల ఒకటి నిర్మించబడింది. ఇది చాలా ఆదర్శప్రాయంగా వున్నదని ప్రశంసించబడినది.

1961-62 లో ఆంధ్రలో 4 వైద్యశాలలను ప్రారంభించడం, తెలంగాణాలో 2 వైద్యశాలలస్థాయి పెంచడం జరిగింది.

1962-63 లో హైదరాబాదు నగరంలో రెండు, కర్నూలు జిల్లాలోని మార్కాపురంలో ఒకటి, అనంతపురం జిల్లాలోని గుంతకల్లులో ఒకటి మొత్తం నాలుగు వైద్యశాలలు ప్రారంభించబడినాయి.

భీమా చేయించుకున్న వ్యక్తులకు ఇంతవరకు సాధారణ వైద్యం, శస్త్ర చికిత్స, క్షయవిషయంతో మాత్రమే స్పెషలిస్టుల సహాయంలో చికిత్స చేయబడుతుండేది. ఈ సంవత్సరం ఈ చికిత్స అన్ని వైద్యశాఖలలోను అంటే కన్ను, చెవి, ముక్కు, గొంతు, శిశువైద్యం స్త్రీలవ్యాధులు మున్నగు శాఖలలో సమకూర్చబడింది.

ఇప్పుడు అద్దెభవనాలలో నెలకొల్పబడి ఉన్న 32 వైద్యశాలలకు భవనాలు నిర్మించే ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి. ఇందుకయ్యే వ్యయం రూ. 25.00 లక్షలు. ఈ ఖర్చంతా ఉద్యోగుల ప్రభుత్వ భీమాసంస్థ భరిస్తుంది.

ఉద్యోగుల ప్రభుత్వ భీమా ఆసుపత్రులు రెండు—ఒకటి సిర్పూరు (కాగజ్ నగర్) లోను,, రెండవది హైదరాబాదు (సనత్‌నగర్) వద్ద—నిర్మాణంలో ఉన్నాయి. 1963 అక్టోబరులో యివి ప్రారంభించబడవచ్చు.

దేశీయ వైద్యం

ఆయుర్వేదం, యునాని, హోమియోపతి—ఈ మూడు దేశీయ వైద్య విధానాలను శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధిపరచి ప్రోత్సహించేటందుకు గాను వీలయిన చర్యలనెల్లా ప్రభుత్వం తీసికొంటున్నది. ఈ లక్ష్యాన్ని దృష్టితో పెట్టుకొని హైదరాబాదులో హెర్బేరియం ఒకటి స్థాపించబడింది. ఆయుర్వేద నిజామియాతిబ్బి, ఆసుపత్రులలో పరిశోధనా సౌకర్యాలు కలిగించబడినాయి. హైదరాబాదులోని ఇండియన్ మెడిసన్ ఫార్మసీని అభివృద్ధి చేసేటందుకు కూడ ప్రతిపాదించబడింది.

హైదరాబాదులోని ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలను, వరంగల్లు, విజయవాడ, గుంటూరులలోగల మూడు ఆయుర్వేద కళాశాలలను కలుపుకొని మొత్తం రాష్ట్రంలో నాలుగుఆయుర్వేద కళాశాలలున్నాయి. ఈకళాశాలల్లోకి చేర్చుకోబడుతున్నవిద్యార్థులమొత్తం సంఖ్య 358. నిజామియా తిబ్బి కళాశాల, తకీబ్-ఎ-ముస్తనద్ డిప్లొమా కోర్సులను నిర్వహిస్తున్నది. బి. సి. ఐ. ఎం. లోని 160 మంది విద్యార్థులు కాక కళాశాలలో చేర్చుకునే విద్యార్థుల సంఖ్య 33 గుడివాడలో కూడా ప్రైవేటు హోమియోపతి కళాశాల ఒకటి వున్నది. ఇందులో చేర్చుకొనే విద్యార్థుల సంఖ్య 67. గుంటూరులో గురుకుల సంస్థ ఒకటి వున్నది. దీనిలో హోమియోపతీ కోర్సులు నిర్వహించబడుతున్నాయి.

హైదరాబాదు, వరంగల్లులలో గల రెండు ప్రభుత్వ ఆసుపత్రులలో ఆయుర్వేద బోధనకు. హైదరాబాదులోగల ఒక ప్రభుత్వ ఆసుపత్రిలో యునానీ బోధనకు సదుపాయాలున్నాయి. హైదరాబాదులోవున్న జాంబాగులో ప్రభుత్వ హోమియోపతీ ఆసుపత్రి ఒకటున్నది. ఆయుర్వేదం, యునానీ వైద్య విధానాలలో పరిశోధన కోసం ఏర్పాటు చేసిన 60 పడకలు కాక ఈ ఆసుపత్రులలోని మొత్తం పడకల సంఖ్య 233.

1962–63 సంవత్సరంలో 22,31,575 మంది రోగులు ఆయుర్వేద ఆసుపత్రులలోను, 23,55,763 రోగులు యునానీ ఆసుపత్రులలోను చికిత్స పొందారు.

రాష్ట్రంలో 112 ప్రభుత్వ వైద్యశాలలున్నాయి. ఇందులో 61 యునానీ వైద్యశాలలు, 51 ఆయుర్వేద వైద్యశాలలు. వీటిలో 5 వైద్యశాలలు 1962–63

లో స్థాపించబడినాయి. 41 ప్రయివేటు వైద్యశాలలకుకూడ ప్రభుత్వం ద్రవ్య సహాయం ఇస్తున్నది. ఇందులో ఆరింటికి ఈసంవత్సరంనుండి ఈ సహాయం మంజూరు అయింది. ఇవికాక సబ్సిడీ పొందే వైద్యశాలలు 308, సబ్సిడీ పొందని వైద్య శాలలు 168, లోకలుఫండ్ వైద్యశాలలు 141 రాష్ట్రంలో ఉన్నాయి.

అలంపురం, భీమవరం, గుంటూరు, కడప, అమీర్ పేట (హైదరాబాదు) లలో ఉన్న అయిదు ప్రకృతి చికిత్స వైద్యశాలకు కూడ ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తున్నది.

ఈ క్రింది పథకాలతో చేరి వివిధ పథకాలకోసం 1963–64 బడ్జెటులో రూ. 3.23. లక్షలు ఆంధ్ర ప్రాంతానికి, రూ. 34,04 లక్షలు తెలంగాణా ప్రాంతానికి కేటాయించడమైనది.

ఆంధ్ర ప్రాంతం :

1. క్రొత్తగా హెర్బేరియం స్థాపన
2. ఆయుర్వేదం, యునానీ వైద్యశాలల విస్తరణ
3. హోమియోపతి ప్రకృతి చికిత్స తదితర దేశీయ వైద్య విధానాల అభివృద్ధి

తెలంగాణా ప్రాంతం :

4. హైదరాబాదులో ఇప్పుడున్న హెర్బేరియం అభివృద్ధి.
5. ఆయుర్వేదం, యునానీ వైద్యశాలల విస్తరణ, వరంగల్లులోని ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి అభివృద్ధి.
6. హోమియోపతి, ప్రకృతి చికిత్స తదితర దేశీయ వైద్య విధానాల అభివృద్ధి.
7. హైదరాబాదులో ఇప్పుడున్న ఆయుర్వేద, యునానీ వైద్యకళాశాలల యొక్క, ఆసుపత్రులయొక్క స్థాయిని పెంచడం.
8. హైదరాబాదులోని ఆయుర్వేద, యునానీ ఫార్మసీల అభివృద్ధి.
9. ఇండియన్ మెడిసిన్ బోర్డుతో సహా దేశీయ వైద్యశాఖ స్థాయిని పెంచడం.

కేంద్రం ప్రతిపాదించిన పథకాలు :

10. ఆయుర్వేదంలో పరిశోధన.
11. యునానీలో పరిశోధన.

డిమాండు నెం. 19– ప్రజారోగ్యం రూ. 3,10,55,000

ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందించాలంటే వ్యాధి నిరోధక కార్యక్రమాలను త్వరితంగా విస్తరింప జేయడం తప్పనిసరి. ప్రత్యేకించి మలేరియా, కలరా, మశూచి మొదలైన వ్యాధులు ప్రబలుతూ వుండే ఆంధ్రప్రదేశ్‌లో ఇది మరీ ముఖ్యం. ఈ ఉద్దేశంతోనే మలేరియా, మశూచివంటి వ్యాధుల విషయంలో నిర్మూలన కార్య క్రమాన్ని మనం చేపట్టాం. కలరా నిర్మూలన కార్యక్రమం తయారవుతున్నది. పుష్టికర ఆహారం, ప్రసూతి సహాయం, శిశు సంక్షేమం, ఆరోగ్యవిద్య మొదలైన వాటి విషయంలో శ్రద్ధచూపడం జరుగుతూ వుంది. శిక్షణపొందిన సిబ్బంది అవసరం మరింత ఎక్కువ అవుతూ వుంది. పంచవర్ష ప్రణాళికల క్రింద వివిధ గ్రేడులలోని ఉద్యోగం కోసం శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. కట్టుదిట్ట మైన కుటుంబ నియంత్రణ కార్యకలాపాలు రాష్ట్రమంతటా ప్రారంభమయ్యాయి. అవి చక్కగా సాగుతూ ఉన్నాయి.

ప్రణాళిక క్రింద ఉద్దేశించిన అతి ముఖ్యమైన పథకాలు ఈ క్రింద తెలుప బడ్డాయి.

మలేరియా నిర్మూలనకు జాతీయ కార్యక్రమం

మలేరియా నిర్మూలన జాతీయ కార్యక్రమానికి మొదట్లో ఒక పథకం రూపొందించడం జరిగింది కాని పరిస్థితులు మారడంవల్లనూ, పొందిన అనుభవం దృష్ట్యాను అందులో కొన్నిమార్పులు చేయాల్సి వచ్చింది. అయినప్పటికీ ఈ కార్య కలాపాల అసలు ఉద్దేశం మారలేదు.

రాష్ట్రంలోని ప్రజలందరకూ పనికి వచ్చేటందుకు 33 యూనిట్లు నెలకొల్ప డం జరిగింది. అంటువ్యాధులున్న ప్రాంతాలలో ప్రతి ఇంట్లోను ఏడాదికి రెండుసార్లు మందుజల్లే కార్యక్రమం ప్రారంభమైంది. ఇది రాష్ట్రమంతటా మూడు సంవత్స రాలపాటు జరుగుతుంది. మందుజల్లడం ప్రారంభమైన మూడవ సంవత్సరం లగా యతు అంటే 1960–61 లగాయతు 31 యూనిట్లలో సర్వేయ లెన్సు సిబ్బంది పని చేస్తూవుంది. 1962–63 సంవత్సరానికి రూ. 96.45 లక్షల మొత్తం కేటాయించ బడింది. 1963–64 సంవత్సరానికి రూ. 93.85 లక్షలు కేటాయించబడ్డాయి. మలే రియా నిర్మూలన జాతీయ కార్యక్రమం అమలు పరచడంలో ఎవాల్యుయేషను బృందం వారిచ్చిన సిఫార్సుల ప్రకారం డి. డి. టి. జల్లడం కొన్ని యూనిట్లలో ఆగిపోతుంది.

మశూచి నిర్మూలన కార్యక్రమం

మశూచి నిర్మూలన పథకం రూ. 95 లక్షల అంచనా ఖర్చుతో ఏర్పాటు చేయబడింది. అది 1965 ఏప్రిలు నాటికి పూర్తికావాలని వుంది. ఆ ప్రకారం ఆ కార్యక్రమం 1962–63, 1963–64, 1964–65 సంవత్సరాలకు దశలవారీగా ఏర్పాటైంది. కృష్ణా జిల్లాలోవున్న యూనిటును కొనసాగించడమే కాకుండా 1962–63లో మరో 5 యూనిట్లు నెలకొల్పడంకూడ జరిగింది. 1263–64 సంవత్సరంలో మరో 4 యూనిట్లు నెలకొల్పడానికి ఉద్దేశించబడింది. 1962–63 సంవత్సరానికి మొత్తం కేటాయింపు రూ. 12.25 లక్షలు. ప్రణాళికా సంఘం చేసిన నిర్ణయం ప్రకారం 1963–64లో దీని క్రింద రూ. 15 లక్షల మొత్తం కేటాయించడం

బి. సి. జి. టీకాలు

1959 డిసెంబరు చివరకు రాష్ట్రం అంతటా ఒకసారి బి. సి. జి. టీకాలు వేయడం పూర్తిఅయింది. రెండవసారి వేయడం 1960 జనవరి లగాయతు ప్రారంభమైంది. రెండవసారి వేయడం ఇప్పుడు రాష్ట్రం అంతటా జరుగుతూవుంది. ఇందుకు 18 బృందాలు 5 మండలాలలో పనిచేస్తూ ఉన్నాయి. ప్రణాళిక బడ్జెటు క్రింద పథకానికి 1962–63లో రూ 71 లక్షలు కేటాయించబడ్డాయి. ప్రణాళిక క్రిందకు రాని బడ్జెటు క్రింద రూ. 6.69 లక్షల మొత్తం కేటాయించబడింది. 1963–64 సంవత్సరానికి ప్రణాళిక బడ్జెటు క్రింద దీనికి రూ. 0.80 లక్ష మొత్తం ప్రణాళిక క్రిందకు రాని బడ్జెటు క్రింద రూ. 7.43 లక్షల మొత్తం కేటాయించడానికి ఉద్దేశించబడింది.

1962–63లో అంటువ్యాధులు

కలరా :–ఈ సంవత్సరంలో రాష్ట్రంలోని పలుతావులలో కలరా, మశూచి ప్రబలడంవల్ల ఏర్పడ్డపరిస్థితిని గురించి గౌరవసభ్యులూ, ప్రజలు పడుతున్న ఆందోళన గురించి నాకుతెలుసు. కాబట్టి ఈ విషయంలో వాస్తవ పరిస్థితిని నేను చెప్పదలచాను. 1962లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో 8,659 మందికి కలరా సోకిందనీ, అందులో 3,393 మంది చనిపోయారనీ తెలియజేయబడింది. మొదటి రెండు మాసాలలో 1,890 మందికి ఈవ్యాధి సోకిందనీ, అందులో 785 మంది మరణించారని తెలియవచ్చింది. తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలలో ఈవ్యాధి అధికంగా సోకింది. ప్రజారోగ్య శాఖవారు కట్టుదిట్టమైన వ్యాధి నిరోధక చర్యలనన్నిటినీ తీసుకొన్నారు. మూక ఉమ్మడి కలరా ఇంజక్షనులు ఇవ్వడం జరిగింది. కలరా ఇంజక్షను మందు అధికంగా

కావలసివుండటంవల్ల స్థానికంగావున్న ప్రివెంటివ్ మెడిసన్ సంస్థనుంచి సరఫరాలను ఎక్కువ చేసుకోవడమే కాకుండా బొంబాయిలోని హాఫ్కిన్ ఇన్స్టిట్యూటునుంచి, గిండీలోని కింగ్ ఇన్స్టిట్యూటు నుంచి కూడ వ్యాక్సిను కొనడం జరిగింది.

కలరా వ్యాపించకుండా అరికట్టేటందుకు సాధ్యమైన చర్యలన్నీ తీసుకొన్నారు. నీటిలో క్లోరిను కలపడం జరిగింది. వ్యాధి తగిలిన సందర్భాలలో ఏ విధంగా దాన్ని నిరోధించాలో, వ్యాధిగ్రస్తులను ఏవిధంగా వేరుచేయాలో, వారికి ఏవిధమైన చికిత్సనివ్వాలో ప్రజలకు సలహాలివ్వడమే కాకుండా వ్యాధి సోకిన ప్రాంతాలలోను అ చుట్టు ప్రక్కలా అందరికీ ఇంజక్షన్లు ఇవ్వడమూ జరిగింది. 1962 లో 80 లక్షల కలరా ఇంజక్షన్లు ఇచ్చారు. వ్యాధి అదుపులోకి వచ్చింది.

1962 జూన్ వరకు రాష్ట్రంలో కలరా లేదు. మైసూరు రాష్ట్రంలో ఈ అంటువ్యాధి ప్రబలంగావుంది. ఈ వ్యాధి నీటిద్వారా వ్యాప్తి చెందుతుంది కాబట్టి, తుంగభద్ర, పెన్నా నదీజలాలద్వారా రాష్ట్రం సరిహద్దులోవున్న బళ్లారి, రాయచూర్ జిల్లాలమీదుగా రాయలసీమకు సోకింది. వ్యాధి తీవ్రంగా వున్నచోట్ల వర్షాలు విపరీతంగా కురిసిన కారణంగా నీరు ఎక్కువగా వుండిపోయింది. అందువల్ల యీ వ్యాధి యీ సంవత్సరంలో మరింత వ్యాపించింది.

దాదాపు ప్రతి నాలుగోయేటా యీ కలరా వ్యాధి దిగువ తెలిపిన ప్రకారం అధికంగా వుంటూ వుందని లభించిన గణాంక వివరాలనుబట్టి తెలుసుకోవచ్చు—

1953		1958		1962	
సోకినవారి సంఖ్య	మరణాల సంఖ్య	సోకినవారి సంఖ్య	మరణాల సంఖ్య	సోకినవారి సంఖ్య	మరణాల సంఖ్య
30,857	14,903	15,583	6,958	8,659	3,393

వాస్తవానికి పట్టణాలయితేనేమి, గ్రామాలయితేనేమి అనేక వాటిల్లో పూర్తిగా శుభ్రపరచిన నీరు లభ్యం కావడంలేదు. కాలువలు, నదుల ప్రక్కన నివసించే గ్రామస్థులు కొందరు బావులున్నప్పటికి ఇంటివాడకానికి కాలువలు, నదుల నుంచే నీరు తెచ్చుకుంటారు. ఆ విధంగా కూడా వ్యాధి వ్యాపిస్తుంది. అంతే కాకుండా వ్యవసాయపనులు జరిగే సమయాల్లో ప్రజలు ఎక్కువగా ఒకచోటినుంచి

మరొకచోటికి తిరుగుతూవుంటారు. దానితో వ్యాధి కూడా వ్యాపిస్తూవుంటుంది. ఒక గ్రామంలో వ్యాధి సోకగానే ప్రజలు కొందరు అక్కడినుండి వెళ్ళిపోతారు. దానితో యీ వ్యాధిని మరికొన్ని ప్రాంతాలకు విస్తరింపచేస్తారు. మశూచికి వలెనే కేవలం ఇంజక్షనులు ఇవ్వడం ద్వారా కలరాను పూర్తిగా నిర్మూలించడం సాధ్యం కాదు. ఎందుచేతనంటే కలరా ఇంజక్షనులు 50 శాతం మాత్రమే రక్షణ నిస్తాయి. అవి ఆరుమాసాలవరకే పని చేస్తాయి. ఇంతకు ముందు నేను చెప్పినట్టుగా కలరా నీటిలో వ్యాప్తిచెందే వ్యాధి. పరిసరాల పరిశుభ్రతను అధికం చేయడం, అన్ని పట్టణాల్లోను, పెద్ద పెద్ద గ్రామాల్లోను శుభ్రపరచిన నీటి సరఫరాను అధికం చేయడం, యివి రెండూ వ్యాధిని నిర్మూలించడానికి గాని, తీవ్రతను తగ్గించడానికి గాని కట్టుదిట్టమైన మార్గాలు. ఇలాంటి పనులు ఎక్కువగా స్థానిక సంస్థలు చేయ వలసి వుంటుంది. తమ స్వంత నిధులనుంచి గాని, అప్పు తీసుకున్న మొత్తాలనుంచి గాని నీటి సరఫరా, మురుగు నీటి పథకాలకు స్థానిక సంస్థలు పూనుకోవాలి. కాని తమ స్వల్ప ఆదాయ మార్గాలనుంచి వీటికోసం తగినంత కేటాయింపును యీ స్థానిక సంస్థలు చేయలేకపోతున్నాయి. ఏ పట్టణంలోనైనా శుభ్రపరచిన మంచినీటిని సరఫరా చేయాలంటే తలసరి ఖర్చు రూ. 30 నుంచి 50 వరకూ వుంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో అయితే యిది రూ. 5 నుంచి 30 వరకూ వుంటుంది. ప్రణాళికలో చేర్చిన పథకాలు కేంద్ర ఋణ సహాయం పొందటానికి అర్హమై వుంటాయి.

మశూచి

1962 సంవత్సరంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 3,064 మందికి మశూచి సోకింది. అందులో 785 మంది మరణించారు. 1963 మొదటి రెండు నెలల్లోను 1,104 మందికి ఈ వ్యాధి సోకింది. అందులో 234 మంది మరణించారు. ఈ వ్యాధిని అదుపులో పెట్టటానికి సాధ్యమైన నివారక చర్యలన్నీ తీసుకోబడి నాయి. ఎక్కువగా వ్యాపించే యీ మశూచిని నిర్మూలన చేసే యీ పథకానికి మలేరియా నిర్మూలన కార్యక్రమం తరువాత జాతీయ కార్యక్రమంగా మూడవ ప్రణాళికలో ప్రాధాన్యం యివ్వబడింది. ఇంతవరకు పశ్చిమగోదావరి జిల్లాలో పెద్ద పెట్టున టీకాలు వేసేపని పూర్తి అయింది. ప్రస్తుతం యీ బృందాలు కృష్ణా, గుంటూరు, నెల్లూరు, హైదరాబాదు, నల్గొండ జిల్లాలలో పని చేస్తూ వున్నాయి. మశూచి నిర్మూలన జాతీయ కార్యక్రమం క్రింద 60 లక్షల మందికి టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమం 1965 ఏప్రిలు నాటికి పూర్తి అవుతుందని అప్పటికి మశూచి రాష్ట్రంలో యింక వుండనే వుండదని ఆశించబడుతున్నది.

పాఠశాల ఆరోగ్య సౌకర్యాలు

మన జనాభాలో పిల్లలు అతిముఖ్యమైనవారు. వీరు సులభంగా వ్యాధులకు గురి అవుతుంటారు. వీరిని వ్యాధులకు గురికాకుండా రక్షించే అవసరం ఎంతైనా వున్నది. ఈ పాఠశాల ఆరోగ్య సేవా కార్యక్రమాల వుద్దేశ మేమంటే బడిపిల్లలకు వైద్య తనిఖీ చేయడం, చిన్న చిన్న జబ్బులకు చికిత్స చేయడం ఒక్కొక్క జిల్లాలోను ఒక్కొక్క పాఠశాల ఆరోగ్య కేంద్రం పనిచేస్తూ వుంటుంది. ఇంతవరకూ అట్టి కేంద్రాలు తెలంగాణా 9 జిల్లాలలోను, 6 ఆంధ్ర జిల్లాలలోను నెలకొల్పబడ్డాయి. మిగిలిన ఆంధ్ర జిల్లాలకు కూడా యీ పథకం విస్తరించబడుతుంది. 1963–64 సంవత్సరానికి ప్రణాళిక బడ్జెటుక్రింద ఒక లక్ష రూపాయలు, ప్రణాళికలో గాకుండా రు. 6.395 లక్షలు కేటాయించబడ్డాయి.

మాతా శిశు సంక్షేమ సౌకర్యాలు

పసి పిల్లలకు రక్షణ కల్పించడానికి, ప్రసవానికి ముందు, ఆ తర్వాత అవసరమైన సేవ చేయడానికిగాను గ్రామీణ ప్రాంతాల్లోను, పట్టణ ప్రాంతాల్లోను మాతా శిశు సంక్షేమ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. 1961–62 అంతం నాటికి రాష్ట్రంలో 1054 మాతా శిశు సంక్షేమ కేంద్రాలు పని చేస్తూ ఉన్నాయి. ఈ కేంద్రాలను విస్తరించడంలో ఎదురయ్యే ముఖ్యమైన ఇబ్బంది ఏమంటే శిక్షణ పొందినవారు దొరకక పోవడమే. ఈ ఇబ్బందిని తొలగించడానికి వీలుగా ఆగ్జిలరీ హెల్తు సిబ్బందికి, దాయీలకు శిక్షణ ఇవ్వడానికి రెండు పథకాలు చేర్చబడ్డాయి. ప్రణాళిక బడ్జెట్ క్రింద 1963–64 సంవత్సరానికి ఆగ్జిలరీ హెల్తు సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి రూ. 0.57 లక్షలు, దాయీలకు శిక్షణ ఇవ్వడానికి రూ. 0.51 లక్ష కేటాయించబడ్డాయి. జిల్లాల్లోను, నగరంలోను ఉన్న మాతా శిశు సంక్షేమ కేంద్రాలను నిర్వహించడానికి, స్కిమ్డ్ పాలపొడిని సరఫరా చేయడానికి, జిల్లా పరిషత్తులకు బదిలీ చేయబడిన మాతా శిశు సంక్షేమ కేంద్రాలకు సహాయక గ్రాంటులు చెల్లించడానికి మాతా శిశు సంక్షేమ పథకంపై ఖర్చుకుగాను 1963–64 సంవత్సరానికి రూ. 16.488 లక్షలు ప్రణాళికక్రిందకు రాని బడ్జెటు కేటాయింపు చేయబడింది.

బలవర్ధక ఆహార కార్యక్రమం

పుష్టికరంకాని ఆహారం తినడంవల్ల ఎక్కువగా జబ్బులు వస్తుంటాయి. ప్రజలు తీసుకునే ఆహారంలో పుష్టిని పెంచడానికి చర్యలు తీసికోబడుతున్నాయి. 20 జిల్లాల్లో 20 సమితి బ్లాకుల్లో ఈ విస్కృత పుష్టికర ఆహార కార్యక్రమాన్ని అమలు జరపడానికి తలపెట్టబడింది. ఈ 20 బ్లాకుల్లోను ఈ కార్యక్రమం అమలు

జరపబడింది. ఈ 1963-64 సంవత్సరంలో ప్రణాళిక బడ్జెటుక్రింద రూ. 50,000 లు కేటాయించబడ్డాయి.

రాష్ట్రంలో ప్రాంతీయ బలవర్ధకాహార కేంద్రాలు మూడు పనిచేస్తున్నాయి. ప్రజల ఆహార పుష్టిని నిర్ణయించడంకోసం డైట్ సర్వే మొదలైన పనులను ఈ కేంద్రాలు చేస్తూ ఉంటాయి. ప్రజారోగ్యశాఖ డైరెక్టరు కార్యాలయంలో కేంద్ర పుష్టికర ఆహార పరిశోధనాలయంకూడా ఒకటి పని చేస్తూ ఉన్నది. 1963-64 లో వీటిని కొనసాగించడానికిగాను ప్రణాళికలో కాకుండా రూ. 1.60 లక్షల కేటాయింపు చేయబడింది.

ఆరోగ్య విద్య

